ఆంధ్రసాహిత్యపరిషత్ప్రచురణము-సంఖ్య-3౨.

శ్రీరస్తు.

# శతకసముచ్చయము

ద్వి తీ య భా గ ము.

అనేకపూర్వకవివిరచితములగు శతకములు.

UNIVERSITY OF HYDERABAD

పరిషత్పత్రికనుండి పునర్ముద్రితము.

కా కి నా డ:

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే బ్రకటింపబడినది.

కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ.

1933.

వెల ౧౦ అణాలు.

శ్రీరస్తు.

# శతకసముచ్చయము.

## ద్వితీయభాగము.

ఇందుఁ బదిశతకములు గలవు.

### మొదటిది:—రామకృష్ణమూర్తిశతకము.

అసంపూర్ణము. కవిపేరు తెలియదు. 70 పద్యములు మాత్రము కలవు. దీనిని బ్ర॥ సత్యవోలు రాధామాధవరావుగారిచ్చిరి. ఆటవెలదులు. "రామకృష్ణమూర్తి రమ్యకీర్తి" అని మకుటము. పుట ౧-౬.

### రెండవది:—అగస్త్యేశ్వరశతకము.

సంపూర్ణము, మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యులు రచియించినది. మకుటము నాల్గవచరణమున 'పెదనామాభిధాన శివపురావాస్యగస్త్యేశ్వరా" అని యుండుటచే యతి సర్వత్ర "శ్వా"కు సరిపడు నక్షరముల నియమముతో నున్నది. జగ్గయ్యపేట నివాసులు బ్ర॥ శ్రీ ములుగు వీరభద్రశాస్త్రిగారు పంపినది. పెదన గ్రామములోని యీశ్వరుని కంకితము. నడుమ నడుమఁ గొన్నిపదములు లోపించినవి. వృత్తములు. పుట ౭-౨౧.

### మూడవది:—మన్నారుకృష్ణశతకము

పైడిపాటి వేంకటనృసింహకవి రచించినది. పోలూరిలోని మన్నారుకృష్ణస్వామి కంకితము. "చారుతరము దహోన్న పోలూరివాస, వారితామిత తృష్ణ మన్నారుకృష్ణ" అని మకుటము. బందరుమండలము, హారపనహళ్లిలోని బ్ర॥ పాలపూఁడి నృసింహశాస్త్రిగారివలన లభించినది. సీసములు పుట ౨౨-౪౩.

### నాల్గవది:—శ్రీతిరుమలగిరి వేంకటేశ్వరశతకము.

కవి శ్రీమత్తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార శ్రీనివాస వేంకటాచార్యులు. ఏకప్రాస కందములు. కవివృత్తాంతము సంగ్రహముగ శతకము చివరఁ జేర్పఁబడినది. అది జగ్గయ్యపేట నివాసులు శ్రీమాన్ తిరుమలై నల్లాన్ చక్రవర్తి సంపత్కుమార వేంకటరాఘవ చక్రవర్తి అయ్యంగారు శతకముం బంపుచు వ్రాసినది. పుట ౪౪-౫౧.

### ఐదవది:—శ్రీశ్యామలాంబాశతకము.

రెండవశతకమగు అగస్త్యేశ్వరశతకమును రచియించిన మల్లికార్జున పండితారాధ్యులు రచియించినదియే. సీసపద్యము. పెదనపురీలలామ రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ "అని మకుటము. జగ్గయ్యపేట బ్ర॥ ములుగు వీరభద్రశాస్త్రిగారంపినది. పుట ౫౨-౬౮.

ఆఱవది:—కంచి యేకామ్రలింగశతకము.

తొంబదినాల్గు పద్యములు మాత్రమే కలవు. పరిషత్పుస్తకభాండాగారమునకై దత్తమండలములలో సంపాదింపఁబడినది. కవిపేరు తెలియదు. "మదనమదభంగ మహితకృపాళితాంగ, నిరభ్రతకురంగ కంచి యేకామ్రలింగ" అని మకుటము. సీసములు. పుట ౬౯-౭౬.

ఏడవది:—తిరుమల శ్రీవేంకటేశశతకము.

భుజిమళ్ళ భగవచ్ఛాస్త్రి కృతము. రేఫప్రాస కందములు. "తిరుమల శ్రీవేంకటేశ త్రిదశాధీశా" అను మకుటము. ఇక్కవి గోవిందశతకమునుగూడ రచించెను. అందేమియు నియమములు లేవు. కవినిగూర్చి ముఖ్యుగు వీరభద్రశాస్త్రిగారిట్లు వ్రాసిరి. "...భగవచ్ఛాస్త్రులుగారు క్రీ. 1894 ప్రాంతమున జగ్గయ్యపేటలో వైశ్యులు వేదోక్తమునకై బ్రాహ్మణవైద్యవ్యాసులతో నొనర్చిన సంగ్రామమునఁ బాల్గొనిన మహావిద్వాంసులు, నాఁటికే వారికి షష్టిపూర్తి యైనది. బాల్యప్రాయముననే 1 యీ తిరుమలగిరి వేంకటేశశతకము 2. గోవిందశతకము, 3. శంకరవిజయము (హరికథ) మున్నగు తెలుఁగు కృతులు రచియించినారు. వీరు సంస్కృతమున స్తోత్రములు, ఉపన్యాసములు పెక్కులు వ్రాసియుండిరి. వీరి పౌత్రులున్నారు. వారివద్దనే కొన్ని ప్రతులు సేకరించి వ్రాసి యీ రెండు శతకములు పరిషత్తునకు సమర్పించుకొను భాగ్యము నేను గాంచితిని." అని. పుట ౭౭-౯౪.

ఎనిమిదవది:—మనోహరశతకము.

లకారప్రాసయుతోత్పలములు—పరశురామపంతుల రామమూర్తికవి. "అంబాలపురీశ రామనృపాల మహీతనయా మనోహరా" అని మకుటము. పరిషత్పుస్తకభాండాగారములోనిది. పుట ౯౫-౧౦౬.

తొమ్మిదవది:—మనశ్శతకము.

పరశురామపంతుల లింగమూర్తికవి ? కందములు. పరిషత్పుస్తకభాండాగారములోనిది. పుట ౧౦౭-౧౧౪.

పదియవది:—శ్రీగిరిమల్లేశశతకము.

"రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ" అని మకుటము. కొమరరాజు రామలింగార్యకవికృతము. సీసపద్యములు. పరిషత్పుస్తకభాండాగారములో నున్నదానికిఁ బ్రతి. పుట ౧౧౫-౧౩౨.

# శతకసముచ్చయము

## ద్వితీయభాగము.

---

## ౧. రామకృష్ణమూర్తిశతకము.

— ఆటవెలఁదులు —

*　　*　　*　　*　　*　　*　　*

అర్ధమందునున్న మూర్ఖతోఁ బోరాడఁ, జిన్నిబాలు నిందసేయఁదగునె
　జ్ఞానిననుచు నీవు జనులదూషింపకు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౧

నామరూపసహితనానాప్రపంచంబు, శ్రోత్రనేత్రములకుఁ జూపుదానిఁ
　జూచుచున్న నీవె చూడంగ బ్రహ్మంబు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨

పాలలోననుండి బైటఁదీసినవెన్న, పాలఁ గలిసిపోదు పాలనున్న
　జ్ఞాని కలసిపోఁడు సంసారముననున్న, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౩

ఉప్పుఁగల్లుఁజూడ గొప్పవారాశిలోఁ, గలసిపోయి మరలఁ గానరాదు
　బ్రహ్మమందు నీప్రపంచ మావిధమయ్యె, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౪

దురదమంటయుఁగల కుసుపువంటిదిచుమీ, సుఖముదుఃఖమొందు స్థూలతనువు
　ఔషధంబువంటి దాత్మయోగం బది, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౫

జలధినున్న చేఁప జలమునకై యటుఁ, దిరుగఁబోనె యన్యదేశములకుఁ
　దన్నునిందుకొన్న తత్త్వంబు వెదకెదు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౬

భూమియందెపుట్టి భూమియందెపెరిఁగి, భూమియందె యణఁగు భూరుహములు
　ఆత్మయందు జగము లావిధంబుగ నాయె, రామ. ౭

లింగదేహమనెడు పొంగుజ్వరంబున, సంధివలెను మాయ జగతిఁ బుట్టె
　దానికౌషధంబు తగురాజయోగంబు, రామ. ౮

ఆత్మఁదెలియనట్టి యాచార్యుఁదెలిసిన, ఫలముదప్పిపోను బ్రహ్మకైన
　నూరుపేరులేక యుండంగవలసెరా, రామ. ౯

నిన్ననేఁడుఁబుట్టి నిక్కుచు నీల్గుచు, నున్నవారె యెందు నున్నవారు
　యుందుఁ జిన్నపెద్ద లెవ్వరు చెప్పుమా, రామ. ౧౦

పందిరూపు గొనుచుఁ బాతాళమునకేగి, శివునిపాదములకుఁ జేరఁడాయె
　నట్టివిష్ణుఁ డేమి యధికుండు చెప్పుమా, రామ. ౧౧

దేవుఁ డనుచు బ్రహ్మదేవునిఁ జెప్పకు, దేవుఁడైన వాసుదేవుచేతి
దెబ్బచేత శిరసు దెగి యిలఁ బడెనేమి, రామ. ౧౨

శివుఁడు దేవుఁ డనుచుఁ జెప్పకు నాతోడ, శివుఁడు దేవుఁడైన సిగ్గులేక
పాఱిపోవనేల భస్మాసురునిభీతి, రామ. ౧౩

బ్రహ్మదేవునితల బ్రద్దలైపోను శం, కరుని యిల్లు వల్లకాడుగాను
వీరు వేల్పులనుచు వెఱ్ఱులపుట్టిరా, రామ. ౧౪

దేహమందునున్న దేవునిగానక, దేవులాడనేల దేశమెల్ల
యెండమావులందు నిండేఱు భ్రమలేల, రామ. ౧౫

గురుఁడు బ్రహ్మమఱియు గురుఁడు విష్ణుండును, గురుఁడె త్రిపురదైత్యహరుఁడుచు నమ్ము
గురుఁడు కేవలంబు పరమాత్మగా నమ్ము, రామ. ౧౬

గురువులనఁగ నెవరో గురుని దేరూపంబో, గురుని జూతునంచుఁ గోరువాఁడు
శ్రీగురుప్రసాదసిద్ధికిఁ బాత్రుఁడు, రామ. ౧౭

గురువుగురువ నెదరు గురు వెక్కడున్నాఁడు, ఆత్మ దెలుపువాఁడె యాదిగురువు
ఆత్మ దెలియఁగానె యాగుర్వతానాయె, రామ. ౧౮

మాయమాయ యనఁగ మాయెక్కడున్నది, మనసుతనకుఁ బెద్దమాయగాక
మనసు గెలిచినట్టి మనుజుండె దేవుండు, రామ. ౧౯

దేవుఁ డనగ వేఱె దేశాంతరంబున, వెదకఁబోవఁ గలఁడె వెఱ్ఱిగాని
వెదకువాఁడు నెవఁడో వివరించి చూడరా, రామ. ౨౦

విశ్వమునకులోన వెలుపల నెడలేక, యున్నవాఁడు దేవుఁ డన్నవాఁడు
వానిఁ జూడఁబోయి వాఁడె వాఁడాయెరా, రామ. ౨౧

నూకగింజగానలేకను గాడిద, పుట్టెఁ డూఁక కలయ బొక్కినట్లు
సారమెఱుఁగలేని శాస్త్రపాఠములేల, రామ. ౨౨

చక్రధారు లనఁగ శైవమతస్థులు, నేమొకాని మఱి సహింపలేరు
చక్రధారిగాని జనుఁ డొక్కఁడును లేఁడు, రామ. ౨౩

లింగధారు లనఁగ వెంగలి వైష్ణవు, లొప్పలేరు నిజము చెప్పలేరు
లింగధారిగాక లేఁడ యెవ్వాఁడును, రామ. ౨౪

మాయగాని యిదియు మంత్రంబులనుబోవ, గ్రహము తేలుపాముగాదు సుమ్ము
బ్రహ్మవిద్యలేని పరువులింకేటికి, రామ. ౨౫

నీచఘనము లనక నిను దిగంబరుఁ జేసి, బట్ట బైల విసరి పాఱవైచె

గుణవిహీనుఁ డితఁడు గురు నీకనుంచకు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౬

గొప్పవాఁడు నొకఁడు కొద్దివాఁ డొకఁడని, తోఁచకున్నవాఁడు దొడ్డవాఁడు
చావుఁ బుట్టుకయును సమము లందఱకును, రామ. ౨౭

తన్నుఁ గన్నయట్టి తల్లిదండ్రుల జన్న, మెఱుఁగ లేఁడు మీఁద నే మెఱుఁగుఁ
బూర్వకథలు చెప్పి శోకిల్లుపోనేల, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౮

బ్రహ్మ మిది యటంచుఁ బట్టి చూపించిన, జ్ఞానికానివాఁడు కానలేఁడు
అంధుఁడైనవాఁడు నాదిత్యుఁ గాంచునా, రామ. ౨౯

లేనివస్తువందు లేనట్లు దెలిసిన, యపుడె యున్న దున్నయట్లు దెలియు
గల యబద్ధ మనుట కాదె జాగరణంబు, రామకృష్ణమూర్తి. ౩౦

తాను ముక్తినొందఁ దనతోఁ బ్రపంచంబు, ముక్తి నొంద దనుట యుక్తిగాదు
నిదుర చెదరినపుడు చెదరవే కలలన్ని, రామ. ౩౧

దేశకాలము లఁట దేహేంద్రియము లఁట, పుట్టి పెరిఁగి చచ్చిపోవుట లఁట
కడువిచిత్ర మిట్టి కలఁ జూచి నవ్వకు, రామ. ౩౨

ఉన్నబరువు మోయనోపనివారలు, దానికన్న బరువు దాల్పనేల
ముక్తిఁగోరి శాస్త్రములు నేర్వఁగానేల, రామ. ౩౩

బొంకననుచు వ్రతముఁబూనిన యాదొడ్డ, ధర్మరాజు వ్రతము దప్పిపోవె
నింక నేమి వ్రతము లీనరాధములకు, రామ. ౩౪

విష్ణులోక మనుచు వేఱుగాఁ జెప్పుట, విష్ణువైరబుద్ధి వైష్ణవులకు
విష్ణుమయముగాదె విశ్వంబు సకలంబు, రామ. ౩౫

విష్ణుగీతమున వేదాంతవాక్యంబు, విననివాని దేమి విష్ణుభక్తి
భర్తమాట వినని పడఁతి పతివ్రతా, రామ. ౩౬

పరమగురునిప్రేమ భక్తివైరాగ్యముల్, కలుగువారియందుఁ గలిగి యుండు
పాలుగుడుచుచున్న పడఁతులు పతికేల, రామ. ౩౭

మోహబంధనంబు మొదటికే తెగకున్న, దేహబంధనమ్ము తెగదుసుమ్ము
సిగ్గువదలిపోక చీరలు వదలవు, రామ. ౩౮

బ్రహ్మమైనఁగాని ప్రారబ్ధకర్మంబు, తప్పిపోవ దెంత తన్నుకొన్నఁ
దన్నివృత్తికొఱకుఁ దాత్పర్యము లవేల, రామ. ౩౯

దేహ మనెడు దొడ్డదేవాలయమునందు, దేవుఁ డొకఁడు గలఁడు జీవుఁ డనఁగ
జ్ఞానపుష్పమాలఁ బూని పూజింపుము, రామ. ౪౦

దేహమందె కలఁడు దేవుండనెడువాఁడు, దేహమందె యునికిఁ దెలియఁబోఁడు
అఖిలదేహములకు నాధార మాతఁడు, రామ. ౪౧

చదువు చదువవచ్చుఁ జదువునం దర్థంబు, తప్పకుండ విప్పి చెప్పవచ్చు
భావ మెఱుఁగువాఁడు బ్రహ్మవిద్వాంసుండు, రామ. ౪౨

క్షేత్రతీర్థములకు సేవింపఁబోవచ్చు, శిలలఁ జూచి పూజ సేయవచ్చు
నిన్ను నీవె తెలిసి నిజమైన గతినొందు, రామ. ౪౩

తల్లిదండ్రిపుత్రదారాదికంబును, గల దటంచుఁ జాలగర్వపడకు
దోమకైనఁ గలదు దొడ్డభాగ్యమెగాదు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౪౪

పుస్తకంబు కాలిపోయిన దానిలో, గ్రంథమింతయైనఁ గాలిపోదు
తనువులెన్ని చనినఁ దాఁ జావఁ డెపుడును, రామకృష్ణ. ౪౫

వేదవిదులు కోరి విడిచిన స్వర్గాది, ఫలమునందు నీకు భ్రాంతియేల
మక్కువేల పుట్టెఁ గ్రక్కిన కూటికి, రామకృష్ణ. ౪౬

స్వర్గనరకహేతుసకలకర్మాటవిఁ, బరమయోగవహ్నిపాలుచేసి
విశ్వమంత గెలిచి వెలుఁగు బ్రహ్మంబవై, రామకృష్ణ. ౪౭

ఫలము గల దటంచు భ్రాంతిచేఁ గర్మంబు, లాచరించుటెల్ల నీచవృత్తి
ఆజ్యధారచుక్క యజ్ఞానవహ్నికి, రామకృష్ణ. ౪౮

జననమరణరూపసంసారదుఃఖంబు, తెలివిపుట్టినపుడె తీఱిపోదె
స్వప్నమందుఁ గన్న సంకటంబులుపోలె, రామ. ౪౯

వత్సరములు విద్య వర్ణాశ్రమాదులు, గలుగువాఁడు పెద్దగాఁడు సుమ్మి
యున్నవస్తునెఱిఁగి యున్నవాఁడే పెద్ద, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౫౦

ఆత్మ నెవ్వఁడెఱుఁగు నతఁడె బ్రహ్మణ్యుండు, ఆత్మ నెవ్వఁడెఱుఁగఁ డతఁడు మాల
యిట్టి వర్ణములకు నేర్పాటు చూచుమా, రామ. ౫౧

ఆత్మ నెఱుఁగకున్న నాబ్రహ్మతోనైనఁ, జెలిమిసేయఁబోవ సిగ్గుగాదె
సత్య మెఱిఁగియున్న చండాలుసేవింపు, రామకృ. ౫౨

నామరూపములను నానావిధంబుల, నున్నఁగాని జీవుఁ డొక్కరూపు
పశువు వేఱుగాని పాలొక్కరూపంబు, రామ. ౫౩

ఒక్కయవయవంబె యొప్పునే దేహమై, యన్నియవయవంబు లగుటఁగాని
ప్రాణు లన్ని గూడఁ బరమాణురూపంబు, రామ. ౫౪

తెలివి లేనివాని బలిమిని చెప్పించి, దివ్యమోక్షపదవి దెలుపుటెల్ల

సరిగఁ జెవిటియొద్ద శంఖ మూఁదినయట్లు, రామకృష్ణమూర్తిరమ్యకీర్తి. ౫౫

గతి యెఱుంగలేక కైలాసవైకుంఠ, లోకములకుఁ బోవ లోలుఁ డగుచు
మతములందుఁ బుట్టి మతిచెడితిరుగును, రామ. ౫౬

బ్రహ్మవిష్ణుశివులు పతు లంట లోకంబు, పుట్టి పెరిఁగి చచ్చిపోవుటకును
గార్యమందు నెవఁడుఁ గానంగ రాఁడేమి, రామ. ౫౭

నదిని దిరుగుచున్న నావపైవానికి, నొడ్డుమీఁద నున్నయూరు దిరుగు
అట్లు మనసు భ్రాంతి నఖిలవిభ్రాంతులు, రామ. ౫౮

భూమినున్న జలము భూమిగుణంబులఁ, బొందినట్లు మనసుపొందుచేత
మనసుధర్మమెల్ల మానదు తనకును, రామ. ౫౯

కట్టఁబట్టవలెనె కట్టుచు విప్పుచు, నట్టితనువులందుఁ గట్టువడక
మెప్పటట్ల నీవు నొప్పుగా వెలుఁగుమా, రామ. ౬౦

పరఁగు సూక్ష్మతనువు ప్రాణమనోబుద్ధి, దశవిధేంద్రియాన్వితంబు గాఁగ
నందుఁ గలయ జీవుఁ డనుమాట నిన్నును, రామ. ౬౧

స్థూలసూక్ష్మదేహమూల మజ్ఞానంబు, కారణాంగ మనఁగఁ గల దవోకటి
దానిఁ ద్రుంపవలయు జ్ఞానసాధకముగ, రామకృ. ౬౨

నిన్ను మఱచి మున్ను నీవైనయట్టి యా, నిన్ను మఱచి మఱియు నీవు గన్న
నీవు నీవు గాఁగ నిఖిలంబు నీవౌదు, రామ. ౬౩

జ్ఞాని యనఁగఁ బ్రభువు జ్ఞాన మాతనిసొమ్ము, సొమ్ముపెట్టె లాగమమ్ము లెల్ల
మొరయఁ జదువువారు మోఁతకూలీ లయా, రామ. ౬౪

రాజుభార్యతోడ రమియించుచున్నను, సదియు బైటఁ బెట్టు హానిగాదె
బ్రహ్మవేత్త ననుచుఁ బరులకుఁ జెప్పకు, రామ. ౬౫

ఇనుపపుల్లఁబట్టి యెండుతాటాకుపై, వ్రాసి నోసి నోటఁ గూసినట్టి
చదువు నమ్మఁబోకు సద్గతి దొరకదు, రామ. ౬౬

అన్యశూన్యపదము నందుచు దంపతుల్, సిగ్గుతోడ విడిచి చీరలెల్ల
రతిసుఖంబుగొన్నగతినుండు శివయోగి, రామ. ౬౭

పెండ్లియాడనిమ్ము పిండ్లాముఁదానును, నొక్కచోట వేఱ యుండనిమ్ము
కన్నదానిపొట్టకడుపువత్తుటకోరి, రామ. ౬౮

చిన్ననాఁటనుండి చేసినకర్మంబు, గురునికప్పగించు కోర్కి లేక
గురుని కరుణలేక దొరకదు మోక్షము, రామ. ౬౯

కలుగువాఁడు నొకఁడు కలుగనివాఁ డొక, డింతెకాని వేఱె యేమిలేదు
యిట్టితెలివికంటె నెట్టిదో మోక్షంబు, రామ. ౨౦

ఏమిచేతఁగాని యీనరు లొకవేళ, వైరు లనుచు వదలవచ్చుసుమ్ము
శౌర్యమున్నఁ జంపు శత్రుషడ్వర్గము, రామ. ౨౧

సూర్యుఁ డున్నఁగాని చూడరు జగములు, కన్ను లున్నఁగాని కాన రతని
కన్ను లుండు టెట్లు ఘనబుద్ధి లయ మయ్యొ, రామ. ౨౨

పాంచభౌతికాఖ్యభవనంబులోపల, నిన్ను మఱచి నీవు నిదురవోవ
నిన్ను లేపువాఁడు సన్నుతాచార్యుండు, రామ. ౨౩

నిదురపోతి నంచు నెదుటివానికిఁ జెప్ప, నిదురపోవనట్టు నిజముగాదె
బ్రహ్మ మైనవాఁడు పరులకుఁ జెప్పునా, రామ. ౨౪

నీవు గలుగుకొఱకు నేనును గలుగుట, నేను గలుగుకొఱకుఁ దాను గలిగె
తానుతానుగాఁగఁ దనకెవ్వరునులేరు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౫

మోహజలధి నీఁది ముక్తుఁడై శివయోగి, దేహమందునుండి తెలియరాఁడు
పరఁగుకాయలోనికుదిడిప్రకారంబు, రామకృష్ణమూర్తి రమ్యకీర్తి. ౨౬

అసంపూర్ణము.

(ఈశతకము శ్రీయుత సత్యవోలు రాధామాధవరావుగా రిచ్చినది.)

శ్రీరస్తు.

# ౧. అగస్త్యేశ్వరశతకము.

---

శా. శ్రీమత్పర్వతపుత్రికాహృదయ రాజీవాళి దోషాలక్ష
స్తోమధ్వాంతనితాంతహేళి బుధసందోహాదిరాణ్మౌళి ని
త్యామర్త్యాలయవాహినీభువనభంగాభోగచూళీకళా
స్వామీ సత్పెడనాభిధానశివపూర్వస్త్వాద్యగస్త్యేశ్వరా. ౧

శా. ఆకాశంబు నిరావకాశ మది యేకాకేశపాశంబుగాఁ
గాఁ గైవల్యపదంబునొందిన చిదాకాశప్రకాశత్సుధా
నీకాశప్రతిభాస్వరూప మిల వర్ణింపంగ శక్యంబె స
త్ప్రాకారా పెడనాభిధానశివపూర్వస్త్వాద్యగస్త్యేశ్వరా. ౨

మ. తలలుం గన్నులు నాల్కలుం గలిసి మొత్తం బైదువే లున్నతిం
గల శేషాహి భవన్మహామహిమ సాకల్యంబుగా నెన్న గా
సిలి కాలంబడి వ్రేలుచుండఁగ నొరు ల్చింతింపఁగా నెంతవా
రలు నిన్నో పెడనాభిధానశివపూర్వస్త్వాద్యగస్త్యేశ్వరా. ౩

మ. భవదుద్యత్కరుణాకటాక్షభవసంపద్వీక్షణాలబ్ధమ
త్యర్పితాలంకృతవృత్తపద్యశతసంతానప్రసూనాచ్ఛదా
మవితానం బిది గైకొనం దగు మహామంత్రార్థసాంగత్యరూ
పవిలాసా పెడనాభిధానశివపూర్వ. ౪

శా. గంధేభాంధకదైత్యదర్పహర దుర్గానాథ దుర్వారగ
ర్వాంధు ల్గానఁగలేరు నీమహిమ జాత్యంధు ల్సదా పద్మినీ
బంధుం జూడనిమ్మాడ్కిఁ ఇత్త మిది నా భాగ్యంబు విద్యావియ
త్పంథానా పెడనాభిధానశివపూర్వ. ౫

శా. శాంతస్వాంతసు          తపటదాశాంతస్వభూసర్వభూ
తాంతర్యామివి నీవయై నిఖిలలోకాళిం గడుం బెంప నేఁ
జింతింప న్మదిఁ గల్మిలేములకు నాసింతు న్భవద్భక్తిమ
త్ప్రాంతంబా పెడనాభిధానశివపూర్వ. ౬

మ. క్షితి నిందూపలరాశి కౌముది శరాకీర్ణంబు గావించు నం
గతి భక్తిం గరఁగించి లో నినుఁ గొనం గానవ్వలెం గాక కు
త్సితకృత్యంబున మస్తఘుండు సుమరాజిఁ గెల్చెనే నిన్ను సు
ప్రతిలీలం బెడనాభిధానశివపూర్వ. ౭

శా. నాకేనాథరథాంగపాణు లరయ న్వాదించుచో జాలపా
ద్గోకేహాపములై భవత్పృథుశిరోంఘ్రు ల్సత్స్వరూపంబు క
ల్యాకేసేవ్యమదూర్ధ్వలోకముల పాలై రంత చిత్రంబు శ
ర్వాకేశా పెదనాభిధాన శివపూర్వ. ౮

శా. బాలుండా దెహుకందుకంబుల కియత్ బ్రహ్మాండభాండావళిం
గేలం బట్టి తటిల్లతాపిధము నై క్రీడించు నీతాండవో
ద్వేలాలోకన మేరికిం గలుగు హాస్తిగ్రేష్ఠము...
ల్వ్యాపానా పెదనాభిధానశివపూర్వ. ౯

శా. కాండ ప్రస్ఫుట కంఠనిస్వనరణ ప్రంశిరవోగ్రాకృతిక్
గుండాలంబు లడంపని నె ప్రమథస్తోమంబు ప్రక్షింగ
హ్యండాప్రస్ఫుతమైన నీ ఆ శియదో గ్రాకార మిూక్షింప నె
వ్వండో పుం పెదనాభిధానశివపూర్వ. ౧౦

మ. కలదే లోకమువారికిం దలలపై గన్గొన్న దేవెల్గుసి
తిలనేకా డయిన సుధాకరధరత్వం బంతకుం జెల్లనే
కలిగంగా కది నీకు భక్తు లారు లేకంచు దు రీవెంతలో
పల నున్నం పెదనాభిధాన. ౧౧

మ. తలపై జాహ్నవి దాపల గ్గిరిజ చెంతన్వాణియై మోహిసీ
తిలకం బావెనుకం బశ స్తమునిపత్నీజాలము న్నికు గాం
తల ... ... ... ... ... ౧౨

శా. శ్రీకంఠిస్వపురోపకంఠ సునట... ...
గీకారార్థవిసీలనీలరుచిరాంగీ వేదభాసాంతరం
గీకాంతావరవర్ణినీకృతరథాంగీసర్వసంపద్వ్రజ
త్ప్రాకారా పెదనాభిదాన. ౧౩

మ. చెనటు ల్నీవఖిలాంతరాత్మ వయి భాసిల్లంగ నిన్గాక త
క్కిన వేల్పుల్ దొరలంచు బొంగెద రకెత్తిం గ్రుంగుట ల్గాన ర
ప్పనికై లంజియ కోర్కెడే మగడుగా భావించితే దానిజీ
వన మౌనా పెదనాభిదాన. ౧౪

మ. ఘనకైవల్యనిధానవస్తత జగస్త్రైలోక్యణ నిన్నాశ్రయిం
చినభక్తాళికి ముక్తిలాభ మరుదే సింగారమా కన్నత
ల్లిం జేరం జననెంచు బిడ్డనికి దల్లీలాపయఃపానజీ
వనసేవ ల్పెడనాభిధాన... ౧౫

మ. స్మరజిద్భక్తిరసాంబుపూరితము శ్రీమత్స్నానసావాలమం
దురహిం స్నీపదపల్లవాంకురము సంతోషంబుతో నిల్పి సు
స్థిరముం జేసిన దాన ముక్తిఫల మర్థిం గాంతు రానేర్పు చూం
పరు లెంచ న్బెడనాభిధానశివపూర్వస్త్యాద్యగస్త్యేశ్వరా. ౧౬

మ. నరులుం గిన్నరులు న్మునీశ్వరులు నానానిర్జరు ల్గాడినం
దిరుగంబాఱునె లోకసంతతియు, సాధింపంగ నొంనే నిర
క్షరకుక్షింభరు లెందఱైన నొకశాస్త్రజ్ఞుండు వాదించు దు
ర్భరయుక్తిం బెడనాభిధాన. ౧౭

మ. సమయాచార్యుఁడ వీవు శిష్యుఁడ నజస్రం బేను సత్యం బవ
శ్యము నన్గావఁగ దాత వీవరయ యుష్మద్భక్తిభాగ్యంబు ని
త్యముగాఁగఁ భువి మించుఁ దద్యశము చేత న్నించునీమూర్తి త
త్త్వమయంబై పెడనాభిధాన. ౧౮

మ. సరసం బీఘటమందిరంబునను సుజ్ఞానాఖ్యదీపాంకురం
బురులీల న్వెలిఁగింపఁ జేయుట సురవ్యూహప్రధానుండవై
దొరవై చీఁకటియింట నుంట తగ దెందుం జూడ నీవేపరా
పరమేశా పెడనాభిధాన. ౧౯

మ. నెపమే నీవు జగద్గురుండ వనుచో నేఁ జేయుపాపంబు లే
దెపుడైనం గలదేని జెందు నది నిన్నే శిష్యపాపం గురో
రపియ న్వాగ్గతి నే నిరాఘుఁడ నిర............ధ
ర్మపరుల్ శ్రీపెడనాభిదాన. ౨౦

శా. అంబాబింబఫలాధరేశ్వర శిరస్సాష్టాంగదండప్రణా
మం బే నిప్పు డొనర్తు నంత కభిరామం బెన్న లేదెందు ని
త్యం బేఁ జేసినతప్పు లన్నిటికి డాయన్రావె సుజ్ఞానదీ
పంబీవే పెడనాభిధాన. ౨౧

మ. మును దారాపతి దక్షశాపహతి నింపుం బెంపుఁ బోనాడి కూ
లిన వానిం దగ నెత్తి నెత్తి నిడి పాలింపంగ నిత్యాశ్రితుం
డను నిర్దోషిని నీదుకాళ్లకడ నైనం జేర్చి రక్షించు టొ
ప్పనిదేనా పెడనాభిధాన. ౨౨

మ. గృహశల్యంబులు గూల్చి కట్టిన మరుద్గేహంబున న్నీదు వి

గ్రహము న్గాంచిరాగము నుంచి మ్రొక్కులిడువార ల్వేండి నిల్లొద్ది ప్ర
త్యహము న్నిన్నెడఁగట్టి పూజలిడు వార ల్భవ్యాత్ములే లోకధూ
ర్వహ నీ కోపెడనాభిధాన. ౨౩

మ. హరుఁ డన్నన్ హిమవద్ధరాధరమనోహారికుమారీమనో
హరుఁ డన్నం ద్రిజగచ్చరాచరశిరఃస్థాంచచ్చరస్థత్యసం
హరుఁ డన్న న్సత్కిశంకరుం డనఁగఁ నీవంచున్ భజింతుం బరా
త్పరుఁ డన్నాఁ బెడనాభిధాన. ౨౪

మ. ఒకపూఁ టన్నము లేనివానికెటు నోరూరంగ ముష్టాలు తిం
టకుఁగా నోక్కటఁ బంచభక్ష్యములు నింటం గల్గు నేవెంట నిం
చుక గల్గించిన నీదయారస మటంచున్ దాన నానావనీ
పకకల్పా పెడనాభిధాన. ౨౫

శా. శ్రీనాథాబ్జభవేంద్రముఖ్యదివిషచ్ఛ్రేణిమహోద్యస్తక
స్థానా నుత్తరమండపస్థగిరిజస్థాపవిద్యుత్ప్రభా
జ్ఞానాజ్ఞానతమోవిరామ విమలజ్ఞానాత్మవిద్యానవ
ధ్యానాంచత్పెడనాభిధాన. ౨౬

శా. ఏకాలంబు జగత్కుటుంబభరణం బేకాకివై యోర్తువిం
తేకాదా భువనైకమాత యనురక్తన్నాయమై యున్నచో
నీకెంతైన భరింపవచ్చు నిది వాణీరాట్సకృత్యమా
వాస్తవ్యం బెడనాభిధాన. ౨౭

శా. లోకానీకములోన దేహియనునాలో నాస్తియన్రాదు ము
న్నీకుం గట్టఁగ బట్టలేదు మఱి నిన్నేనెంత యాచించిన
న్నాకే మీవల దందు కిందొసఁగు నానందింతు నీభక్తియ
స్సైకంబే పెడనాభిధాన. ౨౮

శా. వేదార్థంబుల విందు నీతనుమహద్విఖ్యాతి నిత్యంబుగా
నీఁదంబోయినఁ ద్రావనీళ్లు మఱి లే విందన్నచందంబు ని
న్నాదిం జూడఁగ నేమిలేదు జగదాద్యం బెన్న నీవంచు నే
వాదింతుం బెడనాభిధాన. ౨౯

శా. అన్నా చిత్రము నీదు వైభవము నీవా షడ్గుణైశ్వర్యసం
పన్నాఢ్యుండవు చేఁదుబువ్వ పులితోలైపైచీరయుం బూదిమే

స్గన్నా చిచ్చగు నెమ్ముసొమ్ము నినుఁ గన్నం జాలు నీకల్లిమే
ల్వన్నెరా పెడనాభిధాన. ౩౦

శా. అన్నా ము న్వలపించె నేర్పొనర ని న్నాపార్వతీదేవి నీ
కన్నం జక్కనివాఁడు లేఁడనుచు ని న్గామించి మోహించి ము
న్నెన్నో నోములు నోఁచి దాన సగ మయ్యె న్నీదుమే న్గారసం
పన్నం బై పెడనాభిధాన. ౩౧

మ. అనుమానం బొక యింత లేదు సగమీ నైపోతి పీవున్న రూ
పానరం జెప్పినఁ బౌరుషంబు సగమై యొప్పారె నీజాడఁ జూ
డ నిజం బాడిన నిష్ఠురంబు వెనువెంట న్వచ్చు నాకేల నీ
పనియింతే పెడనాభిధాన. ౩౨

శా. తల్లిం గానక తండ్రి నే నెఱుఁగ కా తన్వీలలామం బె మే
లిల్లు న్వాకిలి తోఁపునీడ యని నీ కిక్కింపఁ దచ్ఛక్తి నీ
వెల్ల న్నీ వని లోఁ గనుంగొనియె నింకేమైన సందున్న దే
పల్లెత్తం బెడనాభిధాన. ౩౩

మ. రసన న్నేల నయోక్తు లెంత ప్రియమారం జెప్పినం బ్లాకు
న్నసదాస్థాఖండ వంటి ని ట్లనుటకై నా గానరావైతి విం
తసిధారావ్రత మైన మంచిదనరాదా యిప్పుడే యింత యీ
రసమేలా పెడనాభిధాన. ౩౪

మ. జలగంధాక్షతపత్రపుష్పచయరాజద్ధూపదీపాదులం
గలకాలంబు నిన్ భజించి నుతుల న్గావించి మెప్పించి లో
కులు నీయిల్లు గడంగి చూఱగొన నీకు న్నష్ట మొల్లెగా
వలసెంగా పెడనాభిధాన. ౩౫

శా. నీ వెందున్న సమస్తసంపదలు ముందే వేఁడి కొన్నంతలోఁ
గా వే యిచ్చి గణాధినాథులకొడల్ గైసేసి తద్భూతిచే
నావేశించి తిరింగ నెల్లెడల నీ యౌచిత్యమే యింతగా
రావించెం బెడనాభిధాన. ౩౬

శా. అయ్యయ్యో విష మేల తింటి వది నీ కాహార మెట్లయ్యె నా
నయ్యా కుత్తుకబంటి యున్నయది యట్లైన న్భయం బేమి నా
కుయ్యాలింపు సనాతనుండ వీఁక నీకుం జేటు రాదెప్డు నా

పర్యాసం బెడనాభిధాన శివపూర్వస్త్వాద్యగస్త్యేశ్వరా. ౩౭

మ. క్షమియింపందగు నెన్నఁబూనిన నశక్యం బస్మదీయాపరా
ధము లెన్నైన విడంగ నీవె నిజసంతానం బదెంతెంత త
ప్పు మదింగూర్చినఁ గన్నతండ్రి మది నీ మోదంబు లోకాహిత
ప్రమదంబా పెడనాభిధా. ౩౮

మ. ధనదప్రాణపదంబు ధీరజనసంతానంబు నీపాదద
ర్శనమైతే నదిగల్గుటే యరిది గాంచం గల్గిన న్లోపమే
లనగుం బెన్నిధిఁగన్నపేద కిఁకనేలా చింతిలం గోర్కిగీ
రనుతింతుం బెడనాభిధాన. ౩౯

మ. నుతియింపం గడ గానలేరెవరు నిన్నుం ధాత ని న్నీదు వి
శ్రుతరూపంబు గణింపలేక చతురాస్యుం డయ్యె శేషుం డధో
గతిపాలయ్యె శ్రుతుల్ చికాకుపడియె న్గా నీమహత్త్వంబు శా
శ్వత మయ్యెం బెడనాభిధాన. ౪౦

మ. జగతిం బుట్టినదాదిగాఁ గుటిలసంసారాంబుధిం ద్రోచి నె
వ్వగలం దొంగతనంబునం దిరుగు ఛోర్వంజాలఁ దచ్చౌర్య మో
నిగమాంతర్గత చూడు పట్టుపడితేనిం భక్తిబంధించి నా
పగదీస్తుం బెడనాభిధాన. ౪౧

శా. ఆబాణాసురుఁ డేమిమందిడెనో నీకాయింటివాకింటఁ గా
పై బంట్లట్లునుంట నాయుపమ నాయుద్దున్న నాలోసనా
శాబంధంబున నుందు నీవు దొరవై సత్యంబు సందేహమే
ప్రాఁబల్కు ల్పెడనాభిధాన. ౪౨

మ. కరుణాంతఃకరణంబు నీదనుచు నేఁ గాంక్షింప నింద్యాకృతే
సరిగాఁ జూచెద వింతె చాలు నది ముం జట్రాతిరాముద్దుఁగూఁ
తురిసయ్యాటల గట్టిదేటినది యాదుం గట్టిగాదే దయా
వరణంబై పెడనాభిధాన. ౪౩

మ. ప్రమథాధ్యక్ష మహోక్షసైంధవ జగద్బంధో దయాసింధవేం
దుమణిస్ఫాటికసన్నిభాంగరుచయే తుభ్యం నమో దేవదే
వ మహాదేవ దృఢప్రభావ చిదచిద్వ్యాపార మాంపాహి స
ర్వమనోద్యత్పెడనాభిధాన, ౪౪

మ. అనభిజ్ఞోన్మదభాగ్యగర్వచలనోద్యద్విస్మృతు ల్బాల్యయౌ
వనకౌమారజరాంతకాలముల సంప్రాప్తంబు లిందొక్కవే
ళ నినుం బ్రస్తుతిసేయఁగందు నని యేలా యుందు నందున్న నీ
పని వింద న్బెడనాభిధాన. ౪౫

శా. నానాశాస్త్రపురాణవేదపఠనానందం బదెంతైన వి
జ్ఞానం బన్నది లేక వేఁడిన విశేషం బేమి బోధింప వి
జ్ఞానం బద్దములోనఁ జీకు గనునాచందంబు నన్నెంచు నీ
వానింగాఁ బెడనాభిధాన. ౪౬

శా. జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలను నీసంసారమూహింప న
త్యుగ్రం బ్బుద్ధి దుఃఖభాజనమునం దుత్సాహముం బొందు భా
వగ్రంథి న్నడలించి ప్రోవు మని విన్నా బ్రార్థించితిన్నాదె మ
... ... ... ... ... ౪౭

మ. సిరి దాఁజేరినఁ జేరుఁగాక జనరాశిన్ ధర్మకీర్తిద్వయం
స్థిర మన్పద్ధతి రెండుదప్ప మఱి యేదీ మర్త్యలోకంబునం
దరయన్ శాశ్వత మన్న దిం కొకఁడు నీయందమ్యె సర్వం బవాం
తరలీల న్బెడనాభిధాన. ౪౮

శా. శ్రీమంతుండవు భక్తబాంధవుఁడ వృత్త్యస్తార్థసీమా మహో
ద్దామా బిడ్డలఁ గన్నతండ్రి వెద నిర్దాక్షిణ్య మింతేల యో
స్వామీ నీశరణాగతుండ నిఁక నాపైఁగూర్మి రానీ శివా
వామాంగా పెడనాభిధాన. ౪౯

శా. ప్రాలేయాచలకన్యకాప్రియ భవత్పాదారవిందార్చనా
లోలుండై హరి నేత్రపద్మమునఁ దద్భక్తిచ్ఛలాగాఁ బూన్చి త
త్కాలౌచిత్యము దీర్చికాంచెఁ గద నీకారుణ్యముం దా జగ
త్పాలుండై పెడనాభిధాన శివపూర్వస్వామ్యగస్త్యేశ్వరా. ౫౦

శా. ఆర్యాలోల మదీయవర్తనము సవ్యంబైనఁ గాకున్న నౌ
దార్యప్రక్రియ కేమి లోపమగు నర్థప్రాణము ల్రెండు నా
చార్యాధీనములే కదా తుదకు నీసందేహముం దీర్ప దు
ర్వార్యంబా పెడనాభిధాన. ౫౧

శా. ఏ నిన్నమ్మితి నమ్మినందుకు మదీయేష్టార్థసంసిద్ధి నీ

చే నేనాఁటికి నా నిదేమి పనిగాఁ జిత్తంబునం దోఁచె ని
త్తైనం బ్రాణము లైదు నీకొసఁగి నీయం దైక్యమేఁ గాంతు నా
రా నీతి న్పెడనాభిధాన. ౧౨

శా. పూర్వజ్ఞానము లేనివాఁడ నను సంబోధించి వేవేగ మ
ద్గర్వంబంతయుఁ గూల్చి భక్తినిరతుం గావించి రక్షింపవే
సర్వాభీష్టఫలప్రదాత వయి నాస్వామీ కృపాదృష్టిమైఁ
బర్వన్ శ్రీపెడనాభిధాన. ౧౩

శా. నీనామస్మరణంబె పావనముగా నిత్యం బ్రవర్తించు వి
జ్ఞానాత్ముండు కృతార్థుఁ డౌటరుదె దుశ్చారిత్రుఁ డైనం గళా
హీనుం డైనను ముక్తుఁ డౌఁ బరశివా యే త్వత్కథాసుధా
పానాప్తిం బెడనాభిధాన. ౧౪

శా. నీవొక్కండవు దప్ప నన్నెఱిఁగి మన్నింపంగ వేఱొక్కరుం
డేవంకం గలఁ డయ్య నా యెడల లేఁ డేవంక నీవింక న
న్నావంగాఁ దగుఁ బంకజాక్షులకు బాంధవ్యంబు నిత్యంబె సం
భావింపం బెడనాభిధాన. ౧౫

శా. నీసౌందర్యముఁ జూచి మోహినియునై నీ కేజవప్రేక్షణుం
డే సైరింపక మున్ను మానివనవాటిం గూడె నిన్నన్న పే
రాస ల్పాసటమై నటింప మునిభార్య ల్గూడి సేవించు నే
త్రాసంబా పెడనాభిధాన. ౧౬

శా. కైలాసం బనిశంబుఁ జేరుఁ సుమహాబ్రహ్మాండంబు నాపాదప
జ్జాలంబుల్ గడతోడు నీడలయి నీజాడం బ్రవర్తింతు రా
లాలిత్యంబు విచిత్ర మందు నిను నేలాగంచు నీక్షింపఁగన్
జేలా నా పెడనాభిధాన. ౧౭

శా. కాదే రోగికి మృత్యుసన్నిహితమై కన్పట్టునావేళ నా
నాదివ్యౌషధమంత్ర తంత్రముల నానాపత్ప్రహారంబు నా
నాదిప్రాప్త శివాక్షరద్వయి నదే నల్లిప్పు డీఁగాంతు నీ
పాదంబు న్పెడనాభిధాన. ౧౮

మ. తనకుం గల్గి గలంతకాల మెపుడున్ దానంబు ధర్మం బటం
చును బుద్ధింతయు లేక తాఁ గొనిన దుర్దారిద్ర్యముం జింత నే

సిననేమా నది శైల మేదినతుదిం జెంతింప దీపప్రకో
పనమూనా పెడనాభిధాన. ౫౯

మ. మును గావించిన పుణ్యలేశమున నేమో కూడుకే కాని స
ద్ధ్వని యోగంబున కందరాని ధన మన్వేషింపనౌఁ గాక చో
రనరేంద్రాజ్ఞలచేతఁ దక్కు నెడ నర్థప్రాణికి స్వస్తిక
ల్పన గాదే పెడనాభిధాన. ౬౦

మ...... హితకంఠభూషణము రం గుల్కితి తద్వల...
గణనం బైనవధూశిరోధి నెడలంగా ధర్మరాహిత్యమై
గుణముంటం దలకొన్న భాగ్యము దొలంగుంగాక సంధిల్లునా
ఫణిభూషా పెడనాభిధాన. ౬౧

శా. ధర్మం బర్జునభూమిభృత్తిలకమే తద్ధర్మరక్షాగ్రం బన
త్తిర్ధ్వవ్యూహనికృంతనం బగుట సాధ్యంబన్న నీ కింతకుక్
ధర్మంబన్నది యున్నఁ గాచికొను దత్యం బాద్యదేవాప్రభా
సర్వం బే పెడనాభిధాన. ౬౨

మ. అలసన్న్యాసికి లేదు తస్కరభయం బాభీతి సొమ్మున్నవా
రలకే వారిది లేమిగా దది దరిద్రప్రాణులం బైన ని
శ్చలనూ భక్తిధనంబుకల్మి ధనికు లన్యత్యం బదే నాపద
ల్వలగొన్నం బెడనాభిధాన. ౬౩

మ. అతిలోభిం గనుఁగొన్న యాచకజనం బాకాంక్షమై నర్థసం
తతి యార్జించు నె దాతలం గనిన పేదల్బంగి నీదర్శనో
న్నతి నింపొందు సమస్తభాగ్యశుభకందం బిందు కెందేది సం
ప్రతిచూడ న్పెడనాభిధాన. ౬౪

శా. శిష్టాచారములేల గ ల్గకుచి కక్షింపంగ యాపజ్జనో
చ్ఛిష్టగ్రాహికిఁ గల్గునెట్లు రుచి భక్షింపంగ నీరెండుఁ జెం
దష్టైశ్వర్యసమిద్ధభోగి కిల నీ యాశీర్వచఃప్రాభవా
వ్యష్టిన్ శ్రీపెడదాభిధాన. ౬౫

శా. ఇంటింటం జని వంటకంబు గొనలే కిట్టట్టుగాఁ బెంటలో
కంటం బంటను బట్టి గీరికొని సాయంబైన కాకంబులా
యంటంటం జెయివీచుచు న్మసఁగు నిత్యాశాశుచిగ్రాహి ని

...టూనా పెడనాభిధాన శివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౬౬

మ. కలకాలంబు గురూపదేశ విదితజ్ఞానంబులే కాత్మచం
చలమై విస్మృతిఁ జెందునప్పు డెదలో శంకించుమూఘుండు దాఁ
గలుపజ్ఞార్నెలకుక్కబౌవ్వ మనుసంజ్ఞం దెల్వి ముందున్నదే
ఫలమింతే పెడనాభిధాన. ౬౭

శా. నీసద్భక్తి విహీనులై తిరుగు దుర్నీతు ల్బుధి న్సోకుల
క్ష్మీసాంగత్యము గాంతురే నిజము గాసిందప్పి చింతిల్లకన్
భాసిల్లం గలదే యనాథలకు సౌభాగ్యంబు తత్సంగళ
ప్రాసంబై పెడనాభిధాన. ౬౮

శా. బాలక్రీడల కెల్లమూల మగు సంభావించి యూడించు నీ
లీలామానుషవిగ్రహంబు విధికేళి న్నిల్పుఁ జాలించినం
గీలూడం బడు జంత్రపుంబ్రతిమమాడ్కిం గ్రాలు నీవేతగుం
బాలింపం బెడనాభిధాన. ౬౯

శా. తోఁడేల్గన్న మృగంబులట్లు మది...........
లాడింపంగ నెఱుంగలేక యము డాయంబోవు మర్త్యాళికిం
జూడం జుట్టము మ్రొక్కదైవము మదిన్ శోధింప నీకంటె నె
వ్వాఁడీవే పెడనాభిధాన. ౭౦

మ. సకలాఘర్మతరంగసంగతము సంసారార్ణవం బందుఁ బాం
దికగా మత్తిలి యున్న చిత్తి మనురక్తిం జేసి వైరాగ్యమా
ర్గకళావ్యక్తి నెఱుంగ నీఁగకును సౌగంధ్యంబు సొంపౌ నె ద
ర్పకభంగా పెడనాభిధాన. ౭౧

శా. ఎందుం దోడయి నిల్చియుండఁ డరి నీవెందున్న నీయందె నా
డెందం బిందుకు సందియంబువల దుండె న్భవ్యత్వత్పాదమిం
పొంద న్నట్టుచు బాసచేసెద నిదే యూహింప నీకాళ్ళకున్
బందం బౌ పెడనాభిధాన. ౭౨

మ. ధరఁ బుట్టింపఁ గరంబుఁ బెంప ననుసంధానంబు గావింప నే
ర్పరివై సర్వ మనుగ్రహింప ననుఁ బ్రోవన్నీ కసాధ్యంబె యిం
దరవిందప్రభ చిత్రభానున కనాహ్లాదంబె నాతండ్రి నీ
వరవుండం బెడనాభిధాన. ౭౩

మ. కుడికన్నంబుజబాంధవుం డెడమకన్నో కాహితుం డగ్గిక
న్నడుమన్నిక్కిలికన్ను నం దొకట రెంట న్మూట ముచ్చెయ్యులిం
పడరన్నిగ్రహమున్ దనుగ్రహమునం దైక్యంబు సంధింతు చే
డ్పడు వేళం బెడనాభిధానశివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౨౪

మ. కడు వేగన్ గుడిఁ జొచ్చి గుగ్గులువు నిలింగం బ్రోక టక్షానె ని
న్నడి లోఁగొన్నమహానుభావునకుఁ గైవల్యంబు ముందెప్పుడం
చడుగంగాఁ బనియేమి తక్షణము వశ్యం బౌటయే గాక చొ
ప్పడకున్నే పెడనాభిధానశివపూర్వ- ౨౫

మ. చనుచో నల్లకపట్టి తెచ్చి మధురాజ్యక్షీరము ల్వోసి పెం
చినసర్పంబు విషంబు మాననిక్రియన్ శీలంబు లెన్నెన్ని చె
ప్పిన మూఢుండు (నిజంబు) గన్గొనఁడు తద్వృత్తంబు లానైజక
ర్మనిరూఢిం బెడనాభిధానశివ- ౨౬

శా. ధీరోదారగభీరవాగ్జ్ఝుర ... ... ... ... ...
... ... ... ... ... ... ... ... ... ... గానోపుకా
వేరీవారి మునింగియున్నశిల వృద్ధిన్మెత్తనౌనే కృపా
పారీణా పెడనాభిధానశివ- ౨౭

శా. అర్వాచీనవటద్రుమూలఫలవిద్యామూర్తి భాస్వన్నిజా
శీర్వాదస్థిరవర్ధమానమునిరాజీజ్ఞానదీపాంకురా
ఖర్వస్ఫూర్తి సమస్తలోకహితభక్తవ్రాతహృద్వర్తిదృ
క్పర్వా శ్రీపెడనాభిధానశివ- ౨౮

మ. తనుపెన్నంటఁ గడంగివచ్చు యముపంతం బంత దూలించి ని
న్ననుఁగుంగౌఁగిలి లోఁగొనం గనిన నిత్యానందుని న్మానినం
దనునిం గాచి పదాహతిం గెడపి తౌ దండాయుధు న్నాధుమా
ర్గనిరోధుం బెడనాభిధాన- ౨౯

మ. కడలిం బుట్టి దివంబు ముట్టి కడిమి న్గన్పట్టి జేజేల ని
ల్లడలెల్ల న్విడఁగొట్టి మిట్టిపడు నా కాకోలముం బట్టి నే
రెడుఁబండుం బలెనొత్తి పట్టి విగతార్తిం గ్రోలి తింత్రైన వె
ల్వడనీకం బెడనాభిధానశివ- ౩౦

మ. మదమాతంగబలాంతకారి చటులోన్మాదంబున న్మున్ను ద

న్నెదురుం గానక నీమకయ్యమునకై యేతేరం బోకార్చి నే
ర్పొదవం దాల్చి తదాజినంబు కృతకృత్యుం జేసితో వానిం జే
వదలిర్పం బెడనాభిధానశివ- ౮౧

శా. ఔరా తారకుం డల్గి సర్వ మెడసేయం గల్గి పెంజివ్వ కిం
పార న్నిన్ను మగంటిమి న్నగడి నిన్నెప్పె వెల్గి చల్లాఱెం దా
నాఱంబోయిన దీపమోన భవదీయంబైన కౌమారశం
పా రోచిం బెడనాభిధాన- ౮౨

మ. సురసంఘాత విఘాతనవ్రతపటిష్ఠుండైన యయ్యంధకా
సురు విధ్వంస మొనర్చి (యంత) దిగధీశు ల్పూర్వసామ్రాజ్యసం
భరణు ల్గా నభయప్రదాత వగుచు న్భాసిల్లితో లోక భా
స్వరలీలం బెడనాభిధాన- ౮౩

మ. రథరథ్యద్విరథాంగసారథిధనుర్బాణేషుధిజ్యాళియా
పృథివీ వేదరవీందువాక్పతిసురాద్రిశ్రీవధూనాథవా
ర్నిధిభోగీంద్రులుగాం బురత్రితయము న్నిర్జించు నీచర్య లు
గ్రధురంబుల్ పెడనాభిధానశివ- ౮౪

శా. గాంగేయాచలచాప నీకొడలు సైగంగన్నం గన్పట్టు నీ
లింగాంగిం గనుచో మొఱంగెడు పాళిం గొంద అజ్ఞాను లే
నుంగుం గన్గొను కుక్షలుం బలెను మన్ను న్నిన్ను నీవెన్నంగా
వంగా నోం బెడనాభిధాన- ౮౫

మ. శివనిందాపరులైనవారికిది భాసిల్లంగ దృష్టంబటం
చవలీల న్మనుదీక్షితుం డఘపురాధ్యక్షుండు దక్షుండు ము
న్నవలాలాయుతమైన గొఱ్ఱెతలతోడం గుండగా నున్న మా
న్పవశంబే పెడనాభిధాన- ౮౬

మ. సుమనస్సుం డొకవేళ నాత్మితమనస్తోకంబుగా ముట్టిన
న్విమలజ్ఞానము గోలుపోయి నినుగా వేఱెందు చేపట్టునే
నుమనస్సింధువు నైజ మొందదె పిషార్చుల్ గ్రమ్మఱం బుట్టి తం
త్రమఖేశా పెడనాభిధానశివపూ- ౮౭

మ. మలదేహు ల్పది వేలు గూడినను సామ్యం బొందురే నిత్యని
ర్మలచిత్తుం డగు న్యోక్తభక్తునికి సామాన్యంబు పో దున్న ము

స్నలరాయంచ కనంగుపుల్గులు సమం బౌనయ్యె వేఱొండనా
వలదింకం బెడనాభిధానశివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౮౮

శా. నీలగ్రీవ మహానుభావ త్రిజగన్నిర్మాణపారీణ శ్రీ
కోలాహార భుజంగహార నగరాట్కోదండ సంపోషితా
భీలాంభోజభవాండభాండ సదరీభృద్వల్లభస్నేహాకృ
త్పౌలస్త్య పెడనాభిధాన- ౮౯

మ. బగుతుం డెంతయు నాజవంజవ సుఖభ్రాంతిం దగుల్కొన్న నీ
జిగి యజ్ఞానముగాదు వాని యెడ కౌచిత్యంబు గాదేని పై
నిగుఱుల్ గప్పిన నిప్పనందు సెకలేనేలేదె నాసామి నీ
వగపేలా పెడనాభిధానశివ- ౯౦

శా. ప్రాదుర్భావ వివేకమర్కటకిశోరన్యాయ మింపొంద మీ
పాదాబ్జంబులనంటి జంటగను శేవన్మామనఃపుష్ప మా
మోదం బైనది యందుఁ బొందుగఁ జిదాభోగంబు నీకెందు కీ
వాదంబో పెడనాభిధానశివ. ౯౧

శా. పూనన్లేద బిడాల మార్జశిశువుం బొందానె నాపిల్లలై
తేనతీఱునఁ ద్రిప్పినం దిరుగు నింతేకాని నావల్ల నే
మౌనయ్యా ననుఁ గన్నతండ్రి విలఁ జోద్యంబే మదిన్నీ కుమా
ప్రాణేశా పెడనాభిధానశివపూ. ౯౨

మ. పలుమాఱుం బలుకం బనేమిపుడు నా భాగ్యంబహో దేవ భూ
తల నిత్యోత్సవ నీవు నేననెడి భేదంబూడ్చి నిన్నాటపా
టల ముప్పూటలు గొల్చెదన్ భ్రమరకీటన్యాయసంసిద్ధి తా
వలమయ్యెం బెడనాభిధానశివ- ౯౩

మ. ఘటజన్మార్చితపాదపద్మ నిజభక్తస్వాంతరాజీవ వి
స్ఫుటలీలామణిసద్మ సంహృతజనస్తోమాతిదుర్దాంతహృ
జ్జటిలచ్ఛద్మసమస్తయోగి సుమనస్సంవేద్య విద్యుజ్జటా
పటలీభృత్పెడనాభిధానశివపూ. ౯౪

మ. శ్రవణానందముగా భవన్మహిమ లశ్రాంతంబు నే వింటి నీ
నవహేలాకృతి లోచనోత్సవ ముదీర్ణం బైతిగం గంటి మ
ద్భవబంధంబు విడంగఁ గొంటి నిను నీ భక్తుండనై యుంటి గా

రవ మబ్బెం బెడనాభిధానశివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౯౫

మ. మొదటం దెల్విని గొంత ముందెలియ కేమో కొంత భూషించితి
స్తది దూషించితి నిన్ను నేమయినను న్నష్టించు టర్హంబు మ్రొ
క్కెద నే దాసరితప్పు దండమున నా కీడెంచి మేలెంచ సం
పడగల్గుం బెడనాభిధానశివ. ౯౬

మ. నతపంతాన భవత్ప్రసాదమునఁ జూర్ణ ప్రాయమై మత్పురా
కృతదుష్కర్మచితాన మంతయుఁ దొలంగె న్నిత్యలింగార్చనా
రతి సాఫల్యముఁ జెందె నామతిఁ బునర్జన్మం బలభ్యంబు సు
వ్రతినైతిం బెడనాభిధానశివ. ౯౭

శా. నావృత్తాంతము విన్నవించితి సకృత్సన్నింబాత యాలించి తీ
వావంతైనఁ గొఱంతలేదు కడుమే లయ్యె న్నరేకాక నీ
సేవ న్నుస్థిర మైన ముక్తి నను డాసె న్నీవు నుం దోడుగా
రావచ్చుం బెడనాభిధానశివ. ౯౮

శా. ప్రారంభంబున ని న్నగ్ర్తీశ్వరునిగా భావించి నేఁజెప్ప నో
ప్పారం బూనిన నీసుభక్తిశతకం బయ్యెం బ్రపూర్ణంబు చే
తోరూఢి మఱి చిత్తగించి ముదితాత్మంజేయువే సన్నుతా
పారీణా! పెడనాభిధానశివపూ. ౯౯

శా. ఎన్న న్వాక్కుల సన్నుతింతు నను టింతేకాని తత్కౌశలం
బెన్న న్నీస్తుతి గాదె కాన మఱి నీకే చెల్లు నిందెట్టిత
ప్పున్నన్నన్ను క్షమించి కాచుకొనునుద్యోగంబు దూరీకృతా
పన్నార్తా పెడనాభిధానశివపూర్వస్త్వాద్యగస్త్యేశ్వరా. ౧౦౦

శా. భావింపఁ జనులెల్ల నీభువి భవద్భవ్యాభిధానాంకితం
బైవాక్చాతురి మీఱి సుస్తుతిహితం బాచంద్రతారార్కముఁ
... ... ... ... ... ౧౦౧

శా. శ్రీమంతు ల్మతిమంతు లుజ్జ్వలయశశ్శ్రీనాథసీమంతినీ
సామంతుల్ ఘనుశౌమరీనగరసంస్థాను లసదావృత్తినీ
నామోచ్చారణనిష్ఠఁ జేసి మఱి దీనత్రాణపారీణతా
ప్రాముఖ్యు ల్పెడనాభిధానశివ. ౧౦౨

శా. శ్రీయుం జేయును బాపు నాపదల నుర్వీన్నిమహాప్రార్థనం

బాయుర్వృద్ధి యశస్సమృద్ధి హితవిద్యాబుద్ధిసంశుద్ధి ని
శ్శ్రేయస్సిద్ధి యొసంగుఁగాత నిరత శ్రీరస్తు మత్సంగత
ప్రాయస్తే పెడనాభిధానశివ. ౧౦౩

శా. చిల్లీలాకృతి మల్లికార్జునకృతి శ్రీపండితారాధ్యహృ
త్ఫుల్లాంభోజవిహార భూరివిలసత్ప్రేమ్ణంధయస్వామివై
మల్లంపల్లి వసించియున్న త్రిజగన్మాన్యుండ వీవందు సం
పల్లీనా పెడనాభిధానశివపూర్వ. ౧౦౪

శా. గంగాభోగవతీభుజంగ భుజగగ్రైవేయకోత్తుంగ సా
రంగాస్వప్నవిపక్షభంగ కరసంప్రాప్తైకసారంగ సా
రంగాంక ప్రథితోత్తమాంగ మృదుసారంగీదృగార్యాపరి
ష్వంగాంగా పెడనాభిధానశివపూర్వస్వాద్యగస్త్యేశ్వరా. ౧౦౫

మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యవిరచితము.

సం పూ ర్ణ ము.

ఈశతకము

జగ్గయ్యపేఁటనివాసులు బ్ర॥ ములుగు వీరభద్రశాస్త్రిగారిచ్చినది.

శ్రీరస్తు.

# 3. మన్నారుకృష్ణశతకము.

పైఁడిపాటి వేంకటనృసింహాకవి.

---

## సీసపద్యములు.

### (1) స్తుతిదశకము

శ్రీరుక్మిణీరమాక్రీడాకళాసత్య సత్యభామామనోజలజమిత్ర
మిత్రవిందాధరామృతపానచాతుర్య తుర్యకాళిందీనదీప్రసంగ
సంగమసిపుణలక్షణాలక్షణాధీన ధీనయనాగ్నజితీప్రసాద
సాదరసల్లాపజాంబవతీలోల లోలదృగ్భద్రాముదాలవాల
వాలఖిల్యాదిమునిసంస్తవప్రభావ, భావమున నెంతు నిను విష్టపప్రచారుఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧

పద్మావతీమనఃపంకజసారంగ రంగదంభోధిపర్యంకమోద
మోదకభుక్తాతసాదరసాంగత్య గత్యంతరాభావఖచరరక్ష
రక్షశ్చమూమహారణ్యపావకకీల కీలాలభృత్తుల్యనీలవర్ణ
వర్ణమాలాజమోదీర్ణమంత్రాధార ధారణాయోగమేధావివరద
వరదయామతికుజనధూర్వహామునడువ, నడున వేమందకని వేఁడుపుడమి నెంతుఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౨

ప్రకృతికార్యేతరప్రబలనిత్యానంద నందనీకృతశతానందకామ
కామాదివర్గతమోమహితాదిత్య దిత్యపత్యసరోవదీననాగ
నాగలోకవిభుత్వభోగభోగిశయాన యానవేగఖగాధిపానిశాశ్వ
శాశ్వతవసుగుణైశ్వర్యదనామాంక మాంకస్థలలితోత్తమాంగదేవ
దేవకీకుక్షివెడలి వీతెక్కుపరిగ, పరిగనని వేఁడురుద్రాదిసురల నెంతుఁ, జారు.

నిఖిలవేదాంతోపనిషదర్థసంభావ్య భావ్యతీతశుభాశుభద్వయజ్ఞ
యజ్ఞపర్యవసానహవ్యవపాహార హారకుండలభూషితాంగబృంద
బృందారకాష్టదిగీశరక్షణదక్ష దక్షాధ్వరాహిత దైవమాన్య
మాన్యత్రిభువనసామ్రాజ్యసంపద్భోగ భోగసంభృతపరిస్ఫుటమహీన
హీనమతివత్సబాలుర నెత్తిదాఁచి, దాచియుత నైతినని వేఁడుధాత నెంతుఁ, జారు.

విశ్వసృష్టిస్థితివిలయకార్యనిదాన దానకృజ్జనకల్పతరుసమాన
మానసపూజావిధానహృష్టస్వాంత స్వాంతరింద్రియజిదార్యప్రణామ
నామజపావృత్తినీమవచోవాన వాసనాత్రితయనివారచతుర

చతురంతజాతిసంస్కారపరిష్కార కారణాచార్యయోగ ప్రసిద్ధ
సిద్ధవందితచాలవర్ణించిమరల,మరలఁదెలిసితినని వేఁడుముఘువుఁ దలఁతుఁ,జారు.
గంగానదీజన్మకారణపదపద్మ పద్మామనోహరావచితిధిషణ
ధిషణమంత్రేతరదితిజభంగవిచిత్ర చిత్రాంశుతేజోవిశేషబీజ
బీజవత్పోషితనానాజీవపరివార వారణేంద్రఘనస్తవప్రియాత్మ
యాత్మకళాలోకనాశ్యతుర్యాసన్న సన్నహానాసురసైన్యహరణ
హరణరేంద్రార్చితశ్రీపదారవింద,విందవైతివియని వేఁడువిమురు నెంతుఁ,జారు.
ఉభయపార్శ్వవిభాస్వదుదధికన్యాగోత్ర గోత్రజేశస్తుతఘోరకర్మ
కర్మత్రయీబద్ధకవిమానసాసాధ్య సాధ్యచారణసమర్చ్యా ప్రసన్న
సన్నద్ధమధుదైత్యసముపేతసంగ్రామ గ్రామణిగుణశార్ఙ్గ నామధర్మ
ధర్మాదిపూరుషార్థప్రదతాత్పర్య పర్యంకకృచ్ఛేషఫణికులేశ
లేశమునునిన్ను వివరింపలేకనాఁడు,నాఁడునవ్వుదునని వేఁడునరుని నెంతుఁ,జారు.
సనకాదిమునిమనశ్చరదంఘ్రిరాజీవ జీవతనుత్రయస్థిరనిశాంత
శాంతమానసజనైకాంతదృక్సుముదిత ముదితానుసంధానమునివితాన
తానగానచణత్రిదశమానియోగార్హ గార్హపత్యాద్యగ్నిగతవపాద
పాదసంక్రాంతదిక్పతికిరీటస్తోమ సోమసూర్యగ్రహాసురుచిరాక్ష
రాక్షసాంతకదివ్యవిగ్రహాఖసూచి, సూచినట్లెంతుననినభీష్మునినుతింతుఁ,జారు.
ప్రతిదినాకాంక్షితపద్మాస్వయంగ్రాహ గ్రాహపీడితగజకష్టశమన
శమననందనరిపుక్షయదిగ్విజయమూల మూలప్రకృతికార్యజాలఖేల
ఖేలాంతరాళస్థలీలాచిదాభాస భాసమానసువర్ణభావుకపట
కపటనాటకకృతోద్గత జగద్వ్యతిరిక్త రిక్తసాధువిపత్సరిత్సుతరణి
తరణినిభనీహితోక్తులవిరిసెఁదమము,తమముఖముగంటిననినయుద్ధవుగణింతుఁ,
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ.
శ్రీయాదవాన్వయశ్రేయస్సరోహంస హంసశీతాంశుదివ్యావలోక
లోకేశలీలావివేకకార్యవికల్ప కల్పద్రుసురధేనుకల్పదాన
దానవగణమహీంధరమహోగ్రశతార తారాభదధికణాకారకలిత
కలితమస్వాంతముష్కరదర్శనాభావ భావజముఖతనూభవనికాయ
కాయపరిదిగ్ధదుగ్ధప్రకాశమాన,మానసీసేవనిల్పునామానసమునఁ,
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦

## (౨) దాససంగతిదశకము.

వరదేవకీగర్భవారిధిద్విజరాజ ద్విజరాజగమనావతీర్ణభువన
వసుదేవకంససేవాతమఃపద్మాప్త పద్మాప్తచేటీతపస్సపర్య
కృతయశోదాకుచక్షీరపానాదర నాదరహాస్యానుమోదచిత్త
వర్ధితనందగోవత్సనానాభీర నాభీరణద్ద్రుహిణప్రసంగ
యాపదుద్ధారననుఁబ్రోవుసాపరాధి, రాధికాగోపనృపవధూరత్నజార, చారు
సాఁగి మ్రొక్కెదు భీష్మకనందనాలోల నాలోలవృత్తి నెన్నంగఁబోకు
గణుతింతు నినుఁ బాతకస్పర్శనాహీన నాహీనకృత్య మెన్నంగఁబోకు
కీర్తింతు రక్షితకృష్ణార్జునాక్రూర నాక్రూరచేష్ట లెన్నంగఁబోకు
సేవింతుఁ గరధృతగోవర్ధనాచల నాచలచిత్త మెన్నంగఁ బోకు
మిట్టి వ్రాత్యుఁడ నాభాగ్య మేమొకాని, కాని నీసేవ నేఁటికి గలిగె నాకుఁ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౨

హాయిగాఁ గనవశంబే యుష్మదాస్యంబు దాస్యంబు సేయని తామసులకుఁ
దెలియశక్యమె భవదీయప్రభావంబు భావంబుచలియించు పామరులకు
వినుతింపఁ దరమౌనె వేణుభృద్వేషంబు ద్వేషంబుమదినొప్పు ద్రిమ్మరులకుఁ
బ్రాపింపనేర్చునే భవదవలోకంబు లోకంబునడకల ప్రాకృతులకు
ననఘ యీదుర్గుణములచే నలరు జడునిఁ, జెడు నిరర్థకు నను దరిజేర్చుటెట్లు
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౩

కృతిచెప్పు మని పల్లరింపనేచాలవా చాలవాచాలకశక్తి గలిగి
నావిన్నపముఁ గూర్మిమై వినఁగోరవా గోరవాకర్ణనకుతుక మెఱిఁగి
యనఘుఁ జేసితి నని యభయ మీఁజేరవా జారవామాక్షులసఖ్య మెఱిఁగి
ననుఁగొల్చి కడతేరినాఁ డని వాడవా వాడవాడల ముచ్చు జాడ లెఱిఁగి
యిట్టిచాతుర్యతుర్యము లెఱిఁగియున్న, యున్నతస్థాన నాదైన్యముడుపఁగదవె
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౪

సకళత్రపుత్రవంచకుఁడ మన్మేలుకో మేలుకోయని దయామృదులహృదయ
గతజన్మకర్మపీడితుఁడ నన్నాదుకో నాదుకోరికలిచ్చి నలిననాభ
కన్నతండ్రివిధంబు నన్నుఁ జేపట్టుకో పట్టుకోకలు మొలఁగట్టుశౌరి
పూతచిత్తునిఁ జేసి పుణ్యంబు గట్టుకో గట్టుకోమలపాణిఁ గట్టినహరి
సేవకుఁడనంచుఁ బలుమాఱుఁ జెప్పుకుందు, కుందునామదిదైన్యంబునొందనీకు
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౫

పాలింప లేఁ డయా ప్రభు వెందు నీకన్న నీకన్న బిడ్డని వీఁక నెన్ను
పతితుండు లేఁడయా పరికింప నాకన్న నాకన్నమహినొప్పు నరులలోనఁ
బడుచున్న పాటు లెప్పుడుఁ జెల్పనా విన్న నావిన్నఁదన మింకఁ బోవఁజూడు
గతినీవె లేరికఁ గడతేర్పు నాయన్న నాయన్నమాటల న్యాయ మెఱిఁగి
యిది నిజం బని కరుణ నన్నేలితేని, కేనియగుసిద్ధంబు నీకథలానలేనె, చారుచం
వినిపింతునిదె నాకవిత్వంబు తాళరా తాళరాగైక్యనృత్యప్రమోద
నీవె దైవము నాకు నీపదమానరా మానరా జాగు రామానుజన్న
నాకింత కెన్నిజన్మంబులో యెంచరా యంచరాయనిసాదిఁ గాంచినహరి
ప్రబలతాపత్రయబాధల కోపరా కోపరాగస్వాంతకుజనదూర
యరసియిఁకనైన నామొఱ నాలకింపు, కింపురుషయక్షగంధర్వకృతసపర్య-
సిద్ధింపనేర్చునే శ్రేయోనిశాంతంబు శాంతంబు నావంటిచపలమతికి
సమకూడనేర్చునే సంపన్నిదానంబు దానంబు నావంటి హీనగతికిఁ
జేకూరనేర్చునే చింతావియోగంబు యోగంబు నావంటి భోగరతికిఁ
బొసఁగంగనేర్చునే భూతహితత్వంబు తత్త్వంబు నావంటి దైన్యకృతికిఁ
గాన నిటువంటి పతితుఁడనైన నాకు, నాకుజాతునికట్ల నీనామమబ్బెఁ, జా.
నీపార్శ్వముల రుక్మిణీసత్యభామలు భాసుల్లసితముఖులై వసింప
నీయోష్ఠమునఁ గరాన్వితవేణుకాండంబు కాండంబునించురాగమున నొప్ప
నీశయద్వయిని మానితశంఖచక్రముల్ చక్రము ల్వెలయు తేజమునఁ దనర
నీమేన నిర్మలహేమాభవాసంబు వాసంబు దీపించు వన్నెనలర
నుదుటఁగస్తురితిలకంబువొదలమించు, మించునీమూర్తిఁగాంచిసేవించువాఁడఁ-
భూషీకృతామ్నాయభావనాచరణము ల్చరణముల్వ్యత్యస్తసరణి నిలిపి
యశ్రాంతసంశోషితాభీరవంశంబు వంశంబు మోవిపై వఱలఁ జేసి
వర్షావసరచర ద్వారిదాబర్హంబు బర్హంబు మౌళి నేర్పడ ఘటించి
జలిభూభయంకర దేవతాసుముఖంబు సుముఖంబు నోరగా సొంపొనర్చి
నట్టి నీదివ్యమగు తేజ మసువియోగ, యోగవేళఁ గనంబడు నొక్కొ నాకుఁ
జారుతరమందహాసపోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౨౦

— (8) పితృమాతృదశకము. —

మొదలనె బ్రహ్మంబు పదునాల్గుభువనము ల్భువనము ల్పెంకిగాఁ బూనెఁ గుక్షి
నంతనే విభుఁ డాద్యుఁడై మహదాదుల దాదులఁగా స్వతంత్రత విధించె

గీవి నేమేధావి జీవపార్శ్వస్థుఁడై స్వస్థుఁడై వటపత్రశాయి యయ్యెఁ
జెలఁగి యేదేవుండు సృష్టిసంధాతను ధాతను నాభిపద్మమునఁ గాంచె
నట్టినిను దేవకిపిచండమందు దేవ, దేవ నవమాసములు మోచి తిరుగుటరిది
చారుతరమందహాస పోలంగారివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ..౨౧
శంఖచక్రగదాసిసాధనోత్తరములు కరములు నాలుగు పరిఘవిల్ల
ధృతకిరీటాధరీకృత భాస్వమస్తంబు మస్తంబు నిస్తులమహిమ నొప్ప
లలితరేఖాభాసిలక్షణాస్పదములు పదములు పల్లవప్రభల నలరఁ
బూర్ణప్రతీకస్థభూషానికాయంబు కాయంబు దివ్యమంగళతఁ దనర
నెసఁగునిటువంటినినుఁబురుటింటఁగన్న, కన్నతలిదండ్రులెంతసంపన్నులొక్కొ.
ప్రచలితహేమాద్రి పక్షావిశేషుఁడై శేషుఁడై పూనె నేజితజగాత్రి
విధినిశివేళ నుదధిఁ బాలిమత్స్యమై మత్స్యమై త్రిప్పె నేమహితకీర్తి
తరువంగఁ గ్రుంగు మంధానాద్రిఁ గూర్మమై కూర్మమై మోచె నేధర్మవర్తి
యతలస్థమహిఁ దిరస్కృతసోమఘృష్టియై ఘృష్టియై యెత్తె నేస్పష్టమూర్తి
యట్టినినుఁగొంచువసుదేవుఁడతిరయమున, యమునదాఁటిన్రేపల్లెకునరుగుటరిది
ముందఱ నిడుకొని ముదుక నేర్పరిపాటి పరిపాటి తైలంబు శిరమునంటి
యూరువులందిడి యుదకశీకరములఁ గరములు సున్నితోఁ గలయ బులిమి
మృదులోష్ణధూతహారిద్రకృజ్జలముల జలముల దోయిట జలకమార్చి
కడు వేగముగ మేనితడిని బయ్యెదనంట నెదనంటఁ జేర్చి పెంపొదవనొత్తి
కుత్తుకకు డాయఁ జేతుల నెత్తిపట్టి, పట్టివని ముద్దుగొను తల్లి భాగ్యమే మొ-
నిటలస్థలిని జక్కఘుటియించుఁ గావునఁ గావునఁ బోరిడి కలఁగు వేళ
బొమలక్రిందున రేఖ నమరించు భసితంబు భసితంబు కడు దుళ్ళి పడెడు వేళ
నొక చెక్కిటనె రక్ష నుంచు నంజనముచే జనముచేకొని ముద్దుగొనెడు వేళ
మొలత్రాట నింగువ ముడిచిన ముడివెట్టు ముడివెట్టిపురుడంటి బడలు వేళ
నందసతియిట్లునినులోచనములఁగాంచి, కాంచినవధూటికధికంబుగాఁగఁ బెంచె-
ప్రక్కలో నిడుకొని పలుమారు జోకొట్టి జోకొట్టి పుణుకుచు జోలపాడుఁ
బోరుపెట్టిన భుజంబునఁ జేర్చి చిచ్చోసి చిచ్చోసి యని వ్రేళ్ళఁ జిచ్చుకొట్టు
హాయి రేయనుచు నుయ్యాలనుంచి లాలించి లాలించి మెల్లమెల్లనఁ గదల్చు
బూచివచ్చెనటంచు బుసపెట్టి బెదరించి బెదరించి మీఁగాళ్ళఁ బెట్టియూఁచు
నిన్ను నిన్నివిధంబుల నిద్రఁబుచ్చి, బుచ్చిశిశువంచుఁ దల్లిపాలిచ్చు లేపి, చా.

వనమాలికే వలార్భకుఁడనంజనుబాలుఁ జనుబాలు గుడుపవే సమయమెఱిఁగి
వినఁజాలఁ బ్రొద్దెక్కె ననుచు నీవెన్నఁగా వెన్నఁగాచిన నేత నన్నమిడవె
లీల నుయ్యెలఁ బవ్వళించి పెంపొందునగాఁబొందుగానిఁకని ద్రపుచ్చఁదగదె
తడవాయె నిద్రించి తాళఁడాఁకలికిఁనో కలికి నేర్పున మేలుకొలుపఁగదవె
యనుచునందుండునీతల్లిననుచుటప్ప, టప్పటికిఁనెన్నఁగాంచుమోహమునఁగాదె-
నునురావిరేక నెన్నుదుటిపై నలకల నలకలాపాగ్రణిమై మెలంగ
నురమునఁ బచ్చల నొప్పి యొప్పులెగోరు పులిగోరుపతకంబు పొంకమలర
నడుమున మణివితానపు మెఱుఁగంటుల గంటలమొలనూలు గల్లురనఁగఁ
దళతళదివ్యరత్నప్రభావలయము ల్వలయముల్ హస్తాగ్రములఁ జెలంగఁ
దనరునీజానుయానంబు తల్లిచూచుఁ, జూచుకంబులఁ బాలిచ్చిచొక్కఁగాదె-
కుడువరాచను బువ్వగడియలోనుడుకు నేనుడుకు నేర్పుననూఁదియిడుదు ననుచు
మీఁగడపెరుఁగుతో మెసవుమోగిరము వేగిరము వేడుక సుభాకృతియటంచుఁ
జెచ్చెర భక్షింపు చేకొని యీవెన్న యీవెన్న నేల నన్నేప్పు డనుచుఁ
ద్రాగురా నునుపంచదారతో నీపాలు నీపాలు సుబ్బిలేఁబొప యనుచు
నిత్యమునుజిన్నిపాయపునిన్నభూత, భూతదయగల్గుజనయిత్రి బుజ్జగించుఁ-
శింశుమారస్థ దివ్యాంశువిగ్రహముల గ్రహములఁ దారల రాశికములఁ
బూర్వదిక్పాలాదిపుటభేదనంబుల నంబులఁ దనరు సప్తార్ణవముల
భూజలాగ్ని మరున్నభోభూతగణముల గణముల దిశల నాకాశచరుల
నతలాద్యధోలోకగతఫణిసత్వముల సత్వముల జంగమస్థావరముల
మృత్స్నఁగనుమఁచునీవునోరెత్తఁగాంచె, గాంచనాంశుక జననినీగర్భమందుఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౩౦

—(4) బాలదశకము. —

నరుల కిందలిజీవనంబులు భంగముల్ భంగము ల్జీవనప్రతతియందుఁ
జరము లిందలి గోవృషస్త్రీపురత్నము ల్గత్నము ల్గన నచరంబు లందు
నమృతాప్తికిందు ననాయాసమథనంబు మథనంబు లమృతసంప్రాప్తికందు
నిందవస్థలమూఁట నంబ్రాశ్చర్యలు చర్యలు రెండవస్థల నెయుందు
ననికదా వార్ధిఁదొఱఁగిబాల్యమునఁబాడి, పాఁడిపంటలుగల్గు వ్రేపల్లెనుంట
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౩౧

తైత్తిరీయప్రసూతజ్ఞుని సారెకుఁ సారెకుఁ దోలువ్రాల్తఁ జప్పరించి
పిదపఁ దజ్జనయిత్రి పృథుకుచాహారంబు సారంబుగలతనుస్తన్యమూని [వి
యుభయసంధ్యలయందునుస్గునాముదముతోముదముతోఁ జనుబ్రాలుపిసుకఁ ద్రా
తూర్ణదూరీకృతాజీర్ణవికారంబు కారంబు వారసంగతిని గ్రోలి
యలరెతివిగాదెశశ్వచ్ఛివానుభవము, భవముగలవారలకుఁగదాప్రాప్తమగుట-
నులుకకంకటిఁ బ్రోత్రియులఁ గూర్చునెస్సుది నెస్సుది వటపలాశస్సుఁ దలఁప
వెసనెడఁ జనుబ్రాలుగుడుచుఁ దానుడురుచినుడురు చిక్రతువపాహుతిదలంప
వాభీరజనమనోహరణమూనవలీల నవలీల లసి విభువ్యక్తి దలఁప
వధిగతదధిభాండ మథనస్వనంబున నంబునన్నోగ్ని రావంబు దలఁప
వంబపతిభక్తిచే నలోపంబునందు, నందుసంప్రీతి గనుటవిన్నాందె మఱపు-
వరకుంతలాళిభాస్వన్ముఖపద్మచేఁ బద్మచేఁ గడు నొత్తఁబడిన వెవ్వి
పావనకృత్తుంగభంగత్వగంగకు గంగకుభవజనకంబు లెవ్వి
యచలితయోగియోగానుసంధానప్రధానప్రచారంబు లైన వెవ్వి
సకలవర్ణాశ్రమాచార విస్రుతులందు స్రుతులందు నృత్యంబు ప్రాక్తనెవ్వి
యిట్టి నీపాదములు నందునింట బెదరి
బెదరికని తప్పటడుగులు వెట్టుటరిది, చారు. ౩౪

అన్ను పాలిప్పుడిస్సుని పటాంచలముఁ జంచలము చెందఁగఁ బట్టుసమయమందు
నస్సు వెన్నయొసఁగు మనినుంఖదండంబు దండంబునిడి పట్టుతఱిని మఱియు
నవ్వపెట్టవె బువ్వ యని లీల వ్రేలిచే వ్రేలు చేకొని పట్టువేళయందు
నప్పచ్చి దే తల్లి యని శుభాంకరములు కరము లడ్డమువట్టు కాలమందు
నిట్టినీశైశవక్రీడలింతి యెన్ని, యెన్నిపనులున్న మానినీయిష్టమొసఁగుఁ, జారు.

సతతభక్షితమఘాహుతిసరసాన్నంబు సన్నంబుగాఁ దిన సరణిమొసవ
సర్వవేదాకృతి శ్వరపలుకులు పలుకులు గడుముద్దుగులుకఁ బలుకఁ
బ్రాణ్యంతరనుగత పాదపల్లవముల లవములగతి వీథి లగువులెత్త
శ్రుతిరవాకర్ణనశ్రుతివల్లవార్తల వార్తల సార్థక్యవ్యక్తి వినఁగ
నేర్చుకొను టద్భుతము గాదె నీవు మంద
మందచర్యలఁ బ్రాకృతుమ్మాడ్కిమెలఁగి, చారు. ౩౬

ఆత్మాలయము దాఁటునంతకు నడుగున నడుగు నవీనకుహాకతనిడుచు
నవలివీథికిఁ బోవునంతకుఁ బదమెత్తి పదమెత్తితిన్నగాఁ బాడుకొనుచు

నరసి నేస్తులఁ గూడునంతకు నల్లన నల్లనఁ గనువారి నడిగికొనుచు
నచటఁ బెన్నుద్ది యూరా నంతకు గొబ్బున గొబ్బునఁ గసరి కేగో యటంచు
నాటలకు వేఁట వెడలి ఘీయచుచునంత, నంతధూర్తశిఖామణివైతివౌర, చారు.

అన్న రా మనమాటలాడఁగఁ బోవలెఁ బో వలెవాటింకఁ బొసఁగదోయి
తల్లులు గనికొట్టఁ దలఁతురు మనముల మనములఁ గోపంబు మాన రెపుడు
వెన్న దొంగిలి తెత్తు విను మన కిరువుర కిరువు రథోదరం బీదినంబు
ఆటల కధికుల మయ్యు యీమందలో మందలోలార్భడింభకులకన్న
ననుచు నమ్మించి సకలగుణాభిరాము
రాముఁ దోడ్తొని రాజమార్గంబుసారవె, చారు. ౩౮

సంహిత విని ఘచోర్ఘుఁ బదక్రముల క్రమములఁ దప్పక ఘనను చెప్పి
సాము చూచి ప్రయోగసంహార మనువుల మనువుల స్మృతిరీతిమహిమ లెన్ని
క్రయవిక్రయస్థితు లని యాదివృద్ధుల వృద్ధులగతి వివరించి మించి
పనుల నన్నిటిఁ గాంచి బహువిధోపాయము ల్పాయముల్గల వారిఫణితిఁ దెలిపి
ప్రబలు నిను ముఖబాహూరుపాదజన్మ
జన్మబాలురు గని నిల్వఁజాల రెమటఁ, జారు. ౩౯

గళదచ్ఛదధిపయఃకణ మై వశీకర శీకరకణము నిరాకరించి
లవరజస్సహితావయవ మై విభూతిద భూతిదనర్చు శంభుని నెదిర్చి
చలదలకాస్య మై జలదపోతాంజనతాంజనగిరి శృంగ మపహసించి
నవనీతదిగ్ధమై పవిభవాభాసిత భాసితహరినీల మోసరించి
భువనమోహనమగునీదుబుతమూర్తి, మూర్తిమంతంబుఁజూపినాయార్తినుడుపు
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౪౦

## (5) చోరత్వదశకము.

ఉదయాది నేధనాఢ్యుల కైనఁ జిక్కని చిక్కని పెరుఁగు వాసింప జుట్టి
ప్రొద్దు జామైన నేపుణ్యుల కందని కందని వెన్న నింపొంద మెక్కి
మధ్యాహ్నవేళ నెమ్మది నట్టుగట్టిన గట్టినయంపు మీఁగడలు మెసవి
యపరాహ్ణమున నెట్టనై తడవారిన వారినంటని పాలు వడిగఁ ద్రావి
ప్రతిదినం బిట్టిచోరకర్మప్రసిద్ధి, సిద్ధవడసితి వో మంద నుద్ధరింపఁ
జారుతరమందహాస పోలూరి వాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౪౧

ఉట్టిఁగట్టిన వెన్న నొడియుచు నందక నందకధర కుండనడుము పొడిచి
పులుసైనదధి ద్రావఁగలఁగుచు గదిపంచ గది పంచదార నే కలయఁబోసి
కాఁగుభాండములమీఁగడ లంట లావఱి లావరి ధరవానిఁ బోవ నడిచి
కళకళఁబొరలు దుగ్ధములానఁదఱిగాక దరి కాఁక చన మధు వరసి నించి
శార్ఙ్గి నీవిట్టులనుభవించ వెయసాధ్య,సాధ్యకర్ముఁడవై బాల్యసమయమందుఁ, జా.
సమయ మెఱింగి వే చప్పుడు గాకుండఁ గాఁగుండలోఁ బాలు గఱచి త్రావి
పనులకై యొకబోఁటి చనుచోట నంతలో నంతలోలత వెన్న లరసి మ్రెక్కి
త్రచ్చుకవ్వము నిల్పి వచ్చుకాంతను గాంచి తనుకాంచిరవుఁడవైదధిని జుఱ్ఱి
పొరుగున కొకవ్రేత మెరవడి చన్నంతఁ జన్నంతమీఁగడఁ జాల మెసవి
గండిదొంగలకగ్రేసరుండవైన,వైనతేయాశ్వనాకర్షవసువుగొనుము, చారు.
చెలులు వ్రేఁకటి నెడశిశువులకాఁగిన కాఁగినపాలార్చి కాని కొనవు
ఎటు చలింపనితాఱి కెట్టిబా గట్టిది గట్టిది పెరుఁ గైనఁ గాని కొనవు
మిగులఁ గాఁగినపాలమీఁదఁ బాఁగనిపించు గనిపించుమీఁగడఁగానికొనవు
పెనుగానుచల్లలో మునుఁగక పైనిగ్గు పైనిగ్గు గల వెన్నగాని కొనవు
కోరుకులఁ జోరు లిటు దీర్చుకొనఁగఁగలరె
కలరె నీవంటి కన్నదొంగలు ధరిత్రిఁ, జారు. ౪౪
అంబతోఁ జెప్పెద ననుసారసాక్షిని సాక్షినిదోష్ఠాని చను మటంచు
మరలి వచ్చిన నిన్ను మర్దింతు ననుబోఁటి ననుబోటి నీకుఁ జక్కునెయటంచు
నిరుగువా రెఱుఁగఁ గు య్యిడు మచ్చెకంటిని గఁటిని నీపాడికలిమి ననుచు
నిన్నేమియనఁజాలనన్న కాంచనగాత్రిఁజనఁగాత్రివారంబుగొనక యనుచుఁ
దాషరి నీవిట్లు వ్రేతలతోడ మంద,మందలింపవె చోరకర్మముల వేళఁ, జారు.
తెంపరి గాకున్న సంపత్తి పెరుఁగునే పెరుఁగు నేఁటి కొసంగు పృథునితంబ
చెనఁటికిఁ బాఁడివృద్ధినిఁ బొందునా పాలు నాపాలు గావింపు నాగయాన
నింపురచ్చలలోన నీహిత వెన్ననా వెన్న నావశము గావింపు తరుణి
తిట్టి నన్నదలింపఁ బట్టకు మీఁగడె మీఁగడ గొనువాఁడ మీననయన
యని వ్రజస్త్రీల నర్థించి నెనరుగలుగఁ
గలుగని యుపాయముల మంద నలరితౌర, చారు. ౪౬
గోవత్సరావసంకులగృహాంతరములఁ దరములు గడచుపద్ధతులఁ జూచి
దంపతీకలహప్రకంపితాలయముల లయములఁ గనని లౌల్యమునఁ జొచ్చి

బాలవృద్ధార్భటిభయదమందిరములఁ దిరము లఘువ్యక్తి నరసిచొచ్చి
వ్యాకీర్ణనిత్యోత్సవశ్రీబవంతుల వంతుల నెన్నుచు వరుసఁజొచ్చి
యట్టిసందడివేళల నాడి పాడి,పాఁడి సకలంబుగొని కొల్లలాడితౌర, చారు.
దొరకొడుకై యుండి దొంగిల నేటికే నేటికేవలులమే నీకు మేము
పూని యేమిడలేము వానికోర్కుల మేలు కులమేలువాని కీగుణము గలదె
రట్టుచేయఁగనందఱము కాని వారమా వార మాఱడిచేయవలెనెయెపుడుఁ
గలఁచి హవ్యముల నెంగిలి చేయఁబాడియే పాఁడియేమర్యాద ప్రబలునింక
ననుచు వ్రేతలు దెలుపనీయంబ వారి,వారివారించు నేరనివాఁడవంచుఁ,జారు.
నిలయంబులనుజొచ్చు నేర్పుదొంగలయందుఁగలయందు నెన్నఁడుఁగానమనుచు
ననుపమాత్మ ప్రీతిసర్వాదనామునియందు మునియందుఁ జెప్పఁగావినమటంచు
సంచారచపలంబుశింపార్భకములందుఁ గములందు నేనాఁడుఁగనమదనుచుఁ
మిథ్యావచోభవాన్మృతముతో నెలయందు నెలయందు నేభంగిఁగలుగదనుచుఁ
బలుకు వ్రేతల యిండ్లలోఁ బాఁడినురల
మరలఁ జెలరేఁగి కొనవె డింభకులఁ దనుప, జారు. ౪౯
వెన్నలు దినఁ గాంచి వేవే కవాటంబు వాటంబుగాఁ జిల్కు వైచి యోర్తు
పెరుఁగు జుట్టుఁగఁ గని బిరబిర బరునెత్తి పరువెత్తి చెప్పఁగాఁ బఱచియోర్తు
మీఁగడఁ జెచ్చెర మెసవు రీతిని జూచి తిని చూచి మరిగినాఁ డనుచునోర్తు
పాలు ద్రావఁగ నోర్వఁ భరమై విలోకించి లోకించిదనుకంప లేక యోర్తు
తల్లి కడఁగి పనిను ఱోటఁద్రాటఁగట్టి,గట్టిపనిసేయదేచోరకర్మవేళఁ
జారుతర మందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ.౫౦

(6) జారత్వదశకము.

విలసిత కుందకుట్మలసుందరరదముల్ రదముల ముద్రిడఁ బెదవి నొక్కి
విస్ఫురత్తరముల ఓజతలికుచములఁ గుచముల జంకకుఁ గొనినఁ బట్టి
తొడలపై నిడుకొన్న వడిసాభిమానంబు......................
మొదట నిల్చిన మీఁది కెగసి లోనలుఁగఁగా నలుగఁ గాఢాలింగనం బొనర్చి
బాలుఁడని చేరు చెలులపై భ్రాంతిపడుచుఁ, బడుచుఁదనమున నీరీతిఁ బ్రబలితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ.
గోవులఁ గని భీతిగొనువానిగతి వేగ గతివేగమున వచ్చి కౌఁగిలించి
మేల దాఁచెదు పైఁట నిచ్చాళసఫలముల ఫలముల నని కుచంబుల గ్రహించి

బింబ మెంగిలి చేయఁ బిన్నవు గావింపు గావింపు మిదియని మోవిగఱచి
నీవిపీడె బిగింప నెత్తు నీమనుమని మనుమని... ... ... ... ...
లేని నెపములనిట్లుగల్పించికొనసరి,కొనసరి వ్రేతలమానంబుగొంటివౌర,చారు·

తల్లిదండించె నింతకుఁ గన్నులంగుమ రంగుదుకూలాంతరమున రమణి
నిదుర వచ్చెడి శయనింతు నంచలములోఁ జలను లో నెడలింపు చంద్రవదన
పతివచ్చునంతకుఁ బవళించి చనుగాఁడ చనుగాఁడవారిదే ఘనము కలికి
యీలు నేరలేనె పెన్నిరుల నొక్కడ నేఁడు కడనేఁడుగడ నేనె కంబుకంఠి
యనుచు నీరీతి సమయోక్తు లాడు దరసి
యరసి వ్రజమెల్ల జారశేఖరుఁడవగుచుఁ, జారు. ౧౩

పతి యూరలేఁడని పతిసినేఁ గలుగంగఁ గలఁగంగ నేటికే జలజగంధి
దొడ్డికిఁ జనిననాథుఁడు వచ్చునంతకు నంతకు నేఁ జాలనా లతాంగి
యలిగి పోయినమనోహరుని బిల్వఁగనేల వగ నేలలేనె నిన్నిగురుఁబోఁడి
వరుఁడు దూఱుట నన్యతరుణి గామించునే మించునే నీమాటచంచలాక్షి
చనుపబాలుఁడనాసురసప బంధ, బంధములనేసునని పల్లి ప్రబలితౌర,చా·

లలితరుగ్విజిత పల్లవిత తాపింఛంబుఁ బింఛంబు నొదల బిగియఁ జుట్టి
మృదులనాదసుధాఝరీ నిరర్గళమున గళమున వనమాలికలు ధరించి
రంగుబంగరుసాలు చెంగులు జారఁగా వారగా మెవలెవాటు వైచి
జనితామృతాధరం బనుపవడంబున డంబున వేణుకాండంబు నిలిపి
గాన మొనరింప విని తాళమాన మెంచి
యెంచి వ్రేతలు నిన్ను మోహించి రౌర, చారు. ౧౪

గోపికల్ గ్రుంకుచుఁ గొలనిలో నుండఁగా నుండగాఁ జీరల నొడిసికొనుచుఁ
దీరభూజము నెక్కి తెగడుసుందరులను దరులను జేరఁగాఁ దలఁచికొనుచు
నలయించునిన్ను మాయాత్తలాకులముగాఁగులముగాదనదెయాకొఱఁతననుచు
దిరుగ మాకిప్పు డంబరముల నొప్పింపు నొప్పింపవలదు నమ్మెప్పుడనుచు
హస్తములు మోడ్చి మ్రొక్కు రామాభిమాన
మానములుగాచి పటములు మరలనిడవె, చారు. ౧౫

నవరాగమకరంద విపులకుంకాసార కాసారముల జలకంబులాడి
కుంకుమాదిసరాగశంకితచిత్రాంశు చిత్రాంశుకముల నచ్చికధరించి

యనుపమానవవిగ్రహ ప్రభాధరణమాభరణమాలాగణం బరసి తోడివి
లీలఁ గస్తూరిచే ఫాలభాగములందు గములందుకొనుచుఁ జుక్కలఘటించి
పూతమానసలై గౌరిపూజ గూర్చి,కూర్చి నిన్ను వరింపరే గోపసతులు,చా.

మేఘవర్ణుని జూడవే ఘనసారమా సారమా యాపరిచ్ఛన్నుఁ డతఁడు
గోపరూపకుని గన్గొనవె హింతాళమా తాళమాతరమె దయాళుఁడతఁడు
కాంచనాంశుకధారిఁ గాంచవే తిలకమా తిలకమాననమునఁ గలుగునతఁడు
ఘనవేణునాదుని గానవే కుందమా కుందమా కనకున్నఁ గుటిలుఁ డతఁడు
మానధనహారియై యెట్లు మన్మనుచు, ననుచు గోపికలరయ రెనినుభ్రమించి
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౮

కోరిచేపట్టెనా గోపకుమారుండు మారుండనంగుని మూర్తిఁ జనఁడె
పాలించెనా శౌరి ప్రచలితోపవనుండు పవనుండు నలుగడఁ బరువులిడఁడె
నందనందనుఁ డేలెనా కలకంఠంబు కంఠంబు రాచి గద్గదతఁ బడదె
రక్షించెనా హరి రాకానిశాపతి శాపతిరోహితచ్ఛవిని గనఁడె
యంచుఁ దమలోన నెన్నుచు నధిగమించి,మించి వ్రేతలు నిన్ను మోహించిరౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౯

వెలఁదులు నీకు వ్రేతలకు నీ విరుగడ విరుగడగాని బంధురత నిలువ
బాలికాకరతాళఘటితిఁ ద్రికాలము ల్కాలముల్కాఁడిటెఁ గనుట దెలుప
భవదభంగభ్రూవిభంగవితానంబు తానంబుఁ బలుకు గాత్రంబు నొలయ
నన్యోన్యకంఠవిన్యస్తహస్తములు తమ్ములు గల మృణాళమ్ము లనఁగ
రాసమండలగతి వేణురావ మలర, మలరహితవృత్తి మధ్యముందలరితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౨౦

## (7) గోపాలనదశకము.

దధిభాండమథననాదమున దిగ్గన మేలుగన మేలుకని వత్సగణము విడిచి
ప్రబలుఁడై యలరారు బలరాముతోడనే తోడనే నెనరునఁ గూడి చెలఁగి
జనని గూర్చినపక్వముం గ్రొత్తనలరుచు నలరుచు లెన్నుచుఁ జలిది మెసవి
భువనమోహనరావమునఁ గరంబఱచుచుఁ బఱచుచుఁ గ్రేపులఁ బాయఁ ద్రోలి
బాలకులతోడ రా నీవు పసులఁ గాయఁ, గాయదూత్తమయులరితిగాదె మందఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౨౧

అపరంజిబంధసూత్రాగ్రంబు లాగుచు లాగుచు మట్టిచల్లడము దొడిగి
ధవళప్రభంబైన యవసరాసన్నంపు సన్నంపుజమిలికూసంబుఁ బూని

తలచుట్టురా నీలగళపింఛ మతిపూత మతిపూతశాలు రుమాలుచుట్టి
చులుకనిరత్నకంబళముతో వెలయింపు వెలయింపు కందువా మొల బిగించి
చలిది పెడచేతఁ గుడిచేతఁ జబుకుఁ జెలఁగఁ
జెలఁగునీగోపరూపంబుఁ దలఁచువాఁడఁ
జారుతరమందహాస పోలూరివాస
వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౬౨
బోదునఁ బెరిఁగి యేచీదరమొత్తని మొత్తనిపచ్చిక మేపికొనుచు
నీల నాక్రమించి లీల నేతేరఁగాఁ దేరగా వనములఁ ద్రిప్పికొనుచు
రిక్క వేయుచు నెచ్చరించి కామించఁగా మించఁగా నీరుద్రావించుకొనుచుఁ
దరులనీడలనుండఁ దరలించి మరలఁగాఁ మరలఁగాయుచుఁ బులినరసికొనుచుఁ
జెలఁగిగోవత్సములమందఁ జేర్చిమీఱు, మీఱువాఁణంబుగలమూర్తి సౌరు నెంతుఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౬౩
అరసిగోవత్సబృందాహ్వయోత్కరమొత్తి కరమొత్తి చీరి మూఁపురము లంటి
యత్తఱి నిలిచిన హస్తనీరజమున రజము నఖశ్రేణి రాచి త్రోచి
యాఁబోతుగిబ్బల నావుల యద నెన్ని యెద నెన్నిపనులున్న వదలి విడిచి
బెదరఁగాఁ గని పులి భీతినివృత్తికి వృత్తికిఁ దగు పోగ వేటు వేసి
కడచి యారీతిఁ గోవత్సగణము నేల, నేలవే యేటకేటికి నినుముడింపఁ, జా.
వానలఁ బెంపొంది వాడికి కలుకునఁ గలుకునఁ దనరారుఘాసచయము
మృదులతరంగకంపితతామరసములై రసములై తగునదీహ్రదగణంబు
వెలితి గన్పడని నీడల వెదచల్లఁగాఁ జల్లగాఁ దనరు వృక్షవ్రజంబు
పడుకవాసిని గనంబడు మెఱుంగుల మెల్లఁ గులమెల్ల నౌననుగోష్ఠవితతి
దనర నేవేళ నాశ్రితవనవసంత, సంతరింపవె గోవత్ససమితి నహహ, చారు.
ఆవులు సురధేనులట్లు పెంపెక్కుఁగాఁ బెక్కుగా ముప్పొద్దుఁ బిదుకువలన
నలరఁగా శైలంబు లట్లు మూఁపురములఁ బురముల వృషభము లొప్పువలన
వెలయఁగాఁ గోడెలు పులుల కవడి నొప్పి వడినొప్పినిడు అంకె వైచువలనఁ
దనరారఁగా నెలతఱుపులు కిరుల వైఖరుల యొయ్యారంబు గతులవలన
నౌరభవదీయపాలనోదారమహిమ, మహిమదోద్ధతిఁ బ్రబలించెమందపసులఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౬౬
అఖిలచరాచరప్రాణి జీవనముల వనములఁ దటభూమి ననుసరించి
మత్తరోలంబడింభకకదంబాలక పాలకగణముతో బంతిసాగి

వామహస్తములఁ గేవలత మానవరుచి నవరుచి పెరుఁగువంటకముఁ బూని
ముస్తునోరులు ముద్దముద్దకు నూరఁగా నూరుఁగాయల వ్రేళ్ళ నక్కఁబట్టి
యప్పశుశ్రేణిఁ గాచినడప్పియారఁ, నారగింపవెసరసంబులాడుకొనుచుఁ, జా.
గములు ధూమంబు గప్పినఁ గానక గానఁ గలంగుచుఁ గలియఁ దిరుగ
మృగములు పైఁబడసెగలవెంబడిఁ బడి బడి బడి మైఁగాల్ప నడవినరుగ
నురగులు బలుమంట లొడియఁగా నాకుల నాకులమున భీతి నరిగి చారఁగ
లలితవృక్షములు కీలాచయం బేర్చినఁ బేర్చినలతలతోఁ బృథివిఁదూరఁగ
నడరువనవహ్నిఁగ్రోలి నెయ్యంపునగోప, గోపరిత్రాణమొనరింపవేపరేశ, చా.
ఆజ్ఞానుసరణగోపార్భకరాజితో రాజితోత్పుల్లనేత్రంబుతోడ
గోధూళిధూసరాంకురకుంతలాళితో లాలితోజ్జ్వలనిటలంబుతోడఁ
గలితదండనదండకరతల పాళితోఁ బాలితోదార గోసంతతితోడఁ
బరిపంథిభంజన ప్రఖ్యాతికీర్తితోఁ గీర్తితోరుశరాంగమూర్తితోడ
సన్నమయ వేళఁ దర్శనాహ్వానశబ్ద, శబ్దముల మందకేగు నీసొరు నెంతుఁ, జా.
అఖిలవృక్షములు ఝుంఝామిలవేగత వేగతశాఖలై విఱిగిపడఁగఁ
జేరగరిల్లుటచే వీడి యాశల యాశలగని చేతనౌఘమేగ
జంతుసంతతి నేత్రసంఘాత మెఱుపుల మెఱుపులచే మిఱుమిట్లుగొనఁగ
వివిధనివాసముల్ వృష్టిసంపాతత పాతతమోజలప్లవము గాఁగ
నడరుపర్జన్యుఁ గని కేల నద్రిఁ బూని, పూనికల గోపగోతతిఁ బ్రోచితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౨౦

(8) దుష్టనిగ్రహదశకము.

వచ్చి విషస్తన్య మిచ్చిన భూతకి భూతకికోరక ప్రీతిఁ దునిమి
బండిరూపమునఁ బైఁబడిన నీచపలాది చపలాదిగుణులాత్మ జడియఁ ద్రుంచి
నిను జుట్టిపట్టి యెత్తినపవనాకారి నాకారిఖలులు వణంక నడచి
యలయులూఖలహతి నర్జునాగమముల గమముల నెట్టి పెకల్చి కూల్చి
తౌర నీకిట్టు లపకారులైనవారి, వారిజోదర వధియించి మీఱితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౨౧
కపటప్రచారంబు గని నందవత్సక వత్సకళేబరవైరిఁ ద్రుంచి
ఘోరాటవీస్థలి గోపశాబకమూర్తి బకమూర్తి నిర్గతప్రాణుఁ జేసి
యెద మృషాసంచార మెఱిఁగి విధూతాఘ ధూతాఘదనుజుని దునిమివైచి
కేళిమై సర్వగోపాలశేఖరగతి ఖరగతి నెదిరినఖలు నడంచి

యడరి యీరీతిమాయావ్రతైకలంప,లంపటలోనర్చ్ఛఖులుల(గూల్ప వెయదల్చి
చాపతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౭౨
నృత్యంబు ఫణముల నెఱపి పెక్కదలించి కదలించి కాళింగు గర్వమణంచి
కను సన్న చేసి తాక్షాని మహాబలుని చే బలుని చేత( బలంబు( గలన(గూల్చి
కని సుదర్శననామఖచరగర్వాహిని వాహినీశటమున దేహముడిపి
సఖుల ప్రుచ్చిలి మిం(ట( జనుశంఖచూడుని చూడునీపాటని కూడిత్రుంచి
శెలయువే దోర్బలత నెఖిలులనైన, నెనవారిని బ్రోచుటకై వధించి, చా.
జనకుని నీట దాం(చిన పాశకరుని కింకరు నకించను బదాక్రాంతు( జేసి
కొమ్ములం ద్రుమ్ము( దాక్షాను వృషభాసురు భాసురభుజశక్తి బడలుపఱిచి
కినిసి హయాకారకేశినామారాతి మారాతిసుందర నీరు చేసి
బాలుర( గలసి మాయాలోలగతి నాడుగతి నా(డు వ్యోమరాక్షసు వధించి
కలనతూపులలో( బరాక్రమనిరూఢి, రూఢికెక్కిన వసమానరుచిర తేజ, చా.
గరువంపురజకుని నరిభయాకరమున( గరసున నుత్తమాంగంబు చఱచి
యనిలోన( ద్రొక్కవచ్చిన మత్తకుంభిని గుంభిని యస్నువగా( గూల్చివైచి
మల్లయుద్ధమున ముష్టిచాణూరుని మూరుని గ్రహముల( బోరి చంపి
చేరి ముష్టాముష్టి సీరిచే ముష్టికు ముష్టి కుత్సితహాతి మొక్క చెఱిచి
దృష్టిపథమున(బడినయామష్టశతిని,దతినిబరిమార్చిదోశ్శక్తి(దనరితౌర, చా.
ఆజన్మశత్రు(డై యవని మ్లేచ్ఛుల రక్షసుల( రట్టడినేలు కంసు( జంపి
ముచికుందునేత్రాగ్ని మొనయుటపాయంబుపాయంబుగా( గాలయవనునోర్చి
కూక్ష్మసత్రాజిత్తు( గూల్చి సుస్తరగతి దరగతి( జను శతధన్వు( ద్రుంచి
యంతఃపురద్రోహు లగుమురనరకుల నరకుల ముప్పొంగ వరుస(గూల్చి
ఖలుల నిట్లువధింప(గా( గ్రమమొసంగ, సంగరము చేసినట్టిదోస్సారధీర, చా.
అనిరుద్ధు( జెఱవెట్టి యాజి శంకరశక్తి కరశక్తి గలబాణు గర్వ మడ(చి
తనచిహ్నములు దాల్చు నని సహింపని కానిపని కాని(బౌండ్రకు(దునిమివైచి
యాతని కనికి( దోడగు కాశికావరు కావరు( డని వాని గళము ద్రుంచి
కృత్తిన(పిన మదోన్మత్తు సుదక్షిణు దక్షిణాకర హేతి దాడి నోర్చి
యీకరణిదుష్టజనముల నేర్చిపిదప,పిదపకృత్యము వెడలించిపొదలితౌర, చా.
పరిణయం బాది దర్పము జనింప(గ వట్టి పగవట్టికొను శిశుపాలు( దునిమి
శంకరవరలబ్ధసౌంభకసహితు(డై సహితు(డై యడరినసాల్వు( ద్రుంచి

దంతవక్త్రుని మహోద్దామకామోదకి మోదకీలితమనోమూర్తి నడఁచి
కలన నమోఘచక్రముచే విదూరుని దూఱు నీఁక నని త్రుళ్ళడంచి
యట్టిదుర్మార్గవర్తులనరసియోర్చి, యోర్చి ధాత్రికిఁగడుమేలుగూర్చితౌర, చా.

సారె జూదంబాడి సభ నుల్లసము లాత్మసము లాత్మ నలరఁగాఁ జలుపుసుక్కి
బాణునిసేనాధిపతుల మస్సునిచూడు మని చూఁడు కుంభాండకాదిరిపులఁ
బురములఁ దరుల విస్ఫురితేచ్ఛ విహరించు విహరించు దుర్మదద్వివిదకపిని
సతతతపస్సమాశ్రితమహావనులఁ బావనుల బాధించు పల్వలసురారి
బలునిచేనిట్లుశౌర్యసంపన్నకాయ, కాయములవీడఁజేసినకర్మసాక్షి, చారు.

కుడిచేత ములుకోలఁ గొని వామకరమునఁ గరము నశ్వములపగ్గములఁ బూని
శిరమున ముకుటంబు చెలఁగరంజన ఘనాంజనఘనాంగముల దుశ్శాలువైచి
రథికుని నదలించి రణమున దరము సుందరముచూపెడు చిఱునవ్వు గలిగి
సన్నద్ధచతురంగసైన్యవికల్పన కల్పసంగతి యుపాంగముల నిలిపి
పార్థసారథివై చలపట్టి యాచి, యాచి కురుసేన నశియింపఁ జూచితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౮౦

## (9) శిష్టప్రతిపాలకదశకము.

మును నవమాసము ల్మోచిన దేవకి దేవకీర్ణపదప్రభావ మొంద
నిను దివ్యమూర్తిఁ గాంచిన వసుదేవుని దేవుని నినుఁ జేసు త్రోవ వెలియఁ
జేర్చి పాలిచ్చి పెంచిన యశోదాసతి దాసతీవ్రావాప్తి వాన మొలయ
భవదమర్త్యక్రియాప్రాపితానందుని నందుని ముక్తితానకము నెఱుఁగఁ
బూర్వభవపుణ్యపరిపాకభూతిచేతఁ, జేతనప్రాయసుతుఁడవై చేసితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౮౧

జనకులు వలదన్న వినక సంపదశక్తిఁ బదశక్తిఁ గొందఱు పరువులిడుచుఁ
దోఁబుట్టు లాఁగినఁ దొలఁగి యావనగతి వనగతిఁ గొందఱు పాడుకొనుచు
విభులుపోకుఁడటన్నవిడిచిరాజితమూర్తి జితమూర్తిఁ గొందఱుజతలుగొనుచు
మించి మామల నేమఱించి యాశాంతత శాంతతఁ గొందఱు జాలిగొనుచు
విప్రసతులిట్లుతెచ్చినవిందుమెచ్చి, మెచ్చుచుభుజించి వాంఛితమిచ్చితౌర, చా.

దూరీకృతానిశాతురదుర్జనక్రూరు నక్రూరు బహునిర్మలాత్ముఁ డనుచు
మన్నించి చేరిన మాలికాకారుని గారునీకెన మెట్టి ధీరు లనుచు
నరుగువీథిని నెదురైన వామనగాత్రి మనఁగాఁ ద్రివక్రత మలయు నను

మానసస్థితి నుగ్రసేనమహీను నహీనుని గతి నిర్వహింపుఁ డనుచుఁ
బాడముని శ్వేతుకకటాక్షమునన శేష, శేషజచులుత్సహింపరక్షించితౌర,చా.

నరకవాసతఁ గ్రాలు గురుతనూభవులఁ బ్రాభవుల ప్రార్థ్యానుభవము మాన్చి
మాగధపీడిత మధురాజనావలి నావలిద్వారక కీవిఁ జేర్చి
చెడు కాలయవనుని చే ముచికుందుని కుందునిద్దుర మేలుకొలుపఁ జేసి
యూసరవెల్లి మే నూని కూపమునఁ దాపమునందు నృగుని శాపంబు దీర్చి
ప్రోచితివి గాదె నీవంటి పురుషమౌళి, మౌళిగతపింఛ కల్గునే లీలలందుఁ,చా.

మోహాతిరేకమనోహరాభావత భావతాపాగ్నులపాలు గాక
హితజనాదృతనిత్యకృత్యవిహీనత హీనతమోగుణాపేక్ష లొదవ
శుద్ధరాజసగర్భబుద్ధి వియోగత యోగతాపసవృత్తి యుక్తు లొలయ
మృష్టాన్నమృదుపటాభీష్టవిదూరత దూరతరైశ్వర్యధుని మునుంగ
నరకమాగధులలయించు నిరుపమాన, మానవతులనునృపులనుమనిచితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౮౭

కృపణత దత్తదూరీకృతైశ్వర్యుఁడై వర్యుఁడై తగు విప్రవరులలోన
వేదశాస్త్రపురాణ విద్యాప్రసంగుఁడై సంగుఁడై తగుసభాసదులలోన
నప్రార్థితార్థపర్యవసానకాలుఁడై కాలుఁడై తగు సూక్తిఘనులలోన
ధర నహింసాకర్మ ధర్మ ప్రసిద్ధుఁడై సిద్ధుఁడై తగు బుధశ్రేణిలోన
ననుచు సహపాఠకుఁ గుచేలు నరసి యెన్ని
యెన్నికల మించు సిరు లిచ్చి యేలితౌర
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ.

పతుల మాయాద్యూతగతులనోడించిన డించినమతిఁ బ్రల్లదించు శకుని
చేరి ధర్మిల్లంబు జిక్కు శేశయమున శయమున నొడియు దుశ్శాసనుండు
మగ లోడి రిఁక నిష్టముగుబ బోన్నతి వాని నతివా నిరీక్షింపు మనినకన్ను
నంబరంబు వదల్చు మని సాహయుక్తుల యుక్తులఁ గసరు దుర్యోధనుండు
నట్టిదుష్టచతుష్టయం బడరఁ గృష్ణ, కృష్ణయనరక్ష యొసటంబులిచ్చితౌర,చా.

కరుణ ధర్మజు నిజావరజసనాథుఁగా నాథుగా నీవసుంధరకుఁ జేసి
దుర్యోధనాది శత్రులకెల్ల భీముని భీమునిగా నాజిభూమిఁ జేసి
భీష్మాది యోధుల భేదింప విజయుని విజయునిగాఁ బోరు వేళఁ జేసి
మాస్త్రుల భంజింప మాద్రికుమారుల మారులఁగాఁ గసి మసఁగఁ జేసి
ఘుఁబవలిట్లు కంటికి ఱెప్పగతిని, గతినిజనఁ బాండవేయులఁ గాచితౌర,చా.

దాసీసుతుం డని తలంచితివే దాంతు వేదాంతు విదురుని విందు గొనంగ
నరిపక్షుం డంటివే యసువుల నాంపంగా నాపగాసుతునికు య్యాలకింపం
గుక్షిదుర్గతుం డనుకొంటివే చేతనాచేతనాగత పరీక్షిత్తుం బ్రోవం
గాలంబు నెంచితివే లోకధర్మతాధర్మతాత్పర్యు నుద్ధవుని దెలుప
నిట్టి భక్తపరాధీనవృత్తిచర్య, చర్యమాణసురల్గాల్పశక్తు లటర, చా.

తుదముట్టండే మహాద్భుతుండు లీలాశుకు లాశుకుసూక్తుల ననుసరించి
దరిం జేరండే పురందరనామకస్త్రిరు పిస్తరశేవు నిన్ను వినుతిచేసి
ప్రకృతి వీక్షొనండె నారాయణతీర్థులు తీర్థపాదుని నిన్నుం దెలియం బలికి
వ్యాజసంస్కృతి వీడండే జయదేవుండు దేవుండ పగునీదుసేవం జేసి
భక్తవారక యుష్మదుపాస్తిపరులు,పరులు జపలకు వారలం బ్రణుతిచేతుం
జారుతరమందహాస పోలూరివాస, వారితామితకృష్ణ మన్నారుకృష్ణ. ౯౦

## (10) అవతారదశకము.

అజుండు చిన్మద్రూపసమాధివిశిష్టుండై శిష్టుండై ధ్యానంబు సేయువేళ
సోమకుం డనురాక్షసుండు వేదమ్ములం దమ్ములందెగడుసూత్రమ్ము లనుచు
మ్రుచ్చిలి ఘోరవార్థులం దిరోహితుండైనహితుండైనధాతసృష్టిచ్ఛకొఱకుం
బ్రబలమీనావతారము నెత్తి లోలకల్లోలకరమయుతావాల మరసి
చోరదనుజుని బరిమార్చి శ్రుతిగణంబు, నంబుజపిచండున కొసంగి నట్టిదేవ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౯౧

చెలిమిదేవపలాశనులు మందరాగంబు రాగంబు మించు ధీరతం బెకల్చి
కలశవారాశిలో నిలిపి పన్నగపతి నగపతిం జుట్టిరా బిగియం జుట్టి
విసువక మథియింప నసమానఘనమైన ఘనమైనకచ్ఛపతనువు నెత్తి
క్రుంగుతద్గిరిమోచి యంగనామూర్తిచే మూర్తిచేతోసుర ల్మను భ్రమింపం
జేసియమృతంబుగొనిసుఖస్థితులనమరు,నమరులకుం బ్రీతినర్పించినట్టిదేవ,చా.

అవని మ్రుచ్చిలి హిరణ్యాక్షుండు చర్యతాశ్చర్యతారుణ్యదోస్సారుం డగుచు
నుదధిలోనం జరించుచున్నం దత్కృత్యం బకృత్యంబటంచు నాదైత్యవిభుని
లోకభయంకరాలోకనోదారభూదారభాభుజుండవై తాంకి నిలిచి
పోరు పెల్లొనరించి ఘోరసుదర్శన దర్శనప్రహారణోద్ధతులం గూల్చి
పుడమి దక్షిణశృంగాగ్రమునను బెట్టి, బెట్టిదపుసంకటమువాపినట్టిదేవ, చా.

భవదీయచింతనాపరుం డంచు నందనునం దనురాగమోహములు వదలి
సర్వగతుం డని చక్రివర్ణించెదు నించెదు సభ నవినీతు లెల్ల

దరిఁ జూపు మని సభా స్తంభంబు నడిచిన నడిచి నభఃక్షమాంతస్థవిభుత
నరసింహమూర్తివై యరుదెంచి క్రమపరాక్రమపరాయణత హిరణ్యకశిపు
నదరి పరిమార్చి కరుణ నయ్యదితిపట్టిఁ,బట్టి ప్రహ్లాదు రక్షించినట్టిదేవ,చా.
అఖిలార్థిజనసంచయాదితేయాగంబు యాగంబు కావ్యసమక్షమునను
గావించుబలినామదేవారినాథుని నాథునీజన్మబీజాంఘ్రి వైన
నీవు వటుండవై నిలిచి సదస్యులు దస్యులు వినఁ బదత్రయముకొలఁదిఁ
బుడమిని యాచించి భూవిష్ణుపదములఁ బదముల రెండిటిఁ బాదమొకటి
శిరమునం దుంచి యతలంబుఁ జేరనదిమి,యదిమివ్రజకిసిరులిచ్చినట్టిదేవ,చా.
జగతి సుదర్శనాంశమున జన్మించిన మించినభుజశక్తి మేటియైన
కార్తవీర్యుం డాదిగా మహాభుజుల భూభుజుల భూతవ్రాతములు గలంగఁ
బరశురామాకృతిఁ బరఁగి సంగరములఁ గరముల శిరములఁ జరణసమితి
నిరువదియొకమాఱు నఱికి యంబరమునఁ బరమున కెక్కుసోపానసరణి
నిడి పితృప్రీతి తర్పణ మెత్తి యచల,నచలమతిఁ గశ్యపున కిచ్చినట్టిదేవ,చా.
దశరథాత్మజుఁడవై తపసిహాసవనంబు సవనంబుఁ బ్రోచి పాషాణ మబలఁ
గావించి హరువిల్లు ఖండించి జనకుఁడు జనకుఁడై తనరు సీతను వరించి
గురునాజ్ఞ మునివృత్తిఁ దరుణీవియోగివై యోగివైఖరి భానుజాగచరుని
మైత్రి వాలిని ద్రుంచి మారుతిచరితంబు చరితంబుగా విని శరధిగట్టి
యసురులవధించిసతిఁగూడియాశ్రయవని,యవనిశ్రీరామమూర్తివైనట్టిదేవ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౯౭
యదుకులంబునఁ బుట్టి యాభీరమందిర మందిరమందె చౌర్యములఁ దనరి
జారుఁడవై ధేనుసముదయావనకేళి వనకేళి గోపికావస్త్రవితతి
గొనిపూతనాది దుర్జననివారణముల రణముల నరుల దోర్బలము మించి
భక్తులఁ బాలించి బలరామమూర్తిని మూర్తినిమిత్తత మొదలొనర్చి
భీష్మకసుతాదికన్యలఁ బెండ్లియాడి,యాడిపాడుచునీలాద్రి నలరుదేవ,చారు.
తరువరాశ్వత్థప్రదక్షిణైకాంతలఁ గాంతలఁ దొలుదొల్తఁ గౌఁగిలించి
విధివత్సకలితగోవేషివై దానవదానవత్పూపామృతంబుఁ ద్రావి
సన్నద్ధరథ మద్రిజామనోహరునకు హరునకు నేర్పుగా నాచరించి
యతనితూపున నిల్చి యడరి చూపరులకుఁ బరులకుఁ దల్లడపా టొనర్చి
త్రిపురదైతేయతతిఁ గడతేర్చి యంత, నంతరితబుద్ధరూపుఁడవైనదేవ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ.

నిజధర్మముల మాని నిష్ఠావిహీనులై హీనులై యుపకారమెఱుక లేక
భగవద్ధరామరభక్తిః దూరులై దూరులై సుకృతికి ద్రోహకలిత
మానసంబుల నభిమానప్రసంగులై సంగులై యనృతవాచాళులైన
కలిమానవులఁ ద్రుంచి కాలావశిష్టుల శిష్టులఁ బ్రోవ విశేషమహిమ
వఱల నసమానమూర్తివై వారు వేఁడు, వేడుకలనిచ్చి కలికివై వెలయు దేవ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ ౧౦౦

(11) నీతిదశకము.

గణపతి నుతియింపఁ గల్గు నిర్విఘ్నంబు విఘ్నంబుల కతండు విభుఁడు గాన
గురుని ధ్యానింపఁ జేకూరు సత్కార్యంబు కార్యంబుల కతండు కారణుండు
జనవిభునాజ్ఞచేఁ గొనసాగు ధర్మంబు ధర్మంబుల కతండు దలఁప విభుఁడు
పత్నీసమేతుఁడై పడయు సత్కర్మంబు కర్మంబులకు నధికర్త యగుటఁ
జేరి నిన్నెన్నఁ గల్గు విశేషముక్తి, ముక్తికాంతావినోదసమ్మోది వగుటఁ
జారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦౨

వర్ణాశ్రమాచారవాసమే ధర్మమౌ ధర్మమావర్గప్రధాన మండ్రు
న్యాయభావార్జితంబైనదే యర్థమౌ యర్థమా రెండవసార్థమండ్రు
ఋతుకాలమునఁ బత్నినెనయుటే కామమౌ కామమా మూఁడవనీమమండ్రు
దారేషణాదులఁ దలఁగుటె మోక్షమౌ మోక్షమా నాలవదీక్షయండ్రు
రీచతుర్విధపురుషార్థసూచకంబు, కంబుభృత్పాణి నీభక్తిఁ గలుగుఁగావె
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦౩

ధరఁ గన్నతల్లియే పరదైవ మనవచ్చు మనవచ్చు గురుని మార్గ మరసి
తండ్రియే సద్గురుతతి మెఱుంగనవచ్చుఁ గనవచ్చుఁ బూరునికరణి యశము
తరుణియే పతివిపత్తారక యనవచ్చు నెనవచ్చు బసవాసు నింద్రుతోడ
రమణుఁడే సతికి సర్వస్వమం చనవచ్చుఁ జనవచ్చు జానకిసరణి దివికి
నిన్ను సర్వోత్తముఁడవంచు నెన్నవచ్చు, వచ్చు గీతలపినవివ్వచ్చుకరణి
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦౪

తల్లిదండ్రులఁ బ్రోవఁ దలఁచు శౌ తనయుండు తనయుండు తెగుఁడులాధారునటు
లగ్రజాజ్ఞావర్తియైన సోదరుఁడు సోదరుఁడు శోభిలు రాముతమ్మునట్లు
వరునెడఁ బాయని వదనాంబుజాయత జాయ తనర్చు నచ్ఛాయయట్లు
ఆపద నెడలించు నట్టి సంబంధుండు బంధుండు దగు మద్రభర్త యట్లు

యుష్మదారాధనముగల యురువిశేషి, శేషిదగు భాగవతునట్లు శేషశయన
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦౫

క్షితి నన్న మిచ్చి రక్షించువాతను గన్నఁ దనుఁగన్న తండ్రిగాఁ దలఁపవలయుఁ
బాలిచ్చి పెంచిన ప్రజ్ఞామతల్లిని దల్లిగా నాత్మఁ దలఁపవలయుఁ
గష్టంబు నెడఁబాపు ఘనునిఁ గతాకులముతోఁ గులము తోఁబుట్టుగాఁ దలఁపవలయు
సన్మార్గమెఱిఁగించు సదయుని దరిఁజేర్చు దరిఁజేర్చు గురునిఁగాఁ దలఁపవలయు
భువనభర్గుఁడ వగు నిన్నుఁ బుణ్యదేహి
దేహిపరముంచు విభుఁ డంచుఁ దెలియవలయు
చారుతరమందహాస పోలూరివాస
వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦౬

కులవృత్తి తప్పక కూర్చుసంపాద్యంబు పాద్యంబు నిడి పెట్టు ప్రాశనంబు
కాయ మస్థిర మని చేయు వ్యాపారంబు పారంబు ముట్టఁగాఁ బఱకుచదువు
లానుపూర్వికకృతంబైనసంబాధంబు బంధంబు వీడినబలుతపంబు
దీనుల రక్షించు దాని భావిభవంబు విభవంబు గలవాని వితరణంబు
స్వామి భవదంకితంబైన సత్కవికృతి, వికృతినందక సజ్జననినుతిగాంచుఁ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦౭

పరవధూగమనంబు బహుజన్మపముఖ్యసముదయసుకృతనాశనకరంబు
పరధనహరణంబు చిరకాలసంతతి సంతతిస్ఫుటకీర్తిసంహారంబు
పరజనాన్నాదంబు వరసదాచారప్రచారప్రమేయనివారణంబు
పరదూషణంబు తత్ప్రకృతిసంపాదితాపాదితకర్మ సంపాదనంబు
పరనరాంకితకావ్యంబు బహుళజన్మ, జన్మకృతదివ్యపుణ్యసంచయ హరంబు
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౦౮

ఆత్మార్థమైన సత్యమె కాని వాడనివాఁ డనిమేషభావజ్ఞతుల్యుఁ
డెపుడహింసావృత్తి నెసఁగిన ప్రజ్ఞాని ప్రజ్ఞానిరూఢతాపససముండు
కఱవైన నన్న మీఁగలసత్క్రియాఖ్యాతి యాఖ్యాతిశయ దిలీపాదినిభుఁడు
చనువేళనైన లోఁగనుసంతతధ్యాని తధ్యానితరమన స్తపసిసదృశుఁ
డాపదలనైన హితసపర్యావిభక్తి, భక్తి నినువేఁడువాతండె భాగవతుఁడు, చారు-
దాతృత్వమునకు శాంతము సంక్రమించిన మించినపైఁడి వాసించినట్లు
చదివించుగురువు ప్రాశన మీయఁ గలిగినఁ గలిగిననేయి పాల్గలసినట్లు

పతిభక్తి సౌందర్యవతికిఁ జేకూరినఁ గూఱినమణి సానదీఱినట్లు
సుగుణంబు వ్యవహారశూరునిం బొందినఁ బొందిన పసిజోడుఁ బూనినట్లు
నీదుభజనంబునకుమనోనియతియమర,నమరతతులకుసంతానమబ్బినట్లు
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౧౦

జ్ఞానసంప్రాప్తి కాచార్యోపదేశంబు దేశంబు వెన్నేనిఁ దిరిగి కొనిన
జీవనప్రాప్తికి క్షితిపసన్మానంబు మానంబు వదలించు మమత గొనిన
తనసుఖప్రాప్తి కాత్మస్త్రీవిలోలంబు లోలంబు గలిగించు జాలిగొనిన
సుగతిసంప్రాప్తికి సుతుఁ డిచ్చుభువనంబు భువనంబుద్రిప్పు లాఘవముఁగొనిన
భుక్తిముక్తులు గొన భవద్భక్తిగాక,గాక నుస్సంగతిని గొన్నఁగలదె తెలియఁ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ. ౧౧౧

సురుచిరాపస్తంబసూత్రవిప్రాన్వయుఁడై ప్రాజ్ఞుఁడై శ్రీపైండిపాటికులజుఁ
డై శఠమర్షణయతిగోత్రధన్యుఁడై ధన్యుఁడై సూనృతతపము పెంపు
గనిన లక్ష్మీపతికవిఘనాఘునునకు ఘనునకు సుతుఁడ వేంకటనృసింహ
నామధేయుఁడ భవన్నుతచరితంబు చరితంబు నొకపీసశతకకృతిని
జెప్పి యర్పించితి సుకవి విశేషదాని, దాని విని నన్నుఁ బైకొను దైవరాయ
చారుతరమందహాస పోలూరివాస, వారితామితతృష్ణ మన్నారుకృష్ణ.

---

ఇది - బళ్లారిమండలము, హరపనహళ్లిలోని
బ్ర॥ పాలపూఁడి నృసింహశాస్త్రిగారి తాళపత్త్రగ్రంథమునుండి
సంపాదింపఁబడినది.

# ౪- శ్రీతిరుమలగిరి వేంకటేశ్వరశతకము.

శ్రీమత్తిరుమలనల్లాన్ చక్రవర్తి సంపత్కుమార శ్రీనివాస వేంకటాచార్యకవి.

---

(ఏకప్రాసకందములు)

సిరులవలంతిఁ జేర్చిన నీ,యురమునసే నేను నిరతమొనరించెద భ
క్తిరసప్రార్థనఁ జేర్పుము, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧

హరి ! పరమాత్మా ! నాదగు, మొర నాలింపుము భరంబె ప్రోచుట నన్నో
పరమకరుణావిలాసా ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨

ధరణీసుతామనోహర ! పరమమునీంద్రార్చితాంఘ్రిపద్మయుగళ ! భా
సురకరుణాసాంద్రా ! శ్రీ, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౩

సురసిద్ధసాధ్యవిద్యా, ధరకిన్నరయక్షపూజితమనోహరస
చ్చరణారవిందయుగళా ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౪

వరణీయకాంతితరణీ ! ధరణీజామానసాబ్జతరణీ ! భూమీ
శ్వరహారనాయకమణీ ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౫

నిరుపమగుణధుర్యా ! సా, గరశయనా ! మంగళాంగ ! కరివరదా ! శ్రీ
వర మాధవ ! ధరణీధవ ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౬

దురితహరణ ! కమలచరణ ! నిరుపమమతిహారి ! యసురనికరవిదారీ !
హరమిత్రా ! నుతిపాత్రా ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౭

శరణాగతసంరక్షక, బిరుదాంకితమూర్తి ! భార్గవీమానసపం
కరుహదివాకర ! భాస్వర, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౮

నిరతము నిను సేవించుట, కొఱకై నీకొండనెక్కి కోరికతో నెం
దఱొ వచ్చి మ్రొక్కులిడెదరు, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౯

ధర మనక వారిఁ బ్రోచెదు, కరుణాకరమూర్తి వౌటఁ గాఠిన్యమునా
తఱి వీడి వరము లిత్తువు, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౦

కరము ముదంబున వేంకట, గిరిని నధిష్ఠించినావు కృపభక్తాగ్రే
సరులను బ్రోచుచు నుంటివి, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా! ౧౧

గిరిపై నలకొనుకమలా, కరము భవచ్చరణభవము గావున భవపా
పరహితుల నొనర్చుచు నుము, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౨

హరి ! నీ కెదురుగఁ గృష్ణా, సరిదంతర మెపుడు నుండఁ జనునని యిట ద్వా
రరహితుఁడ వయి యెయుంటివి, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౩

సురలోకము నీశీర్షము, నరలోకం బౌను నీదు నాభిస్థలి నీ
చరణంబు లధోలోకము, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౪

సరసీజాప్తుఁడు, చంద్రుఁడు, నిరతము నవసవ్యసవ్యనేత్రము లహా ! నీ
చరిత మగోచరమయ్యా ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౫

సురనాథుఁడు వైశ్వానరు, లరయఁగ నీవదనజన్ములఁట మహిఁజూడం
గరువలి ప్రాణోద్భవుఁ డఁట, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౬

వరద ! ద్విజరాజవైశ్య, వరకులజులు నీదువదనబాహూరుద్వాంఘ్రుల్
వరుసగ స్థానము గల్గిరి, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౭

నరహరి ! సర్వజగములను, దరమున నిటికించుకొనిన దంటవు గావా ?
హరసన్నుత ! విధనోన్నత ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౮

పరివార లేరు లేరీ, ధరణిని గాన నీపదంబులె నాకున్
శరణంబు లంచు నమ్మితిఁ, దిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౯

సిరితోఁబుట్టువగు నశిఁ, ధరించితివి సిగశిఖంబునన్ ముదమున స
త్కరుణాపోషితదీనా ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౦

సురముని జయింపఁగను న, న్యరికిని శక్యంబు గాని వైరిగణములన్
ధరఁగూల్పవె చక్రమునం, దిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౧

అరిభీకరరణరంగా ! పరమేష్ఠినమస్కృతాంఘ్రిపంకజయుగళా !
కరమునఁ జక్రముఁ దాల్చిన, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౨

అరిగణమునకైన న్నీ, పరమపదం బీయఁగలస్వభావముతోడం
బరఁగెడిమంగళమూర్తివి, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౩

తరణిసదృశప్రకాశా ! ధరణీజాహృన్నివేశ ! దానవనాశా !
వరకరుణారసపాశా ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౪

ధరధర్మములన్ విడి నీ, శరణొందిన నఘము తొలిచి సంరక్షింపన్
వరద ! ప్రతిజ్ఞంగొంటివి, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౫

వరసాధులరక్షింపఁగ, ధరఁగూల్పఁగ దుష్టతతుల, ధర్మమునిలుపన్
బౌరిఁ బుట్టుదునంటి వహో, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౬

గిరులదొరముద్దుఁగూఁతురి, వరుఁడగుముక్కంటికైన బ్రహ్మకునైనం
దరమే గట్టిగ నిముఁగనఁ, దిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౨౭

గిరిశుఁడు నీ నామంబే, నిరతము భజియించుచుండ్ విని ర్మలమగున
చ్చరితమ్ము గల్గినాఁడహా, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౨౮

గరువముగల రక్కసులను, బరిమాఱిచి విస్తోవలేదె బ్రహ్మాద్యఖిలం
బరమకరుణాత్ముఁడవుటను, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౨౯

సురలం జేయవె సంతత, జరామరణరహితులుగను శ్రీధర! నాపైఁ
గరుణయు రాదా! వాదా?, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౦

నిరతము సద్భక్తిని ముని, వరులెందఱొ తపముఁజేసి ప్రార్థింపంగాఁ
గరుణం బ్రోతువు వారినిఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౧

శరనిధిఁజొరి సోమకుసం, హరించి నిగమములఁదెచ్చి యజునకునీవే
గురుఝషరూపధరుఁడవై, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౨

శరనిధిలోఁ గ్రుంగినమం, దరకుధరము కూర్మరూపధారివగుచు నే
గిర మెత్తి కొనవె వీఁపునఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౩

కరముబలంబున నసురుఁడు, ధరణినిఁజుట్టి తనచంకఁ దాఁబెట్టుకొనెడం
బరిమార్చవె క్రోడమవై, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౪

ఉఱిదిక్ హిరణ్యకశిపుని, బరిమార్చితివయ్య స్తంభభవుఁడ వగుచు శ్రీ
నరసింహాసంజ్ఞఁ జేకొని, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౫

కుఱుచవయి యాచి విరోచను, చిఱుతని బంధించి యాశచీపతికిం బ్రే
మరతిం బట్టముగట్టవె, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౬

పరశుసునఘాతములచే, వరుసగ క్షత్రియుల నెల్లఁ బరిమార్చితి వ
గ్గిర! పరశురాముఁడ వనం, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౭

ధరలో రావణుఁ ద్రుంచియు, సురలను ముదమందఁజేయుచుఁ బరఁగితె సుం
దర! శ్రీరాముండవనం, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౮

పరువడి నల్లనిపుట్టము, ధరియించి యమునకులను దుదయమై నీవుం
బరఁగితి బలరాముఁడునాఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౩౯

ధరనధికారము లేక, ధ్వరఘను బుధ హింసఁజేయువారిని మాన్పన్
గరిమను బుద్ధుఁడవైతివి, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౪౦

కరవాలముఁ జేపట్టుచు, దురితాత్ముల గీటడంపుదువుగాదే బా
సురమైన కల్కిరూపునఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౪౧

సరసిజనిభనయనశమె, పరమపవిత్రం బటంచు భావించుచు నీ
ధరఁ బుట్టితివా మునమునఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౪౨

గిరిరాట్పుత్రీప్రియపతి, శరాసనవిదళనబాహుశక్తి దళితస
ద్వరసాధవమదపటలా! తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౪౩

గిరిజాపతివిల్విఱిచియు, ధరణీసుతహస్తమందుఁ దగఁగరముం జే
ర్చిరహో వివాహమాడితి, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౪౪

చరణము తాఁకికిఁ దవ్వులన్, గరితయగుచుఁ బ్రీతినిల్వఁగా నీదే నీ
చరితమ్ము నెన్నశక్యమె, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౪౫

సరగన్ విభీషణునకున్, శరణాయితివి నిన్నుఁ బ్రార్థనముసేయన్ సు
స్థిరరాజ్యపద మొసంగితి, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౪౬

సురల కుపకారమొనరిం, చు రావణాసురునిఁ జంపి స్తుతినందవె భూ
సురవరులచే సురలచేఁ, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౪౭

పరమాత్మా! నాకీయెడ, దురితాత్ములబాధ వేగఁ దొలఁగించుమనం
ద్వరఁ గృష్ణకీవె వలువలు, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౪౮

తరుణులు విలాసముగ వ, స్త్రరహితలై జలకమాడుతఱి నాచీరల్
సరగన్ముచ్చిలి యుంటివి, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౪౯

గరువముగల శిశుపాలునిఁ, బరిమార్చవె రాజసూయపాలనసేయన్
గిరిధర! సత్కృప రారా, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౦

సురనాథుగర్వ మడఁపఁగ, గిరినెత్తుచు యాదవులకొగిన్ గోవులకుం
గరమున్ సౌఖ్యముగూర్చవె, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౧

నరకాసురుఁ ద్రుంచియు నీ, ధరణీభారంబు మాన్పి తాల్పవె పేరు
న్నరకాంతకుఁ డటంచును, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౨

పెఱవారియిండ్లలోపలఁ, జొరఁబడి వెన్నఁదిన వారుచూచి నినుం ది
ట్టరయమునఁ బాఱిపోవే, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౩

సరసీరుహలోచన! పా, పరహిత సచ్చరిత! దేవ! పాండవవంశో
ద్ధరణా! నినుభజియింతును, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౪

కరిరాజును బలముగను మ, కరి పట్టఁగ దానిఁ జంపి కావవె కరినా
తురతం గమలానాథా! తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౫

వరుస న్నీనామంబుల, ధరణిస్థలి నొక్కగడియ తగవచియింపన్
మఱుజన్మ లణఁగుఁ గాదా, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౬

భరమనక నీదునామము, స్మరియించెడి సుజనతతి నజస్రమునీవున్
సరిగాఁ బ్రోతువు కాదే, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౫౭

కరము బలవంతుఁడైన ని, తరులం గొట్టుటన మిగులఁ దప్పగువారిన్
సరగునఁ గొట్టెద వీవహ, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౫౮

నిరతము నిన్ను నుతింపని, నరుఁడున్ మోక్షమును గొన ననర్హుఁడు కాన
న్నరకమునకుఁ బోవలయును, దిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౫౯

వరణీయచిత్రములు గల, పురములు శాలలును నిలయములును న్నిర్మిం
తు రవి యశాశ్వతములె కా, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౦

ధరలోఁ బుట్టింపఁగ మము, సరిగాఁ బోషింపఁగా వెసం గిట్టింపన్
వరుసను నీవే కర్తవు, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౧

ధర సిలుగు గలిగి నపుడే, మొరలిడి నినుగొల్చి పిదప ముదికల్గినని న్
స్మరియింప రెండు లోకులు, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౨

స్మరణవిడి యున్నవారిక, డరుగూర్చి త్వదీయగిరికి లాగుదువు గదా
మరల వెతఁబెట్టి వారలఁ, దిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౩

ధరణీజనులకు నీదౌ, స్మరణ మొనర్చుచుఁ ద్వదీయసన్నిధిఁ జేరం
బరమామోదకరంబగుఁ, దిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౪

హరి ! నిను దర్శింపఁగ నే, ర్పఱచితి మాకుఁ గనుదోయి వ్యర్థపదార్థాం
తరదృష్టి మానినాఁడను, దిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౫

చరణములు నీదుసన్నిధి, కరుగం గల్పించినాఁడ వటుగాక సలే
తరముల కేగుట పాపము, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౬

కరయుగము భవత్పూజా, పరతం దనరార నేరుపఱచితి పూహిం
ప రటులు లోకులుమూఢతఁ, దిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౭

వరదా ! నాఘ్రాణము నీ, చరణకమలగతసుమాళి సత్పరిమళమే
దరిఁ జేర్చు నితర మొల్లదు, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౮

నిరతము నీనామము నీ, చరితముఁ బఠియించుటే నిజంబుగ జిహ్వా
ధరములు గల్గిన పుణ్యము, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౬౯

పరమాత్మ ! త్వదీయగుణ, స్మరణామృతపానరతి యమరు నటు సలమున్
ధర భవమున ముంచితి పటు, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౭౦

ధరలో జన్మంబందెడి, వఱకేనా నన్నుఁ గనుట భావ్యంబేనా
తరువాతఁ గనకయుండుట, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౭౧

శిరమున నీచరణంబులఁ, గరములతోఁ బట్టి నేను గరముముదమునన్
భరియింతును గరుణింపుము, తిరుమలగిరివేంకటేశ ! దేవాధీశా ! ౭౨

దురితంబుల నన్నింటిం, బరిమార్చెడి నీదు నామమంత్రంబది యే
సరణి న్నాకు లభించునొ, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౭౩

దరిలేని పాపచయముల, నిరతం బొనరించినాఁడ నే ననఘాత్మా !
కరుణ నవి క్షమింపవె శ్రీ, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా ! ౭౪

ధరలోఁ బుట్టెడియపుడే, పరమేష్ఠి లిఖించె నాదు ఫాలమునం దే
సరణినిఁ గలదో యెఱుఁగను, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా ! ౭౫

తరులపయిన్ వెన్నెల, ప్రసరము పయిం గురియు వాన సరియయ్యెను నీ
కరుణ యెటనేనిఁ బఱపుటఁ, దిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౭౬

హరనుత ! వీడను నీదగు, చరణద్వంద్వంబుఁ జిత్తచాంచల్యము లే
దరయఁగఁ బరీక్ష సేయుము, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౭౭

ధరలోఁ బుట్టువు లెన్నో, మరణించుట లెన్నొ గడచె మతి నాకింకన్
మరుజన్మ వలదు తండ్రీ ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౭౮

అరిషడ్వర్గము విడి నీ, చరణంబులఁ గొల్చుచుండ సంతతమును నీ
కరుణ వఱపుటె భారమ ? తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౭౯

ధరఁ దండ్రి కాత్మజుపయి నె,నరు గలవిధమునను నీవు నామీఁదఁ గృపం
బఱపుము సకలాభీష్టద ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౮౦

అరమర లేక త్వదీయసు,చరితంబుల నెల్ల రాగసరళిని నేనున్
నిరతముఁ బాడుచునుంటిని, దిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౮౧

వరములనీయక నన్నిట, నరమర పెట్టంగ నీకు న్యాయ్యం బేనా !
ధరణీధర ! కరుణాకర, తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౮౨

పరిమళముల నాశింపను, సురపోషక ! నిన్నె యెపుడు స్తోత్ర మొనర్తుం
గరుణం బఱపుము నాయెడఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా ! ౮౩

పరులకు మేలుగలిగినన్, దురితాత్మకు లోర్వకుండుదురు నే నటులం
దిరిగినవాఁడను గానొ, తిరుమలగిరి వేంకటేశ దేవాధీశా ! ౮౪

ఇర వెక్కుడఁ గన కెక్కుడఁ, బరమేశ్వర! నిన్నుఁ జేరి, ప్రార్థించుచునుం
టి రమేశా! ననుఁ గావుము, తిరుమలగిరి వేంకటేశ దేవాధీశా ! ౮౫

సురుచిర కీర్తీ! యహమును, బరిత్యజించి వెస నిన్ను మదిలో భజియిం
తు రమేశా! నను బ్రోవుము, తిరుమలగిరి వేంకటేశ దేవాధీశా ! ౮౬

స్మరజనకా! మహిలో నిం, దతిఁ బ్రోతువు నన్నుఁ బ్రోవ దయరాదా! నీ
తరమేగాదా? నుడువుము, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౮౭

మరణము మరలన్ జన్మం, బరయఁగ లేనట్టిఁడవు మహాత్మా! నీకున్
సరిలేరని చాటించెదఁ, దిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౮౮

అరయఁగ భార్యయుఁ దనయులు, సిరియున్ సంపదయు మానసికవాంఛితముల్
సొరిదిఁ దనవెంటరావో, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౮౯

మురహర! ధరపై నాటిన, తరులకు జలమిడని భాతిఁ దనరును నను నీ
వరయక పెడమోమునిడం, దిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౦

కరమున్ ఖేదము నందెడి, నరులన్ దరిఁ జేర్చునీదు నామం బది యే
సరణిన్ నాకు లభించునో, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౧

మొఱలిడెదఁ బ్రోవు మంచును, సురముఖగణవంద్య దివ్యసుందరపాదాం
బురుహద్వంద్వా! మాధవ! తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౯౨

సురవాంఛితముల నెల్లన్, వరుస నొసంగెదవు నాదు ప్రార్థన విని స
త్త్వరుణను గాన వదేమో, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౩

అరిభీకర! సుగుణాకర! వరదా! ద్వారదేశవరద. వరదాసజనా
దరణా! కరుణాభరణా! తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౪

కరుణను నెట్టుల సఫలము, నరిచెదవో నాదు జన్మ నతజనపోషా!
సురుచిరకల్యాణగుణా! తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౫

దరిఁగానకయుంటిని నీ, సరిలేరని తలఁచుచుంటి సద్గుణనిధి! పా
మరతను వే బోఁగొట్టుము, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౬

సురవైరినాశకా! నీ, కరుణను నాపైనిఁ బఱపఁగాఁ జాలవె నా
దురితచయంబులఁ ద్రుంపవె, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౭

సురవందిత త్వచ్చరణాం, బురుహద్వయి దిక్కటంచుఁ బూజింతును న
న్గరుణింపుము భరియింపుము, తిరుమలగిరివేంకటేశ దేవాధీశా! ౯౮

హరిరక్షించుట నీకే, భరమగు నెడ నాదు జిహ్వపై నీనామా
క్షరముల నేనియు నిలుపుము, తిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౯౯

లోకల సౌఖ్యములను, సిరులను బరమందు ముక్తిఁ జేకూర్చు నిదే
సరగునఁ గైకొను శతకముఁ, దిరుమలగిరివేంకటేశ! దేవాధీశా! ౧౦౦

పరమాదర మాధర గో, పరమాధర మాన్యవపురపకమార నుతిం
పరమాకర మాతరమా ! తిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౦౧

వరదా ! నీనామమె తా, ల్చిరహిన్ నినుఁ బూజనంబు సేయుచునుంటిం
గరుణను గావఁగ రావా ? తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా ! ౧౦౨

అరయుము బాలుఁడ నాచే, విరచితమగు నీశతంబు విని యాపై నీ
కరమునఁ గైకొను ముదమునఁ, దిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా! ౧౦౩

పొరపాటుల కొకదండము, సరియనిభావించి వేయిపారులును భవ
చ్చరణాబ్జములకు మ్రొక్కెదఁ, దిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౦౪

సరగున నీశతకము నే, సరణిం బ్రకటించినావొ చక్కఁగ నీవా
తెఱఁగున దీనిం జేకొను, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా ! ౧౦౫

గరుడధ్వజ ! యీశతకము, ధరనెవ్వా ళ్ళుండఁజేయఁ దగు నవ్వాళ్లం
బరఁగును నీనామంబిలఁ, దిరుమలగిరి వేంకటేశ ! దేవాధీశా ! ౧౦౬

సారెకు నిది చదువువారికి, సిరులను సౌఖ్యములఁగూర్చి చెన్నారంగాఁ
బరమున మోక్షం బొసఁగుము, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా ! ౧౦౭

ధరలో నక్షయసంవ, త్సరవర భాద్రపదబహుళ(?)చవితీగురువా
సరమున రచియించితి నిది, తిరుమలగిరి వేంకటేశ! దేవాధీశా ! ౧౦౮

---

## కవి వృత్తాంతసంగ్రహము.

ఈశతకమును జగ్గయ్యపేట నివాసులు శ్రీమాన్ తిరుమలై నల్లాన్ చక్రవర్తి సంపత్కుమార వేంకటరాఘవ చక్రవర్తి అయ్యంగారు పంపుమఁ గవింగూర్చి యీక్రింది వాక్యములు వ్రాసిరి:—

"ఈశతకము రచించిన కవిగారు నాకు ముత్తాతగారగుదురు. దానింబట్టి చూడ వారిరచించుట మొన్నటి యదియుకాక, నిన్నటియదియుకాక, అన్నియదియని నిర్ణయించుటకవకాశమున్నది. ఆకాలమున వారు కృష్ణాతీరమునఁ గల ముక్త్యేశ్వరపురమునఁ గాఁపురముండి శ్రీవైష్ణవమతసిద్ధాంతబోధనార్థము భగవద్రామానుజాచార్యులవారిచే నియమింపఁబడిన చతుస్సప్తతి సింహాసనస్థులలో నొకరగుటచే ననేకదేశములలోఁ బర్యటనము గావించుచు......నందిగామతాలూకాయందుగల శ్రీతిరుమలగిరి క్షేత్రమున కేతెంచి,యచ్చట శ్రీస్వామివారి సన్నిధి నీశతకము రచించినట్లు తెలియవచ్చుచున్నది...వీరి తాతగారిది వీరి నామధేయమే. తండ్రిగారు రాఘవాచార్యులుగారు. కుమారుని పేరు తిరువేంగళాచార్యులుగారు. వీరి కుమారుని పేరు జగన్నాథాచార్యులుగారు. వీరే మాతండ్రిగారు...మానాయనగారును చిన్నతనములో 15 సంవత్సరములు ముక్త్యేశ్వరపురములోనే కాఁపురముండిరి. తరువాత నీయూరు వచ్చినారు" అని.

## ౫౮-శ్రీ శ్యామలాంబాశతకము.

మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యులు.

---

### సీసపద్యములు.

శ్రీమద్రమాసుందరీహస్తసందర్శితాదర్శభాస్వన్ముఖాబ్జబింబ
శారదైకాంతభాషాసమాకర్ణనాసక్తకర్ణాగ్రభూషావిడంబ
గిరిభిత్కుటుంబినీ భరితాభినవచామరమరుచ్చలచ్చికురనికురుంబ
నిజపురస్సౌదామినీనటద్వేల్లితానిమిష నారవితంబినీకదంబ
సేవకమనస్సరోవరశ్రీవిలోల, బాలకాదంబ పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ.

మహిలోన నీమహామహిమ వర్ణింపఁగ నహికులాధిపతికి సహిత మద్రి
దుహిత దుర్భరమైనఁ దొడరితి జడబుద్ధిఁ గ్రిందఁగూర్చుండి మాకందశాఖి
శాఖాశిఖాగ్రసంస్థానశలాటు వందికొనంగఁ జేతులెత్తికొనఁ జూచు
వామనుభంగి నా వలన నయ్యె నిదేమి కరుణించు పూర్ణాపాంగంబుగాఁగ
నాకవిత కేమికొదవ రానీక చంద్రరేఖపోలిక పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ.

వందనంబులు గైకొనందగు మందాకినీభుజంగాగ్రరాణీ పురాణి
స్తుతిశతం బిదియె సంతోషింపఁదగు సూక్తనిపుణతాకరధృతశ్రేణీ పురాణి
ప్రార్థనం బిదె సదా భావింపఁదగు హితనిఖిలార్థవరదపాణీ పురాణి
విజ్ఞాపనంబిదె వినఁదగు నాగమ నిగమార్థసత్యవాణీ పురాణి
భక్తి శక్తి విరక్తి సంయుక్తి ముక్తి, రీతిఁ గరుణింపు పెడనపురీలలామ- రామ. 3

పార్వతీదేవి నీపాదసరోజాతసేవానురక్తి సంతతవిముక్తి
కాత్యాయనీ నీత్రికాలసన్నయసపర్యాసక్తి బుద్ధిశ్రేయస్సమృద్ధి
హైమవతీ నీమహాన్నామ మనుచింతనావృతవృత్తి తత్త్వార్థవేత్తి
భద్రకాళీ నీశుభప్రాప్తి హేతుక దర్శనస్ఫూర్తి పాతకనివర్తి
నీచరణధూళి భృతిదుర్వ్యసితిమతిప, రేతపతిహృతి పెడనపురీలలామ-రామ. ౪

పరిచరులై శచీప్రముఖ బర్హిర్ముఖాంగన లొక్కగుమిగూడి పనులు వేఁడ
గడతోడునీడలై వడిరమాభారతీసతు లొక్కజత సేసి సరసమాడ
గాయినులై చిత్రగంధర్వముఖకళావతు లొక్కశ్రుతిఁగూడి కృతులు పాడఁ

జెలికత్తె త్తె కొల్చి లలి నిరాబారికన్నియ ల్కొక్షవలగొని నిలిచి చూడఁ
గడిమిపూఁదోఁటలోనాడు గరిమఁగన్నఁ,జాలు నొండేల పెడనపురీలలామ-
అచ్చరలాడ వియచ్చరుల్ పువ్వుల వానలు గురియఁ జెలువ్వొని దేవ
దుందుభిధ్వానముల్ సందడిమొరయ నా మేనక గదిసి లోలోన మురియ
మునులు సన్నుతిసేయ ముగ్ధకుమారివై యెలమితో హిమవంతు నింటఁబుట్టి
గట్టువిల్తుని చెట్టఁ బట్టిన సౌభాగ్యవల్లిమతల్లి నాతల్లి జగము
తల్లి పర్వతవంశవర్ధని ధనీశ, కృతవినిర్థని పెడనపురీలలామ-రామలిం. ౬
నీమోముతో మంచి సామెత యనుట కా పరిపూర్ణచంద్రబింబం బదెంత
నీపాదనఖరసాన్నిధ్యం బనుట కా సుపర్వతారాకదంబం బదెంత
నీనీలవేణితో నెనయని యనుట కా బాధితమోవిడంబం బదెంత
నీదరహాససన్నిభకాంతియనుట కా వరచంద్రికావలంబం బదెంత
రాత్రిదప్పిన పొడఁగన ... ... ... ...
... ... ... యానమధ్యాహ్న వేళ
నతిథిజనంబుల కమృతాన్నమిడు నన్నపూర్ణ కళాపరిపూర్ణ స్వర్ణ
భూషణీకృతగోకర్ణపుణ్యభూమి, భక్తపోదీర్ణ పెడనపురీలలామ- రామ. ౮
లోకంబులను నీఁకఁ జీకాకు గావించు రాకాసిమూఁక నిరాకరించి
బృందారకులు సదానందులు గా నెల్ల చందంబులను గనువిం దొనర్చి
కష్టంబు లుడిపి సర్వాష్టాంగ యోగవిశిష్ట యోగీంద్రుల కిష్ట మొసఁగి
కర్మఠులకు నిత్యకర్మంబులు యథార్థ ధర్మంబులై యొప్పఁ బేర్మిఁగూర్చి
చూచి సుజనులఁ గుజనులఁ ద్రోచి భవము, రేచికాచితి పెడనపురీలలామ-
నిజకథామరవాహినీవారి ఘనజగత్కల్మషంబుల నెల్లఁ గడిగి వేసి
వరవర్ణనీయభవన్నామమధురామృతం బంతకును జీవనంబుఁ బోసి
నిర్మలాత్మధ్యాననిష్ఠ లోకంబులకు దయారసంబుతోఁ గుదురు చేసి
విపులాద్భుతకటాక్ష వీక్షణానిశితాసిధార దుర్భవలతాంతతినిఁగోసి
లోకపావనివై మిన్నువాఁకతాల్పు, మ్రోల నలరితి పెడనపురీలలామ-రామ.
కన్నతండ్రినిఁ జాల జిన్నఁబుచ్చితివింత కవి......బజనర్త్రుఁ డగుట కేమి
తగనన్నసమముగాఁ దలఁచిమాచితివింతకమర రామాకారుఁ డగుట కేమి
సవతి నిల్పువ నీరు క.........చితివింత కది పతి తలబిందు వగుట కేమి
మగని యంతటివాని సగము సేసితివింత నర్ధనారీశ్వరుం డగుట కేమి
దేమి యింకేమి సేయ నీ వేసమర్థ, రాలవోయమ్మ పెడనపురీలలామ- ౧౧

శరణాగతుఁడ నేను నిరతాంతికాభ్యాగతనమజ్జనాభయదాత వీవు
నేను          చానిపుణ          ష్టప్రదాత వీవు
తనయుండ నేను సంతతచరాచరజంతుమహితసంతతి జగన్మాత వీవు
ప్రియభుజిష్యుఁడ నేను బృధులలోకాలోకనిఖిలరాజ్యరమాధినేత వీవు
నన్ను మన్నింపవలదె నీ కన్న నెవ్వ,రే మదీయులు పెడనపురీలలామ-

ముల్లోకములఁ గన్న తల్లి వీవని నమ్మి మరుగుఁజొచ్చితిని నా మనవి చెవుల
విని నన్నుఁ గన్నులఁ గని నేరమేమున్న సవరించి మన్నింప సమయ మరుగు
దెంచెఁ గాచి కొనంగ మంచిది గాదన్న నందాఁక నొదిఁగి నీయడుగుదోయి
కడఁ బడి యుండుదుఁగాక బత్తి గలుంగ విడువనేర్తురె వట్టి నుడువు లేల
యెన్నివిధముల నీకన్న నన్నె మెఱుఁగ,నోలిఁ బాలింపు పెడనపురీలలామ-

నీతేఁడుగొనియాడ నీరేడుజగముల లేఁడునీకొడుకుల జాడఁ జూడ
నొక్కఁడొక్కఁడు సమగ్రోదగ్రవేధోండభాండావళులఁ గేలఁబట్టి బంతు
లాడఁ గాపాడ మహాసమర్థులు నీపవతి సర్వలోకపావని గణింప
నందఱ కరయ మూలాధారశక్తివి నీవమ్మ నిఖిలంబు నిర్వహింపఁ
బెంపుదీపింప బడుగులఁ బెంప నక్షభ, రింప భారంబె పెడనపురీలలామ-

ఊర్ధ్వరేతస్కుఁడత్యుగ్రుండు దగ యోగీంద్రపుంగవుఁడు నిస్తంద్రహృదయుఁ
డంగజన్మాంగభస్మాంగరాగోజ్జ్వలుం డజ్ఞయోనికపాలహస్తుఁ డఖిల
సంగపరిత్యాగి సాంబసదాశివుం డామహామహుని మోహాబ్ధిముంచి
పతిశరీరార్ధంబు సతి యనుసూక్తి సార్థకముగ దేహ మర్ధంబు గొన్న
దానవై దాన నీసగమేను గూర్మి ఱేని కిచ్చితి పెడనపురీలలామ-రామ. ౧౫

సర్వజ్ఞుఁ డధికారసంపదచే నొక నాఁడు నీదృఢశక్తిఁ జూడఁ దలఁచి
ప్రమథుల నధికసంభ్రమమున సా          తారులఁ గావించి తాను నిర్వి
కారుఁడై యుండి నిన్నన్నంతలో నరనిముసమైన గణంబు నిలుప లేక
గణము లెప్పటిరూపు గైకొన నెదురు నిగ్గొనితప్పు సైరించుమని యొఁగాంతుఁ
డింత సులభుండు నీకైన నెంతకైనఁ, జాలు నీనేర్పు పెడనపురీలలామ-

వరునకు నీమీఁది వలపెట్టిదో కాని తనమేన సగపాలు గొనఁగనోర్చె
ధవునకు నీమీఁది తలఁపెట్టిదో కాని తనతోడ విడిదగాఁ దనరఁ బేర్చె
భర్తకు నీమీఁది భ్రమ యెట్టిదో కాని తనమది నిల్వుటద్దముగఁ జేర్చెఁ
బ్రియునకు నీమీఁది దయయెట్టిదో కాని తనచూపుతిలకంబునొనరఁ గూర్చె
వలచి వలపింప నేర్చిన కలికిమిన్న, యోలతాతన్వి పెడనపురీలలామ-రామ.

అసమాక్షదృక్చకోరాండజంబులకు నీ దరహాసలక్ష్మి చంద్రప్రకాశ
పంచాస్యముఖచక్రవాకంబులకు నీదు సురుచిరతనుకాంతి సూర్యరశ్మి
మారారియానమయూరంబులకు నీదు మృదులకుంతలపాళి మేఘమాల
శర్వమనోరథచక్రాంగములకు నీ లావణ్యజలధి విలాసనరసిఁ
జేసి స్వాధీనపతిక వై శివుని సౌఖ్య, కేళిఁ దేల్చితి పెడనపురీలలామ- ౧౮
చాలింపు మల్ల కుయ్యాలింపు జిగిగుల్లఁ బాలింపు ననుఁ బరా కేల వలదు
వారించు మరుల న న్నూరించు సిరుల వి౯ సైరించు నేరముల్ దూరమరుగ
నాటింపు మది భక్తి పాటింపు తుది ముక్తి దాఁటింపు జన్మాబ్ధి నీ...ము
భావింపు సదపత్యఁగావింపు కృతకృత్యుగావింపు ననుమంచి దోవదరియ
నరయ నీదయ విమలంబు లయ్యె నాసు, కృతము లెల్లను బెడనపురీలలామ-
స్థాణునిఁగూడి ముచ్చటపడి వడి ముద్దుఁ గొమరు విశాఖుని గొమరుమీఱఁ
గన్నదానవు నిను దిన్నఁగన్గొన్న ని న్వేఁడికొన్నజనాళి వేడ్కఁగాంచి
ప్రతివాసరముల నాశ్రితకల్పశాఖివై కోరినకోర్కె లీడేఱ వారి
కించుకంత కొఱంత నుంచక యిచ్చి రక్షింతువు మది వెగటింత లేక
యమితచిత్రచరిత్రంబు లరయ నీచ, రిత్ర లెల్లను బెడనపురీలలామ.- ౨౦
ముదమున నాదు నెమ్మదిపదంపడినీదు మృదుపదంబులయందుఁ గుదురుపడియె
వదలదు వలదని వారింప రుచిఁగొన్నఁదా గట్టిపట్టునఁ దనరిమిగులఁ
గసుగంది కెంజాయ కన్పట్టెఁ గాఁబోలుఁ గాకున్న నిలు వెల్లఁ గారుకొన్న
హారినీలమణిరశ్మి యడుగుఁ దమ్ముల లేకఁ నరుణపల్లవకాంతి నలరుటేమి
గాన నీయుపచారమె ముట్టిన నోర్చి, కృపఁ గనుంగొను పెడనపురీలలామ-
జగ మంత శివుఁడు సాక్షిగఁ గని వృద్ధిఁ బొందించిన జనని వీ వంచు నే భ
జింతు నిదంత నీ సంతతి యనుచు భావింతు నన్నేన దలంతు నెప్పు
డందు నే న్నొక్కండ నని కాని వేఱొక వింతవాఁడను గాను జింతమాను
మున్న మోహంబున కన్నఁ బెంచినమోహ మెక్కుడంచు వచింతు రింతకీవు
పెంచిన శరీర మిది దీని మంచి నీదు, పాలు గాకున్నె పెడనపురీలలామ-
పలితశుద్ధసువర్ణ ఫలకానదృశకపోలక ళానిరాకృత ముకురలీల
నిబిడాంధకారసన్నిభనీలకుంతలద్యుతిసముద్భూతమధుకరజాల
మత్తమాతంగసమానయానమనోజ్ఞనిర్జితకలహంస నికరఖేల
కలమగర్భప్రతీకాశజంఘారుచిమహిమపరాభూతమకరహేల
వికసితకటాక్ష చకితకామకరవాల, శైలకులబాల పెడనపురీలలామ-రా. ౨౩

గాఢమోహవ్యూహకాంతారములలోనఁ జనిచని దుస్తరాశాపలాశ
శాఖాశిఖలనెక్కి జవమున నూఁదాఁటి వారవధూకదంబకుచవ
సుంధరాధరముల సుఖకేళి ... ... ... నెఱుంగక దా ...
వచ్చి ... ... లత్రాటబంధింప, బడె మన్ననఃకరి చెడుగు గడఁగి
మగుడరానీకయుందభిమానముంచి, దృఢముఁజేయవె పెడనపురీలలామ-
ఆర్యవై మొదలింటి భార్యవై యర్ధాంగ మునఁ బెనఁగొని నీవు దనకుఁగల్గ
ముక్కంటి తలమీఁద నెక్కించుకొనియె నా, మందాకిని నిదేటి మగతనంబు
కాదైన సర్వజ్ఞుఁ డేదిచేసినఁదప్పు లే దందు కే నీదు పాదపద్మ
ములకు మ్రొక్కన నంత మదమెద నవరించి ప్రీతి నీతోఁగూడి నీతులాడి
కామితము వేఁడఁ బూలవిల్లొని కేళి, నేలి తేలీలఁ బెడనపురీలలామ-రామ.
అనుదినంబుఁ ద్రిసంధ్య లందుఁ గాయత్రి నా సావిత్రి నా సరస్వతియనంగఁ
ద్రివిధనామముల భూదివిజుల తలఁపులఁ దగిలి త్రిమూర్తుల మిగిలికాళ
రాత్రివై రాత్రించరప్రభువుల నెల్లఁ గడలు నిల్లడలు గ్రక్కదలఁ ద్రోలి
తాలిమిఁ గని దేవతాసభలను సర్వమంగళాభిఖ్యఁ జెలంగి మోహ
నాంగివైతి మనఃప్రియోత్సంగపీఠి, నృత్యమాడుచుఁ బెడనపురీలలామ-
కుడిచేత గడుసువా లెడమచే గుడుసుడా లడర గ్రక్కున నుక్కు పిడుగుపడ్డ
పగిదిఁ బగతులపైఁ బడి వడిఁ దాఁకి పోనడఁచి యొక్కుమడి సుడివడంగఁ
జక్కాడుచోఁ జేరి మ్రొక్కిన పగఱఁ బ్రస్తుతింపఁ బెనిచితి మరువుదూర
దండెత్తి వచ్చిన దనుజులఁ బనిచితి హాళిమహాకాళి యసితచూళి
గర్విత్తంబానె శత్రునిబర్హణంబు, కృత్యమే కాక పెడనపురీలలామ-రామ.౨౮
మన్మథుం డింద్రాద్యమరముఖ్యకార్యధురంధరుండై స్నేహబాంధవంబు
కొఱఁ గరుదెంచి దార్కొన్న ముక్కంటి మూఁడవకంటిమంటలఁ దవిలి రవిలి
నివురైన త ... నిగ్రహంబున కోర్వ రా ...మునికభయ
దానంబు సౌభాగ్య దాన మింతికిఁ బునఃప్రాణదానంబుఁ దత్పతికి నిచ్చి
నెగడి రతిశోకదావాగ్ని నిగుడనీక, ప్రియునిఁ గైకొంటి పెడనపురీలలామ.-
కైణేయ రెండునాల్కలపుర్వులే కాని మణిహారము లటన్నమాట సున్న
కబళింప కటికిపాల్లడలి చేఁదే కాని మధురాన్నము లటన్నమాట సున్న
కలియఁబూయఁగ వల్లకాటిబూడిదె కాని (మంచిగంధ)మటన్నమాటసున్న
వలెవాటు మఱి పెద్దపులి చర్మమే కాని మడుఁగు వల్వ లటన్నమాటసున్న

నీమగని కేమిచూఁచి మన్నించి మును వరించితే రాము పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ.
బూడిదలోఁ బడి పొర్లాడు వానికి గంధంబు మేన నలందఁగలిగెఁ
దోలు గప్పుకొనిగంతులు వేయు వానికిఁ జలువదుప్పటిఁ గప్పుకులుకుగలిగెఁ
బాములఁ దాల్చి సంబరమందు వానికి మేలిమితొడవుల మేలుకలిగెఁ
గాడుల నెపుడు నిల్చెడ గల్గువానికి నింటఁ బూఁబాన్పున నుంట గలిగె
నింత నిన్నుంచి కాని మున్నెఱుఁగునట వె,కృత్తివాసుండు పెడనపురీలలామ-
చట్టుజాతికి ముద్దుఁబట్టివై నప్పు డాగట్టితనం బెట్లు పట్టువడదు
గట్టువిల్తునిఁ జెట్టవట్టినయప్పు డాగట్టితనం బెట్లు పట్టువడదు
మెట్టదారికిఁ దోడఁబుట్టు వైనప్పు డాగట్టితనం బెట్లు పట్టువడదు
తిట్టలచేఁ దున్నిపట్టైన యప్పు డాగట్టితనం బెట్లు పట్టువడదు
పట్టువడకున్న వజ్రసంఘట్టనంబు, హృదయమున కేల పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ. 30
మూఢుండు కాలాబ్దములఁ జూచి తనయింటి కడవనీ రెల్ల వెల్వడల నూకి
మొరగెడు మ్రాఢఁ గాముకుఁడు వారాంగనాసంగమంబున నగ్నిసాక్షిగా వి
వాహమాడిన వరారోహాను విడనాడు కైవడిఁ దుచ్ఛభోగంబు లనుస
రించి సాన్నిధ్యంబు గాంచిన యంత విసర్జించి ఘోరసంసారజలధి
మునిఁగి కొందఱు తిరుగుదు ర(నవరతము), రేవు గానక పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబశ్యామలాంబ.
నీయాన దుష్ట ... ... ... ...
జొరక తద్భీతిసంహారణార్థ మరసి నీచరణంబు లెద సదా భరణములుగఁ
బూని మానుగ నున్నవాని కేనాఁటికి నైనఁ బునర్జన్మ మావహింపఁ
జేయఁదలంచుట న్యాయమే వెఱచినవానినే వెఱపింప వచ్చినట్లు
గాదె నామీఁద నీదయ లేదె వేడ్క, నేలుకోరాదె పెడనపురీలలామ-
నిన్నుఁగన్గొన్నవాఁ డెన్నెన్ని పూర్వజన్మములపున్నెంబు లొనర్చినాఁడో
కాని యాతండె కులీనుండు లోకవిఖ్యాతుండు లక్ష్మీసమేతుఁ డధిక
నిశ్చలజ్ఞాని సూనృతమాని తత్త్వాభిమాని మానితముక్తిజాని మఱియు
నది లేనివాఁడు నిరర్థకుం డిందునందును లేనివాఁడు గావునఁ దదర్థ
మంత నాయందు సార్థకంబనక కరుణ, వృద్ధిసేయవె పెడనపురీలలామ-33

హరిశరుండే షడ్గుణైశ్వర్యసంపన్నుఁ డతివ సౌభాగ్యదేవతవు నీవు
సతి వైనకతమున నతఁడు హాటకమున కమితసౌగంధ్యం బహర్నిశంబు
గల్గినట్లు మఱి కమలాసనాది బృందారకసిద్ధవిద్యాధరప్ర
ధానసంతానంబు దాఁ గన్నవాఁడయ్యె శంకరుం డాదేవి సంతతంబు
హిత మొనర్చితి పశుపతి కంత కతని, రేఖ మంచిది పెడనపురీలలామ-

లోకు లనేకులు నీకు నీ వేకాకి వై కోర్కు లందఱ నేకకాల
మందు సృజించి మున్నందులోఁ గొందఱి కిందొక భాగ్యంబు గొందఱకు వి
శేషదారిద్ర్యము చేఁజేతఁ జేసితి పక్షపాతం బేమి భాగ్యవంతు
లనఁగ శుష్కదరిద్రులనఁగ నీకన్న కానుపు కాదె తప్పులే దపయశంబు
కప్పు నెఱకొప్పు నెపమున విప్పదనరి, కూలె నొండలఁ బెడనపురీలలామ-

మందహాసము కౌముదీందిర మధురాధరమరందమహితసారంబు నవ్వ
మృగనాభతిలకము త్రిప్రష్టిక ... నిదువదనరాకాసుధాంశు
మండలంబు కటాక్షితండ్రపతండమరీచులలోకవిలోచనప్ర
కాండచకోరసంఘంబుల కెడలేని కవఁగూర్చి సురనేత్రకైరవముల
కెప్పుడు వికాసమొనరించెని దునాద,రంచి యమందుఁ బెడనపురీలలామ-

అసితఘోరాకారుఁ డత్యంతశూరుఁ డుత్కృష్టమదాంధుఁ డూర్జితబలుండు
మహిషాసురుం డుగ్రమహిష దురాగ్రహుం డై పగ్రవాఁబున కరుగుదేర
నట్టహాసంబున నరిగుండె వగిలించి తోన కాలాహిసమాన మైన
శూలాగ్రమున వాసి నేలకుఁ బడఁగ్రుమ్మి మోమెఱ్ఱతామర మురువు మీఱ
నసువులకుఁ బాపి దివిజులకభయ మొసఁగి, ప్రీతిఁ జెందితి పెడనపురీలలామ-

దేవతామకుటప్రదీప్తమాణిక్యనిరాజితపాదసారసవికాస
శాసరాసురకులాగ్రసరామృతముగ్వలయసమయమహాసిలప్రభావ
భావజారాతిసంభావనామూలజగన్నుతాకారరేఖావిశేష
శేషఫణీంద్రభూషితభూషితాదిసత్వగుణప్రధానసత్యస్వభావ
భావనాతీతసుమహత్వ భువనభువన, పాలనామోద పెడనపురీలలామ-

దానంబు లేని ప్రాతస్స్నానసంధ్యాద్యనుష్ఠానకర్మసందోహ మేల
జ్ఞానంబు లేని శాస్త్రపురాణ(కావ్య)తిహాసపాఠపఠనాభ్యాస మేల
కంఠంబు లేని రాగలయంగసంగీతలాస్యాభినయదోహ్వలాస మేల

భామినిలేని పుష్పసుగంధకర్పూరతాంబూలతూలికాతల్ప మేల
భవదనుగ్రహ మిల లేని పంచజనుల, కేలొకో భక్తి పెడనపురీలలామ-
బహులోభమతికి ద్రవ్యం బగ్గలం బైన నేమి మొదల్ తగ్గనేమి ఫలము
విశ్వస్తకు సమస్త విధభూషణము లుండె నేమి లేకుండిన నేమిఫలము
షండున కంగనాసాంగత్య మబ్బిన నేమి యబ్బకయున్న నేమి ఫలము
వసుధ నంధున కక్షివైశాల్య మొంతైననేమి కొంచంబైన నేమిఫలము
గుణముసూత్రంబుపుంస్త్వంబుగోచరంబు, గోలుపోయినఁబెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ.

బాల్యవైధవ్యసంప్రాప్తకులాంగనాకుల మనముంబలెఁ గోర్కె లబ్ధి
కల్లోలముల భంగిఁ గడువడి జనియించి పుట్టి పుట్టినయట్లు మట్టుపడు ద
రిద్రులం దెప్పు డుర్వీతలంబున నిస్సంగదాంధసంబంధభాగ్యంబు ముందు
గలుగుఁ దోస్తోడనె తొలఁగు నొక్కింత తిరంబుగా నేర దప్రాప్త మైన
స్వప్నలబ్ధపదార్థంబు సరణివట్టి, జాలమేకాదె పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ.

బాలేందుసంకాశఫాలదేశాంకితకస్తూరితిలకాతిగంధసార
సారకాశ్మీరసంభారపీయూషవి(రంత)రసాభాగ్యరాణివాస
వాసవనీలాశ్మవారవిస్తారభాస్వరకచరచితపుష్పప్రకాశ
కాశనీకాశసంకలితరోమావళీకల్పవల్లీస్తబకస్తనాభి
రామ రామామణిశ్యామసుర(ణాతలా)గ్ర, రిపుగణవిరామ పెడనపురీలలామ-

పాండిత్య మొక్కింత పాటిల్లునంత దుర్వాదిమై బుధులఁ దిరస్కరించు
భాగ్యం బొకింత సంప్రాప్తమైనంత యుద్ధతుండై ధనికు ననాదరించు
భుజశక్తి యొక్కింత పుష్టిమైనంత నిర్దయుఁడై యితరుల బాధలఁ గలంచుఁ
బడుచు నిచ్చుడొకింత పదిల                    ప్రత్యక్షమైత                    లపహరించు
మూ                                        ందుసాధు, వృత్తిఁ యూనటె పెడనపురీలలామ-

తలచుగా మొసలివాతను నున్న మానికంబును బెకలించిమే లెనయవచ్చుఁ
గడలేని కరడుల వడి మొరంగెడు సముద్రంబు నొక్కుమ్మడి దాఁటవచ్చుఁ
జటులకర్కోటకజాతిపామును బుష్పదండపోలికఁ దలఁదాల్ప వచ్చుఁ
బొంచి మంచితనంబు గాంచి పంచాస్యంబు నింపుగాఁబట్టి యాడింపవచ్చుఁ
గాని మూర్ఖునిఁ దెలుపఁగాఁ గా దనాక, యేలుకోవమ్మ పెడనపురీలలామ-

నీ వాఁడ నంటి మన్నించుమంటి నింకేమనందునటంచు నెంతదాఁక
వేఁడుకొందు నటంచు విసువక మఱియు నెన్నెన్నివిధంబుల నెన్నినామ
నవి విన్నపముచేసినను నూరకుంట న్యాయంబుగా దంటి నే మన్నఁ గరుణ
రాదాయె నామీఁద లేదాయెఁ గనికరం బాఁడువారిమనంబుఁ జూడ వజ్ర
నిష్ఠురం బనుశాస్త్రోక్తి నిక్క మనఁగ, నేలుకోవమ్మ పెడనపురీలలామ-

ఇలలోన నెన్నియోనులఁ బుట్టి గిట్టితినో కాని పునర్జన్మకాంక్ష వదలె
భువిలోన నెన్నిజంతువుల హింసించెనో కాని ఘాతుకధర్మక(లనతొలఁగె)
జగతిలో నెన్నిదుర్జాతులఁ గూడెనో కాని పుష్పధనుర్వికార మణఁగె
వసుధలో నెన్నిపాపము లొనరించెనో కాని దుర్మార్గసాంగత్య మరిగె
నెప్పు డెట్లైన నీజీవుఁ డే స్వతంత్రుఁ, డేలుకోవమ్మ పెడనపురీలలామ- రగి

పుట్టినయదిమొదల్ పొట్టకై హీనుల యాచించుచో బిడియమ్ము లేక
పొట్టనిండిన యంతఁ బొలఁతుల పై నాస గాసిల్లుచోఁ దన వాసిలేక
పొలఁతి గల్గినమాత్ర భోగంబు గొన నుత్సహించుచో నేమైన నెగ్గులేక
భోగంబు లమర నపూ                    లార్జించుచో వినయమ్ము లేక
న్రాలె నీఘట మెంతదుర్ఘట మనాక, యేలుకోవమ్మ పెడనపురీలలామ-

మతమొందు గల దని మద్యమాంసంబుల భక్షింపఁ జూతు రపేక్షఁగొలఁది
మహి వింత కా దని మహిషమార్జాలాది దానముల్ గొందు రుదారకాంక్ష
స్వర్గభోగంబు నిశ్చయ మని పశువధఁ జేయఁ బాల్పడుదు రన్యాయబుద్ధి
విధ్యుక్త మని మునివేషంబు దాల్చి యింటింట భుజింతు రూర్పెడలకుండఁ
గాని హానికి వెఱవ రెంతేని బైసి,మాలి కలిమాయఁ బెడనపురీలలామ-

సత్యంబు శూన్యం బసత్యంబు మాన్యంబు ధర్మంబు కఱవు దుష్టత్వ మురవు
నీతిదూరం బవినీతి సారంబు సౌజన్య మొక్కింత దౌర్జన్య మింత
యని చెప్ప నలవిగా దక్కటా యీప్రపంచంబునం దేమైన సంతతంబు
నను గన్నతల్లి వీ వని నమ్మి యున్న నా కేల నో యమ్మ నీకృపగలుంగఁ
గా నెట్టి యపవాద లేని కుచ్చితులు గూర్చినఁ జెందునే విమలుని దమంబు
రవినిఁ బొందునె నిర్విచారమిది నామొ,యాలకింపుము పెడనపురీలలామ-

తనతప్పు లెన్నెన్ని తలఁదన్నుచున్న నూహింపక యొరులతప్పే గణించుఁ
దనవృత్తి కొఱగాని దని విచారింపక యితరవృత్తిగుఱించి యేవగించు
దనధౌర్త్యమెంతైనఁదలఁపకపరులందుఁగలుగు ధౌర్త్యమునకుఁగలవరించుఁ

దనబుద్ధి లేమిలోఁ గానక నేరకత్యంత మన్యుబుద్ధిఁ గొఱంత కపహసించుఁ
దనకుఁ దోడెవ రాతుడు క్షమజుఁ డెంచు,(శీలమెఱుఁగక) పెదనపురీలలామ-

భువి మగవాఁడయి పుట్టినందుకు ముందు తనకుఁ గల్గినకొలందిని గడించి
కలమాన్నమైన నాఁకలిదీఱఁ గలిమైన గంజిమైనను మహాకృత్యంత నొక్క
రికిఁ బెట్టి తాను గోరిక మీఱఁ గుడుచుట యదిగాక పౌరుష మదర పోష
ణము మాత్ర మొకలక్షణమె గృహస్థకొక్కర ముక్కునఁ బరిగెలనొక్కి మెక్కి
తనకడుపుఁ బ్రోచికొనలేదె తనసుఖం బె,ఱింగినది కాదె పెదనపురీలలామ.

ధనికులైయుండి కొందఱు దురాశల నొక్క వేల్పుపై నెపపెట్టి చాల్పుగట్టి
యొక్కొక్కరిని బట్టి గృహక్షేత్రి ప్పక వట్టి మఱుమాటలాడఁ బట్టాఱు వేఁడి
విత్తమాదిమధనద్విగుణంబుగాఁ దెచ్చి కలదానిలోపలఁ గలిపికొందు
రది యిది కూడ ముందరుగునం చెఱుఁగరు క్రొత్తను బ్రాంతనీ రెత్తిపోదె
తలబరువు చాలఁ గల్గిన తరువుమొదలు, నేలఁగూలదె పెదనపురీలలామ-

శాంభవీ శుంభనిశుంభవీరభటసంరంభవిజృంభితారంభ హేతి
యోగధీహృతదుర్వ్యయోగధీరవిహారి వాగధీశనుత శీతాగసూతి
ధారుణీధరగదాధోరణీచంద్రమోధారిణీ భావుకాధారజాతి
వాహినీపుష్పహస్తవాహినీ హర్యక్షవాహినీచం   రాహివీతి
హారోత్రనేత్రకళత్రపవిత్రసచ్చరిత్ర మాంపాహి పెదనపురీలలామ- ౬౧

ఆఁడుబిడ్డమగండు వేడుకతోఁ దాళగాఁడయి లయతాళగతులఁ దెల్ప
మద్దెలగాఁడయి మఱితోడఁ బుట్టిన యతఁడు మృదంగవాద్యంబు నెఱప
మఱఁదలు   కిళబ   వ్యస్తహస్తాంబుజలై స్వరప్ర
మాణ మేర్పఱుప నెమ్మది తేఁడు తాండవం బాడ మాణిక్యసింహాసనమున
నెలమిఁ గూర్చున్న నీ ీవి నెన్నఁదరమె, త్రిపురసుందరి పెదనపురీలలామ-

పుట్టిని ల్వెడలి తపోవనంబున నిష్టభవభక్తి నిష్ఠఁ దపంబొనర్చు
చున్నెడ జడదారి మిన్నయై వచ్చిన తెల్లడాల్వేల్పు గుట్టెల్ల బట్ట
బయలు గావించి సంభావించి యతని నిజస్వరూపంబు సర్వస్వతంత్రు
రాలవై కైకొని కైలాసశైలంబుఁ జేరి తయ్యారె నెచ్చెలుల మొఱఁగి
కోరినమగండు దొరకిన కోమలాంగి, కేల పరచింత పెదనపురీలలామ-

సంతతం బాజవంజవసౌఖ్యమూలం బనంతజీవంజీవనయన లనుప
దార్థనిర్ణయము యథార్థంబుగా వట్టిజోగి సదానంద యోగి పుట్టు

భోగిఁ గావిందితే యోగనిష్ఠాగరిష్ఠత నెంత దృఢమైన పతిమనంబు
సతి హావభావచేష్టాలతావలి వలగొన్నంత సెకపొంత వెన్నగాదె
కానిచో మేని సగము నీతోనఁగలిపి, త్రిస్మరుటయెట్లు పెడనపురీలలామ-
దక్షుఁ డుగ్రాక్షనిందాపరుం డయి చేయునధ్వరంబున కాదిమైన నీయు
దాసీనమున కాత్త రోసి పద్మాసనాసీనవై సోలి నీచిత్త మీశ్వ
రార్పణ సేయుచో నఘుక్రిగ్ని తలవంప యోగదగ్ధ మొనర్చి యలరి తింతె
కాసి తండ్రని యన్లమానితే పతినింద కోర్చు రె సుచరిత్ర లుర్వి నీప
తివ్రతామహిమంబు నుతింపఁ దరమె, కృతను(నిస్తోత్ర)పెడనపురీలలామ-
కనుఁగొన్న నీకు నే ననుఁగుభృత్యుఁడఁ గాని కలనైన నన్యుఁడఁగాను దలఁపఁ
గనికరంబునఁ గావఁగా దిక్కు నీవని నమ్మియున్నాను నిజమ్ము సంశ
యమ్ము లేదమ్మ నేననసేల నాగుణ మ్మెఱుఁగవే నీవు న న్నేలమిఁ బ్రోవు
తనయుల గుఱుతెఱుఁగని తల్లికలదె లోకముల నెక్కడనైనఁ గంటివే వి
శేషసర్వజ్ఞురాల వశేషధర్మ,మూల మాలించు పెడన పురీలలామ- ౬౬
శరణుసొచ్చిన నెంతశాత్రవునైన ముద్ధరుణింతు ననుపంత మరుగ నన్ను
శర ణన్నవాని వంచనసేయ నగునె నీ చరణారవిందసంస్మరణ మనిశ
మఖిలదుర్భరరోగహారణము కళ్యాణకరణ మాభరణముగా రచించి
శివి మధ్యసనానటీవిలాసినికిఁ గల్పించి యాడించి పాడించి మెఱతు
నేమి లోపము లేదు లే దేలుమేలు, చాలుఁజాలును బెడనపురీలలామ-
తరుణేందురేఖావతంసంబు వికసితపుండరీకశిరోవిభూషణంబు
కీలాకరాళదృగ్విస్తంబు లోహితకుంకుమాంకితతిలకాంకురంబు
విశదప్రభాపూరభసితాంగరాగంబు సురభిచందనగంధశోభితంబు
కాకోలకాంతిసంకలితలాంఛనము ప్రసిద్ధకస్తూరికాచిహ్నితంబు
నేకమూర్తి వహించిన నీశ్వరేశ్వ,రివి మొనరాలించు పెడనపురీలలామ-
పోషింపవలయు మత్పూర్వజన్మార్జితదురితసంహతి నంత దోలఁగఁద్రోచి
మన్నింపవలయు సన్మానించి పైవచ్చు నిరపవాదమునెల్ల నీరుచేసి
రక్షింపవలయు నుపేక్షసేయక దుర్విపక్షశిక్షణమున దీక్షఁబూని
పాలింపవలయు నాపాలిదైవంబ నె విపదంబుధిఁ దరింప వెరవుఁ జూపి
శరణు వేఁడెదఁ గరుణించు చరణధూళి, పాళి పైఁ జేర్చి పెడనపురీలలామ-
మాతంగనందనీ మాయాజగన్మోహినీ సింహవాహినీ నిగమమార్గ
సంచారిణీ నిత్యసత్యస్వరూపిణీ వాగ్వాదినీ ప్రణవప్రధాన

కేళీవినోదినీ కాళికళామాలినీ లసన్మోదినీ కాలనియమ
వేదినీ కలుషవిభేదినీ మధుసుధామోదినీ ప్రాలేయమేదినీధ
రాన్వయపయోధి భాగ్య పద్మాలయా శరీరధారిణి పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ. ౭౦
ఓయమ్మ! నీవు రా రా యని పిల్వఁ దా నరుదెంచి మ్రోల సాష్టాంగదీర్ఘ
దండప్రణామంబు దగఁ జేయఁగా నేల నుదర ముబ్బునను లంబోదరుండు
కరచరణంబు లక్కడ మోపలేకున్కి యరసి దైవాత్మకుం డపహసించి
క్షయవృద్ధు లుభయపక్షముల నీదయఁ గాంచెఁ గానిచో నెట్టివారైన నేమి
సాధుసంతాపమునఁ గులక్షయముగాంతు, రేక దాధాత్రిఁ బెడనపురీలలామ-
అఖిలజగంబు దైవాధీన మాదైవ మరయ మంత్రాధీన మనఁగ మంత్ర
దేవత వస్తదధీనవౌటరుదె మంత్రంబు సూత్రంబు సూత్రంబునందు
మనువర్ణ్యములమూల్యమణులు నాయకరత్నమీ వనిమంత్రార్థమెఱిఁగి సుమతి
జపియించు జపితనై తపుసు నందొలఁగిపోఁ గలవె యీ తెల్విని నెలవుదేట
మరువు దెల్పితి నీమేలు మరువఁ జాలఁ, (జాల) బెలయ్యోఁ బెడనపురీలలామ-
మా ... ... మాయజిమ్ముగృపాయత్తచిత్తవె యేయపాయ
మేయెడ నను దాయనీక సహాయమ్ముఁ జేయకున్నంత నన్యాయమెందు
వినఁబడదు గదమ్మ వేమెలనిఁక నిన్నుఁ బాయఁజాలఁ దొలంగఁద్రోయకవల
నాయమ్మెఱుంగ నుపాయమ్ముఁజూపి నా సేయువిన్నప మెల్లఁ జిత్తగించి
కాచి రక్షించి వర్ధిల్లు కల్పవల్లి, శైలువేదచల్లి పెడనపురీలలామరామ-
ఓదేవదేవి మహాదేవి నీదివ్యకరుణాకటాక్షవీక్షణము లోలయు
నందాఁకఁ గాక సంధ్యావిధు లన్న నన్నుతు లన్న నిరశనవ్రతము లన్న
జపము లన్నను దపశ్చర్య లన్నను మహాత్ములకనంతరమెందు కిలఁగలుంగు
తవనిధి దొరకునంతకుఁ గాదె ధూపదీపాంజనవివిధమాయాభియంత్ర
మంత్రతంత్రఖనిత్ర సామగ్రులెల్లఁ, గ్రియలుశోధింపఁ బెడనపురీలలామ-
నీకు మాటిలలేని నీకుమారులలోని వానిఁగా నన్నుఁ బ్రోవంగవలదె
నీకరాసి దొలంగనీక రాసిగలంగ నాయరాతులపాలు సేయ వలదె
నీకథామహిమల నేకథామహిమాన్యు లలర నా కెఱిఁగింపఁ దలఁప వలదె
నీకృపాలోకనానీకపాలనము దీనులయందు ముందుగాఁ దెలియవలదె
వలదు వలదు పరాకు నాపలుకు లవధరింప నదనిదె పెడనపురీలలామ-

చెల్లుఁబో నీ వేమి సేయనూహించిన వలదనువార లెవ్వా రెవ్వ
రిని నైన నీళ్ళ ముంచినఁ బాల ముంచిన నీవకా(కొరు లేరి) నీయుదార
మాయానిమోహితాత్మకులయిపలువే... మకలుమత్వముగాంచుటంతె కాని
భవదాజ్ఞలేనిదే ప ... ... రేపణ ...
బాఱనేర్చునె వలఁబడ్డ పక్షిజాతి, త్రాకలల్లార్పఁ బెడనపురీలలామ, రామ.

ఉండుండి తా నొండు రెండుఁ బండ్రెండంచు నాకన్ను లెన్నుచున్నాఁడుచూడు
మెడ లేదు నాముక్కుపోడుగుమూ రెండుబారెఁడనిమునుగొల్చినాఁడడిగిచూడు
మదిగాదు నామోము లాఱుంచుఁ బల్కాలు వెక్కిరించుచు నాడు విధముఁజూడు
వెక్కిరించుట కేమి నిక్కమా డెద ముందు నులిపె నా చెవి జోడు దెలిసిచూడు
మనెడితనయులఁ గని ముక్కుగోనియెద వల, రినమదంబవు పెడనపురీలలామ-

నను బరిపంథిమండలమధ్యవర్తినిఁ జేసితే నీపాదసేవకుని మ
నోదృఢశక్తిఁ గన్గొనవచ్చు నాకడ శత్రుసంహారైకసాధనంబు
గలదు భవత్కటాక్షంబను సితమండలాగ్రంబు దానిసహాయ మూని
నిమిషమాత్రంబున నిర్జింతుఁ జుట్టుముట్టిన రిపుకోటి నెల్లను జలింప
నాత్మ నేమియు సర్వమాయామహేంద్ర, జాలనాశని పెడనపురీలలామ-

స్వప్నదశలయందు సహితంబు నీపాద సేవయేమఱ భక్తి సేయుచుందు
బాల్యచేష్టలనైనఁ బలుతెఱంగులఁ బోక వేడుక నినుఁ గొనియాడుచుందు
జాగ్రదవస్థల సతతంబు నీకథాసల్లాపముల గోష్ఠి సల్పుచుందు
నేకాల మెలమితో నీకటాక్షంబె నాకొరవంచు మదిలోన మురియుచుందుఁ
గానియొక్కప్పుడితరమార్గంబెఱుంగఁ, దృణముమాత్రంబు పెడనపురీలలామ-

హీరతాటంకద్వయీకృతప్రద్యోతనద్విజరాజ లనిరంత
రవశీకృత ప్రభుకర్ణకుండల కరు ఖండలభరి
తసమస్తభువనజాతభవాండభాండపిచండిలచండిలసన్మహార
జతమయాభరణవిద్యుతిమిశ్రహారిద్రవిస్రుతస్థండిలవిశ్వవిభవ
సాంద్రసౌభాగ్యమండలేశ్వరి యనశ్వ, రీమహేశ్వరి పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబశ్యామలాంబ. ౮౦

నరకుంజరులకెల్ల 'నాస్తి తత్త్వం గురోః పర' మను నీతి సర్వంబు గురుఁడు
గురుఁడు చరుండు నీశ్వరుఁ డన్ననీపతి కన్న వేఱొక్క పేరెన్న లేదు
తత్పరంధామసంధాతకాద్యంతరహితున కెల్లాల వాశ్రితుల నేలు

జవరాల వస్మదాచార్యరాలవు నన్నుఁ బరిచరుఁగా నేలవలె నటన్న
మాట మఱచితె జగములఁ బాటిగలదె, త్రిదశనుతనామ పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ. ౮౧

క్షితిలోన నెట్టి విశిష్టకులంబునఁ బుట్టఁగా నేమి తా నెట్టిచదువు
చదువఁగా నేమి ప్రాగ్జన్మకర్మఫలంబు లనుభవింపకతీర దౌనర నరున
కిందైన నందైన నెందైన ననుచింత ముందుముందయ్యె నాయందు నీవు
సందు లేకున్ని నిస్సందేహ మాదుఁ జరాచరాంతర్వర్తి వగుట వేఁడి
వెలుఁగు గలచోటఁజీఁకటితొలఁగకున్నె, త్రిభువనంబులఁ బెడనపురీలలామ-

బహుభావ లీల నీపాదపద్మముల తోడేసరి కడదోసెఁ డేసిచూడ
లనువొంద రాశివోసిన దాని నేనొల్ల నందు కిందొక సాక్ష్య మనువదించె
దను జిత్తగింపు నాతల్లి శాశ్వతపదార్థంబవు నీవు తిరంబుగాఁగ
(నవనిఁ) గలుంగ నింద్యం బస్థిరంబైన కించిదర్థమున కాసించ నేరఁ
(జేకుఱిన నవ్య)సుధవీడి చేఁదు వెదకు, బేల గలఁడప్ప పెడనపురీలలామ-

తల్లి సౌభాగ్యమతల్లి కామితకల్పవల్లి చల్లనిచూపు లుల్లసిల్లి
వెదచల్లి సకలసంపదల నాయందెల్ల వేళల వర్ధిల్లి విమలభోగ
ములవెల్లి ముజ్జగంబులకెల్ల రాగిల్లి యుల్లసల్లన గిరివల్లె నల్ల
మల్లేశ్వరుసిఁ దారసిల్లి కొమరుఁగన్న తల్లి నీదయవల్లఁ దొల్లిపున్ని
యములువన్నియ కెక్కె దోసములుస్రుక్కె, దృఢముమదిఁజిక్కెఁ బెడనపురీలలామ-

అది మొదలిది తుద యనలేదు గాని నీ పెనిమిటికన్నఁ జక్కనివిభుం డె
వండన్న యని వావి వరుసలు ప్రియవయస్యలు గాంచి సరసంబు లాగునప్పు
డౌదవి నీపెదవులఁ గదిసిన ముసిముసినగవు వెన్నెల మూఁడుజగములకు వి
కాస మొనర్చిన న్రాచుఁగాత మదీయ దేహతాపంబులు దీఱ నీల
లోహితుఁడు చేరఁబాఱఁబురోహితుఁడగు, భృంగిరిటుజీరఁ బెడనపురీలలామ-

నీలమేఘచ్ఛాయ నెనయుమై కసుపునిగ్గుల తటిల్లతకాంతి తళుకులీన
రత్నసానుపయోధరముల కుంకుమరక్తగిరికాదులక్ష్మంగి గడలుకొనఁగ
ముకుర(కపో)లవిస్ఫురితచందనచర్చ ధాళధళ్యద్యుతి మేళగింపఁ
బూర్ణచంద్రునిభాతిఁ బొల్చు నెమ్మోమునఁ దిలకంబు లాంఛనస్థితినిఁ దనరఁ
బ్రియునికౌఁగిట మెఱయునీప్రాఁయల భూతి, సృష్టికరవయ్యెఁ బెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలాసభాలంబ శ్యామలాంబ. ౮౨

దివిజాధిపతి పూర్వదిశ బృహద్భానుఁ డాగ్నేయభాగమున దక్షిణహరిత్ప్ర
దేశంబు(ననుగాలుఁ) డాశరపీరుఁ డవాచీనమున వ్రేక్ష వరుణదేవుఁ
డపరదిగ్భాగంబునందు సదాగతి వాయవ్యమున నరవాహనుండు
దీచి నీశానుఁ డాదిక్కోణముననుండి కొలువు గొల్వఁగఁ బెద్దకొలువుకూట
మున వసించిన ప్రభురాణి వనజపాణి, నీలమణివేణి పెడనపురీలలామ- ౮౭
బాలార్కకోటిప్రభాభాసమానమై యుద్భవించిన పరంజ్యోతి వీవ
నియతి సృష్టిస్థితిలయకర్త లగుమూఁడుమూర్తుల కాధారమూర్తి వీవ
జ్ఞానవైరాగ్యనిష్ఠలఁ జెంది వర్తించు సనకాదులకుఁ దపశ్శక్తి వీవ
స్వర్గమానవబలిసద్మలోకనివాసవరుల కుపాస్యదైవంబ వీవ
నిఖిలభువనంబులకు నేక నీవు కంటె, తప్పవలెఁ గాదె పెడనపురీలలామ-౮౮
విశ్వేశ్వరస్వామి వేడుకఁ జెల్లింపఁ బూని కాశిని నన్నపూర్ణవైతి
వరమల్లికార్జునస్వామికోరికిఁ దీర్ప గమకించి శ్రీగిరి భ్రమరి వైతి
వేకామ్రనాథుని కిష్టార్థ మొసఁగ నపేక్షించి కాంచి కామాక్షివైతి

*         *         *         *         *         *         *

వైతిభువనైకమాత వేమైన నీవ, నైలభించితి పెడనపురీలలామ-రామ. ౮౯
భ్రమరీచికురజిత భ్రమరీకృశానుశు భమ్రరీచిగాత్ర నేత్రత్ర యీత్ర
యీస్తోత్రపాత్ర మోహిత...ర్దని మహిషాసురమర్దని పాతిసతాంత
దుర్గిని దా          దుఃఖాటవిదావకీలి కీలితరత్నకింకిణీయు
తామల...తరానందమగ్నదుష్కృతజన్మభగ్న గౌరీసమాఖ్య
నై          మరాళమానససరోరుఘ, రీకృతసమాఖ్య పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశిలాసభాలంబశ్యామలాంబ. ౯౦
వేదవేత్తలు నిన్ను వేదాంతసూక్తులఁ గొనియాడుచుందు రేపునఁ జెలంగి
తార్కికులేవేళఁ దర్కవాదంబుల వాదింతు రొకనిన్ను వరుసఁ జేసి
వైయాకరణులు సువర్ణరూప మెఱింగి చదువుచుందురు నిన్నుఁ బదిలపఱిచి
యోగమవిదులు బీజాక్షరంబులు గూర్చి జపమొనర్తురు నిన్నుఁ ద్రిపుటిఁ జేర్చి
మోద్పుఁ జేతులు తలదాల్చి మ్రొక్కుదురుధ, రిత్రిజనులెల్లఁ బెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ, చంద్రశాలాసభాలంబశ్యామలాంబ. ౯౧
ఎల్లలోకంబుల కేలికసానివై ధర సర్వజీవుల తప్పు లరసి
దండింప నోప్పలు దరిచి వాంఛితముల నిండింప నేర్చిన కొండరాచ
దానవు నాతొడఁ దప్పుఁ బట్టఁదలంచితే నీకు దొరకదే తెల్విఁగల్గు

రాజు దలంచితే యోజ దెబ్బలు లేకపోవు గావున దయాంభోధివగుచుఁ
గాచి రక్షించు టొక్కటే కార్యమిపుడు, రేపనక నన్నుఁ బెదనపురీలలామ-

నీమహామహిను వర్ణింపఁగ న్నాల్కలు రెండువేలున్నశేషుండఁ గాను
నిన్ను దర్శింపఁగ మున్నొక్కవేకన్ను లున్ననిలింపముఖ్యుండఁ గాను
నిన్నుఁ బూజింప దండిసహస్రకరసరోరుహముల బాణాసురుండఁ గాను
నిను స్మరియింపంగ నేనాల్గుముఖములు గలయులకలహంసగామిఁ గాను
గాని పూనితి మన్ననఁ గాంచి చిత్తవృత్తిఁ గపటించు పెదనపురీలలామ-

ఊరకే నీనామ ముచ్చరించుటె కాని జిహ్వకుఁ బరితృప్తి చెందఁగలదె
నీరూప మారయఁ గోరి చూచుటె కాని కన్నుల కేఁకటఁ గాంచఁగలదె
చాల నీకథలు (ముచ్చటవిను)టే కాని వీనుల కాస్తి విడువఁగలదె
మఱిమఱి నీకు నమస్కరించుటె కాని మనమున కేమైనఁ దనివి కలదె
నిన్ను విని కని భజియింప నేర్పు గలదె, పృథ్వీజనులకుఁ బెదనపురీలలామ-

కాళీ భయప్లవవ్యాళీ విశాలచూళీ వీరసమరకేళీ పరాకు
దుర్గా విధూతదుర్మార్గా త్రితార్యవర్గా సదాముదితభర్గా పరాకు
రంభానిభోరు విస్రంభా నిరస్తదంభా ప్రసూనోజకుంభా పరాకు
మారీ కుమారి కౌమారీ కుభృత్కుమారీ యతీవసుకుమారీ పరాకు
గాక చీకాకు మదిసోఁకనీక నన్నుఁబ్రోచి రక్షించు పెదనపురీలలామ- ౯౧

శరణు వేఁడెద నన్నుఁ గరుణఁ జూడవు పిన్నవాఁడఁ గాపాడవే వేఁడికన్ను
గలవేల్పుదొరసాని కడలికూఁతురిముద్దుఁగోడలిదయను జేకుఱినవిద్య
కొలఁదిని నిన్ను వేపలుకులు శతసీసపద్యంబులు రచించి ప్రస్తుతించి
తి నిది యొప్పో విధించిన గొప్పతప్పో తెలియ నామనవిని నాలించి తప్పు
లున్న సైరించి రక్షించు నన్నుఁగని వినుతించినుతనామ పెదనపురీలలామ-౯౬

మ న్ననేకవిధంబుల న్నిన్ను వేఁడుకోఁగా నేఁడె( వెంట)నే కనికరింపుఁ
జూడ్కి నాపై మించు సోఁకిన మాడ్కి నింతియె చాలు కాదేసమస్త
లోకంబు లేకాల మాకాంక్ష నానావిధైశ్వర్యభోగంబు లనుభవించి
తుది ముక్తి సతినిఁ జెందుట కాదికారణం బగుననమేమిట నరయ మోక్ష
లాభలోభంబు గలదె చేటీ భవ శ్యామ పెదనపురీలలామ-

నీయనుగ్రహమున నేఁటి కీవిధిఁ గృతకృత్యుఁడనైతి నిఁ కేమి చెప్ప
వచ్చు నాభాగ్య మువ్వర నస్మదీయ మిత్రసమూహమున కభ్యుదయపరంబ

రాభివృద్ధి ఘటించె నహితుల కెల్లఁ బరాభవం బొనఁగూడెఁ బ్రాభవంబు
శోభించె నత్యంతశుద్ధమానసులకు భవదీయపాదసేవకుని వినుతి
హితమతి గ్రహించి లాలించుకతననతుల,తృప్తిఁ జెందవె పెడనపురీలలామ-

బ్రాహ్మణుల కభీష్టఫలదాయివై సదాచారసంపత్తి విశ్వంభరార
మణులకు రాజ్యసామ్రాజ్యంబు వైశ్యుల కర్థగౌరవము చతుర్థవర్ణ
మునకు ధాన్యవిశేషములు నిరంతరభోగములు పౌరులకు నెల్లఁగలుగఁజేసి
వెలసి దేవాంగ్లకులసంభవుల కిలువేల్పవై ప్రీతిఁ గావించి జయము
లరసి కాంచితి శాంతగుణాభిరామ, రిపుగణవిరామ పెడనపురీలలామ-౯౯

పెంపుదీపింప మల్లంపల్లిమల్లికార్జునపండితారాధ్యవినుతిపూర్వ
కంబైన యీకవిత్వం బాసుధాధామతారార్కమఖిలసద్గౌరవంబు
గా విశ్వసించి సద్భావనే కృతకృత్యుఁ జేయవే సౌభాగ్యసిద్ధిదాయి
నీ 'నిత్యమంగళాని భవంతు తే' యని మంగళార్తిక లంగనామ
ణీగణ మొసంగ ముముదధిం దేలి శూలి,పాలిమేశైతి పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ,చంద్రకళాలసభాలంబశ్యామలాంబ.

శ్రితకల్పభూజ దాసీభూతదేవతావనితాసమాజ పావనహిమాచ
లాధిరాజతనూజ హరిదశ్వకోటివిభ్రాజితతేజ సంక్రందనాది
బృందారక            విరచిత రత్నమయూఖనీరాజితారు
ణాంఘ్రిసరోజ బ్రహ్మజ్ఞానశాసితాశేషపరివ్రాజ శేషఫణివి
భూషణాఢ్యాంగ రాజ్యవిశేషభోగ, శీలసమ్రాజ పెడనపురీలలామ
రామలింగేశ్వరస్వామి వామభాగ,చంద్రకళాలసభాలంబశ్యామలాంబ.

---

(ఈశతకము, జగ్గయ్యపేట- ములుగు వీరభద్రశాస్త్రిగా రిచ్చినది.)

శ్రీరస్తు.

# ౬- కంచి యేకామ్రలింగశతకము.

## సీసపద్యములు.

శ్రీపార్వతీశ్వర శృంగారశేఖర యహిరాజకేయూర యఘవిదూర
గంగాజటాధార కమనీయగుణహార హారవైరివిదార యచలధీర
విబుధజనాధార విరహితసంసార శ్రితలోకపరివార సితశరీర
మునిబృందమందార మూర్తిత్రయాకార శరనిధిగంభీర ధరనివార
భువనసంచార సంతతభోగసార, చంద్రకోటీర భీకరసమరశూర
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ.

అబ్జార్కశిఖినేత్ర యబ్జసన్నిభగాత్ర యఖిలలోకపవిత్ర హర పరాకు
ద్విరదాసురవిదార దివిజాద్రిసమధీర భరితాహికేయూర భవ పరాకు
గళనైల్యజితభృంగ కలుషహిమపతంగ కరుణాంతరంగ శంకర పరాకు
కఠినాసురత్రాస కైలాసగిరివాస శిష్టజనోల్లాస శివ పరాకు
ఆర్యసన్నుత నందివాహనపరాకు, భంజితవ్యాఘ్రదైతేయ బహుపరాకు
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ.

రజతాచలస్థాన గజచర్మపరిధాన శంభో మహాదేవ శరణు శరణు
సకలలోకాతీత సద్గుణసంఘాత చంద్రార్కశిఖినేత్ర శరణు శరణు
నిగమసన్నుతగాత్ర నిర్మలచారిత్ర శర్వాణీవల్లభ శరణు శరణు
పన్నగభూషణ పాపసంశోషణ శారదాపతినుత శరణు శరణు
చండకోదండపాండిత్య శరణు శరణు, జలజజార్చితపాదాబ్జ శరణు శరణు
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ.

వ్యాసభారద్వాజ వాల్మీకివాసిష్ఠ గౌతమజాబాలికణ్వకుత్స
సుబలగాలవదాల్భ్యశుకశౌనకాత్రేయ మాండవ్యహారివాల్యమందపాల
శబలివిశ్వామిత్రఘటవాయుభవశుకగార్గేయమైత్రేయకటకలాప
భార్గవజైమినిబకకౌత్సజతుకర్ణగోకర్ణకశ్యపగోపవేశ
అత్రితిత్తిరివసుమిత్రయాజ్ఞవల్క్య, శృంగిబృహదశ్వగౌతమసేవ్యమాన
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ. 4

నాటకాలంకారనైపుణీ నహినహి శబ్దశాస్త్రజ్ఞానసరణి సున్న
సాహిత్యరసవృత్తిజాడలే తెలియవు ప్రాసవిశ్రమగణఫణితి నాస్తి

గ్రామ్యదేశీయాది గ్రంథముల్ నేరను రచనాచమత్కృతి రాద యింకను
భవదనుగ్రహబలపాండిత్యమే గాని యితరపాండిత్యంబు లేమి లేవు
గాన జిహ్వాగ్రమున నిల్చి కరుణతోడ, శతకమీడేర్పు వేగమే సార్వభౌమ
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ. 5

నీవె నాతండ్రివి నీసతి యైనట్టి కామాక్షిదేవియె కన్నతల్లి
గజముఖభైరవ క్రౌంచారులగ్రజుల్ ప్రమథగణాదులె బంధుసమితి
వాకిటికావలివారు సామంతులు భక్తసంఘంబులె ప్రాణసఖులు
నీదుసంకీర్తనల్ నిఖిలమంత్రంబులు నీపదద్వయభక్తి నిత్యముక్తి
యనుచు నెఱనమ్మి మదిలోన ననుదినంబు, భక్తియుక్తుండనై చాలఁ బ్రస్తుతింతు
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ.

పరమేశ్వరా భవత్పాదాబ్జయుగ్మంబుఁ గనుఁగొన నెన్నఁడు కలుగునొక్కొ
సాంబ సదాశివ సంధ్యానటనలీలఁ బరికింప నెన్నఁడు ఫలితమొక్కొ
పుణ్యజనాంతక భూతిత్రిపుండ్రంబుఁ జూడ నెన్నఁటికిని సులభమొక్కొ
యిందుశేఖర నీకు మందిరంబై తగు కైలాసమెన్నండు గాంతునొక్కొ
యను మనీషార్తి నుడినుంచి యనుదినంబుఁ, బూజసేయుదు సద్భక్తిపుణ్యచరిత
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ. 7

అనఘగుణోదారుఁ డసురవైరివిదారుఁ డబ్జాద్రిసమునీశుఁ డఘవిదూరుఁ
డార్తత్రావనశీలుఁ డమితకీర్తివిశాలుఁ డంచద్విబుధపాలుఁ డతికృపాళుఁ
డార్యరక్షణధుర్యుఁ డంభోధిగాంభీర్యుఁ డకలుషాద్భుతచర్యుఁ డతులశౌర్యుఁ
డహిరాజభూషణుఁ డానమత్పోషణుఁ డార్యసంభాషణుఁ డమితధిషణుఁ
డనుచుఁ గొనియాడఁదగిన నిన్నాశ్రయింతు, భక్తవత్సల ననుఁబ్రోవు పరమపురుష
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ.

హారీకృతభుజంగ వారాన్నిధినిషంగ భాసమానపరాంగ భరితగంగ
లసితదృక్సారంగలాంఛనాబ్జపతంగ విధ్వస్తమాతంగ వృషతురంగ
రక్షోభయదసంగరపరాక్రమోత్తుంగ తాండవోత్సవరంగ ధవళితాంగ
కంఠరుగ్జితభృంగ గౌరీపరిష్వంగ కరుణామృతతరంగ కనదపాంగ
యాశ్రితావనచంగ కాలాభిషంగ, హరిహారిరథాంగ వరనిర్మలాంతరంగ
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ.

ఐశ్వర్యమొసఁగి నన్నాదరింపక యున్న నీశ్వరుం డనుమాట యెగ్గుగాదె
దారిద్ర్యభూతంబుఁ దలఁగఁ జేయక యున్న భూతేశుఁ డనుమాట పొల్లుగాదె

యొక్క నిరక్షింప నెక్కువై తోఁచినఁ బ్రమథాధిపతియన్నఁ బ్రజ్ఞగాదె
భక్తవాంఛితసుఖప్రదుఁడు గాకుండిన శంకరుఁడనుమాట బొంకుగాదె
యైనఁ గానిమ్ము నీకేమి యప్రతిష్ఠ, యాదిభిక్షుకుఁడను నామ మందినావు
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ.

ఈశ్వరా నినునమ్మి యింతదీనతఁ జెంద నూరకేయుండుట యుచితమగునె
ఎంతనిర్దయుఁడవో యిందుకళాధర మందమో నీబుద్ధి మానిరీతిఁ
బలుకకున్నావదె పార్వతీసురధునీకలహంబుచే బుద్ధి కలఁకఁబడెనొ
కటకటా భక్తునిఁ గాసిచేయుట మహాగాంభీర్యమా కాదు కరుణఁజూచి
సకలసంపత్పూర్తునిఁ జేయు సార్వభౌమ, లేకయుండిన సత్కీర్తి నీకుఁ గలదె ?
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ.

మి టేకి మంటికిఁ గంటకమగుగుంటి నంట గెంటించిన ఫంటిమేటి
బంటుచుంగన్న మున్నెంటి నీచర్యలు వింటిని గంటిని తుంటవింటి
దంటను నీకంటిమంటను నంటించి కంటికి నెడఁబాపి తంట దుఃఖ
మంటినకల్కివాల్గంటి వనంటిన గొంటుకోపంబున నుంట తెలిసి
తంట లేకుండ మదను నుదారఘనశీతిఁ, దిరిగి బ్రదుకంగఁ జేసిన ధీరుఁడీవె-మద,

అగముతో ముగ్ధాశుగముతో దుర్వర్ణనగముతో (నాదిపన్నగముతోడ)
రసముతో సుభ్రసారసముతో మహితగోరసముతో సురధునీరసముతోడఁ
గరముతో నాదిసూకరముతోఁ దార్క్ష్యకంధరముతో దేవసింధురముతోడ
నాజితో సురరాజవాజితోఁ దారకారాజితో సామజోద్వేజితోడ
ననుగమించి భవద్యశంబఖిలదిశల, మించె బ్రహ్మాండదీప్తిపై మిక్కుటముగ-మద-

అహివైరిరిపుమస్త మజ్జమధ్యంబున యవిభిచ్ఛరాహతి నడఁచువాని
కగ్రజు చేతఁ బరాభవంబును బొందు క్షితిదేవముఖ్యునిఁ శితశరాళి
నొంచి యోర్చినవీరు నురుశిలీముఖముల నవనిఁ గూర్చినమేటి కతిదయార్ద్ర
భావసంకలితుఁడై పరమసాధన మగు కంకపత్రమొసంగు ఘనుఁడ వనుచు
నిన్ను మదినెంతు వర్ణింతు నియతిఁ గాంతుఁ, బన్నగారితురంగ ప్రసన్నుఁడౌర-

గంభీరమగు ఘనాఘనము మ్రోసినరీతి గర్జింప దివి భువి కంగు రనఁగ
నందీశుహుంకారనాదంబుచేతను దిగ్గజకర్ణముల్ దిమ్ము రనఁగ
ఫాలనేత్రప్రభాపటలిచే బ్రహ్మాదిసురమునిదృక్తతుల్ చుట్టు మనఁగ
ముమ్మొనవాల్తేల మురువుగా ధరియింప దనుజులహృదయము ల్దగ్గురనఁగ
సరభసమ్మున నంధకాసురునిఁ జుట్టి, పట్టికొట్టిన బల్ జగజెట్టి వీవు, మదన-

కొక్కుతేజీగా నిఁ బక్కిబాబాపైని నెక్కియాడెడువాని నొక్కమొగిని
మక్కువ దయను బెంపెక్కఁ జేసిన యట్టి చక్కనిసామి నీయక్కటాక్ష
మిక్కడే నామీఁదఁ జొక్కముగా నుంచు తక్కువ గాకుండ నిక్కముగను
నెక్కువదొర వని మిక్కిలి వేఁడితిఁ జక్కఁగ దయఁజూడు చిక్కులేక
యెక్కడెక్కడ నీసాటి యెంచఁదఁలమె, యొక్క దేవతనైన నీయద్రిగాఁగ, మదన-
“బ్రహ్మోఽహ” మనుచును భాషింపగావచ్చుఁ బరతత్త్వమెఱిఁగెడి భావమరుదు
సకలంబు రోసితి సన్న్యసి ననవచ్చుఁ బ్రకృతివిచారంబుఁ బాయు టరుదు
వేదశాస్త్రంబుల వాదింపగావచ్చు నాత్మార్థసుజ్ఞాన మబ్బు టరుదు
బాహ్యయోగంబులు పాటింపఁగావచ్చు సద్గురుపూజయుఁ జలుపు టరుదు
జ్ఞానయోగంబుగహానంబుగా నముక్తిఁ, గాంతురనఘులు భక్తియోగంబువలన
మదనమదభంగ మహితక్షమాశతాంగ - 17

మొదట మూలాధారమునఁ జతుర్దళపద్మమండలిగణపతి నమరనిలిపి
కుండలి భేదించి గురుకటాక్షముచేత నాభిప్రదేశమ్మునందు విష్ణు
నొనరఁగ బూజించి ఘనుని సదాశివు హృత్పద్మకర్ణిక నునిచి ద్వాదశ
పద్మమునను భానుఁ బ్రస్తుతిగావించి దగ వేయి రేకుల తమ్మియందు
నిన్నుఁ బరహంసరూపుని నెమ్మిఁగాంచి, చిద్విలాసంబునను బూజ సేతు నేను
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ.

బాణాసురుండు నీబావకుఁ దమ్ముఁడా? కరుణతో వానిని గాచినావు
పంక్తికంఠుండు నీపడఁతితోఁ బుట్టువా? సకలసామ్రాజ్యముల్ సంఘటింపఁ
జండీశ్వరుం డేమి శాంభవీజనకుఁడా? సాలోక్యమొనరించి సంతరింప
హరిహయసుతుఁడు నీయగ్రనందనుఁడే మొ? యవ్యాహతాశుగ మతనికొసఁగ
నింతకరుణాసముద్రుఁడ వేల నేను, సంతతము నిన్ను నుతియింపసరకుగొనవు-

పతివతులకు నేమి సంతోషమొనఁగూర్చు సకలసస్యములకు శరణమేమి
భూమిజాజనకుని పుటభేదనం బేమి బిల్లులు కడియము లల్లుటేమి
రామపాదము సోఁకి రాయి యేమాయెను గోరక్షకెద హరిగొడుగుఁదాల్చె
బలరాముఁడుధరించు పటుసాధనం బేమి యాంజనేయున కేమి యద్దమయ్యె
నర్థము వచింపుమాఁ జేసియక్షరములు, యంత్యవర్ణంబు నావలనాదియగును-

వేదవేద్యా భవద్వీర ప్రతాపంబు దక్షాధ్వరధ్వంసతరుణమందుఁ
జూడవద్దా మఱిచుఱుకుమ్మొనవాలు కేలునఁగీలించి కినిసి భద్ర

కాళీసమేతుఁడై కరినికరంబులఁ గంఠీరవము దాఁకు కరణి మెఱయ
సురనికరంబుపై నుఱికి ధే, యని యార్చి బ్రహ్మాదులెల్లను బరువులిడఁగఁ
దఱిమి నుగ్గాడి పోఁద్రోలి దర్పమణఁచి,జయము చేకొన్న సద్గురుస్వామివీవె
మదనమదభంగమహితక్షమాశతాంగ,కరధృతకురంగకంచియేకామ్రలింగ.

క్షోణి శతాంగంబు సూర్యచంద్రులు కండ్లు నజుఁడు సారథి శ్రుతు లశ్వపంక్తి
మేరుశైలము మహామేటికోదండంబు యహిపతి నారి శ్రీహరి శరమ్ము
ప్రణవంబు మునికోల పాలసంద్రము పొది రౌప్యాద్రి పీఠంబు రాహుకేతు
వమరఁగా భజియించి యతిరౌద్రమూర్తి వై యరదంబుపై నెక్కి యసురవైరి
శరముచేతను క్షణములో శత్రులగలఁ,ద్రిపురదహనంబుఁజేసిన దేవుఁడీవె—
అఱపదియమ్ములగుటికానిగర్వంబు మాయఁజేసిన జగన్మాన్యుఁ డీవె
జంటత్రాగుడునొంటిదంటరాకాసిని మంటఁగల్పిన శితికంఠుఁ డీవె
సుడివాలుఁ గేలునఁ బిడిగొన్న జేజేకుఁ బరమమిత్రుండైన భర్గుఁడీవె
చట్టుగూఁతురును జేపట్టి లోకములెల్లఁ బట్టుగా నేలిన భవుఁడ వీవె
భక్తజనులను రక్షింప బ్రహ్మమీవె,యనుచు మదిలోన నిన్నెంతుననుదినంబు-
మూఁడుపట్నముల నిర్మూలంబుగాఁ జేయు దామోదరాస్త్ర మేదారి జరిగె
నంధకాసురుశిర మవలీలఁ ద్రుంచిన ఘోరరౌద్రాస్త్ర మేగొందిజుణిఁగెఁ
దారకాసురుఁ బట్టి దర్పమణంచిన పాశుపతాస్త్ర మేబారిసురిగె
సింధురాసురుఁ గిట్టి చించి చెండాడిన ముమ్మొనవాలు నేమూల నణఁగె
శ్రీమహాదేవ యిప్పుడు చెండరాదొ,యశివతతులను భవదుగ్రవిశిఖములను
మదనమదభంగమహితక్షమాశతాంగ, కరధృతకురంగకంచియేకామ్రలింగ.

వేషధారుఁడటంచు వెఱచుక యుందురా యెండలో నిల్పి సొమ్మియ్య మనక
గరళకంఠుం డని గడనగాఁ జూతురా హక్కుదార్వంబడి నంటుకొనక
ఫాలనేత్రుఁ డటంచు భయపడి యుందురా పైకంబుఁ దెమ్మని బాధలిడక
నురగభూషణుఁ డని యూరకె యుందురా జీతంబు దెమ్మని జిద్దుపడక
సర్వకాలంబు గొల్చిన సంబళములు, పిడిచిపెట్టరు భక్తులు వెంటఁబడక—
నీనామకీర్తన నిగమాంతసారంబు నీనామకీర్తన నిత్యసుఖము
నీనామకీర్తన నిర్గుణబ్రహ్మంబు నీనామకీర్తన నిత్యపదవి
నీనామకీర్తన నిత్యకల్పసమాధి నీనామకీర్తన నిత్యముక్తి
నీనామకీర్తన నిఖిలమంత్రంబులు నీనామకీర్తన నిత్యయోగ

మనుచునీనామమాత్మలో ననుదినంబు, మననసేయుచునున్నాఁడమఱపులేక
మదనమదభంగమహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ.

శివశివా యని నిన్నుఁ జింతన సేయక ప్రారబ్ధ మేరీతిఁ బాసిపోవు
హరహరా యని నిన్ను నభినుతిసేయక కర్మంబు లేరీతిఁ గడఁదొలంగుఁ
బరమేశ్వరా యని భజన సేయక యున్న జననమరణము లేసరణిఁబీడుఁ
బరమశివా యని పలుమాఱు దలఁపక సాయుజ్య మేరీతి సంఘటించు
ననుచు నెఱనమ్మి నిరతంబు నాత్మలోన, భక్తియుక్తుఁడనై చాలఁ బ్రస్తుతింతు—

వేదశాస్త్రపురాణవిద్యలు నేరను జపతపోవ్రతనిష్ఠజాడ తెలియఁగఁ
దీర్ఘయాత్రలు సల్పఁ దిరుగులాడఁగ లేను నతిథిపూజ లొనర్ప నలవిలేదు
అష్టాంగయోగంబు లభ్యసింపఁగ లేను నాత్మవిదుఁడ గాను నల్పమతిని
దీనజనావనదీక్షవహించిన దేవదేవోత్తమ తెలియవినుము
నాదువిజ్ఞాపనంబు నానందముగను, బరమపదమిమ్ము మఱియేమి భాగ్యమడుగ-

అదెరా కయిానరి యాలోచనలఁజేసి కయితకట్టిప్పుడు గట్టినావు
కట్టితే నేమాయెఁ గాసైననీయను నూరిలో నీవింక నుండవద్దు
వెట్టికూఁతలు కూసి వెఱపిఁచవచ్చేవు పద్యాలుమామీఁదఁ బాడవద్దు
కాటమరాజుల కగ్గమైనా సరి సిద్ధురాజులుగారి సుద్దులైనఁ
దానగించుక చెప్పి తేతక్కువయినఁ, గాని యిరుసొమ్ము కొల్లనుగష్టలోభి, మద-

సురగరుడోరగనరకిన్నరులఁ ద్రోలి సాధుజనులమానసములు చెఱచి
యగ్రజు నదలించి యతనిపట్నము గొని యనుజన్ముఁ బడఁదన్ని యవలనడిచి
కడుఁ గ్రూరుఁడై మించి కైలాస మగిలించి ప్రమథగణంబులఁ బాఱఁద్రోలి
యింత చేసినఁ గాని యేమనఁజాలక యత్యంతకరుణచే నరసి ప్రోచి
భక్తియే ముఖ్యముగ నెంచి పంక్తిముఖునిఁ, బావనముగాను నేలినవరదుఁడీవె
మదనమదభంగమహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ.

అఖిలదర్పోజ్జ్వలుం డగువాయుసూనుండు చిక్కుపడఁడె యింద్రజిత్తుచేత
విమధినీరం బెల్ల విప్రవరేణ్యుని పుడిసిటిలో నాఁగెఁ బొంక మాఱఁగి
యాచక్రవాళపర్యంత మేలెడిరాజు వీరబాహునిఁ గొల్చి వెతలఁ జెందె
సకలసురాసురసమితి నోర్చినవీరుఁ డాటఁ జెప్పుటకుఁ దా నాథ్యుఁడయ్యె
నీదుదయ లేకయుండిన నేర్పులేల, నన్నిటికి నీకటాక్షం బెయతిశయంబు, మ-

భక్తరక్షకుఁ డని భజన చేసితిఁ గాని యింతనిర్దయుఁ డని యెఱుఁగ నైతి
శంకరుం డనుచును జాల నమ్మితిఁ గాని కఠినచిత్తుఁ డటంచుఁ గాననైతి
దీనావనుం డని తెలిసి మ్రొక్కితిఁ గాని విషగళుం డనుచును వెదకనైతి
నిందుశేఖరుఁ డని యిందుఁ జేరితిఁ గాని మదనారియనుమాటమఱచిపోతి
మంచిదాయె నునీవెన్నిమాయలైనఁ, జేసి తేమాయె నినుఁ బాయసిద్ధముగను-

దండంబు దండంబు దైవశిఖామణీ దండంబు దండంబు ధవళగాత్ర
దండంబు దండంబు దండధరాంతక దండంబు దండంబు దహననేత్ర
దండంబు దండంబు దాసజనావన దండంబు దండంబు దానవారి
దండంబు దండంబు ధైర్యజితనగేంద్ర దండంబు దండంబు దర్పకారి
దండములునీకుఁగోటిమార్తాండతేజ, దండములఁ బాయునేఁ జేయుతప్పులెల్ల-

శ్రీకంఠుఁ బూజించు చేతులు చేతులు దితిజారిఁ దలఁచిన దినము దినము
గంగాధరుని జూచు కన్నులు కన్నులు శివునకు మ్రొక్కెడి శిరము శిరము
విశ్వేశుకథ విను వీనులు వీనులు సితమూర్తి నుతియించు జిహ్వ జిహ్వ
పరమాత్ము వలగొను పదములు పదములు భూతేశ్వరుని మీఁది బుద్ధిబుద్ధి
యనుచువిబుధులచేవినియనుదినంబు, సన్నుతించుచునున్నాఁడసత్యమనుచు-

రాజశేఖర విను రజతాచలంబునఁ బార్వతీదేవియుఁ బ్రమథగణము
నమరేంద్ర యమ వరుణాదిదేవతలును మునివర్గమును జాల ముదముతోడ
సేవింపఁగా రత్నసింహాసనమ్మున వేంచేసి యున్నట్టి వేడ్కఁజూడఁ
గోరియున్నాఁడను గొబ్బున దయచేయు మిఁకమీఁద జన్మ మే నెత్తఁజాల
రమ్మనుచుఁబిల్వనిటనీపురాకయున్న, నీకునీపాదములతోడునిజముగాను, మ-

హారిహారాదులపూజ లభ్యంతరము లాయె గ్రామశక్తులు మహోఘనములాయె
సత్యశౌచంబుల జాడలు చెడిపోయె నన్యాయ మశుచియు నర్హమాయె
బ్రాహ్మణుచదువులు పసపసలైపోయె నన్యజాతులవిద్య లధికమాయె
వేదశాస్త్రపురాణవిధులెల్ల నుడివోయెఁ దామసోక్తులు మహోద్భటమాయె
మోసకులుచాలఁగలియందుముఖ్యులైరి, సజ్జనులనెట్లుప్రోచెదోసాంబమూర్తి-

కలకొద్ది నతిథికిఁ గరుణతో రమ్మని యుపచరించెడివాఁడ యుత్తముండు
మాపురా రేపురా మళ్లిపొమ్మని త్రిప్పి మఱియొసంగెడివాఁడు మధ్యముండు
కఠినోక్తులాడుచుఁ గళవళఁ బొందుచు నటుమీఁదనొసఁగువాఁడధముఁడండ్రు
లేనియాసలు చెప్పి లేదు పొమ్మనువాఁడు నధమాధముండందురవనిలోన
ధర్మములయందునంతరాంతరముదెలిసి, దానమొసఁగినపురుషుండుధన్యుఁడౌను-

సురగరుడోరగనరకిన్నరులకైన నీమాయ మించంగ నేర్పు లేదు
హరిసోమహిమగిరిసురభూజములకైన నీకీర్తి మించంగ నేర్పు లేదు
తపనకాలాంతకదహనులకైనను నీప్రతాపము మించ నేర్పు లేదు
శేషబృహస్పతిభాషాపతులకైన నీవిద్యలను మించ నేర్పు లేదు
గాన సర్వజ్ఞుఁ డనునభిధాన మరుదె?.........మదనమదభంగ- 38

కరటిచర్మమె నీకు ఘనముగాఁ దోఁచెనా పీతాంబరంబుపైఁ బ్రియము లేదా?
ఫణులకంకణములే భాగ్యమై తోఁచెనా బంగారుసొమ్ములు బాగు లేవా?
యెముకలదండలే యొప్పువై తోఁచెనా రత్నహారంబుల రాజి లేదా?
భూతిపూతయె నీకు భోగమై తోఁచెనా మంచిగంధముమీఁదమనసు లేదా?
యేమిచోద్యము నీచర్య లెంచఁదరమె, ఫణిపతికినైన భారతీపతికినైన,మ-

శ్రీమహాలక్ష్మి నీచెల్లెలై యుండఁగాఁ బులితోలు గప్పిన పుణ్యమేమి
యన్నపూర్ణయు నీకు నర్ధాంగి యై యుండ విషము భక్షించిన వింత యేమి
సఖుఁడై కుబేరుండు సరసనె యుండఁగా భుజగభూషణుఁడైన పోఁడిమేమి
యింద్రుఁ డెప్పుడు నీకు హితవరై యుండఁగా భస్మధారుండైన భాగ్యమేమి
నీమలీలలు వర్ణింప నేర్పు గలదె, పద్మసంభవునకునైనఁ బరమపురుష, మ-

విప్రుండు విష్ణుండు వేదంబు నొకరాశి సకలశాస్త్రపురాణసమ్మతముగ
రాజును ఖడ్గంబు వాజియు నొకరాశి సకలశాస్త్రపురాణసమ్మతముగ
వీణయు రతియుఁ బూవిల్తుండు నొకరాశి సకలశాస్త్రపురాణసమ్మతముగ
గడు మూఢుఁడును మూర్ఖగార్దభంబొకరాశి సకలశాస్త్రపురాణసమ్మతముగ
సుజనులాటను నొకరాశి సుకవులెల్లఁ, గుజనులాటను నొకరాశి కుకవులెల్ల,మ-

అశనవసనముల నడుగునో యనుచును బలుకకున్నావేమొ పరమపురుష
గరళభక్షకుఁడవు గజచర్మధరుఁడవు భూతి దేహమునిండఁ బూసినావు
పెద్దకుమారుని పెండ్లిసేయఁగ లేవు భైరవునకుఁ గట్టుబట్ట లేదు
యీశ్వరుండై యుండి యింత లేమిడి యేమి నీమాయలన్నియు నీకుఁ దెలియు
నైనఁగానిమ్ముమఱి యేమియనుగ లేదు,నీదుపదభక్తి యేచాలునిశ్చయముగ
మదనమదభంగ మహితక్షమాళతాంగ,కరధృతకురంగ కంచియేకామ్రలింగ.

శ్రీకాళహస్తి నాశ్రితులను రక్షింపఁ బవనలింగమనఁగఁ బ్రబలితీవు
అమరఁ దేజోలింగ మన నరుణాద్రిని విబుధులు గొనియాడ వెలసితీవు
ఆత్మవిదులఁ బెంప నలచిదంబరమున నాకాశలింగమై యలరితీవు

జంబుకేశ్వరమున జగములఁ బోషింప నప్పులింగ మనంగ నమరితీవు
అధిప! దక్షిణకాశిని నతులితముగఁ, బృథివిలింగాభిధానుఁడై పుట్టితీవు, మ-
జలదంబు నిబిడమై చదలఁ బర్వఁగఁ జేసి పూర్వవాయువులు నింపొందఁ జేసి
గంభీరముగ మహాఘననినాదముతోడ మెఱపు లుత్తరమున మెఱయఁ జేసి
యేఱులుఁ జెఱువులు నేకార్ణవంబుగా భూమి నిండార సంపూర్ణముగను
గురియించు వర్షంబు గొబ్బున లేకున్న సకలసస్యాదుల సార మణఁగు
నీదుజడలందు జాహ్నవి నిండియుండ, నెంతమాత్రమొ యీపని యిందుమౌళి, మ-
అర్ధనారీశ్వర హరిసుతయుతుఁడవై భారతరణమునఁ ధీరుఁ డగుచు
గురుభీష్మకృపకర్ణ కురుయోధముఖ్యుల రథవాజిగజభటరాజిమీఁద
నర్జునాశుగములకన్న మున్నుగ మహాతీవ్రమై దిక్కులు తేజరిలఁగఁ
బ్రళయకాలానిలబాడబాగ్నులరీతి మండెడు నీదృష్టిమార్గణముల
విగతజీవులుగాఁ జేసి వేగముగను, విజయునకు విజయ మొసఁగినవీరుఁడీవె, మ-
పంచాక్షరీమంత్రపఠన భక్తిధ్యానధారణాదులకు సంధానకరణి
పంచాక్షరీమంత్రపఠన బ్రహ్మజ్ఞానవరులకు నెల్ల సావర్ణకరణి
పంచాక్షరీమంత్రపఠన యోగానందసంపన్నులకును విశల్యకరణి
పంచాక్షరీమంత్రపఠన జీవన్ముక్తి సిద్ధాత్ములకును సంజీవకరణి
మంత్రరాజంబునిది యెముఘ్నాటికనుట, నక్షరాభ్యాసమే సాక్షి యవనిలోన-
తన్నుఁదా నెఱిఁగెడి తత్త్వంబు తెలియక వేసగాండ్రయి విఱ్ఱవీఁగువారు
అద్వైతుల మటంచు నాశలు వీడక దేశాల వెంబడిఁ దిరుగువారు
తనగురువాక్యంబు తా నమ్మఁ జాలక వేఱె దేశికులను వెదకువారు
మంత్రతంత్రంబుల మహిమలఁ జూపుచు యోగులమంచును నుండువారు
ఆదిమధ్యాంతరహితుఁడవైననిన్నుఁ, దెలియనేరక భ్రాంతిచేఁ దిరుగువారు-
బ్రహ్మాండభాండంబు పటపటఁ బగులంగ నార్చుచుఁ గరటిదానవుఁడు కడఁగి
వాలవిక్షేపణోద్వేలవాతాహతిఁ జటులధరాధరసమితి పగుల
సంఘటించుచు మహాసంరంభుఁడై దేవసంఘంబు నదలింప సరభసముగ
నంబర మదరంగ నట్టహాసము చేసి యఖిలలోకంబులు హర్షమంద
నద్భుతపరాక్రమక్రీడ నసురవరుని, దునిమితివి నీ ప్రతాపమెంతనినుతింతు, మ-
సద్గురుపదభక్తిసంపన్నుఁ డగువాఁడు (నిర్వికల్పసమాధి) నిన్నుఁ గాంచు
నింద్రియముల రోసి యేషణత్రయిఁ బాసినిస్సంగుఁడగువాఁడు నిన్నుఁ గాంచు

* * * * *

వేదాంతసిద్ధాంతవిజ్ఞానపరిపూర్ణ నిత్యతపోనిధి నిన్నుఁగాంచు
నుపమ తెలియక యూరకే యుపవసించి, గాసిఁ జెందిననిన్నెట్లు గనఁగవచ్చు-
కారణాచార్యుల కరుణ చెందినవాఁడు శ్రవణమనోధ్యాన సహితుఁడగును
శ్రవణసుఖధ్యాన సహితుఁడై తగువాఁడు నిర్వికల్పసమాధి నిల్వనేర్చు
నిర్వికల్పసమాధి నిలువనేర్చినవాఁడు సమనస్థభావంబునందుఁ బొందు
సమనస్థభావంబునందుఁబొందినవాఁడు నానందభరితుఁడై యమరియుండు
నట్టియానందమే బ్రహ్మమనుచుఁ దెలిసి, నిత్య(మోక్షంబె)యిదియని నిన్నుఁ జెందు-
అబ్జసన్నిభగాత్ర యమరబృంద స్తోత్ర పావనచారిత్ర ఫాలనేత్ర
కాళికాహృదయేశ కాశీపురనివేశ కలుషజాలవినాశ గగనకేశ
హాలాహలాహార యహిరాజకేయూర సద్భక్తమందార సమరధీర
సజ్జనపరిపాల సద్గుణగణలోల కరిచర్మవరచేల గానలోల
యనుచునుతియింతునిన్ను నేననుదినంబు, నన్నుదయఁజూచునమ్మితిఁగన్నతండ్రి-
ఘటుఘటితానేక బంధురఘంటికానినద మజాండంబు నిండి మ్రోయఁ
గనకరత్నప్రభాకలిత మై విలసిల్లు కంఠహారంబులు ఘనత మెఱయ
ఫాలతలంబునఁ భస్మనిర్మిత మైన సింహతలాటంబు చెలువుమీఱఁ
బదనూపురస్థిత పద్మరాగోజ్జ్వలప్రభలు దిక్తటములఁ బ్రజ్వరిల్ల
రజతగిరిఁ గేరుతనుకాంతి రంజిలంగఁ, బరఁగు నీవాహనము నేనుభజనసేతు-
పంచవింశతితత్త్వపద మెఱింగినవాఁడు చేతనాదులమాయఁ జిక్కువడునె?
యోగశాస్త్రానందయుతుఁడైన విద్వాంసుఁడన్యశాస్త్రాపేక్ష నానపడునె?
యాత్మతీర్థస్నాన మభిరుచి గల్గిన బాహ్యతీర్థంబుల బాధపడునె?
తన్నుఁ దా నెఱిఁగెడి తత్త్వజ్ఞుఁ డగుయోగి దేవాలయంబులఁదిరుగువడునె?
యెఱుక లేకున్న దీనియం దేమిగలదు, యెఱుకగలిగిన ధన్యుఁడే యెక్కువంమ్ర-
కైలాసనగము నీకాణాచి కాఁబోలు దీనులరక్షింప దిగువరావు
నీమకళ్ళంగారంబు నీయాటపాటలు నీపుత్రసంపద నీముభటులు
ఎవరికి లేవని యెంచియున్నాఁడవు సమముగాఁ జూడవు సకలజనుల
నీయోగ మంతయు నీసతియైనట్టి కామాక్షి దేవిచే ఘనత మెఱసె
వసమనేత్రుఁడవనుమాటయర్థమయ్యె, భక్తుఁడనుగాననినుదూఱఁబల్కినాఁడ-
రాజయోగానందరసపరిపూర్ణుఁ డౌ పురుషుఁడే ధన్యుఁడు పుడమిలోన
నధిపునిరణమునం దచలుఁడై హతుఁడైన పురుషుఁడే ధన్యుఁడు పుడమిలోన

భాగ్యసంపూర్ణుఁడై (పరఁగ)దానమొసంగుపురుషుఁడేధన్యుఁడు పుడమిలోన
సత్యశౌచంబులు సద్గుణములు గల్గు పురుషుఁడే ధన్యుఁడు పుడమిలోన
నితరనరులనుధరలోన నెన్న నేల,నరులె వారలు ధాత్రి వానరులుగాని, మ-
సరసమంజుళపారిజాతాదికుసుమముల సద్భక్తి నీపూజ సలుపవలయు
గోపాల శ్రీకృష్ణ గోవింద యనుచును బలుమాఱు హరిభక్తిఁ బలుకవలయు
సద్ధర్మ(జపతపస్సత్య)శౌచంబుల జాడలు వీడక సలుపవలయు
సాధుసజ్జనులకు సత్కారము లొనర్చి పలుసంగరహితుఁడై పరఁగవలయు
నిట్టిసద్గుణములు లేనిహీనమతులఁ,బురుషులందు రెబుధులు కాపురుషులనక-
పటునటజ్వాలికాభయదపావకశిఖాచటులోగ్రతరతనుచ్ఛటలు వెలుఁగ
దళితకరోద్ధూతధరణీపరాగంబు కమలభవాండంబుఁ గ్రమ్ముకొనఁగ
వాలవిక్షేపణాభీలవాతాహతి విబుధవిమానముల్ వ్రీలితూలఁ
బ్రళయావసరమేఘపటలి మ్రోసినరీతిఁ బళపళధ్వనుల నంబరము పగులఁ
దనర నేతెంచుశార్దూలదనుజుఁగిట్టి, పట్టి యదరింప గెంటిన భవుఁడ వీవ.
అమరేంద్రయమవరుణాది దేవత లెల్లఁ దపమున నేకదా ధన్యులైరి
గంధర్వకిన్నరగరుడోరగాదులు తపమున నేకదా ధన్యులైరి
కశ్యపగార్గేయకణ్వాదిమును లెల్లఁ దపమున నే కదా ధన్యులైరి
బంధవిముక్తులై పరమయోగీంద్రులు తపమున నే కదా ధన్యులైరి
పాపములు వాయుఁ దపమున భ్రాంతివీడుఁ
దపము లేకున్న మోక్షంబు తగులువడదు, మదనమద... ... 58
పులితోలు పావాలు పూసలపేరులు భూతిపూఁతయు కావిబొట్టు నుదుట
జపమాల పూసల జటజట జరపుచుఁ గన్నులుమూయుచుఁ దిన్నగాను
గొణగొణగొణుఁగుచు గుటకఁ గనఁజాలక భేషజంబులచేతఁ బెద్ద లనుచు
మంత్రతంత్రంబుల మాయలు చేయుచు నళినార్థులగుచును నాళవిడక
తిరుగువారల కదియేల తెలియఁబడును, నీకటాక్షంబు లేకున్న నిత్యపదవి-
పరమశివా నీదుభక్తితపనకాంతి దురితాంధకారంబుఁ దొలఁగద్రోయుఁ
బురహర నీపాదపూజయకా బడబాగ్ని సంసారజలనిధి శోష్యమణఁచు
నాగభూషణ నీదునామస్మరణపవి యజ్ఞానకుధరంబు నణఁగఁజేయుఁ
గందర్పహర నీదుకరుణయే యనిలుఁడై పామరజలదంబుఁ బాయఁజేయు
ననుచు శ్రుత్యాదిగ్రంథము లాడుచుండు, నెంతవారలకైనను నిది యొనిజము-

అబ్జాక్షుఁ డనియెడు నభిధాన మతనికి నబ్జశేఖరుఁ డను నాఖ్య నీకు
ఫణిశయనుం డనుప్రఖ్యాతి యతనికి ఫణిభూషణుం డను ప్రథిత నీకు
నగధరుం డనియెడు నామ మాతనికిని నగనివాసుం డనునడక నీకు
శ్రీధరుఁ డనియెడుసిద్ధాంత మతనికి శ్రీకంఠుఁ డనియెడు చెలిమి నీకు
హరియనెడిపేరు నతనికి హరుఁడ వీవు, అంతరం బేమి యిరువురకరసిచూడ
మదనమదభంగమహితదృఢాశరాంగ, కరధృతకురంగకంచియేకామ్రలింగ.

ఎన్నిజన్మంబుల నెత్తితినో గదా యిఁకమీఁద జనన మేనెత్తఁజాల
నీసౌఖ్యములె చాలు నిందుకళాధర నమ్మియున్నాఁడను నన్నుఁ బ్రోవు
మెంత వేఁడినఁ గాని యేమని పలుకవు మంచిదా యెను నాదు మనవివినుము
నీదయరావలె నిన్ను నేఁ గనవలె నీపాదముఁ దలంతు నిజముగాను
దనయుఁడగువాఁడదేమైనఁదప్పుచేయఁ, గాచిరక్షింపవలయునుగన్నతండ్రి-

శ్రీరామచంద్రుఁడు సీతామహాదేవి యనుజవిభీషణు లాంజనేయ
హరితనయాదిమహావీరవరులతో నిషధతీరంబున విశ్రమించి
నినుఁ బ్రతిష్ఠ యొనర్చి నీపూజఁ గావించి రామలింగం బనునామ మొసఁగి
తనపురి కేతెంచి తల్లులఁ గనిమ్రొక్కి తమ్ము లందఱుఁ గొల్వఁ దనదురాజ్య
భారమువహించిబుధలోకభవ్యమైన, క్రతువులొనరించిత్రిభువనఖ్యాతిఁగాంచె-

అరయఁగా మున్నూటయఱువదివ్రతములు సత్యవ్రతముతోడ సమము గావు
దానంబు లెన్నైనఁ దలపోసి చూచిన నన్నదానముకన్న మిన్నగావు
మంత్రంబు లెన్నైన మదినెంచి చూచిన గాయత్రితోడుత గణనగావు
విద్య లెన్నైనను వివరించి చూచిన నధ్యాత్మ*

(రామాయణంబున రాజరాజును గొట్టి విక్రమార్కుఁడు మహావీరుఁ డయ్యె
భాగవతంబునఁ బాంచాలరాజుతోఁ గుంభకర్ణుఁడు పిడిగ్రుద్దులాడె
ననుచుఁ దెలియనిప్రౌఢోక్తులాడుచుండు, నెగ్గులేనట్టిమూర్ఖుఁడుసిగ్గులేక-

అఖిలవిద్యలకెల్ల నాధార మౌటను సర్వజ్ఞుఁ డనుపేరు సంభవించె
రణరంగమున మహారౌద్రమూర్తివి గాన రుద్రాభిధానంబు రూఢియయ్యె
భక్తవాంఛితసుఖప్రదుఁ డౌటచేతను శంకరనామంబు సంభవించె
నైశ్వర్యముల కెల్ల నాకరం బగుటను నీశ్వరుం డనుచును నెన్నఁ గలిగె
సకలభూతమయుఁడవుశాశ్వతుఁడవు,నాదిమధ్యాంతరహితుఁడవభవుఁడీవె-

* ఒక పత్రము లేనందునఁ గొన్ని పద్యములు లోపించినవి.

పటుతర బ్రహ్మాండ భాండోదరుండవు కలుషాంధకార భాస్కరుఁడ వనుచు
నిన్నెంతు సేవింతు నీమహత్త్వం బెన్న నే నెంతవాఁడను నిగమవేద్య
యాదిమ బ్రహ్మవు నీదయ నామీఁద నేదయా భక్తవినోద మీఁదఁ
గాదులే పార్వతీగంగాసతులవాదు లాలించుచును మది జాలిఁ జెంది
మఱచితివో లేకయుఁక నైనమనసునుంచి, కాచిరక్షించుకృపయుంచికన్నతండ్రి-
మత్స్యకచ్ఛపకిటిమనుజసింహాకృతి వామనజమదగ్నిరామరామ
హలిబౌద్ధకల్కిరీతులతోడ భూమిని సాధుల రక్షింప జనన మొంది
సోమక(మందరహేమా)క్షతదనుజబలిరాజరావణబలుల దనుజ
కాంతులఁ దులువలఁ గడతేర్చి నట్టి శ్రీకాంతునంచితముగ ఘటనసేయ
నెవ్వరికిఁదీరునీధైర్యమెంచఁదఱమె, శేషభాషాపతులకైనసిద్ధముగను,మ-
చంద్రశేఖర నీదుచరణకంజములను సేవింపఁగాలేనిచేతు లేల
కందర్పహార నీదుకమనీయమగుమూర్తిఁ గనుఁగొనఁగాలేనికన్ను లేల
విబుధసన్నుత నీదువిశ్రుతసత్కీర్తి వినలేని యట్టియావీను లేల
త్రిపురాంతకా నీదుదివ్యాలయములకుఁ జనఁగలేనట్టి యాజన్మమేల
భక్తిలేకసమర్పించు పత్రియేల, నిత్యమగు......మదన మదభంగ- ౬౨
ఘోరసంసారాంధకారంబులోఁ బడి దాఁటఁ గానక నీవె దరి యటంచు
నమ్మియున్నాఁడను నను విడనాడకు దీనులపాలిటి దేవుఁ డనుచు
నింతవేఁడినఁగాని యేమనిపలుకవో యింత నిర్దయనీకు నేలపుట్టెఁ
జుట్ట మెవ్వరులేక గట్టుపై నెలకొని చట్టుపట్టినినేలి నట్టివిధము
గాకయుండిన నీకిట్టికఠినచిత్త, మేమికతమునఁ గలుగునో యిందుమౌళి,మ-
తరణివంశంబున దశరథగర్భాబ్ధి పూర్ణచంద్రుం డని పుడమి వెలసి
కౌశికుయాగంబుఁ గరుణతో రక్షించి పదరజమున రాతిఁ బడఁతిఁజేసి
దండధరారికోదండంబు ఖండించి ధరణితనూజ నుద్వాహమయ్యెఁ
బరశురాముని శౌర్యపటిమ లీనముచేసి తనపురికేతెంచి తండ్రిపనుప
ననుజజనకజలతోరాముఁడడవికరిగెఁ,గారణంబెంతవారికిఁగడపవశమె,మ-
శ్రీవిష్ణుపాదరాజీవసేవాసక్తి బంధుసంరక్షణప్రబలయుక్తి
తారతమ్యజ్ఞానధౌరేయతారూఢి నిరతాన్నదానమానితనిరూఢి
సంగీతసాహిత్య సరసజ్ఞతారీతి విదురోపమానననవీననీతి
నలజయంతాదుల నదలింపఁగలమూర్తి కర్ణశిబీంద్రులకరణి కీర్తి

కలుగవలసినవారలు ఘనులు వారిఁ, దలఁచుచుందురు బుధులెందు ధన్యులనుచు
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ.

దానకర్ణుండని ధరఁ బ్రసిద్ధికి నెక్కి కులము సూతుఁ డటంచుఁ గొదవగాంచెఁ
గదనార్జునుం డని కడుఁ బ్రకాశమునొంది పేడియై కొన్నాళ్లు పీడఁబడియె
దబ్బఱలాడని ధర్మనందనునకు గజము నెపంబునఁ గలిగె నింద
విలువిద్య నేర్పిన పేరుఁ దైవెలసిన పరశురాముఁడు భీష్ముబారి నొదిఁగె
సకలలక్షణములయందు సమతఁ జెంద, నెంతవారికిఁ దీరును నీకుఁ దక్క, మ-

పలుమాఱు వేఁడినఁ బలుకకున్నా వదె కోపమా నామీఁదఁ గొదవలేమి
తల్లి దండ్రియు దాత దైవంబు నీవని మది నెంచియున్నాఁడ మఱపులేక
నేఁ జేయు తపమును నిత్యకృత్యంబులు నీకు సమర్పింతు నిశ్చయముగ
గోరినవారికిఁ గొంగుపసిఁడివై దయచేయుదాతని తలఁచినాఁడ
నింక నామీఁద నేరము లెంచితేని, దోషమని చూడ సన్నుతనెదూఱుకొందు, మ-

గరళంబు ఘోరమై కార్చిచ్చువిధమునఁ బటునటజ్వాలికా ప్రభలతోడఁ
బ్రళయకాలానల బాడబాగ్నులరీతి మండుచునున్నది మాన్పరాదు
ఘనవిషజ్వాలలఁ గ్రక్కుచు జగములఁ గాల్పఁగఁ దొడఁగెను గ్రమము దప్పి
రక్షించు రక్షించు రాజశేఖర యను సమరగణములకు నభయమొసఁగి
బాలకృష్ణుఁడు వెన్న చేపట్టినటులఁ, బట్టి విషము నమ్రింగిన భవుఁడవీవె, మ-

పరమేశ్వరా యని భక్తితోఁ దలఁచిన భాగీరథీస్నానఫలము గలుగు
సాంబశివా యని సన్నుతిఁ జేసినఁ బరఁగఁ గృష్ణాస్నానఫలము గలుగు
ఫాలనేత్ర యటంచు భజన చేసినఁ దుంగభద్రానదీస్నానఫలము గలుగు
శివశివా యనుచునుఁ జింతనచేసిన మణికర్ణికాస్నానమహిమ గలుగు
సకలతీర్థంబులును నీవె సాంబమూర్తి, యెఱుకగలిగినవారలకిది యెనిజము, మ-

అతిలోభికి నొసంగు నత్యంతభాగ్యంబు దాతకు లేమిడిఁ దగనొసంగు
ధనవంతునకును సంతాన మొసంగక యతిరిక్తునకుఁ బెక్కుసుతుల నొసఁగు
నరయ ధర్మాత్మున కల్పాయువు నొసంగుఁ గష్టజీవునకుఁ దీర్ఘాయువొసఁగుఁ
బందకుఁ జక్కని పణఁతి నొసంగును రూపవంతునకుఁ గురూపి నొసఁగుఁ
గర్మమే యన్నివిధములు కలుగఁ జేయు, ననుభవింపక తీఱునే యజునికైన, మ-

ఇంద్రకీలాద్రిని నింద్రతనూజుఁడు నాహారనిద్రలయాశ లుడిగి
యేకాగ్రచిత్తుఁడై యేకపాదంబున నిలిచి సమ్యగ్జ్ఞాననిష్ఠ మెఱయఁ

దపమాచరించిన ధైర్యంబునకు మెచ్చి దయకుఁ బాత్రుం డని తలఁచి నీదు
భక్తులలోఁ బ్రియభక్తుఁ డటంచునుఁ బరమసత్కారుణాతోఁ బార్థునకును
నఖిలశత్రుభయంకర మయినయట్టి, దివ్యబాణంబు నొసఁగిన దేవుఁడీవె,ము-

ధర్మంబుఁ దప్పక ద్రవ్యమార్జించుచు నాశ్రితులను బ్రోచునతఁడు రాజు
ఏలినవానిని నేవేళ నైనను వంచనసేయనివాఁడు మంత్రి
యాయోధనంబున నత్యంత ధీరుఁడై యరులతోఁ బోరాడునతఁడు భటుఁడు
కలిగినంతటిలోనఁ గసరి పోద్రోలక యాతిథ్య మొసఁగినయతఁడు దాత
ధర్మమును సత్యమును శౌర్య దానములును, గలుగు వారలు ధన్యులు కలియుగమున-

ఆత్మజ్ఞుఁ డౌటకు నాచారమే సాక్షి కులవంతుఁ డగుటకు గుణము సాక్షి
ధర్మాత్ముఁ డౌటకు దాన మిచ్చుటె సాక్షి మంత్రగాఁ డౌటకు మహిమ సాక్షి
యఖిలంబు తానౌట కానందమే సాక్షి భక్తికలందుకు భజన సాక్షి
శ్రీమంతుఁ డౌటకు శృంగారమే సాక్షి కరుణాత్మునకు సాత్వికంబు సాక్షి
గురుకటాక్షంబు కలుగుటకు గుటిమె సాక్షి, సకలభూతంబులకు నీవె సర్వసాక్షి,ము-

భండనోద్దండకోదండపాండితి ముసు పరశురాముండు నీపాటివాఁడు
దుష్టరాక్షసకోటి దురములో ఖండింప భరతాగ్రజుండు నీపగిదివాఁడు
భక్తసంఘమునకు భాగ్యమొసంగను శ్రీకృష్ణుఁ డొకఁడు నీచెలువువాఁడు
మోక్షపదం బిచ్చి ముదముతో రక్షింప నారాయణుఁడు నీమునడకవాఁడు
ఎన్నివిధములఁ జూడ మీకిరువురకును, సమము గానిము తెవ్వరు సాటిరారు,ము-

అజ్ఞానజాడ్యంబు నణఁగింపఁగాఁ బూర్ణ చంద్రోదయంబు నీచరణభక్తి
కామాదికోగ్రసంఘములను బోద్రోల జీవనోపతి నీకుసేవ భువిని
ప్రకృతిపైత్యవికారబాధల నిరసింపఁ జింతామణియె నీకుచేత లవనిఁ
బామరభ్రాంతిచేఁ బరఁగు దుర్గత మూన్ప లోహంబు నీఖ్యాతి లోకులకును
నటులుగాకున్న భవరోగహరుఁడవనుచు, నవనిలో నెట్టులభిధానము రెనీకు
మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచియేకామ్రలింగ. ౩౦

పదినెలల్ రాతిరిపగలును రాక్షసవనితలతో సీత వసటఁ గుందె
విరటుమందిరమున వెలఁదులసన్నిధి ద్రౌపది యొకయేఁడు దాసియయ్యె
సతదీవులును నేలు సార్వభౌముని భార్య కలహకంటకియింట గాసిఁ జెందె
దమయంతి కానలో ధవునిఁగానఁగలేక యలసట చెందెను నవనిలోనఁ
గాలగతి యెంతవారికిఁ గడపవశమె, కమలజునకైనఁ దీఱదు కష్టపడక,ము-

శాస్త్రంబు లెన్నైనఁ జదువఁగావచ్చును సకలవ్రతంబులు సలుపవచ్చు
మంత్రతంత్రంబుల మహిమ చూపఁగవచ్చు నద్వైతుల మటంచు ననఁగవచ్చు
సంసారమును బాసి సన్న్యసింపఁగ వచ్చుఁ దీర్ఘయాత్రలకును దిరుగవచ్చు
సంగీతసాహిత్యజాతు లెఱుఁగవచ్చు దేవాలయంబులఁ దిరుగవచ్చు
జననమరణములును లేనిచదువు చదివి, నిన్నుఁ జెందెడితత్త్వంబు నేర్చుటరుదు-

నీచేతిఖడ్గంబు నిఖిలఁ దోషసమాజభూధరంబులకు దంభోళిధార
నీచేతిశూలంబు నిలిచి నిన్నెదిరించు నరిగజసమితికి నంకుశంబు
నీచేతిబాణముల్ నిష్ఠురప్రతిపక్షమేఘపంక్తికిని సమీరణంబు
నీచేతిపాశంబు నిబిడశాత్రవగాజతామిస్రపంక్తికిఁ దపనకాంతి
యనుచు జగముల వెలయు నీయాయుధములు, వినుతి సేయుదు నిరతంబు వేడుకలర-

పటహాభేరీఢక్కాపణవశంఖారావగజబృంహితములకుఁ గలఁకపడక
శింజినీటంకారసింహనాదములకు హరులహేషలకును నదరిపడక
ప్రళయకాలానిలప్రభలతోఁ బుత్తెంచు శరపరంపరలకు శంకపడక
చటులహేతివ్రాతసంఘట్టనోద్భవశిఖికీలలకు మదిఁ జిక్కుపడక
పరుల నెదిరించి ధీరులై పగర నణఁచు, వారి రణశూరులందురు వసుధలోన-

గిరిజామనోహర గీర్వాణవందిత వేదవేద్య మహేశ విశ్వరూప
విన్నప మొక్కటి విను మహాదేవ నే నత్యంతదీనుండ నల్పమతిని
నార్తుఁడ నపరాధి నధికపామరుఁడను శాంతిహీనుఁడ మహాచపలమతిని
నీపాదములె చాల నెఱనమ్మి నిరతంబుఁ బగలును రాతిరి భజనసేతు
నిన్నె గాని మఱెవ్వరి నెఱుఁగ నింకఁ, గొదవ లెంచిన నీపెద్దకొడుకుతోడె-

చతురుపాయంబుల జరుగువాఁడె నియోగి పరసతీవిముఖుఁడే పరమయోగి
కలిగి భుజింపనికష్టాత్ముఁడే రోగి కలకొద్దియొసఁగినఘనుఁడె త్యాగి
సంగవిరహితుఁడౌ సాత్త్వికుఁడె విరాగి యత్యంతసుఖుఁడగునతఁడె భోగి
పుణ్యంబు తెలియనిపురుషాధముఁడె మూఁగి మాయవేషధరుండె మహినిజోగి
యనుచు భువి నీతిశాస్త్రంబు లాడుచుండు, జితరిపుయూథ కాశికావిశ్వనాథ-

పెద్దకుమారుని పెండ్లిసేయఁగఁ గోరి కన్యకార్థము నెందుఁ గదలినావొ
భైరవునకుఁ గట్టుబట్ట లేనందునఁ గడువడి ధనదునికడకుఁ జనితొ
తనువందు నొకరిని దలమీఁద నొకరిని మోయుకే కెచ్చట ముడిఁగినావొ

భస్మాసురునిబారిఁ బడలేక పరుగెత్తి యలసియేమూలను నణఁగినావొ
లేకయుండినఁ బిలిచిన రాకయున్న,కారణం బేమి భక్తులకడకునీవు, సద-
సతతంబు నీపాదసరసీరుహములకు సద్భక్తితోఁ బూజఁ జల్పుటకును
నిరతంబు నీధ్యాననిష్ఠతాసుజనుల సాంగత్యమునఁ బ్రోదిసల్పుటకును
సకలభూతంబుల సమతవహించెడి తత్త్వంబుమదిలోనఁ (దగులుటకును)
......చయమునిదబ్బఱలాడక మోక్షంబు గనియెడి ముచ్చటకును
నాదుమదిలోననెప్పుడు నాటియుండు,నటులఁగోరుచునిన్ను నేనాశ్రయింతు-
బాణాసురుండు నీభక్తుఁ డటందురు మూర్ఖుఁడై మిము జన్యమునకుఁ బిల్చె
దశకంధరుఁడు నీదుదాసుఁ డటందురు కైలాస మగలించె గర్వమునను
భస్మాసురుఁడు బహుభక్తుఁ డటందురు వానిద్రోహం బెన్న వశముగాదు
అరయఘంటాకర్ణుఁ డతిశిష్యుఁడందురు నీధ్యానమే లేదు నిశ్చయముగ
వారివలె నన్నుఁజూడఁగ వలదు దేవ,యనపరాధిని దీనుఁడ నతివిమతిని-
పాన్నాశ మన్నాశ పెణ్ణాశ వీడిన యోగీంద్రుఁడందు రీయుర్విలోన
నియతి యాచారంబు నిశ్చలచిత్తంబు గల్గివెలయువాఁడు ఘనుఁడు భువిని
సత్యము దానంబు సాత్త్వికములు గల్గు పురుషుఁడు ధన్యుఁడు భూమిలోనఁ
బరమభక్తిజ్ఞానవైరాగ్యసంపన్ను సుజ్ఞాని యందురు సూరిజనులు
అశనవసనార్థులై తత్త్వమరయలేక, భేషజంబులఁ జెందినఁ బెద్ద లనరు-
సకలచరాచరసంఘంబు నిర్మింపఁ గమలసంభవుఁ డధికారి యంద్రు
సకలలోకంబుల సంరక్షణము సేయ నాదినారాయణుఁ డాఢ్యుఁ డంద్రు
ప్రళయకాలంబున బ్రహ్మాండములనెల్ల రూపడంచుటకును రుద్రుఁడంద్రు
పుట్టింప రక్షింపఁ బొడవడంచుటకును ముగ్గురుమూర్తులమూల మగుచు
నబ్జజుఁడు నబ్జనేత్రుండు నబ్జధరుఁడు, నరయ నీవని పలుకుదు రార్యులెల్ల-
సద్వంశమునఁ బుట్టి జాలరి యచ్చడి దాతయై తగు వానితాతపేరు
ధరమీఁదియాశను దల్లితోడునుఁజంపి ధర్మాత్ముఁ డగువాని తాతపేరు
దనుజకామిని నేల ననుజరక్తము గ్రోలి తగధీరుఁ డగువానితాతపేరు
వినువాఁకకొమరుని సునిశితాశుగముల ధరణిఁ గూల్చినవానితాతపేరు
నక్షరద్వయమభిధానమగయనొకతె,తనయులేకోదరులుభువిఁదథ్యముగను-
కదనంబు భోగినీసదనంబు మదిలోన సమముగాఁ జూచును శౌర్యశాలి
సింగాణిప్రేటులు చెలిగోటిమీటులు సమముగాఁ జూచును శౌర్యశాలి

పాదులపోటులు (సకియపూన్రే)టులు సమముగాఁ జూచును శౌర్యశాలి

*　　　*　　　*　　　*　　　*

వీరశృంగారరసములు వీరవరుఁడు, సమముగాఁజూచుమనసులోసంతతమును
మదనమదభంగమహితక్షమాశతాంగ,కరధృతకురంగకంచియేకామ్రలింగ.

భక్తజనంబులు భయపడవలె నని దండశూకంబులఁ దాల్చినావా
దీనులు కనుఁగొని దిగులొందవలె నని పుఱ్ఱెకలదండలు పూనినావా
యశనము భృత్యులు నడుగుదురో యని క్ష్వేళంబు ప్రీతి భుజించినావా
వసన మాశ్రితులు కావలె నందురో యని కరటిచర్మము మేనఁ గప్పినావా
యెన్ని మాయలు వన్నిన నిన్ను విడువ
నీకుపదకంజములె సాక్షి నిశ్చయముగ
మదనమదభంగ మహితక్షమాశతాంగ
కరధృతకురంగ కంచియేకామ్రలింగ. 94

---

ప్రమోదూతనామసంవత్సర జ్యేష్ఠ శు ౧౩ రోజున
నందికొండ వెంకటరామన్నవ్రాసిన ప్రతి.
(దత్తమండలములలో సంపాదింపఁబడినది.)

# ౭-తిరుమల శ్రీ వేంకటేశశతకము.

భుజిమెళ్ల భగవచ్ఛాస్త్రి.

---

— । రేఫప్రాసకందపద్యములు । —

సిరి యురమున మెఱయఁగ నరి, దరములు కరముల ధరించి దయచే జగముం
బరిపాలించుచు నుంటివి, తిరుమల శ్రీవేంకటేశ ! త్రిదశాధీశా ! ౧

దరదరవిందవిలోచన ! స్ఫురదిందుసమానవదన ! సురవందిత ! సుం
దర ! కుందరదన ! మామందిర తిరుమలవేంకటేశ ! త్రిదశాధీశా ! ౨

తరుణారుణచరణా ! భవ,తరణా ! భయహరణ ! గోత్రధర ! కరుణాబ్ధీ !
శరణాగతు నను బ్రోవుము, తిరుమల- 3

సరసకవిత్వచమత్కృతి, నురులక్షణసరణి నెఱుఁగ నూఱక కృతినీ
కరుణ నొనరింతుఁ గొను మో, తిరుమల- ౪

కరణంబులు ముక్తికలం,కరణంబులు ఫణికి భద్రకరణము లగు నీ
చరణంబులు మదిఁ దలఁచెదఁ, దిరుమల- ౫

శరణాగతజనపోషా ! సురుచిరమృదుసత్యభాష ! సుందరవేషా !
సురవరహృత్సంతోషా ! తిరుమల- ౬

నిరుపమగరుడతురంగా ! పరమమునీంద్రౌఘసంగ ! భవభయభంగా !
నిరవధికరుణాపాంగా ! తిరుమల- ౭

ఉరగాధిపమృదుతల్పా ! కరుణాకర భక్తకల్ప! కమలాకల్పా !
భరితాబ్జజాండకల్పా ! తిరుమల- ౮

కరివరు మొఱవిని బిరబిర, నరిగి దయం బ్రోచినాఁడ వని వేఁడితి నా
మొఱ వినరాదా నరహరి! తిరుమల- ౯

కరి యేమి కట్న మిచ్చెను ? బరికింపఁగ శబరి యేమి భాగ్య మొసంగెన్ ?
ధర వారిఁ బ్రోవలేదా ? తిరుమల- ౧౦

నిఱుపేదల రక్షింపఁగ, మఱపైన నిఁ కెవ్వ రిలను. మఱి దిక్కయయో ?
శరణాగతవత్సల ! హరి ! తిరుమల- ౧౧

నిరుపమసంపద లిప్పుడు, కురిపింపు మటంచు నిన్నుఁ గోరఁగ లేదేఁ
తిరమగుముక్తిని వేఁడితిఁ, దిరుమల- ౧౨

శరణాగతు నను బ్రోవఁగఁ, నొరు లెవ్వరు సములు నీకు నుపమింపఁగ ? నో
కరుణాబ్ధి ! భక్తవత్సల ! తిరుమల- ౧3

పురుషోత్తమ ! నాఽన్నప, మరమరసేయక గ్రహింపు మతికృపవెలయన్
త్వర నపవర్గ మొసంగుము, తిరుమల- ౧౪

అరయఁగ నైహిక మిది, నస్థిరదుఃఖప్రదము గాన దయచే భవమున్
మఱినొందింపక ప్రోవుము, తిరుమల- ౧౫

నరతిర్యగాదియోనుల, మఱిమఱి ధరఁబుట్టి గిట్టి మఱవనిభ్రమచే
దరిఁగానని నను గావవె, తిరుమల- ౧౬

సరసీరుహాలోచన ! నిను, మఱవక భజియించువారు మహి ముక్తిని గొం
దురు గాన భక్తి నొసఁగుము, తిరుమల- ౧౭

పరమేశ్వర ! తొలిమేనుల, మఱచి నినుం దలఁపకున్న మహిఁబుట్టఁ దగెన్
వెఱపేల యిపుడు దలఁపఁగ, దిరుమల- ౧౮

కొఱమాలినవిషయంబుల, మరగి నినుఁ భజింపకున్న మతిహీనుఁడనై
పొరలితి బహుజన్మంబులఁ, దిరుమల- ౧౯

దురితము లొనరించుతఱిన్, వరపుణ్యక్రియలు మాని వర్తించునెడన్
వెఱవని మహాపరాధిని, తిరుమల- ౨౦

వరద ! భవాంభోనిధి సం, తరణము యుష్మత్పదాబ్జతరణిని గాకన్
తరమె యుపాయాంతరములఁ, దిరుమల- ౨౧

ధరలోన లేరు నీసము, లరయంగాఁగలరె యధికు ? లంబుజనాభా !
పరులెవ్వరు రక్షకులిఁకఁ, దిరుమల- ౨౨

పరులయెడ దయయు నుపకృతి, పరహితము క్షమము సత్యభాషణము లోగిన్
నెరపని దురితాత్ముఁడనేఁ, దిరుమల- ౨౩

ధరలోననెల్ల యోనులఁ, బొరిఁ బుట్టుట చచ్చుటయును బుద్ధిఁ దలఁపఁగన్
మురిసివిలజ్జుఁడనైతిని, దిరుమల- ౨౪

అరయక గతజన్మపరం, పరలందుఁ గళత్రపుత్రబాంధుగృహాళిన్
దిరమెపు డని భ్రమసితి మదిఁ, దిరుమల- ౨౫

అరుదెంచి తెచటనుండియొ, యరిగెద నేవంకకొక్కొ యదితెలియక సం
సరణభ్రాంతిని జిక్కితిఁ, దిరుమల- ౨౬

కొఱగాని బ్రదుకునకు మది, మురియుచు ఘనగర్వమదవిమోహంబున స
త్పురుషులనవమానించితిఁ, దిరుమల- ౨౭

ధరమదిరాపేతునిగతి, నురుభవదుఃఖానుభవము నొందుచుమరలన్
నెఱి భవయత్నముఁ జేసెదఁ, దిరుమల- ౨౮

పరభయనిద్రాభుక్తి, స్మరమోహక్రియల విగతసంజ్ఞానముచే
నరపశు వనఁ బరఁగితినో, తిరుమల- ౨౯

శరణనఁగ నావిభీషణుఁ, గరుణను ద్రౌపదిని హరినిఁ గాచితి వది నీ
బిరుదైనను ననుఁ బ్రోవుము, తిరుమల శ్రీ వేంకటేశ త్రిదశాధీశా! ౩౦

నరహరి! గోవింద! హరీ! పురుషోత్తమ! విబుధమిత్ర! పుణ్యచరిత్రా!
మురహర! వామన! మాధవ! తిరుమల- ౩౧

పరమేశ్వర! కేశవ! శ్రీ,ధర! మధుసూదన! ముకుంద! దానవవైరీ!
ధరణీధరనుత! శౌరీ! తిరుమల- ౩౨

సురుచిర వాక్ప్రౌఢిని వే, మఱు నినుఁ బ్రార్థింపలేని మతిమందుఁడ నన్
గరుణను రక్షింపఁదగుం, దిరుమల- ౩౩

పరమానందాత్మక! శ్రీ,హరి! నీమాహాత్మ్య మజభవాదులకైనం
దరమౌనె యభినుతింపఁగఁ, దిరుమల- ౩౪

వరభక్తియుక్తనిష్ఠా,పరులను బ్రోచుటయు నెంతప్రాభవ మజ్ఞన్
దరిఁ జేర్చినఁగా యశమగుఁ, దిరుమల- ౩౫

దురితాత్ముఁడ దాభికుఁడన్, దురహంకారాభిమానదూష్యహృదయుఁడన్
శరణాగతుఁడను బ్రోవుము, తిరుమల- ౩౬

నిరతాపరాధి నైనను, శరణొందిన నభయ మిత్తు సత్వర మది నా
పరమవ్రత మని పల్కితె, తిరుమల- ౩౭

కరుణాపయోధి! నీకిం,కరుఁడను శరణంటిఁ బ్రోవఁగాఁ దగుఁ జుమ్మీ
మఱవకుము నీదెభారము, తిరుమల- ౩౮

శరణంటి నీపదాబ్జము, శరణంటిని బరులవేఁడఁజాలను నీవే
దొరవంటి నెటులు చేసినఁ, దిరుమల- ౩౯

నిరతము నీపదభక్తియు, విరతియు దుష్కామహేతు విషయంబులపై
మఱవమి నిను దయసేయుము, తిరుమల- ౪౦

నరు లెంతవార లెన్నఁగ, సుర లైనను నీదుమహిమ జూడఁగ వినఁగా
వెఱగొందుదు రవిషయతం, దిరుమల- ౪౧

అఱనిముసములోన జగ,త్పరికల్పనరక్షణప్రభంగంబుల న
చ్చెరువుగ నొనరించెదవో, తిరుమల- ౪౨

పరుఁడవగు నీవు జీవే,శ్వరజగదాకృతులఁ దోఁచి స్వప్రభచేఁ ద
త్పరవికృతులొంద వెన్నఁడుఁ, దిరుమల- ౪౩

ధరనైంద్రజాలికునిగతి, నిరుపమనిర్బీజజగము నిర్మించెద వా
సరణి యచింత్యంబుగదా, తిరుమల- ౪౪

ఇరవుగ జగములు లోనిడి, మఱిజగములలోనఁ జొచ్చి మహిమదలిర్పన్
నెఱిసాక్షివి గానుందువు, తిరుమల- ౪౫

పరిపూర్ణుఁడ వీవౌటను, సొరిది జగంబులను జొరుట చొరకుండుటయున్
సరి వెలిలోనులు లే విఁకఁ, తిరుమల- ౪౬

హరి! నీయందుఁ బ్రపంచము, పరికల్పితమౌట నన్యభావము గలదే?
పరఁగ నసంగాద్వయుఁడవు, తిరుమల- ౪౭

పరికల్పితజగమున కీ, వరయ నధిష్ఠాన మగుట నభిన్నమయు చరా
చరమంతయు నీవకదా, తిరుమల- ౪౮

పరజీవ జగద్భేదము, మఱవని చిదఖండనిత్యమహదాకృతివి
స్ఫురణములు గలుఁగఁజేయవె, తిరుమల- ౪౯

ఎఱుఁగమి నిజరూపము నీ, తెఱఁగున నజ్ఞానమోహతిమిరము తోఁచెన్
ఎఱుక వెలుంగు నొసర్పుము, తిరుమల- ౫౦

కరుణింపవేని మాయాతరణం బేవిధిని గల్గుఁ? దఱచుగ నాత్మ
స్ఫురణం బె తెఱఁగున నగుఁ, తిరుమల- ౫౧

ఎఱుఁగును వాల్మీకియొకం, డెఱుఁగును నారదుఁడు సభవుఁ డీశ్వరియు భవ
ద్వరనామామృతమహిమనుఁ, తిరుమల- ౫౨

పురుషోత్తమ! నిను బ్రేమను, స్మరియించిన దినమె దినము చర్చింగ భవ
చ్ఛరణార్చకుండె ధన్యుఁడు, తిరుమల- ౫౩

అరులగు దనుజులఁ బోరిఁగొని, పరమొసఁగితి వరుదె సమతఁ బరఁగెడి నీకుం
బరభావిత మరిభావము, తిరుమల- ౫౪

గురుఁడవు ప్రభుఁడవు సఖుఁడవు, హరుఁడవు బంధుఁడ వఖిలధారకుఁడ వటం
చరసి నెఱనమ్మితిని మదిఁ, తిరుమల- ౫౫

పరమగతిఁ గానకుండిన, నరునకు భువి జన్మకర్మనాశన మింకే
తెఱఁగున నైనఁ గల్గునె, తిరుమల- ౫౬

కరములు నినుఁ బూజింపఁగ, మురిసి శ్రుతుల్ నీచరిత్రమును వినుచుండన్
మఱి మది నినుఁగనఁ జేయుము, తిరుమల- ౫౭

పురసంహారకమిత్రా, సరసీరుహపత్రనేత్ర! జలధరగాత్రా!
పరమపవిత్రచరిత్రా! తిరుమల- ౫౮

సురవందితమృదుపాదా , పరిహృతపరజీవభేద ! పరమోదారా !
పరకల్పితగుణభేదా, తిరుమల- ౫౯

శరచరకచ్ఛపకిరినర,హరి వయి భృగురామరామహరిబుద్ధతను
స్ఫురణలఁ బ్రభవించితివో, తిరుమల- ౬౦

వరమత్స్యాకృతిసోమకుఁ, బొరిగొని తదపహృతనిగమపుంజముఁ గృపచేఁ
బరమేష్ఠి కొసఁగితివి మును, తిరుమల- ౬౧

సుర లసుర లమృతమునకై, గిరిచే నంబుధి మథింపఁ గ్రిందఁ బడఁగ న
గ్గిరిఁ గూర్మతచే నెత్తవె, తిరుమల- ౬౨

ధర నబ్ధిముంప దితిసుతుఁ, గిరిరూపము నొంది వేగఁ గీటడఁచి వసుం
ధరఁ గోఱను నిల్పితివో, తిరుమల- ౬౩

సురసుతుల నొంచుదైత్యుని, నరహరివై యురముఁ జించి నఖముఖములఁ జె
చ్చెర బాలు నేలితివిగా, తిరుమల- ౬౪

ధర బలి నడిగి వటుత్వము, మెఱయుఁ బదద్వయత నాక్రమించి జగముఁ ద
చ్ఛిరమున నడుగిడి యడఁపవె, తిరుమల- ౬౫

మెఱయుచు భార్గవుఁడన నృప,వరులను ముయ్యేడుమాఱు వధియించి వసుం
ధరఁ గశ్యపున కొసంగితి, తిరుమల- ౬౬

వరదశరథాత్మజుఁడవై, శరనిధి బంధించి యాదశగ్రీవు ననిం
బొరిగొని ధరణిజ నేలవె, తిరుమల- ౬౭

తఱిమి ప్రలంబాద్యసురులఁ, బరిమార్చి బలంబు మెఱయ బలరాముఁ డనం
గరిపురిఁ బెకలించితివో, తిరుమల- ౬౮

పురదనుజసతులసద్వ్రత, సరణిని బుద్ధతను జెఱచి చని తత్పతులన్
హరుచేఁ బొలియఁగఁ జేయవె, తిరుమల- ౬౯

దొరకొని కలికలుషము దుర్భరమై భువిఁ జెలుప దాని భంజింపఁగ సుం
దరకల్కివిగా నుందువు, తిరుమల- ౭౦

శరణము గౌతమతరుణికిఁ, దరణము భవమునకు మోక్షదంబగు యుష్మ
చ్చరణము నెఱనమ్మితినేఁ, దిరుమల- ౭౧

కరమొప్పు చతుర్భుజముల, మెఱయు కిరీటాయుధముల మించినసిరిచే
గరుడరథమునఁ జరింతువు, తిరుమల- ౭౨

శిరమున రత్నకిరీటం, బురమునఁ గౌస్తుభము వెలయ నురుకుండలన
త్నూరకంకణములఁ జెలఁగెదు, తిరుమల- ౭౩

నిరుపమఘనదేహరుచుల్, కర మొప్ప విశాలహృదయకంజాక్షములన్
మెఱయు నిను భక్తిఁ గొలిచెదఁ, దిరుమల- ౨౪

కరివరద! రమాలోలా, కరుణాకర! భక్తపాల! కాంచనచేలా!
శరణాగతభరణవ్రత, తిరుమల- ౨౫

తరణిసహస్రప్రభలను, మెఱయు భవద్దివ్యదేహమ్మును వైభవమున్
గరుణం గనఁజేయఁ గదే! తిరుమల- ౨౬

హరి! పరమపురుష! నీమృదు,చరణంబులు భక్తమానసస్ఫురణంబుల్
తరణంబులు భవజలధికిఁ, దిరుమల- ౨౭

నిరుపమసంసారాంబుధి, దరిఁ జేర్పఁగ నేల యింక దయరాదయ్యో?
కరుణారాశివి గావా? తిరుమల- ౨౮

నిరవధిమోహాంబుధి సం,తరణం బొనరింపుమయ్య! దవశిఖిసమ సం
సరణము దుర్భరమయ్యా! తిరుమల- ౨౯

కరి మకరిచేత వడి సెడి, మఱిమఱి నిను వేఁడ మొఱను మఱవక విని స
త్వరఁ జని ప్రోచితివి కదా, తిరుమల- ౩౦

నెఱిబాల్యత గురుని యనా,దరమున నినుఁ జేరికొల్వ దయ ధ్రువునకు స
త్వరమాధిపత్య మొసఁగవె, తిరుమల- ౩౧

ఉరుసోదరపరిభవమున, శరణొందు విభీషణున కసంశయముగ స
త్వర నభయమిచ్చితివిగా, తిరుమల- ౩౨

హరివరునకు నెచ్చెలివై, వెఱవకు మని యభయ మొసఁగి వేగమ వాలిం
బరిమార్చి రాజ్యమిడితివి, తిరుమల- ౩౩

హరి నిందుఁ జూపు మన నర,హరివై స్తంభమున వెడలి యడఁచి దితిజు న
త్తఱిఁ బ్రహ్లాదుని గావవె, తిరుమల- ౩౪

కురుపతిసభ నొందుమహా,పరిభవమున వేఁడ మానభంగ మడఁచి త
త్వరతన్ ద్రౌపదిఁ గాచితి, తిరుమల- ౩౫

నరసారథివై కరుణన్, గురుపతిసుతవైభవంబుఁ గొల్పఱిచి వసుం
ధరఁ గౌంతేయుల కొసఁగవె, తిరుమల- ౩౬

ధరదాసీసుతుఁడైనను, నిరతము భవదీయభక్తినిష్ఠ నొసఁగి తా
సురపూజ్యత నారదునకుఁ, దిరుమల- ౩౭

నిఱుపేద సఖుఁడు భక్తిం, దరుదెంచిన నెఱిఁగి ప్రీతి నటుకులు గొని స
త్వరమున సంపదలిడితో, తిరుమల- ౩౮

దురితాత్ముఁ డజామిళుఁడు, మరణార్తిని నీదుపేర మనుసుతుఁ బిలువం
బరమొసఁగితి కడుఁ బ్రేముడిఁ, దిరుమల- ౮౯

గురులుబ్ధవృత్తి నడపిని, దిరుగుచు భవదీయనామదివ్యమహిమచే
ధర వాల్మీకి యశముఁ గొనెఁ, దిరుమల- ౯౦

త్వర నంబరీషుపై ముని, వరుఁ డరయక కృత్తినేయ వాత్సల్యత న
త్తఱిఁ జక్రమనిచి ప్రోచితి, తిరుమల- ౯౧

గురుసుతు శరబాధల ను, త్తరగర్భస్థు నొగిఁ బ్రోవ దయ నుదరము వేఁ
జొరి పరితాపముఁ దీర్పవె, తిరుమల- ౯౨

హరి ! నీదీనదయాళుత, వరభక్తాధీనతయును వర్ణింపఁగ నా
తరమె ? మహాత్మ్యగుణాబ్ధివి, తిరుమల- ౯౩

నెఱి స్వప్రతిజ్ఞఁ దలఁపక, పరమహితుండనుచు భీష్మప్రతిన నిలిపి తో
దురమునఁ జక్రముఁ జేకొని, తిరుమల- ౯౪

శరతల్పగు గాంగేయుని, బరమధ్యానప్రవిష్టభావుఁడ వగుచున్
శరబాధలణంగింపవె, తిరుమల- ౯౫

గురుఁడవు దైవము సఖుఁడవు, మఱిమట్లనువంచు నమ్మినను పాండవులం
గరుణించితి వేవిధములఁ, దిరుమల- ౯౬

పరదైవత మీవని మది, నెఱనమ్మితి నన్నుఁ బ్రోవ నీకు భరంబే ?
దురితములెన్నక యేలుము, తిరుమల- ౯౭

ఉరుదుష్టతనయుఁ డైనను, బరమకృపామతిని దండ్రి పాలింపఁడె ? మ
త్పరజనకుఁడ వీవ సుమీ, తిరుమల- ౯౮

హరి ! నారాయణ ! మాధవ ! నరహరి ! శ్రీవాసుదేవ ! నలినాక్ష ! రమా
వర ! వైకుంఠ ! జనార్దన, తిరుమల- ౯౯

ఉరగాధిపగిరివాసా ! పరమమహోల్లాస ! నిత్యభాసురహాసా !
నిరతిశయసుఖవిలాసా ! తిరుమల- ౧౦౦

సురవినుత ! భోగిశయనా, సరసీరుహపత్రనయన ! జననవిహీనా !
దురితాటవీహుతాశన, తిరుమల- ౧౦౧

స్మరశతసమప్రకాశా ! గిరిజామానసనివేశ ! కృతిపమహేశా !
పరిహృతసర్వపలాశా, తిరుమల- ౧౦౨

నెఱనమ్మితి మనమున నీ, చరణములే గతియటంచు సదయుఁడవై చె
చ్చెరఁ బరమగతి నొసంగుము, తిరుమల- ౧౦౩

సురుచిరఘనదేహరుచిం, గరుణాత్మత వీక్షణములఁ గనకాంబరతన్
దరిసెనమొసంగి యేలుము, తిరుమల- ౧౦౪
అరయఁగ బాలుని నుడువులఁ, బరితోషము నొందుజనకుభంగి నిపుడు నే
ముచ్చిలిమువల్కులఁ గొనఁదగుఁ, దిరుమల- ౧౦౫
గురుపాండిత్యప్రకటన, పరత న్నెప్పులకుఁ గాదు భక్తిం గృతి నీ
కరుణకొఱకు నేఁ జేసితిఁ, దిరుమల- ౧౦౬
పరమదయాంభోధి ! భవ, త్కరుణ న్నశకం బొనర్పఁగాఁ దగె దీనిన్
సరసతఁ గొను మెటులున్నం, దిరుమల- ౧౦౭
పరమాదరమున నిది యెవ్వరు చదివిన వినిన నీదు వరకృపచేతం
బరమామృతమును గొందురు, తిరుమలశ్రీవేంకటేశ త్రిదశాధీశా. ౧౦౮

---

వరభుజిమెళ్ళాన్వయ భా,సురవిమలాత్రేయగోత్రజుఁడ భగవద్భా
సురుఁడను నీకొసఁగితిఁ గృతి, దిరుమలశ్రీవేంకటేశ ! త్రిదశాధీశా !
శ్రితహృదయాభీష్టప్రద, శతధృతిముఖవిబుధవంద్య ! చక్రధర ! వశీ
కృతభక్తజనాఘమన,స్మిత ! తిరుమలవేంకటేశ ! త్రిదశాధీశా !
సతతము నెఱనమ్మితి మది, గతినీవయటంచు మిగులఁ గనికరమున స
ద్గతిఁ జేర్పఁ దగదె కమలా, ధృత ! తిరుమలవేంకటేశ ! త్రిదశాధీశా !
జయజయ కరుణాసాగర , జయజయ సర్వజ్ఞ ! సకలజగదాధారా !
జయజయ సర్వజనాధిప, జయ తిరుమలవేంకటేశ ! జయ సర్వేశా !

---

# ౮. మనోహరశతకము.

—: లకారప్రాసయుతోత్పలమాలావృత్తములు. :—

పరశురామపంతుల రామమూర్తికవి.

---

శ్రీలలనేశరుద్రసరసీరుహగర్భగణాధిపాంఘ్రులన్
ఫాలము సోఁక మ్రొక్కి యొకపద్యశతంబు రచించి మల్లికా
మాలికగాను మీకును సమర్పణ చేసి తరింపఁగంటి నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౧

బాలిశుఁ డంచు నన్గని శుభస్థితి కేఁగురుమూర్తి నీరహ
స్యాలయమంత్రమంత్రకలితార్థములం గృపచేసి నట్టినా
పాలిటి లింగమూర్తి పదపద్మనుతు ల్గొని నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౨

శ్రీలలితం బనామయము చిన్మయ మాద్య మనిష్క్రియంబు ని
ర్మాల మఖండ మద్వయ మమూర్త మజం బగు బ్రహ్మ మైన నీ
వాలయసిద్ధి కంత ముదయస్థితి కాది వెలుంగుచుందు వం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౩

ఆలయసంభవస్థితులనందని తొల్లిటి నీదుమూర్తియం
దాలయసంభవస్థితుల కాశ్రయ మై యొకశక్తి తోఁచి ని
న్నాలయసంభవస్థితుల నందెడివానిగ నావరించె నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౪

ఆలలితాత్మశక్తి విమలాత్మిక యై యొకమాయ యయ్యె న
త్తాలిమి నీశ్వరుండ వయి తద్గుణసంగతి నెంచి చక్రివిన్
శూలివి తమ్మిచూలివగుచున్ స్థితినాశభవార్థివైతి వం, బాలపురీశ- ౫

ఏలిక మాయతో నెనసి యీశుఁడవై కనుఁగొన్నమాయ నీ
నేల జలాగ్నివాయువులు నింగియుఁ దద్గుణభాగసంగతిన్
స్థూలము సూక్ష్మ మర్థవితతు ల్జగము ల్సకలంబుఁ బుట్టెనం, బాలపురీశ- ౬

పోలిక కాత్మకల్పితవపుత్రయమున్ జడ మాట దానిలో
నీలలితాంశముం బ్రతిజనింపఁగఁ జేసి నజీవుఁ డయ్యె నా
లీల ననేకజీవులు గలింగి జగంబులు నిండియుండి రం, బాలపురీశ- ౭

నీలసదంశఁ బుట్టి భువి నిండిన జీవులలో నొకండ నీ
పాలనె పుట్టినాఁడ నినుఁ బ్రాపుగఁ గైకొని యున్నవాఁడ ని
న్నోలినవాఁడ వేఱుపడిపోయెడివాఁడను గాను గావు మం,బాలపురీశ- ౮

నీలలితాంశ మైన నను నీసముఖమ్మున నుండనీక నేఁ
డీలలనాసుతార్థవిషయేషణము ల్బొడసూపి తోడనే
మేలును గీడు లం దనుగమింపఁగఁ జేసితి వేమనందు నం,బాల- ౯

మేలిడు సత్కృతంబు బలిమిం దురితం బిడుఁ గీడు తత్క్రియా
మూలము దేహ మట్టి తనుమోహమునం జరియించు జీవుఁ డే
కాలము నేను దత్సముఁడఁ గావున నిక్కజియింతుఁ బ్రోవు మం
బాలపురీశ రాఘవనృపాల మహీంతనయామనోహరా. ౧౦

కాలముఁ గర్మముం గలసి కాముములుం బొడసూపి మోదఖే
దాలయమైన దుస్తరభవాబ్ధిని ద్రొబ్బెను గాన నన్నుఁ ద
త్కాలుని కొప్పగింపకను గావుము నిన్మదిలో భజింతు నం,బాల- ౧౧

కాలము వ్యర్థమాయె భవకర్మము లన్ని సమర్థమాయె ని
ల్లాలు సుతు ల్ధనంబు మొదలైనవి స్వార్థము లాయెఁ గాని నీ
లీల లొకింత కైన వినలే దిఁక నేలెద వెట్లు నన్ను నం,బాలపు- ౧౨

కాలములోనఁ గొంత గతకాలము బాల్యము చెల్లె నీవయః
కాలము దారపుత్రకనకభ్రమలం గత మయ్యె నాజరా
కాలము దుర్బలంబు నినుఁ గాంచి భజింపఁగఁ జాలఁ బ్రోవుమం,బాల-౧౩

కాలమొకింతకైన వృథగాఁ జననీదగ దందు నాయువుం
గాలము కొంచెమేని జనఁగాఁ జను రాత్రిహగళ్లు వెంబడిం
గాలుఁడు నిర్దయుండు నటుగావున నిన్ను భజింపఁజేయు మం,బాల- ౧౪

మేలు సతంబు నాఁగ నది మించులఁ బోలు సతంబు మేననం
బోలదు నీరుబుగ్గ యది ప్రేల వసించును మిత్రియించు నేఁ
జాల విచార మంది నిను సారెకుఁ దల్చుచు నుంటిఁ బ్రోవుమం, బాల-౧౫

మే లచరంబులం జరము మేలు చరంబుల మర్త్యుఁ డందులో
మేలు ద్విజేంద్రుఁ డందులకు మేలు భవత్పదభక్తుఁ డాతనిం
బోలఁగఁ జేసి నన్ను దయఁ బ్రోవక యుండుట మేలు గాద యం,బాల-౧౬

ఆలయు మాలు బిడ్డ లని యాడబముం దలపెట్టి వానిలో
బోలుచుఁ జొక్కుచుండు మని చూచితి వింతియకాని నన్ను నీ
పాల వసింపఁ జేయు విధి పాడియె యేమన వచ్చు నిన్ను నం,బాల- ౧౭

ఏల సృజింపఁజేసితివి యేటికి నీభవమోహవార్ధిక
ల్లోలపరంపరాభ్రమణలుబ్ధునిఁ జేసి యమాలయంబునం
దోలెద వే మటంచు నిను దూఱుదు నన్నన జాలిగాదె యం
బాలపురీశ రాఘవనృపాల మహీంతనయామనోహరా. ౧౮

ఫాలమున న్భవచ్చరణపద్మములం బ్రణుతించురీతులుం
గేలఁ ద్వదీయమూర్తికిని సేవల మర్చన చేయుజాడ వా
గ్జాలముల న్భవత్కథ ప్రసంగము చేసెడి నేర్పు లీవె యం, బాల. ౧౯

వేలుపుతేఁడు వేల్పులిల వేఁడినఁ బాలనసేయవే తప
శ్శీలురు వేఁడఁ బ్రోవవె, కుచేలుఁడు వేఁడిన నేలుకోవె, పాం
చాలిని గావవే, తగ నిజాంశజు నన్నటు గావరాదె యం
బాలపురీశ రాఘవనృపాల మహీంతనయా మనోహరా. ౨౦

శూలినిఁ బోలి నీపరమశోభననామజపంబు, నేటరా
చూలినిఁబోలి నీదుపరిశుద్ధపదాంబుజసేవ, పావనిం
బోలి భవత్ప్రవర్తనముఁ బూనెద నన్ను ననుగ్రహింపుమం, బాల. ౨౧

ఏలెద సర్వలోకముల నేనని సత్త్వముఁబూని చక్రి వై
ప్రేలెద వేది నీబిరుదుఁ బేర్కొని చెప్పుకొనంగ ధాత్రిలోఁ
బేలవమై వెలుంగు నది పెంపుకుఁదెచ్చెద నన్నుఁబ్రోవుమం, బాల. ౨౨

ఏలెడివాఁడ వీవ యని యే నిను వేఁడెద వేఁడ నెవ్వరిఁ
ఏలిన నేలు నన్ను నిపుడేలితివేనియు నీదుకీర్తి యీ
నాలుగుభూములం బదియునాల్గుజగంబులఁ జెప్పుకొందునం, బాల. ౨౩

ఏలఁగ నెంతవేఁడ నొక యింతుక పల్లవ దెంత నిర్దయా
శీలివి యెంతకేను మొఱఁజెప్పుదుఁ జెప్పని జాలిమాలి నేఁ
దాళఁగఁజాల రాఁగదవె దండనలేటికి నేలుకోవె యం, బాల. ౨౪

నీలగళుండు తామసుఁడు నీరజగర్భుఁడు రాజసుండు ది
క్పాలకు లాత్మరక్షకులుఁ బంకజనాభుఁడు వేషధారి ని
న్బోలెడి దీనరక్షకుఁడు భూమిని లేఁడని నమ్మినాఁడ నం, బాల. ౨౫

వేలుపుతేఁడు కామి, శిఖి విశ్వకృతాశి, యముండు నిర్దయా
శాలి, నరాశనుండు నికషాత్మజుఁ, డప్పతి పాశి, లొల్యుఁడా
గాలి, కుబేరుఁడర్థి, లయకర్త శివుం డని నిన్భజింతు నం, బాల. ౨౬

శైలమునర్ ధరాసుతకుఁ జల్పిన తప్పు తృణాస్త్రభీతిచే
  సోలుచువచ్చి నీశరణుఁ జొచ్చినఁ గావవె కాకదైత్యు నా
  పోలిక గొంచు నీశరణు పూర్వముఁజెందని తప్పుగావుము, బాల. ౨౭
వేలిక నొక్కశూద్రుని గ్రహించి కులాధముఁడైన విప్రుఁడే
  నీ లలితాభిధానమును నిచ్చ భజించి జితాఘుఁ డయ్యె నా
  నీలలితాభిధానమును నేను భజింతు నపాపుఁజేయు మం, బాల. ౨౮
మాళి శిరంబున న్నెడను మాలిక యంఘ్రుల నందెలొప్ప స్త్రీ
  కేళులఁ దేలుచు న్మధురఁగృష్ణుఁడవై విలసిల్లు నిన్ను నే
  వేళ భజింతు నేలుకొనవే కనవే యిటు వేగరావె యం, బాల. ౨౯
నీలఘువంటి వానిఁ గృపనింపెడు కన్నులవానిఁ జందురుం
  బోలిన మోమువాని మణిభూషణము ల్విలసిల్లువాని నా
  పాలిటివాని భక్తజనపాలుని రాముని నిర్ భజింతు నం
  బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. 30
పాలికి నీవు నేను సమబాధ్యుల మంశము లొక్కచోట నీ
  పాలఁ గలుంగు మోక్షమది పాలిడు నేఁ దమపాలివాఁడ నా
  పాలిడ కుండినం దగవు పాలయి ప్రాజ్ఞులబోధఁదీర్తు నం, బాల. 31
చాలుపుగాను నీకొఱకు సత్కృతు లఁదితిఁగాని యింతియే
  చాలును నీకుఁ సద్గతియొసంగితిఁ బ్రోఁచితినంచుఁ బల్కఁగాఁ
  జాల వదెంత కట్టిడివి నైఁపకయుండుట పాడిగాద యం, బాల. 32
పోలిక నేను మున్ను నినుఁబోలి జనించినవాఁడు నేను ని
  న్నేలెడివాఁడ నా భటుఁడ వీవని సంజ్ఞయొనర్చి యిప్డు డీ
  మాలరికంపుకాఁపురము మాటు త్యజించితి వేలనన్ను నం, బాల. 33
ఈ లవణాబ్ధిలోపలి మహిం గలవారలలోఁ దలంప నీ
  వేళకు నేనొకండ నిను వేఁడెడివాఁడను నన్నుఁ గావఁగాఁ
  జాలవు నీకు శక్తియును జాలదొ నేఁదగనో యెఱుంగ నం, బాల. 34
స్త్రీలనుఁ బట్టొసంగి శబరిఁ, బరమాన్నముఁబెట్టుభూసుర
  స్త్రీలను, బ్రసరంబయి భజింప నహల్యను నారిదీఱఁ బాం
  చాలినిఁ బ్రోచినావు నుతిసల్పెడి నన్నటు ప్రోవరాదె యం
  బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. 35

సేలగు పుంగణంబులఁ గుచేలుఁడు, వారివిభుండు, మర్త్యభు
గ్బాలకుఁడు, న్విభీషణుఁడుఁ, బావని, కుంజరనాథుఁడున్, రమా
పాలుఁడు మున్నుగాఁగలుగు భక్తులఁ బ్రోచితి వట్లు ప్రోవు మం, బాల. ౩౬
వేలు వచింపనేల వదివేల భవంబుల కొక్కనాటు నీ
శ్రీలసదంఘ్రిపద్మముల సేవయొనర్చిన ముక్తినొందఁగాఁ
జాలు నటంచుఁ గొంటి నిఁక జన్మలయంబులనొందఁజాల నం, బాల. ౩౭
నీలలితాభిధానగత నిర్మలవర్ణములెన్ని యేని నా
నాలుకపై లిఖించు మని నాటినఁ దజ్జపమంది సూర్యనిం
బోలి వెలుంగు నిన్నుఁ గని పొందెద ముక్తిసుఖంబు నిక్కమం, బాల. ౩౮
శీలము గల్గి నిష్ఠ భజించెద ముగ్గతిమాలి యచ్యులం
బాలన సేయుమం చితఁడు పారము మాలిన భక్తి చాల నీ
మాలెఁ బరానుకూలి కొఱమాలినవాఁడని మూడకేలు మం, బాల. ౩౯
ఆలన సేయు మేను శరణందెదఁ గైకొనుమన్న మాటలున్
ఆలన సేయునీకు భవమంటను ధన్యుఁడవన్న గోష్ఠులం
బాలన సేయు నీ వధిక భాగ్యయుతుండవు గమ్మటంచు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౪౦
చాలుపుగా దరిద్రమున సంకటపాటుల నొంది భక్తి నీ
పాలికి వచ్చినం బరమభాగ్యునిఁ జేయు కుచేలురీతి న
న్నేలుము నీకు మ్రొక్కెదను నిన్ను శుభం బశుభంబు బాపుమం, బాల. ౪౧
వ్రేలెడి హారముల్ రుచులవెల్గు కిరీటముఁ బూర్ణచంద్రునిం
బోలు ముఖంబు తీరయిన బొమ్మలు తమ్ములఁ గేరు కన్నులున్
సేలగు పట్టుచీర విలసిల్లెడు నీ చెలువంబుఁ జూపు మం, బాల. ౪౨
కాలసమీరము న్విసరఁ గానలనున్న సమస్తపాలము
ల్గాలినపోల్కి నీదుకృప కొంచెము నాపయి నుంచితేని యుం
గూలును నాదు పూర్వకృత ఘోరమహాఘములంచు నెంతు నం, బాల. ౪౩
చాలినభక్తి నోసుగుణశాలి సుమాక్షతగంధమల్లికా
మాలలు నీకొసంగి బతిమాలితి రమ్మని ప్రోవుమంచు నీ
మాలిత నింతయేల దయమాలి తలంపవు రావు ప్రోవ నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౪౪

మూలము నీవె ముక్తికని మున్గొని యీ భవఘోరమోహమే
మూలమునం గలింగినను మోసము నొందఁగఁ జేసి నిప్పుడా
మూలము నీయనుగ్రహము మూలమునన్విడ నిన్నుఁగంటి నం
బాలపురీశ రాఘవనృపాల మహీంతనయామనోహరా. ౮౫

ఆలయమగుల్ జగంబు త్రిగుణాత్మికమైన ప్రధానశక్తి యి
ల్లాలు ప్రజాపతిప్రముఖు లాత్మజులై విలసిల్లుచుండ నే
వేళ గృహస్థవై వెలుఁగు విష్ణుని నిన్మదిలో భజింతు నం, బాల. ౮౬

నేల పదంబు మిన్ను తల నింగియె గా వినచంద్రులక్షులుల్
ఫాలము నభము న్ముఖము వహ్ని దిశల్ శ్రుతులబ్ధికుక్షియుం
గాలము లంబరంబులుగఁగల్గు జగన్మయు నిన్భజింతు నం, బాల. ౮౭

నీలనిభాంగ మత్తరజనీచరరాజతమఃపతంగ నీ
లాలకజాలభృంగ సకలాఘసమీరభుజంగ నిత్యజా
బాలినుతప్రసంగ నిను భక్తి భజింపుచు నన్నుఁ గావు మం, బాల. ౮౮

బాలముకుంద దీనజనభావసరోజమిళింద సత్కృపా
పాలితదేవబృంద మునిభావితదివ్యపదారవింద ని
త్యాలఘుతత్త్వకంద నినుఁ దల్చి భజించెద నన్నుఁగావు మం, బాల. ౮౯

బాలిశభావదూర ఘనపాతకసర్పమయూర గుప్తవా
తూలకుమార ఘోరభవతూలనగానలపూర దుష్టభూ
పాలనివార నీ కృపకుఁ బాత్రుని నన్ను ననుగ్రహింపు మం
బాలపురీశ రాఘవనృపాల మహీంతనయామనోహరా. ౯౦

కాలకరాళదేహ పరిఖండితసత్కృతిజన్యమోహ దు
స్తాలభుజగకల్పవిశిఖప్రహతారిసమూహ నన్ను నా
కాలభటుల్ రచించు భయకర్మము లొందక యుండఁ బ్రోవు మం, బాల. ౯౧

శైలసమానధీర వరసాగరతుల్యగభీర దేవతా
జాలమనోవిహార శ్రుతిసారతరార్థవిచార నందగో
పాలకుమార నాహృదయపద్మములో నిను నిల్పికొల్తు నం, బాల. ౯౨

లాలితదివ్యహాస యుపలాలితదీనకలాప నామహా
తూలితఘోరపాప రణకంపితరాక్షసతాప హాస్తసం
కీలితశస్త్రచాప నినుగేవలభక్తి భజింతుఁ బ్రోవుమం, బాల. ౯౩

కాళియగర్వశోషణ జగచ్ఛ్రయపోషణ సింధుకన్యకా
కేళివిశేషణా కనకకీలితభూషణ మంజుభాషణా
వ్యాళవరేణ్యతల్పశయనాగతశోషణ నన్నుఁ గావు మం, బాల. ౫౪
బాల మురారి కృష్ణహరి భక్తజనప్రియ వాసుదేవ గో
పాల నృసింహ కేశవ కృపానిధి దీనశరణ్య రామ మాం
పాలయ పాహిపాహి యని ప్రస్తుతిచేసి భజింతునిన్ను నం, బాల. ౫౫
వాలివినాశమూలకరవాల హతాసురజాల భార్గవీ
లోల గుణానుకూల నతలోకవిశాల కృపాలవాల నీ
పాలఁదొలంగఁ జాల ననుఁ బాలన సేయవె తాళఁజాల నం, బాల ౫౬
గాలవనామదేవశుకగౌతమకౌశికశౌనకాత్రిజా
బాలిమరీచిగాధిరుచిపర్వతభార్గవముఖ్యమౌనిచి
త్తాలయవాస మామకహృదంతరభాసుఁడవై వసింపు మం, బాల. ౫౭
నేలవెలంది రావణవినిర్మితబాధల కోర్వలేక జే
జేలను గూడిపోయి విధిపీట మొరంగిడ నూఱడించి వా
ర్వాలుఁడు పాలవెల్లికడ ప్రార్థనచేసిన నిన్భజింతు నం, బాల. ౫౮
ఓ లలితాత్మ రావణుని యుగ్రకృతంబులు కింద్రభూసురుల్
ప్రేలుచు రాము రాత్ముని హరింపుమన న్విధికి న్సరుండనే
నైలయవెట్టు దంచు నధముంబిను విష్ణుని నిన్భజింతు నం, బాల. ౫౯
హాళి నొకండవయ్యుఁ జతురాత్ముఁడవై శివనాఁగ నీకళల్
నాలుగు రామలక్ష్మణులన న్భరతుం డరిహుం డనా నయో
ధ్యాలయమందు దాశరథులైన తదాత్ముని నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౬౦
బాలుఁడవయ్యు లక్ష్మణునిఁ బాయక తమ్ములఁగూడి యాత్రగే
హాళుల మజ్జనాద్యముల నాటలఁ బాటల రాకపోకలన్
హేలలఁ దల్లిదండ్రుల కనేక ముదంబిడు నిన్భజింతు నం, బాల. ౬౧
ఓలి ధరిత్రి నీ వుదయమొందు టెఱింగియుఁ గౌశికుండు నీ
ప్రోలికి వచ్చి నీ జనకు పూజలనొంది మఘావనార్థమై
తోలుమటంచు నిన్నడిగి తోడ్కొనిపోయిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౬౨

కేల ధనుశ్శరంబులను గీల్కొని లక్ష్మణుఁగూడి మౌనిశా
ర్దూలుని వెంటఁబోవుచును గ్రోన నరణ్యములోన వాఁడి యా
కోలను ఘోరతాటకను గూల్చిన రాముని నిన్భజింతు నం, బాల. ౬౩
శీలితవృత్తిఁ గౌశికుఁడు చేసెడి యజ్ఞము గాక యుండఁగాఁ
జాలుపుగాను విఘ్నములు సల్పు సుబాహుముఖాసురేంద్రులం
గోలలువైచి కూల్చిన రఘుప్రభు రాముని నిన్భజింతు నం, బాల. ౬౪
శైలవిరోధి మోహమున స్వప్రభు సూర్తిని వచ్చి కేళులం
జాల వరించి పోవ పతిశాపమున న్వనితో శిలాకృతిం
బోలి వసించు గౌతమునిబోటిని బ్రోచిన నిన్భజింతు నం, బాల. ౬౫
లాలితమూర్తితోడ మిథిలాపురిఁ జేరఁగఁబోయి యందు నా
శూలిశరాసనంబు దునుమఁ జూచి విదేహుఁ డొసంగు ధాత్రిక
న్యాలలనామణిం బరిణయంబయి వెల్గెడి నిన్భజింతు నం, బాల. ౬౬
ఆలఘుభావవర్జితమహావిభవంబులఁ బెండ్లియాడి భూ
పాలుఁడు వెళ్లి పంప నిజభామినితోఁ జని మధ్య మ్రోలికిం
బ్రేలుచు వచ్చు భార్గవుని బింక మణంచిన నిన్భజింతు నం, బాల. ౬౭
భూలలనాశిరోమణికి భూషణమైన యయోధ్యఁ జేరి యా
త్రాలయవీథులం దివమునందు శచీయుతుఁడైన యింద్రునిం
బోలి ధరాసుతారతులఁ బొందిసుఖించెడి నిన్భజింతు నం, బాల. ౬౮
ప్రోలికి రాఘవాగ్రణిని భూపతిఁ జేయుచుటంచు నాగరుల్
చాలఁ బ్రశంస చేతురని సర్వము యత్నమొనర్పఁ జేసి భూ
పాలుఁడు పంపు నగ్గురుని పల్కుల కుబ్బెడి నిన్భజింతు నం, బాల. ౬౯
ప్రోలి కధీశ్వరుండు తన పుత్రుఁడు నిన్ను నరణ్యభూమికిం
దోలఁగఁ గైక యా దశరథుం గెరలించి వరంబులంద నాం
దోళన మంద కందు కతిటోషమునొందిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౭౦
తాలిమి శస్త్రచాపములు దాల్చి ధరాసుతతోడఁగూడి యా
ప్రోలు త్యజించి మాతృ పితృపూర్వవరోక్తులు దీర్ప జాహ్నవీ
కూలమునందుఁ జేరి గుహుగోష్ఠి వసించిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౭౧

సాలమృగద్విజాకులవసద్వని కేగుచు మధ్య గుల్మినీ
శాలలయం దగస్త్యముఖ సన్ముని గోష్ఠుల నిల్చి యవ్వలన్
సేలుగఁ బోయి పంచవటిచేరి వసించిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా. ౭౨

కాలుని బోలి వచ్చు బలగర్వవిరాధు వధించి మోహినిం
బోలి వరించు శూర్పణఖ ముక్కు సెవుల్ తెగఁగోసి మించి యా
భీలఖరాధిరాక్షసుల పించ మణంచిన నిన్భజింతు నం, బాల. ౭౩

మేలని రావణుం డనుప మేటి ఖలుం డొకఁ డామృగాకృతిన్
మ్రోలఁ జరింప సీత మృగముం గొని తెమ్మన నేగి యాశరుం
బోలి మృగంబుగా కునికి పోఁడిమడంచిన నిన్భజింతు నం, బాల. ౭౪

నాలవయాశ్రమాశ్రయుఁడనాఁగ దశాస్యుఁడు వచ్చి ముచ్చటల్
చాల వచించి తోడన నిజాకృతి దృష్టముఁజేసి బల్మి సీ
తాలలనం గ్రహించి చన దానికిఁ జింతిలు నిన్భజింతు నం, బాల. ౭౫

ఓ లతలార యో వటముఖోర్విజపుంజములార యో మహా
కోలతరక్షుముఖ్యమృగకూటములార ఖగంబులార సీ
తాలలనన్నెఱుంగరు గదా యని వేఁడెడి నిన్భజింతు నం, బాల. ౭౬

యేల మహీజ నెత్తుకొని యేగెద వంచు జటాయు వడ్డమై
యాలముఁ జేసి రావణహతాంగకుఁడై పడియున్న యమ్మహా
శాలికి నాకబంఘునకు సద్గతు లిచ్చిన నిన్భజింతు నం, బాల. ౭౭

మేలయి పక్వమై రుచుల మించు ఫలంబులు దెచ్చి శ్రద్ధతోఁ
జాలిన యట్లు మీ కొసఁగి సత్కృతిఁ జేసిన మెచ్చి ముక్తి నం
శ్రీలలితాత్మ గాను శబరిం గరుణించిన నిన్భజింతు నం, బాల. ౭౮

గాలికి బిడ్డఁడైన ప్లవగప్రభుఁ డర్కసుతుండు పంప మీ
పాలికి వచ్చి మీ మతియు భానుజవృత్తి యెఱింగి యిర్వురుం
దాలిమిసేయ మేలనిన దానికి మోదిలు నిన్భజింతు నం, బాల. ౭౯

వాలినిఁ జంపి తత్పురము వైభవమిత్తును నీకు నీవు నా
గోలను గొన్న దుర్మదుని గూల్ప బలంబిడుమంచు సాక్షిగా
గీలిని జేసి భానుజుసఖిత్వ మొనర్చిన నిన్భజింతు నం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౮౦

వాలిని బిల్చి యర్కజుఁ డవార్యరణం బొనరింప వల్లికా
శాలల నుండి వాలి నొక సాయకమేశి వధించి తత్పురిన్
సేలుగ నర్కపుత్త్రు నభిషిక్తునిఁ జేసిన నిన్భజింతు నం, బాల. ౮౧

నీలనలాదివానరు లనేకుల రాఁగొని యందుఁ గొందఱి
న్నాలుగుదిక్కులం జనకనందిని జాడ లెఱింగి రా వెసం
దోలిన భానుపుత్త్రునకుఁ దోడ్పడఁ బల్కెడి నిన్భజింతు నం, బాల. ౮౨

వాలిజవాయుజప్రముఖవానరవీరుల దక్షిణాశకుం
దోలఁగ నందు మారుతసుతుం గని యుంగరమానవాలు నా
యాలి కొసంగి తత్కుశల మారసిరమ్మను నిన్భజింతు నం, బాల. ౮౩

ఆలఘిమాది యుక్తుఁ డనిలాత్మజుఁ డంబుధి దాఁటి లంకలో
శాలలఁ దోఁపుల న్వెదకి జానకిఁ జూచి హతద్రుమాక్షుఁడై
శాలలుఁగాల్చి రా న్వసతి జాడ లెఱింగిన నిన్భజింతు నం, బాల. ౮౪

శ్రీలలనావిభుండు రఘుశేఖరుఁ డాతని పత్ని యేటిరా
చూలి ఫణీంద్రుఁ డాఘనునిసోదరుఁ డంచును దస్యుఁడన్న కే
నీలలితాదివృత్తము గణించెను యానిను నేభజింతు నం, బాల. ౮౫

కూలిరి నీ సుతుల్ సఖులు కూడదు వైరము మ్రొక్కి యాదయా
శాలికి సీత నిమ్మన దశాననుఁ డంఘ్రులఁ దన్న వచ్చి న
న్నేలుమన న్విభీషణుని నేలినరాముని నిన్భజింతు నం, బాల. ౮౬

పాలికి వచ్చె రాముఁడని భావమునం బ్రియమంది పొంగి నీ
పాలికిరామి వింటికొక బాణముఁ గూల్చిన భీతి నబ్ధి నీ
పాలికివచ్చి త్రోవ దెలుపం గని ప్రోచిన నిన్భజింతు నం, బాల. ౮౭

వాలిసుతాంజనేయముఖవానరసంయుతుఁడై నలుండు దా
శైలశిలాద్రుమంబులను నల్పిన సేతువుమీఁద సేనతో
నాలవణాబ్ధిదాఁటి చని యవ్వలఁ జేరిన నిన్భజింతు నం, బాల. ౮౮

ఈ లవణాబ్ధిదాఁటి ప్లవగేంద్రులు రాముఁడు వచ్చె నిందు నం
దాలము సేయు వారిఁ గనెదంచు దశాస్యుఁడు మేడ లెక్క నీ
కోలను వానివేయుగొడుగుల్ దెగవైచిన నిన్భజింతు నం, బాల. ౮౯

ఖేలన మొందుచోఁ బిదప బీర మొకించుక గల్గి రావణుం
డాలము సేయఁ బంచిన మహాసురకోట్లను లంకచుట్టుఁ గా

నీలనలాదులం బనిచి నీర్గఁగఁ జేసిన నిన్భజింతు నం, బాల. ౯౧

నేలకు నింగికిం జనుచు నిక్కుచు మాయలచేఁ గపీంద్రులం
గూలఁగఁ జేయు రావణునకుం దనయుం డగు నింద్రజిత్తు దు
శ్శీలునిఁ బోర లక్ష్మణునిచేఁ దునిమించిన నిన్భజింతు నం, బాల. ౯౨

ఆలయవేళ సర్వము లయం బొనరించెడి ఫాలనేత్రునిం
బోలి కపీంద్రసైన్యములఁ బోరుచు వచ్చెడి కుంభకర్ణు నీ
కోల ధనుస్సున న్విడిచి కూలఁగ నేసిన నిన్భజింతు నం, బాల. ౯౩

కాలయముండె పోలె బలగర్వమున న్రథమెక్కి వచ్చి యా
భీలరణం బొనర్చు రణభీము దశాస్యు శిరంబు లుర్విపై
రాలఁగ బ్రహ్మనామక శరంబునఁ ద్రుంచిన నిన్భజింతు నం, బాల. ౯౪

నీలవితానము ల్మణివినిర్మిత కేతువులు న్సువర్ణర
త్నాలయము ల్వెలుంగఁగ మహావిభవంబుల నొప్పు లంకలో
ధీలలితు న్విభీషణుఁ బ్రతిష్ఠితుఁ జేసిన నిన్భజింతు నం, బాల. ౯౫

వాలిసుతానిలాత్మజదివాకరపుత్ర విభీషణాది ధీ
శాలుల లక్ష్మణుం ధరణిజాతను గూడుక పుష్పకంబునం
దోలివసించి వెల్గుచు నయోధ్యను జేరిననిన్భజింతు నం, బాల. ౯౬

తాలిమి మ్రోల వాయుజుఁడు తమ్ముఁడు వెన్క నిజాంకమందు ని
ల్లా లిరుఁ గ్రేవలందు భరతారిహు లొప్ప వసిష్ఠముఖ్య స
చ్ఛీలులచే నయోధ్య నభిషేకము నొందిన నిన్భజింతు నం, బాల. ౯౭

ఆలయవేళఁ గేవలమహాసురశేఖరుఁ డైన సోమకుం
గాలునకిచ్చి వేదములు గైకొని ప్రోచుచు లోకపంక్తికి
న్మేలును గల్గఁజేయు బలుమీనమవైననిన్భజింతు నం, బాలపు. ౯౮

వేలుపు లాసుర ల్సరసవృత్తిని మందర మెత్తి తెచ్చి యా
పాలకడిందిలో నునిచి పట్టి మథింపఁగఁ గూర్మమూర్తివై
శైలము వీఁపునఁ న్నిలుపఁజాలిన నిన్భజియింతు నెప్పుడం, బాలపు. ౯౯

నేల గ్రహించి చంక నిడి నీటఁ దొలంగకపాఱు నష్టుహా
భీలబలాఢ్యు ఘోరరణభీషణుఁ గాంచననేత్రుఁ ద్రుంపఁగాఁ
గోలమవై పురాకృతిని గుంభిని నిల్పిన నిన్భజింతు నం, బాల. ౧౦౦

వేలుపుఁబెద్ద నేకమతిఁ వేఁడి వరంబులఁ జెంది మృత్యువుం
బోలిచరించు హేమకశిపుం బరిమార్పఁగఁ దత్సుతు న్సదా
శీలుని బాలు నేల నరసింహమవైన నిను న్భజింతు నం, బాలపురీ. ౧౦౧

నీలలితైకభక్తి జితనిర్జరనాథబలిప్రదానముల్
కేల వహించి దేవతతికిం గడుశింపఁగ మూఁడులోకముల్
కాలన కొల్చి పుచ్చుకొనఁగాఁ గనువామను నిన్భజింతు నం, బాల. ౧౦౨

లోలితవృత్తి నెమ్మదిని లోభమదంబులు గల్గుదుష్టభూ
పాలుర మస్తకంబులును బంధురతాళఫలంబు లుర్విపై
రాలినయట్లు రాల్చుభృగురాముఁడ వైన నినున్భజింతు నం, బాల. ౧౦౩

స్త్రీలకు నాకవాసులకు శిష్టమునిద్విజకోటి కష్టది
క్పాలురకుం జగంబులకు బాధ లొనర్చెడి రావణాదిదై
త్యాలినడంప దాశరథివైన మహాత్ముని నిన్భజింతు నం, బాల. ౧౦౪

కాలఫణీంద్రతుల్యు లతిగర్వులు ధేనుకముష్టికాదులుం
గాలముసేయ కంసనరకప్రముఖుల్లయమొంద గోపికా
కేళులఁ దేలఁ బూను బలకృష్ణమయు న్నినునే భజింతు నం, బాల. ౧౦౫

శీలము సాధువృత్తి పతిసేవ శమంబునుగల్గి యాపుర
స్త్రీ లొనరించు సద్వ్రతవిశేషమహత్త్వము భంగపెట్టఁగాఁ
జాలిన బుద్ధరూపుని ప్రసన్నుని విష్ణుని నిన్భజింతు నం, బాల. ౧౦౬

చాలనిబుద్ధి చాలనివిచారము చాలనివర్తనంబులుం
జాలఁగఁ గల్గి పాపములు సల్పెడి తత్కలిదోషయుక్తులం
గూలఁగఁ గల్కిమూర్తివయి కీర్తివహించిన నిన్భజింతు నం, బాల. ౧౦౭

మేలులు గల్గుఁ గీడులు శమించును దుష్కృతకర్మరాసులుం
దూలును బెక్కుసంపదలు దోఁచును ముక్తి గలుంగు భక్తినే
కాలము నీదుపద్యశతకంబు లిఖించి పఠించువారి కిం, బాల. ౧౦౮

నాలుకచేత నామనమునందు వసించి వచింపఁజేయు నీ
కాలమునందుఁ బద్యశతకంబు రచించితి దీనిఁ దత్త్రశా
శాలి తదంశమాలి గలకాల మిల న్వెలయంగఁ జేయు మం
బాలపురీశ రాఘవనృపాల మహీతనయామనోహరా. ౧౦౯

నిపుణత గల్గి యాసగుణనిర్గుణతత్త్వకవిత్వకల్పుఁడ
య్యు వరశురామపంతుల కులోదధిసోముఁడ రామమూర్తి ప్రా
జ్ఞ్యుకకృతిగా వహించి యొక యుత్పలపద్యశతంబుఁ జేసె నీ
విపుల వెలుంగఁ జేయు రఘువీర మహీతనయామనోహరా. ౧౧౦

శ్రీ

# ౯. మనశ్శతకము.

పరశురామపంతుల లింగమూర్తికవి ?

—। కందములు ।—

శ్రీనారాయణగురు సీ,తానాయకుఁగాఁ దలంచి తత్పాదాబ్జ
ధ్యానానందముచే ని,త్యానందముఁ బొందు మెపుడుఁ దలఁగక మనసా. ౧
అఱఁగడియలోన రాముని, సిరిఁబొందఁగ నొక్కయుక్తిచేఁ దెలిపిన శ్రీ
గురునారాయణయోగుల, మఱవకుమీ రాముఁ డతఁడు మహిలో మనసా.
సకలము దృశ్యము నాత్మని, యకలంకంబైన దృష్టి నాత్మని తగ నీ
రొకయుక్తిముక్తిఁ జేసిన, సుకరు న్నారాయణేంద్రుఁ జూడుము మనసా. ౩
తనుకరణంబులు తాఁ గాని, తనుకరణవిలక్షణంబు తానై భువినే
ననుజీవభావ ముడిపిన, ఘనునారాయణుని రాముగాఁ గనుమనసా. ౪
మాఱుఁగనిభోజన మిది,గోరా యిది తినకతిని యగోచరతృప్తిన్
శ్రీరామునిఁ గనుమనుగురు, నారాయణుచరణయుగము నమ్మవె మనసా.
ఎఱిఁగిన యెఱుకలు మఱపుము, మఱవని యెఱుకెఱిఁగి యెఱుకమఱపుల నెన్నం
డెఱుఁగని నెలవున నిలుమని, గుఱిదెలిపినగురుని గుఱిని గూడుము మనసా.
యోగంబు లన్ని యిహపర, భోగోద్యోగములు లోకపూజ్యములగు న
య్యాగమములఁ జెడిపోవక, వేగము రాగనిధిఁ జంపు వెలయఁగ మనసా.
మతములు నిర్వాణపద, ప్రతిబంధకములు ప్రపంచ పదములు మాయా
కృతములు గావున వాని, న్మతిఁ దలఁపక రాముఁ బొందు మఱవక మనసా.
మంత్రంబులన్నియును నడు,మంత్రంబులు లేనిపోనిమాటలు సుమి యీ
తంత్రములఁ జెడక యాపర,తంత్రుని రాముని దలంపు తలఁపున మనసా.
జపములు తపములు వ్రతములు, విపరీతపుడాంబికములు వేషము లగుటం
జపలత నొందక సద్గురు, కృపరాముని శరణుఁబొంది కేరుము మనసా. ౧౦
గారడపుయోగములచే, నాఱడిఁబొందక ప్రపంచమంతయు మాయా
కారంబని చూచుచు సీ,తారాముని సాక్షిగాఁగఁ దలఁపుము మనసా. ౧౧
అంబరగమనాదులు గడు, డంబమ్ములు మానవులనోడంబఱిచెడి యో
గంబు లవిగోరక నిరా,లంబుని భద్రాద్రివిభుఁ దలంపుము మనసా. ౧౨

చదువు లిలఁ బలుతెఱఁగుల, నదరుగ దత్తురపువాని పగిది నవియెఱఁగ
దుదముట్టనియవి గావున, జదువులలోఁ జదువు రాముఁ జదువుము మనసా.
వేదంబు లగాధంబులు, వాదంబులు బహువిధాపవాద విరచితో
న్మాదంబులు గావునఁ ద, ద్ఖేదంబులఁ బడక రాము ధృతిఁ గనుమనసా. ౧౮
స్నానజపహోమమంత్ర, ధ్యానాదికకర్మములు మహాడంబకముల్
గానఁ దలపోయ కవి సీ, తానాథుని సర్వసాక్షిఁ దలఁపుము మనసా. ౧౯
భువి దూరదృష్టి దూర, శ్రవణాదులు మాయ లని విచారింపుము స
త్త్రవిజనవినుతుని సీతా, ధవుని యథార్థముగ నరసి తలఁపుము మనసా.
వాయువిరోధనముల నిజ, కాయంబులు సిద్ధి సేయఁ గడఁగినవారల్
మాయాకాయికు లని లోఁ, బాయని రామునిఁ దలంపు పట్టుగ మనసా.
మాయలిల లకలక్షలు, కాయికములు కోటికోట్లు గాన నఖిలముల్
మాయాకార్యము లని సీ, తాయుతు భద్రాద్రివాసుఁ దలఁపుము మనసా.
తమతమయుక్తులచే ను, త్తమయుక్తులు గడచి యోగధారణలకు వి
భ్రమఁ జెందుజనులఁ బురుషా, ధములని భద్రాచలేశుఁ దలఁపుము మనసా.
నిత్యానిత్యవివేక మ, సత్యం బని కాయికంబె సత్యం బని యా
చిత్యోక్తు లాడు జనుల న, నిత్యులఁగాఁ జూచి రామునిం గనుమనసా. ౨౦
దేహం బెల్లాత్మని నఁ, దేహింపక దృఢము సేయు ధీరులు ప్రకృతి
గ్రాహగ్రస్తులనుచు నై, దేహిప్రభు నాత్మగాఁగఁ దెలియుము మనసా.
మును ప్రాణ మాత్మగాఁ గను, జను లవివేకు లని తెలిసి సంతతము ధరా
తనయాధిపునిఁ దలంపుము, గనుఁగొని ప్రాణాతిరిక్తుఁ గా నొగిమనసా. ౨౧
నిను నాత్మగాఁ దలంచుచు, ననిశము వాదించువారి నతిమూర్ఖులఁగాఁ
గని సర్వనియామకు రా, ముని నంతటఁ జూచు భక్తి మునుకొన మనసా.
అలబుద్ధి యాత్మయనుచుం, బలుకుచు వాదించువారు పామరులు సుమీ
తలఁపఁగఁ బ్రజ్ఞాతీతుం, డలభద్రాచలనివాసుఁ డమలుఁడు మనసా. ౨౮
అజ్ఞానమాత్మయని యొడి, ప్రజ్ఞాహీనులకు యుక్తి పాటింపరయా
విజ్ఞానపూర్ణురాము, న్సుజ్ఞానముతో ముదమునఁ జూడుము మనసా. ౨౯
అంతయు మాయామయ మని, చింతించుచు నిత్యసుఖముఁ జెందుము సుఖివై
యంతయు సచ్చిన్మయ మని, చింతించుచు రామచంద్రుఁ జేరుము మనసా.

శబ్దంబులు వినువేళల, శబ్దశ్రవణముల విడిచి జడమగు నీతో
శబ్దార్థము లెఱిఁగెడి ని,శ్శబ్దుని రాముని గనుము శమమున మనసా.
స్పర్శలు గొనువేళలఁ ద్వ, క్స్పర్శలఁ బ్రకృతిగఁ దలంచి జడమగు నీతో
స్పర్శలు సతతముఁ గొనుని,స్స్పర్శుని రాముని జూడు పాయక మనసా.
రూపములుచూచువేళల, రూపములో వెలుఁగు రాము రూపము నీలోఁ
జూపని తద్రూపముఁ జి,ద్రూపముగాఁ జూడు ప్రకృతిఁ ద్రోయుచు మనసా.
రుచు లనుభవించువేళల, రుచి జిహ్వలవిడిచి ప్రకృతిరూపగు నీతో
రుచులాను రామచంద్రుని, రుచిజిహ్వలనడుమఁ జూడు రుచిగొని మనసా.
గంధంబులు గొనువేళల, గంధఘ్రాణములప్రకృతిగాఁ గని నీతో
గంధము గొనియెడిరాముని, బంధురతేజుని భజింపు పాయక మనసా. ౩౧
పదపడి జితేంద్రియములను, బొదలెడి నినుఁగూడి విషయభోగంబుల నం
పద లనుభవించు రాముని, వెదకుము విషయేంద్రియముల విడువక మనసా.
స్త్రీవేషధారిపురుషుని, భావము సుమి తలఁప జీవభావము వేషా
భావమునఁ బురుషుఁ డగుగతి, జీవుఁడె రాముఁ డగు భ్రాంతిఁ జిమ్మిన మనసా.
అల త్వంపదలక్ష్యార్థము, లలితం బగు తత్పదైకలక్ష్యార్థంబుం
దెలిసి యసిపదముతో ని, శ్చల రాముని జూచి పట్టు మొదలని మనసా.
సాకారము భ్రమయనియు ని,రాకారము శూన్యమనియు ననిశముఁ దద్ధ
ధ్యాకారము రామునిగా, నేకాలముఁ దలఁపు రెంటి నెఱుఁగుచు మనసా.
ఘనతనుకరణప్రాణము, లనుదిన మెవ్వని ప్రకాశ మనువర్తించు
న్ననుకొని యాభద్రాద్రీ,శుని నిఖిలేశ్వరునిఁ గాఁగఁ జూడుము మనసా.
ఇదిగా నిదిగా ననుచు,న్నాద లఖిలోపాధులను సమున్నతిఁ ద్రోయం
దుదినెవ్వఁడు చెడకుండుం, జెవగక యారామచంద్రుఁ జెందుము మనసా.
చ్ఛకనిహారలలోపలఁ, జక్కనివాఁ డగయ మిగుల నరసుఁ డఖిలము
న్నైక్యమువాఁ డారాముని, నిక్కముగాఁ దెలిసి పొంది నరయవె మనసా. ౩౮
ఏపురుషోత్తముఁ డఖిల,వ్యాపారముఁ జేయఁ బనుచు ననుదినమును ని
ర్వ్యాపరమాత్ముఁడె తగుసీ,తాపతి వానినె తలంపు తలఁగక మనసా. ౩౯
పంచేంద్రియముల నినుబియు, మించి మహాయోగులెయమేయ మహిము నీ
క్షించెద రట్టి నిరంజను, నంచితగతి నాశ్రయింపు మనిశము మనసా. ౪౦

ద్విదళకమలమునఁ జూపులు, పదిలముగా నిలిపి కోటిభానునిభుం డో
యదదేహుఁ బీతచేలు, న్సదమలభక్తిని భజింపు సతతము మనసా. ౪౧

చంద్రార్కకోటితేజు, న్సాంద్రామలమందహాసు సర్వేశ్వరు దే
హేంద్రియములకు విలక్షణు, నింద్రాదినుతు న్భజింపు మింపుగ మనసా. ౪౨

కలితాక్షరశబ్దస్వర, ముల నంటక వ్యంజనములఁ బొరయక బిందూ
జ్జ్వలనాదకళల మీఱిన, యంభద్రాచలనివాసు నరయుము మనసా. ౪౩

అక్షయమైన యకారా, ద్యక్షరముల మీఱి యక్షరాక్షరములతో
నక్షరమై లక్షణమై, సాక్షియు నగు రాముఁ దంపుఁ సతతము మనసా. ౪౪

హృదయగుహాకాశాంతా, స్పదబింబాదర్పణమునఁ బ్రబలెడు కళలోఁ
బొదలెడి శ్రీభద్రాచల, సదనుని రాఘవునిఁ జూడు సతతము మనసా. ౪౫

హృదయకమలకర్ణికలోఁ, జను రని యోంకారనాదసంగతసీతా
హృదయారవిందభానుని, సదమలమతిఁ బొందు తుర్యసంగతి మనసా. ౪౬

జాగ్రత్స్వప్నసుషుప్తుల, విగ్రహములఁ బొంది యొసఁగు వెలిఁగించు మహా
దివ్యగ్రహుఁ డెవఁడా సత్ప్రిణ, వాగ్రుని రామునిఁ దలంపు మనిశము మనసా.

నాశనముగ గుఱహితా, కాశపరాకాశములు తగం గని తత్త్వా
కాశమహాకాశాగ్రా, కాశంబులలోన రాముఁ గనవే మనసా. ౪౮

మండితచంద్రార్కానల, మండలములలో నఖండమండలమై పిం
డాండాజాండంబులలో, నిండిన రాముని భజింపు నెరయఁగ మనసా. ౪౯

ఘోరాంజనకూటములో, శ్రీరామునిఁ జూచి యతని జెందుము విమలోం
కారస్వరూపుఁ డని యా, త్మారామస్వామి యని ముదంబున మనసా. ౫౦

అక్షరము లన్నియును రెం, డక్షరములుగాఁగఁ జూచి యని మీఁదటి యే
కాక్షరమునఁ గూరిచి త, త్సాక్షిగ రాముని భజింపు సతతము మనసా. ౫౧

రూపములు మాయగాఁ గని, చూపుల లోఁ జూపుఁజూచు చూపులు మఱియా
రూపులలో రూపుసు సీతాపతి నిజరూపుఁ జూడఁ దలఁపవె మనసా. ౫౨

తలఁపులు తలఁచెడివానిం, దలఁపులలో నుండువానిఁ దలఁపుఁ దగులకం
దలఁగినవానిని నీలోఁ, దలపోయుము రాముఁ డని ముదంబున మనసా.

శబ్దోత్పత్తిస్థానము, శబ్దలయస్థలము వెదకి సమరసముగ నా
శబ్దములో శబ్దము నిశ్శబ్దమునుచుఁ దలఁపు రామచంద్రుని మనసా. ౫౪

శబ్దము నంటక తగు ని,శ్శబ్దంబును గాక వానిసరస మరయుచుఁ దా
శబ్దాతీతుం డై ని,శ్శబ్దుండగు రాముఁ దలఁపు సతతము మనసా. ౫౫

బ్రహ్మాండములు మహేశ, బ్రహ్మాదులుఁ జనిన వెనుకఁ బరఁగెడు శబల
బ్రహ్మము నంటని రామ,బ్రహ్మము నెల్లపుడుఁ దలఁపు భక్తి న్మనసా. ౫౬

పిండాండ బ్రహ్మాండము, లుండినఁ బోయిన జనించుచున్నఁ జెడక తా
నిండారి సకలమునకు న,ఖండుం డగురామభద్రుఁ గనవే మనసా. ౫౭

కలచంద్రసూర్య తారా,నల విద్యుల్లోచనాది నవ తేజముల
న్వెలిఁగించుచు వెలుఁగుచులో, వెలిలోఁ గలరాముఁ బొంది వెలయుము మనసా.

ఆనంద మొందినపు డా, యానందముఁ బొందువాని నానందములో
నానందమైనవానిం, బూనిక రాముఁ డని యతనిఁ బొందుము మనసా.

ఏకఘటాకాశమును ము,ఠాకాశముఁ జేర్చి యది మహాకాశములో
లేకుండఁ జేసి యదియె చి,దాకాశముగాఁగ రామునరయుము మనసా.

పూనిక విషయానందం, బానందము గాదు సుప్తి యానందం బ
త్యానందముగా దరసి త,దానందానందు రాము నరయుము మనసా. ౬౧

అరయంగాఁ దనువులకును, గరణములకు నీవు మిగులఁ గారణమగుటన్
మఱి నీవకారణం బే, దొర తెలియవు రాముగాఁగ దొరకొని మనసా. ౬౨

తొల్లిటి తనువులు విడిచియు, నల్లన నీతనువునంటి యంటక మీఁదం
జెల్లంగలపురుషుని ని, యుల్లములో రాముఁగాఁగ నొగిఁగను మనసా. ౬౩

నిర్మలవృత్తిని సంచిత,కర్మము లటు ద్రోసి సమతకలిమి భవిష్య
త్కర్మముసేయక యిప్పటి, కర్మముఁ బెడఁబాసి రాముఁ గనవే మనసా.

జ్ఞానజ్ఞేయవిలక్షణు, నానావిధరూపకల్పనాతీతుం బ్ర
జ్ఞానస్వరూపు ఘను నీ,తానాయకుఁ బాయకెపుడుఁ దలఁపవె మనసా.

పలుకుల నంటక చూపులఁ, దలఁపుల నెడఁబాసి ప్రకృతి దాఁటి మనోబు
ద్ధులఁగడచి యంతయునుదా,వెలిఁగించెడిరాముఁబొంది వెలయుము మనసా.

మఱపు లెఱుక చేయుచుఁ దా, నెఱిఁగిన వెఱెఱింగికొనుచు నెఱుకమఱపులన్
గఱు లెఱుఁగుచు నెమిటఁ దాఁ,బొరయని శ్రీ రామచంద్రుఁ బొందుము మనసా.

తెలివికి వేత్రె సకలముఁ, దెలియుచుఁ దనుఁ దెలిసినట్టిధీరులఁ దనలోఁ
గలుపుకొనుచు నేమిటఁ దాఁ, గలియని భద్రాద్రి వాసుఁ గనవే మనసా.

పొగడిన మురియక తిట్టిన, వగఁజెందక పాపపుణ్యవర్తనలను దాఁ
దగులక యేమియు నంటక, నెగడెడు శ్రీరామచంద్రునిం గనుమనసా.

సాకారనిరాకారము, లేకాకారముగఁ జేసి యేకాలంబున్
సాకారుండై తనర ని,రాకారుం డైనరాము నరయుము మనసా. ౭౦

చనరానిచోటునకుఁ జని, కనరానిపదార్థములను గనుఁగొని మైనం
గొనరానిసుఖముఁ గైకొని, మనరాదా రామచంద్రు మఱవక మనసా.

అఱుగనియన్నముఁ జిక్కొని, యఱకంటను గన్నుమూసి యానందముతోఁ
దఱుఁగనిసుఖమున నెన్నం, డెఱుఁగని భద్రాద్రివాసు నెఱుఁగుముమనసా.

నెట్టన నెక్కడ వెదకినఁ, బుట్టని వస్తువును జూచి భోగింపు మిఁకం
బుట్టని చావని గతి యీ,పట్టున రాఘవుఁడొసంగు బళి యని మనసా.

లేనిది లేనే లే దని, లేనిది యుండఁ గని కలది లే దని యేమిం
గానిది సర్వం బౌనని, యూనని భద్రాద్రి రాము నరయుము మనసా. ౭౪

కలిమియు లేమియు లేకం, గలకాలము లేక కలిగి కలిగియు లేకం
గలకలిమి లేమిగాఁ గని, కలియుము శ్రీరామభద్రుఁ గనుఁగొని మనసా.

ఆఁకలిదప్పులఁ బొరయక, శోకము మోహంబులేక సూడిద మై యే
లోకమున లేక వెలిఁగెడి, యాకాశాతీతు రాము నరయుము మనసా.

స్త్రీపురుషనపుంసకఘన, రూపంబులు గాక విశ్వరూపము తానై
లోపల వెలుపలఁ గలచి,ద్రూపుని రాఘవునిఁ గనుము రూఢిగ మనసా.

పల్లెలఁ బట్టణముల రం, జిల్లెడి కాఱడవులను విశేషగృహములం
దెల్లమిగ నొక్కగతి ఫల,సిల్లెడి రాఘవునిఁ గనుము చెలువుగ మనసా. ౭౮

అలరు మనోవాక్కాయం,బుల నంటక జడములైన భూతేంద్రియముల్
వెలిఁగించుచు వానం దా, వెలుఁగని రాఘవునిఁగలసి వెలయుముమనసా.

సకలంబు జడముగాఁ గని, సకలేంద్రియసాక్షి యై ప్రసన్నుం డై నా
యకుఁడైన భద్రగిరినా,యకు నెఱిఁగి భజింపు మఱవ కనిశముమనసా.

వటపిప్పలబీజంబుల, కుటజములుం.........
పుటములుగొను భద్రాచల,తటమందిరుఁ డైనపరమధన్యుఁడు మనసా. ౮౧

అశ్వత్థము లీతనువులు, విశ్వములు సను స్థలోక విభులు జనములున్
శాశ్వత మని తలఁపక న,ర్వేశ్వరుఁ డగురామభద్రు నెఱుఁగుము మనసా.
ఏరాముఁ బొంది మరలఁగ, రారు మహాత్ములిల కానిరంజను నీలో
నారాధింపుము తగ సీ,తారామస్వామిగాఁగఁ దలఁపుచు మనసా.
ఛాయారూపము చొప్పున, నేయెడలను సాక్షి యగుచు నినుని పగిదిఁ దాఁ
బాయక విషయేంద్రియముల, డాయక వెలిఁగించు రాముఁడాయును మనసా.
వెలుఁగుల కెల్ల వెలుంగై, వెలిఁగింపక వెలుఁగఁ బోక వెలుఁగుచుఁ దానే
వెలుఁగై యంతట వెలుఁగం, గలసీతారామభద్రుఁ గనుఁగొను మనసా.
గుణములఁ బొరయకను విల, క్షణుఁడై యపరోక్షుఁడై ప్రకాశించెడి యా
ప్రణవార్థగమ్యు నారా,యణు సీతారామచంద్రు నరయుము మనసా. ౮౬
శంకింపక పంకింపక, సంకల్ప వికల్పములను జరుగక తగ నే
వంకకుఁ బోవక విగత క,ళంకుని భద్రాద్రి విభుఁ దలంపుము మనసా. ౮౭
అజ్ఞానతమముఁ బొరయక, ప్రజ్ఞానజ్యోతి యగుచుఁ బరఁగెడు రాముఁ
సుజ్ఞానముతో నీలోఁ, బ్రజ్ఞానముతోఁ దలంపు పాయక రామా. ౮౮
అమృత మమనస్క మవ్యయ, మమిత మనామయ మచింత్య మపరోక్ష మరూ
ప మమల మగమ్య తేజము, నమరస మగురాముఁ దలఁపు సతతము మనసా.
కారణ కార్యములకుఁ దాఁ, గారణమై కారణమును గడచి యవలి యోం
కారహకారాంతరమునఁ, గేరెడు రాముని భజింపు కృతిగొని మనసా. ౯౦
నినుఁ గూడినందుకనయము, మునుకొన సంసారజలధి ముంచితి వికనిన్
దునిమెద భద్రాచలరా,మునిఁ గని విజ్ఞానఖడ్గమున నో మనసా. ౯౧
అజపాగాయత్రీమం,త్రజపంబున మించి మారుతముల నడఁచితిన్
భుజియించెదఁ జూడుమమా,విజయరఘూద్వహునికరుణవెలయఁగ మనసా.
ఎనసి యనిత్యము లగునీ, తనుకరణంబులను గూడి తాపత్రయతో
యనిధిం గూలితి వికనై, నను రాము పదాంబుజములు నమ్మవె మనసా.
సమమమకారాహంకా,రముల విడిచి రామచంద్రు రక్షకుఁగా ని
త్యముఁ దలఁచెద నికనీప్రే,మ్యము నా కే మనుసరింప నవయఁగ మనసా.
నీవలనఁ గదా నాకీ, జీవత్వము గలిగె నందుచే సంసారం
బావిర్భవించె నిక నీ,శావిభుఁ గొలుతు న్నవద్వ్యర్థము మనసా. ౯౫
ఏమాటక నిన్నేలిన, రామునిఁ దలఁప నతఁడేమి రక్షింపఁడ......
.........ని, న్నేమని యిఁక నమ్మవచ్చు నిలలో మనసా. ౯౬

నీవనఁగ నెంత రాముని, సేవయొకించుకయు నాకు సిద్ధించినచో
భావనను సంహరించెద, జీవత్వభ్రాంతి విడిచి సిద్ధము మనసా. ౯౭
దేహము........,మోహము తత్సాక్షి యగుచు మొదలై తుదలై
దేహప్రభువై కలిగిన, నాహంబ్రహ్మను నుపగద రయంబున మనసా. ౯౮
నీకన్నఁ దన్యుఁడగు నీ, ప్రాకటవిషయేంద్రియముల పజ్జ మెలఁగుట
స్తోకవివేకమె తగదిఁకఁ, గాకుత్స్థాన్వయునిఁ గూడు గ్రక్కునమనసా. ౯౯
రాముని కరుణ నిజాత్మా, రాముఁడవై యము దెనను చిరంబుగ నిఁక నీ
వ్యామోహము విడిచి నాతో, ప్రేమముఁ గలియుము నిరస్తవృత్తిని మనసా.
భంగమును బొందకుండఁ గుప్పంగపుతరంగజపలంగ రాజీవమహా
భృంగములకతిఁ గువిషయ, సంగతిఁ దలఁపు మిఁక రామచంద్రునిమనసా.

---

ఇది పరిషత్పుస్తకభాండాగారములోని
3138 సంఖ్యగల తాళపత్త్రప్రతికిఁ బుత్రిక:
మట్టివాడలో సంపాదింపఁబడినది.

# ౧౦. శ్రీగిరిమల్లేశశతకము.

## రామలింగార్యకవి.

### —సీసపద్యములు.—

శ్రీపార్వతీదివ్యచిత్తాబ్జసారంగ సారంగదానవశిక్షణనభీమ
భీమాట్టహాస విభేదితాంధకపుర పురపూర్వదేవ సంహారణబాణ
బాణగృహద్వారపాలనవిధిదక్ష దక్షముఖధ్వంస ధరనివాస
వాసవపూజిత వరపాదరాజీవ రాజీవపదహార రాజమిత్ర
మిత్రచంద్రాగ్నినేత్ర యమిత్రవిశర, శరధితూణీరనను బ్రోవు స్ఫారహార
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౧

మాణిక్యఖచిత స్వర్ణజులకుండల కుండలిభూష స్వర్ణనముద్ర
ముద్రితాశాపాశ మునిమనస్సంచార చారణగణనుత చరణకమల
కమలాక్షపూజిత కమలసన్నిభనేత్ర నేత్రీభవ.........
... ... ... ... ...
విభవములొసంగి ననుబ్రోవు వేదవినుత, నతజనాంభోజలోకబంధుప్రకాశ
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౨

.........సనసన ఖండిత దితిపుత్ర పావనచారిత్ర పాండుగాత్ర
విలసదాశానేత్ర వేదసంచయపత్ర కార్ముకీకృతగోత్ర కర్మసూత్ర
వర్ధితమునిగోత్ర వాసవనుతిపాత్ర పార్వగిశశినేత్ర యక్షమిత్ర
నారాయణకళత్ర సరసపాలనపాత్ర మహితవియచ్ఛత్ర మారజైత్ర
కలుషవల్లిలవిత్ర ధాత్రీమిత్ర పాలితచ్ఛాత్ర నను బ్రోవుపరమకృపను, రా॥

కైలాసగిరిగేహ ఖండితారిసమూహ పారదసిభదేహ భవ్యబాహ
పాటితగజదైత్య పరిశుద్ధశుభకృత్య మునిమనోబ్జాదిత్య వినుతసత్య
వందారుమందార సుందరాహిపహార సుందరాగవిహార మహితధీర
భద్రర్క్షాట్టంఖాణ పాథోధిసత్తూణ సురసన్నిబాణ భాసుకృపాణ
నీకువందనమొనరింతునీలకంఠ, విలసదాకల్పయుతమిమ్ము వేగముగను, రామ॥

శ్రీమహాలక్ష్మి సుస్థిర ఘనాంచితవేణి దర్పణగండ యౌతలిరుఁబోణి
పూర్ణేందువదన యే పొలఁతి పల్లవపాణి రదనాభిభూతసత్కుసుమపాణి
కమలాభనేత్ర యేకాంతాశిరోమణి సంపత్సముద్ర యే సరసవాణి
అబ్జగర్భునిఁ గన్నహరికిఁ బట్టపురాణి దారిద్ర్యభేదనోద్ధతకృపాణి
యట్టి శ్రీదేవి నను బ్రోచునట్లు భవము, దారసత్కృపయొసంగ వేధరనివేశ, రా॥

తారాహీరపటీరతారకతారేశశరదభ్రకాంతిని సరకుగొనక
కర్పూరపారదకామపాలామలనీరేజకాంతిని నెఱసు లెన్ని
మందారమౌక్తికకుందాహవాశనకాశాభ్రసామజకాంతిఁ దెగడి
తనరను ప్రభలెల్ల ధాత్రిని విలసిల్ల భాసిల్లు భారతి భవ్యవాక్య
వైభవ మొసంగు నెల్లుగా భవదనుజ్ఞ, నొసఁగి రక్షింపవే మమ్ము బసవనాథ, రామ॥

సర్వచరాచరజంతుజాలము నెల్ల సృష్టికర్త నటంచు సృష్టిచేసెఁ
బ్రాగ్జన్మమునఁ జేయు పాపపుణ్యంబుల ననుభవింపక తీర దంచు వ్రాసెఁ
దాని వ్రాసి నటన్న తగనిందరాకుండ విధిపూర్వకృతమను విధ మొనర్చి
భాషాంగనాకుచపరిరంభ దానందహృదయాబ్జుఁడైన యాసృష్టివిభుని
నెల్లవేళల సత్కృప నేలితయ్య, యట్టి నీకింక ననుఁ బ్రోవ నధికభరమె, రామ॥

సకలజగంబుల సస్యతృణాదిని సర్వకాలముఁ బ్రోచుసాహసంబు
వటపత్రశాయివై వనధిలో నిద్రించి యవ్యయపదమంది యలరుచుంట
భానుకోటిప్రభాభాసుర దేహుఁడై విలసిల్లుచుండెడి విపులయశము
రమ్యకౌస్తుభరత్న రాజితుఁడై లక్ష్మి పరిణయంబైనట్టి భాగ్యరేఖ
నీవరంబున గాదె యానిఖిలవిభవ, మబ్జనేత్రునికబ్బుట యతనియందు, రామ॥

నీవరంబునఁ గాదె దేవేంద్రునకు స్వర్గరాజ్యంబు గల్గుట రాజభూష
భవదనుగ్రహదృష్టి పాత్రుఁడై శేషాహి భోగవతీపురభోగమందె
నీకృపచేఁ గాదె నెఱిఁ గుబేరుం డుర్వి రాజరాజాభిఖ్యఁ దేజరిల్లెఁ
దావకకరుణాసుధారసపూరంబు నాపైని జిల్కించి నవ్యమహిమ
నేను విరచించుశతకంబు నీకరాబ్జ, మందుఁ బూబంతిరీతిగా నలరఁ జాల్పు, రా॥

దండధరోద్దండదర్పఘ్ను దైత్యారి గర్వాపహరణ విక్రమభుజుండు
కర్ణకుండల రత్నకాంతిచ్ఛటల్ గ్రమ్ము గండద్వయోన్నిద్రకాంతియుతుఁడు
భగుని నేత్రము దుల్చి భారతి వంచించి యగ్నిదేవుని జిహ్వలంటఁ గోసి
దశదిశాపతులను దారుణగద నొత్తి భాస్కరుపండ్లూడిపడఁగ మొత్తి
యజ్ఞభంగంబు గావించి యలరువీర, భద్రుఁ గన్నట్టి శంకర భద్రవాహ
రామలింగార్యపోష పద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౧౦

హరిఫాలమును జించి యారక్తమబ్జకరోటిని ద్రాగిన మేటి వీవు
బ్రహ్మమధ్యశిరంబు పటుతరగతిఁ ద్రుంచి మరలఁ దా వేఁడిన మనిచినావు
దశకంఠుఁ డొకనాఁడు తారాచలంబెత్త, నంగుష్ఠమున దర్ప మడఁచినావు

హరియు మోహినిగాఁగ నతనితో రతికేళిఁ గలసి సత్పుత్రుని గాంచినావు
ఇట్టి నీలీలలెన్న నేనెంతవాఁడఁ, గరుణనన్నేలు సౌభాగ్యవరములొసఁగి, రా॥

శూరాదిదనుజప్రవీర బాధలకోడి బ్రహ్మాదిదేవతల్ ప్రస్తుతింప
దేవేశ భవదీయతేజం బొనంగిన వేమాఱు తల్లులోఁ బ్రేమనుంచి
షట్పిండములుగాఁగ షట్కృత్తికలుఁ జూచి షడ్భావసహితలై సాఁకిరెలమిఁ
గాత్యాయనీదేవి కరుణతో షట్పిండములఁబట్టి నొకటిమై ముఖములార్పఁ
బిల్లఁడైయొప్పిభవదాజ్ఞఁబ్రవృద్ధదనుజ,వంశములఁగూల్చి సేనానివరదయాంక॥

అఖిలపురాణేతిహాసు వేదవ్యాసుఁ గవికుంజరాంకుశుఁ గాళిదాసు
దండిని భవభూతిఁ దగశంకరాహ్వయు మల్హణబిల్హణమాఘకవుల
భట్టబాణు మయూరు భారవి వాల్మీకి భవ్యపండితరాయుఁ బ్రౌఢకవిని
శ్రీనాథు భాస్కరు శివభద్ర నలసాని పెద్దనార్య విభూషుఁ బ్రీతిసోమ
యాజిముఖ్యుల నిక్కలానల్పయశులఁ, జేసిరక్షించితివిగదా సిరిచెలంగ, రా॥

నవరత్నఖచితమౌ నవ్యకిరీటంబుఁ బేదవాఁడును దలఁ బెట్టు టెట్లు
దనుజారిపంచసుధాపూర్ణకుంభంబు నల్పురుజున కదబ్బుటెట్లు
జలదంబులో మించు సౌదామినీరేఖఁ గని కౌఁగిటను జేర్పఁ గలుగు టెట్లు
పుణ్యభోగులఁ జూచి పోరిఁబోరిఁబొక్కెడి కష్టాత్ములకు సిరిగల్గుటెట్లు
గాన నీభక్తి లేనట్టి హీనమతికి, నెట్లు ప్రాపించు నీసేవ యెన్నిచూడ, రామ॥

ఛందోనిబంధనల్ పరికించి చూడఁగ లేదు యతిగణప్రాస విఖ్యాతి లేదు
అమరకాండత్రయం బభ్యసింపఁగ లేదు నచ్చుహల్లులభేదమరయ లేదు
కావ్యపంచకమైనఁ గనుఁ జూడఁగా లేదు కవిప్రసిద్ధార్థముల్గఱవ లేదు
శ్రీశంభుకృపచేతఁ జెప్పితిఁగాని నా శక్తిచేఁ గాదు నీశతకరచన
గానమత్కృతిసుకవు లహీనకరుణ, నెంచరెయ్యెడఁజూదినఁబంచవదన, రా॥

వసుధఁ గొమ్మరాజువంశాబ్ధిచంద్రుండు శంకరాభిఖ్యుండు సాంద్రయశుఁడు
సకలవేదాగమశాస్త్రముల్పరికించి శైవరాట్ప్రుఁడని తలఁచి మదిని
వీరశైవాచార విధి శివదీక్షచే లింగధారణ మయ్యె లీలఁ దనర
దశరథాత్మజుఁడంత దశకంఠుఁ దెగటార్చి శ్రీపర్వత ప్రదక్షిణముఁ జేసె
నాప్రదక్షిణగతి నతఁడధికభక్తిఁ, జేసె యుష్మదనుగ్రహశ్లిష్టుఁడగుచు, రా॥

ఆశంకరుఁడు బుచ్చమాంబను వరియించి కొమరులేవురనొకకూఁతుఁ బడసె
నందుఁ గనిష్ఠుండు నతిగుణాఢ్యుండు సౌందర్యపరిభూతశంబరారి

యహితాంబుజోద్ధతి కనిలమై విలసిల్లి నిఖిలమాత్రులలోన నిగ్గుదేలి
దానకర్ణుం డన ధాత్రిలోఁ బొగడొంది, నాగయలింగంబు నయమహిమను
జక్కమాంబను వరియించి శుభకరముగఁ, గొమరులనుమ్ము నేవురఁ గోరికనియె॥
అందగ్రజుండును నతిగుణాఢ్యత్ముండు వెంకయ్యయను పేర వెలసె భువిని
నక్షయంబగు శివదీక్షఁ జెన్నొందుచు నక్షయలింగంబు నలరె ధాత్రి
భక్తికి ముంగొంగు పసిఁడియై బసవయ్య భాసిల్లె సౌభాగ్యపటిమచేత
మంత్రమంత్రార్థము ల్మహి నుచ్చరించుచు లక్ష్మీశలింగంబు లలివహించె
నెన్న నల్వురకన్న నేఁ జిన్నవాఁడ, నన్నుఁ గృపతోడఁ బ్రోవుమా పన్నపోష॥
మగ్గరుమార్గియై మహి నుద్భటారాధ్యవంశాబ్ధిచంద్రుండు వరగుణుండు
షట్చక్రసంధాని షట్కోశరిపుజేత షడ్భావరహితుండు షట్స్థలుండు
కల్మషం బను నంధకారంబునకు శుద్ధసుజ్ఞానదీపమై చూపఁ బడును
బరవాదులకు నెల్ల భయదప్రతాపుఁడై వీరభద్రాఖ్యచే వెలసె ధాత్రి
నట్టి మగ్గరుస్వామి నే ననుదినంబు, సంస్తవమొనర్తు దుర్వర్ణశైలచాప, రా॥
ఖండితంబుగఁ గాలకంఠుఁడే కర్తయంచు దండిబౌద్ధుల వాద ముండఁ జేసి
యిల వేదపద్ధతి నీశుఁడే కర్తయంచుఁ బాంచరాత్రుల చర్చపదటఁ గలిపి
లోకత్రయాచార్య ప్రాకట నిలసిల్లి పండితారాధ్యుండు భవ్యమహిమ
వాదించి పావకు నస్త్రాన సంధించి వరులింగ్లలేకుండ వరలఁ జేసి
నేత్రములు దీసి స్ఫురదూర్ధ్వనేత్రయుగము, వడసె నే మేని నుతియింతుఁ బండితార్య
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౨౦
అక్షయోజ్జ్వలభక్తిపాక్షిక బసవని యక్షరంబులె కల్పవృక్షవితతి
యక్షరబసవనామాక్షరంబులు దల్చి పక్షివాహుండు లక్ష్మిఁ బరిణయించె
రక్షకాఖ్య బసవ నీక్షించుచున్నట్టి యక్షులు లోకాభిరక్షణములు
అక్షీణశివపదాధ్యక్షమహోక్షాధిపాక్షరనిరతి మోక్షప్రదంబు
గాన బసవని నుతియింపఁగలరె పద్మ,జాచ్యుతాది దేవతలౌర యవనిలోన, రా॥
బసవనీనామంబు పాటించి విన్నను బశుపులకైనను బరఁగు భక్తి
బసవనీకథలెల్లఁ బాటించి నుడివినఁ బసిబాలురకునైన నెసఁగు భక్తి
బసవ నీనామంబు పాటించి వ్రాసినఁ బతితులకైనను భక్తి గలుగు
బసవనీపదములఁ బ్రస్తుతిచేసినఁ బామరుకైనను భక్తి గలుగు
బసవ బసవా యటన్నను బాపహరము, అట్టిబసవేశ్వరస్వామి నభినుతింతు, రా॥

భక్తమండలికెల్ల భద్రగజోపము మడివాలుమాచయ్య మహిమఁదలఁతుఁ
బరవాదులను జిహ్వవట్టి కోసినదిట్ట కూడిరాజయ్యను మదినిఁ గొల్తు
నంగుళంబులనొత్తి యమృతంబుఁజూపిన యెడపదయప్పన్న యడుగులెంతు
గురుభక్తివపలక గురుసతీహితబాంధవాళితోఁ గైలాసమలరి చేరు
నట్టి బిళ్లమరాజును ననుదినంబు, నాదుమదినిల్పినుతియింతు వేదతురగ, రా॥

కిన్నరబ్రహ్మయ్య కీర్తినుతించెదఁ గన్నడబ్రహ్మయ్యఁ గణుతిచేసి
కల్లిదేవయగారి గాదిలిబంటను గక్కయ్యగారింటి కర్తకరుఁడఁ
జిటితొండభక్తుని జేరి కీర్తించెద వడయనంబికిఁ జేతు వందనములు
గొడగూచి నామదిఁ గొనియాడుచుండెద నక్కమహాదేవికనుఁగుశరణు
ముగ్ధసంగయ్యగారికిమదమెలర్పఁ, బ్రణుతిచేతుమసద్భక్తిపటిమ చెలఁగ, రా॥

మోళిగమారయ్య మసిడి చౌడయ్యయు శూలదబ్రహ్మయ్య సురియచౌడు
బడవలబ్రహ్మయ్య బాబిరాజయ్యయు శివనాగమయ్యయు శివకరుండు
అల్లయ్య మధుపయ్య బల్లేశు మల్లయ్య గోడలమల్లయ్య గోహిరుండు
నాదిగాఁ గలయట్టి యమితగణావళి నూతనప్రమథుల నూలుకొల్పి
శరణుశరణంచుఁద్వత్పాదజలజమాత్మ, నిలిపినుతింతునిత్యంబు నేర్పుమీఱ॥

పరఁగ నసంఖ్యాతప్రమథగణంబుల వర్ణించి లెక్కింప వశమె విధికి
భూతగణంబుల ముదముతో లెక్కింప నాదిశేషునకైననగునె వశము
శుద్ధవైదికశైవసిద్ధాంతగణముల గణనకు శక్యంబు గాదు హరికి
రూఢప్రతాప సద్రుద్రగణంబులఁ బరికింపశక్యమే భారతికిని
నిట్టిగణసంఖ్యచేయఁగానిలను వశమె, పుండరీకాక్ష బాణయంభోధితూణ, రా॥

పరఁగ శిలాదుఁ డన్పరఁగుమునీంద్రుండు పుత్రసంతతిలేక పుడమిలోన
నావంతపాషాణ మాహారముగఁ జేసి నిన్నుఁగూర్చి తపంబు నెఱయఁ జేయ
నాబుషితపమున కానందమునఁ బొంగి ప్రత్యక్షమై నీవు ప్రార్థిమెఱయ
మెచ్చితి నీతపం బిచ్చెద వరమన్న సిద్ధులతనయుల నీయు మనిన
నట్ల యగుఁగాకయని పోవనంతలోనఁ, గొమరులిద్దఱుగలిగిరికోర్కెదీర, రా॥

అందుజ్యేష్ఠుండగు నందీశ్వరుండును, మహానంది యనుపురి మహిమమించె
బరఁగ రెండవవాఁడు పర్వతాభిఖ్యుఁడు, నబ్జారిధరభవదంఘ్రియుగము
భజియించి మెప్పించి భర్గమహాదేవ నిజబంధుయుతముగా నీవు నాదు
శిరమున నిలుమన్న సిద్ధభక్తాళితోఁ బ్రమథబృందముతోడఁ బ్రమదమునను
వచ్చి నిల్చితి వయ్య నిర్వాణఫలద, పార్వతీనాథపాలితభక్తయూథ, రామ॥

నిజకాంతినిర్జితనీలమేఘంబయ్యుఁ బృథ్వీపీఠంబుచేఁ బృథులమయ్యు
నంబరంబే తన కధిక లింగముగాఁగ దశదిశ ల్వస్త్రసంతతి యుఁగాఁగ
నక్షత్రములుమూర్ధనవసుమాభనునింప సూర్యచంద్రులునేత్రశోభఁజెలఁగ
గుహలునాసారంధ్రవిహ్వృతిగస్పడఁజేయ వృక్షము ల్తనురుహావృత్తిఁదెలుగ
నట్టిరూపంబుతో భువినధికగతిని,నున్న శ్రీగిరిమహిమనేనెన్నఁగలనె, రామ॥
ఒకచాయస్వర్ణరత్నోజ్జ్వలశిఖరంబు లొకవంక మాణిక్యనికరములును
నొకక్రేవ రజతమై యొప్పారుచుండును నొకదిక్కు తామ్రమై యొప్పుచుండు
వజ్రనిర్మితసౌధవాటిక లొకచోట మరకతసానుల మహిమలొకట
నొకయిక్కప్రాకార మొకవంక గోపుర మొకదండ నాలయమొప్పు దనర
మించు శ్రీగిరి మహిమ నేనెంచఁగలనె,గానఁ దోఁచిన మట్టుకుగణుతి సేతు
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిమల్లేశ శాంకరీశ. 30
మల్లికాకుండ సన్మహిమ యెంతనిచెప్ప భూతికుఁడోజ్జ్వలపుణ్యమెంత
వాగ్దేవికుండంబు వర్ణింపఁ దరమానె బ్రహ్మతీర్థము నెట్లు ప్రస్తుతింతు
రుద్రాక్షకుండంబు రూఢి యెంతనియెంతుఁ బంచధారలమహిమెంచవశమె
కోలాఖ్యకుండంబుఁ గొనియాడఁదరమానె శంఖకుండోజ్జ్వలసారమెంత
దివ్యతీర్థాన్వితంబైనభవ్యపర్వ,తప్రభావమెంచంగనాతరమెయీశ, రామ॥
సర్వమంగళ నీదు సామేన నొప్పఁగా నంది ముహుర్ముహుర్నతు లొనర్పఁ
బద్మగర్భుఁడు నిత్యపంచాంగమును జెప్ప జలజనేత్రుఁడు పరాకులను దెల్ప
తుంబురునారదు ల్తంబుర ల్మీటంగ గంధర్వభామినీగాన మమర
గీర్వాణకోటీరకీలితహరినీలబంధురవ్యాపితపదసరోజ
యుగళశంకరనిన్నునిజోత్తమాంగ,నిలయుఁజేసినపర్వతునేభజింతు, రామ॥
శ్రీమల్లికార్జును సేవింతు నెప్పుడు భ్రామరి నేప్రొద్దుఁ బ్రస్తుతింతు
శిఖరేశ్వరుని నాత్మ సేవింతు సేవింతు గణపతిదేవుని గణుతిసేతు
వృద్ధమల్లన్నను సిద్ధంబు పూజింతు నిందుతీర్థము మదిఁ గొందు నెపుడు
హాటకేశ్వరు నింక నాత్మలోఁ దలపోతు సారంగవిభుని నే సన్నుతింతుఁ
బరఁగ శ్రీశైలపట్టణవాసులైన, పారికాంక్షిగణంబును బ్రణుతిసేతు, రామ॥
చెలఁగి శ్రీగిరి నుతిచేయలేక మురారి సితవార్ధిలో శయ్య చేసెఁగాదె
పర్వతమహిమెంచఁ బాటిల్లకనుగదా భవపూజలేకను బొగిలె విధియు
శ్రీగిరి మహిమను జెప్పలేకయకదా శతధృతి జారుఁడై ధృతినివిడుట

కడు శ్రీగిరిమహిమ గణుతింపలేకను శేషాహి పాతాళసీమనుండె
నిట్టివారికిఁ దెలియని గట్టు గుట్టు, పట్టి వర్ణింప వశమౌనె ప్రాకృతులకు, రా॥

శ్రీపర్వతము మోవఁ జిల్వతేనికి భారమై తలలువ్రంచెను భీతుఁడగుచుఁ
బర్వతమ్మును మోయ భారమై భూకాంత మృత్తురూపము దాల్చె న్మృదుల మొదలి
పర్వతేంద్రుని మోవ భారమై కమఠంబు పెంపుచెక్కలుగట్టి విసుగుచుండెఁ
బర్వతేంద్రుని మోవ భారమై దిక్కరులు లాచంచదుద్ధతి నంటియుండె
నెంత భారంబొ తలిదండ్రు లెట్లుగ సిరో, నెంచఁ దద్వస్త్రపచేఁగా దెయిట్టిబలము॥

ఈపర్వతముసాటి యిల మేరు వెట్లగు విల్లని వంచిన వెల్లియుండ
నీపర్వతముసాటి యిలఁ గ్రౌంచ మెట్లగుఁ గ్రౌంచంబుగుహుని చేఁ జించఁబడియె
నీపర్వతముసాటి యిల వింధ్యాద్రి యే వింధ్యాద్రి ఘటజుచే వినతమయ్యె
నీపర్వతముసాటి యిల మందరాద్రి యే వైశాఖమై వార్ధి వరవఁబడియె
నేమి పర్వతసాదృశ్య మీనగాళిఁ, గానరాదింక నేనెట్లు గణుతిసేతు, రామ॥

శ్రీపర్వతంబని చింతించిన మదిఁ గామధేనువు నింటికాఁపు గాదె
శ్రీపర్వతుని జూడఁ జెలఁగడు గిమనంతఁ బాపము లోయు విచ్చి పాటిపోదె
శ్రీపర్వతేశ్వరశిఖరంబుఁ జూచిన విగత జన్ముండయి వెలయు ధాత్రిఁ
బర్వతేశ్వరచిహ్నఁ బరికించి శరణన్నఁ బట్టభద్రులుగారె భాసురముగ
నట్టిపర్వతవరుఁడు నన్నధికకృపను, వైభవోపేతుఁ జేయుమ వసుధలోన॥

ఆదికాలమునాఁడు హరుఁడు కొల్వునుండి యుండంగ నంబిక యుబ్బుమదిని
హరుఁ డెఱుంగకయుండ హరునేత్రములు మూయ నానందజలములు నప్పుడు గ్రమ్మెఁ
బడి వేళ్ళ వెంబడిఁ బడి బిందువులు రాలఁ బదివిధంబులనదుల్ పారఁగఁ బుట్టె
హరివిధి వజ్రియు హరుని బ్రార్థింపంగ మూఁడులోకములందు మూఁడునదుల
నుండ వరమిచ్చె నీశ్వరుం డొప్పుమిగుల, నట్టివిధ మెన్నఁ జాలరీ యవనిలోన॥

విష్ణుపద మనంతవిఖ్యాతిఁ గాంచెను వ్యోమకేశుఁడుగాఁడె సోముఁ డరయ
నా మహాదేవోత్తమాంగసంభవగంగ విష్ణుపదోద్భవవిఖ్యాతిఁ జెందెఁ
బామరు లాపదపథయని తెలియక హరిపదసంభవ యనిరి తలంతు
రీయర్థ మిట్లుండ నిదిగాన రెవ్వరు భ్రష్టులై నరకకూపంబులోన
మగ్నులగుచును దేజోవిభగ్నులగుచుఁ, జెడిరి ప్రఖ్యాతిహీనులై జీర్ణయశులు, రా॥

తనచేయుధర్మంబు తనపాలి ధర్మమై కాచి రక్షించును గరుణతోడ
సత్యంబు కైవల్యసత్ర మబ్బఁగఁజేయు శాంతమే భూషణాచయము తనకుఁ

బరహితంబే శత్రుపటిమకు వాకట్టు కరఁగ జ్ఞానము పాపవార్ధికట్టు
కరుణారసంబె పో కామితఫలదాయి మును సదాచారంబె ముక్తిత్రోవ
నిరుపమానందవైరాగ్యనిధికి సౌఖ్య,ముబ్బుఁగా కన్నులకుఁగల్గు టవి యుఁగల్ల
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౮౦

విమలగుణంబులేఁ ఖ్యాతి జగతిలో నిండుయశం బిచ్చు నీతిపథము
పూర్ణవిద్యలు రాజపూజ్యుని గావించు గురుభక్తి విజ్ఞానగుణము నిచ్చు
సజ్జనసంగతి సన్మాన్యుఁ గావించుఁ గరుణగల్గుట ధర్మకారణంబు
సరసవాక్యంబులు సకియుల వలపించు సజ్జప్రీతినిద్రయే హానిదెచ్చు
సరసులగువారు సత్పథసరణిఁదెలిసి, భువిని వర్తింతు రార్యాధి పూజ్యులగుచు॥

సకలసద్గుణధైర్యసంపన్నురునకు సకలమరాచారసతిని గూర్చు
సౌందర్యనిధి వలక్షణశాలి నాఁకిఁ గడుఁ గురూపిని భర్తగా నొనర్చు
నిఖిలధర్మజ్ఞాన నిర్ణయోదారుని ధనహీనుఁగాఁజేసి తాల్మియణఁచు
ధర్మశూన్యతనొంది తగుదుష్టునకుఁ జాల ధనము గల్గఁగఁజేసి ఘనునిఁజేయుఁ
గమలగర్భుఁడు నీవిధి కరుణమాలి, జరుపుచున్నాఁడు నీకృపఁగఅపవలయు॥

ఐశ్వర్యపరునకు ననుకూలవతిరాదు సదిగల్గఁ దనయులు సబ్బరందు
సతిసుతుల్గలిగిన సతిదరిద్రుండౌను ధనవంతుఁడైనను దగులు వ్యాధి
రోగహీనుండైనఁ ద్రాగగంజియు లేదు గం జున్న సుగుణంబు గుంజిపోను
సుగుణంబు గల్గినఁ జూడ నాయువులేదు నాయువుగల్గిన నతఁడనదగు
గాన విధి యిట్లు కల్పించెఁగరుణమాలి, కాచిరక్షింపభవదీయకరుణగాదె॥

తనయులపై కూర్మి తల్లిదండ్రులపైని గల్గనేర దదేమి కారణంబు
ఆలిపైఁ దనకున్న యనురక్తి కొంతైన నతిథిగణంబుపై నలర దేమి
విత్తార్జనంబుపై వెలసినతనవేడ్క ధర్మమార్గమునందుఁ దగుల దేమి
తనవారిపైనున్న దాక్షిణ్యభావంబు భువి జీవకోటిపైఁ బొలయ దేమి
తివిరిజీవులు నింద్రియాధీనులయ్యుఁ, దావకీయాంఘ్రిపద్మము ల్దలఁప రేమి॥

అతిలోభులను భిక్ష మడుగఁ బోవఁగరాదు సన్యాయవిత్తంబు నంటరాదు
చనువుమాలినవానిఁ జంక నెత్తుకొరాదు చెడి యత్తవారింటఁ జేరరాదు
తనదుసొమ్మొకరింట దాఁపఁబెట్టఁగరాదు తనకీర్తి తనుదానె తలఁపరాదు
వలవని సతిఁజూచి వలచి సవ్వఁగరాదు పిలువని పనులను మెలఁగరాదు
చెడుదారిఁగతినడచెడుపుడమిజనులు, అమృతగుణరంగ భవ్యజటాస్థగంగ, రా॥

గుణమెఱుంగనిరాజుఁ గొల్వఁబోవఁగరాదు గుఱుతెఱుంగనిచెలిఁ గూడరాదు
కలఁత జరుగుచోటఁ గదుసిల్వఁగారాదు సలఁత వేళల సతి నంటరాదు
కలుద్రావు వానితోఁ గలహింపఁగారాదు పలుమాఱు బొంకులు పల్కరాదు
సద్వంగ వాస్త్రంబు సల్పుచుండఁగరాదు కోమటిసాక్షిగాఁ గోరరాదు
సరసమైనట్టి సత్పథసరణిదెలిసి, నడచిరేనియు భాగ్యము ల్పడయుటరుదె॥
విత్తహీనుల కూఁకిగుత్తకుఁ బోరాదు పొత్తులకృషికిని హత్తరాదు
అండగన్పడ నూరనుండఁగోరఁగరాదు హితు విరోధిఁ జేయ హితముగాదు
సర్పంబుతోఁ జెల్మి సల్పుచుండఁగరాదు కొండెచోరులదండ నుండరాదు
అఱుగ నిచ్చుచువేళ నాశకుఁ బోరాదు సల్పునితో హాస్య మాడరాదు
హర భవత్పదాంభోజము లాశ్రయించి, ముక్తిగన లేక మూర్ఖతమునుఁగరాదు॥
భూమి సాదని సర్వభూపతు ల్పలుకంగ ధరణీపతులఁ జూచి ధాత్రినవ్వఁ
దండ్రి పుత్రుని నెత్తి తగముద్దులాడఁగా జారకామినినవ్వు సరసగరిమ
ధనవంతుఁడయ్యును ధర్మశూన్యతనొందు నరునివర్తనఁ జూచి నవ్వుధనము
వెన్నెచ్చిరణములో వెసఁబాలుబంటునుజూచి మృత్యువునవ్వుఁ జోద్యముగను
దుష్టవర్తన నడిచెడిధూర్తుఁ జూచి, దండి యేప్రొద్దుఁ దలయూఁచి తనరనవ్వు॥
వక్కలాకులు మెక్క నక్కపోతున కేల చక్కనివనితకు జడత యేల
యంధున కందంబు నదియేల చూడఁగాఁ జెవిటికి గానంబు చెవ్వదేల
మూర్ఖున కేటికి ముక్తిపదంబులు ధర్మశూన్యుల కేల దానగుణము
కఠినచిత్తున కేల కారుణ్యరసములు కులట పత్యాజ్ఞలఁ గుదురుటెట్లు
పరమఋషులకు సంసారభారమేల, భక్తి మిముఁగొల్చువారికి భయముదేల॥
పాముకూనకుఁ బాలు పరఁగంగఁ బోసిన విషగుణం బెడలునే వీసమైన
వేఁపచెట్టుకుఁ దేనె వేయేండ్లుపోసిన వెఱుగునే తనచేఁదు వీసమైన
బుద్ధిహీనుని కెంత బోధగావించిన విజ్ఞానివిధముగా వినుటయెట్లు
జారను బతి యెంత చక్కఁగా బోధింప తనవృత్తి విడుచునే ధాత్రియందుఁ
గానభగవంతునినుఁ గొల్చికరుణవడయు, జీవయమమందిరంబునఁ జేరుటెట్లు
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౧౦
కలిమి సంపూర్ణమౌకాలఁది ధర్మము లేని కలిమి గాదది పెద్ద కొలిమి గాని
పత్యాజ్ఞ మీఱుమఁ బల్లదంబాడిన నాలుగాదది యెట్టితేలుగాని
సర్వజనవిరోధసత్పట్టణంబేని వీడుగాదది వల్లకాడుగాని
స్ఫురదళీకాలాపశోభఁ జెలంగెడి వాయిగాదది పాడునూయిగాని

నీకృప కపాత్రుఁడై ధాత్రి నెఱయు నరుఁడు
నరుఁడుగాఁ డెన్నిచూడ వానరుఁడుగాని
రామలింగార్యపోష సద్రాజభూష
శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౧

పృథివి ముండ్లకు వాఁడి పెట్టిన దెవ్వఁడు పాముపండ్లవిషంబు వరపె నెవఁడు
ధరణిపై సెలయేళ్లు త్రవ్వించి రెవ్వరు తేజంబునకు వేఁడి దెచ్చి రెవరు
కస వెవ్వ రుర్విపైఁ గల్పించినా రేరఁ గనకంబునకుఁ జాయ గలిగె నెట్లు
నవనీతమతిమృదూనత్వతఁ జేసి రెవ్వరు సద్రికిఁ గాఠిన్య మలరు టేమి
సహజసిద్ధగుణంబులు సరసమగుచు, గాని కల్పింప నిల్చునే కాలమెల్ల, రా॥

సకలధర్మజ్ఞులై సర్వజ్ఞమతులయ్యు నానధర్మంబులఁ దగిలియుంట
పరసతికూటమి పాటిగా దనియెన్ని పరధనాపేక్ష యెప్పటికి లేక
యనృతవాక్యంబుల నాడక విఖ్యాతి నాకొన్నవారికి నన్న మిడుచు
దేవతాబ్రాహ్మణార్తికదివ్యనిష్ఠయుఁ బుత్రసంతతిచేతఁ బొలుపుగనుట
సుగుణసంపత్తిసత్కీర్తిశోభగనుట, ప్రాగ్భవంబునమిముఁగొల్చుఫలముకాదె॥

సర్వశుభాకర సర్వమంగళి మేన రాగి సొమ్ములు వెట్ట రమ్య మగునె
తల్లి లేకింకొక తల్లి పెంచినబిడ్డ పిన్నలచేయవు పేదతనము
మోహంబుచేఁ గన్న మోహినీసుతునకుఁ గట్ట బట్టీయవు కటికితనము
సకలసౌభాగ్యము లన్యజనాళి కీయవు ఘనవామ మోక్షిఁ బరఁగు నీకు
నైన వారలభాగ్య మేనరయఁగలనె, వేఁడనన్యంబుమోక్షంబె వేఁడు నాఁడ॥

గజతురగాందోళికలు నొప్పుచుండఁగ గోరాజవాహ మేకోరి చెపుమ
నవరత్నకాంచననవ్యభూష లుండ నురగభూషలు మేన నుంచు టేమి
దివ్యదుకూలము ల్పేజరిల్లుచునుండ గజచర్మధారివి గాఁగ నేమి
యిష్టపదార్థసంతుష్టి గల్గినసీకు భిక్షాటనము సేయఁ బ్రీతియేమి
లోభిరీతిని భాగ్యంబు గోటు పఱిచి, యున్న నిన్నెన్నఁగలనె యాపన్నరక్ష॥

పరభామ ముట్టనుపాయంబు గల్లదే లోకాపవాదము లోఁగుఁగాక
బలహీను నధికుండు పరిభవింపఁగరాదె నిందింతురను భీతి నిలుచుఁగాక
యధికారి తా స్వార్థ మపహరింపఁగరాదె యది భంగపడఁ దక్కదనుటగాక
దొరలతో వైరంబు తొడఁగింపఁగారాదె ప్రాణహానికి భయపడుట గాక
యవని దుర్మార్గవృత్తికి హానిగలదు, హాని లేకను వర్ధిల్లు నమలయశము, రామ॥

కాలికిఁ జెప్పుట్టజో లెఱుంగనివారు పల్లకీ లెక్కెడి ప్రాభిగనిరి
కట్టుగుడ్డయు లేక కటఁగ్మతి చెడినవారు దివ్యాంబరప్రాప్తిఁ దేజరిలిరి
కుండకూ డెప్పుడుఁ గుడుచుట డెఱిఁగనివారు బిందె తప్పేలల పెంపుగనిరి
తమిదంబలియు లేక తపసొనర్చినవారు వరిపంటకంబుల బలుపు గనిరి
బందిపోట్లను ఖలునఁ బడ్డవారు, పెద్దలై వారు నేఁటికిఁ బేరుగనిరి, రామ॥
పదుగురు మెచ్చుచు బహుమతిచ్చు వేళఁ బడఁగొట్టువాఁడె పో బడవకొడుకు
సభలోనఁ జూప్పించి చదువుమండెడి వేళఁ దప్పులెన్నెడివాఁడె ధగిడికొడుకు
ఒకరీయఁగాఁ జూచి యొప్పదన్వాఁడె పో అంకుగుండకుఁ బుట్టు రట్టడీఁడు
వడిఁ బీటపై పెండ్లి పడఁ ద్రోసి పంతోషమునఁ బొంగువాఁడెపో మోటభడవ
ఫల ఘాతంబుఁ జేసెడి పాతకుండంత, లెక్కటికి యిప్పుఁ జేరరిందెంచిచూడ, రామ॥
చిక్కినపశురంబుఁ జిక్కఁ జూమతు గాకి బలిసిన పసిపైని బాఱదెపుడు
పీకుఁగు పెల్లగించెడినక్క జీవించు ప్రాణిపైఁ జేరఁబోదు
తెలిపేడు నుసిపుర్వు తొలి యొసర్చునుగాని చెఱుపలే దెన్నఁటఁ జేవకఱ్ఱ
యీఁగ తాఁ బుంటిపై సీపిఁ బెట్టునుగాని మెఱుఁగైనమేనిపై మెలఁగ లేదు
దీనజనులను దుష్టులు తిట్టుఁగాని, పెక్కుబలవంతుఁ గన్నెత్తి చూడలేఁడు॥
గోవులఁ బడఁగొట్టి కోసి మాంసము తిను మాలలు మేదినీపాలు రైరి
వీథిలో అంగుళు వేసుకతో పెద్దఁ బ్రాఁతలంచెలు పేరమాత లైరి
యాకారపుష్టిని నతిహీనకులజులు పండితాధికులయ్యుఁ బ్రబలిరిలను
వర్ణసంకరులు ఉర్వి పరధనాధిక్యులై రాజసన్మానులై రహిఁ జెలంగి
రిల్లు దుష్టాల మిలలోన నిండుపిరాట్లు, నుత్తమకులంబు మాలకు నొత్తిగిల్లె
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౦
చిన్నవాండెప్పుడుఁ జెలరేఁగి యేడ్చుట వర్షంబు వర్షించు భవన మొకట
పంట లేకను ధూమసహితమౌ నగ్నియు నల్లులు గుట్టెడు నవ్యశయ్య
నను బాయి కూడును ఘనపంకిలాఖిలసరణియు తౌరంపుజలము మఱియు
మాసవాసస్త్రీమా మాసిబట్టయు దీప్తి హీనంబైన దీపకళిక
మాటవినసట్టి పెండ్లము మఱియునిట్టి, పదివిధంబులు దుఃఖసంపాదకములు॥
పట్టుపుదేకి బట్టలేక కృశింప బాసిన కబ్బునే పట్టుచీర
పండ పుంచము లేక ప్రభువు దుఃఖింపఁగా బఱుపబ్బనేర్చునే బంటునకును
జప్పిఁడియ బలి సాపడు దినములఁ బిండివంటలపైని బ్రీతి దగునె

కుండకోలయుఁ బట్టి కోరాడుదినములఁ బల్లకి యెక్కాడి భ్రాంతితగున
కాలవిపరీతమున భోగకాంక్ష విడువఁ, జాలకున్నను నగుదురుజగతియందు॥

నక్కకు రత్నకుండవరాజి యేటికి దర్పణమేల జాత్యంధునకును
విరజాజి పూదండ విధవాంగనకు నేల కుమతికిఁ బుణ్యసద్గోష్ఠి యేల
మూర్ఖున కేటికి ముక్తి వాక్యంబులు కోపికి సౌజన్యగుణ మదేల
చక్కని నత్తేల ముక్కిఁడివానికి సౌందర్యవతి యేల షండునకును
జారకేలను సద్వృత్తిసారమహిమ, కఠినవిభుకేల ప్రజలదుఃఖములజోలి॥

గోవధార్జితదివ్యగోరోచనంబు రోగార్తున కొసఁగ మోక్షాప్తి గలదె
ఫలయుక్తపాదపంబులు ద్రెంచి తత్ఫల : తతి : పుల కీయఁ జతురుఁ డగునె
చెఱువులుఖండించి చేలు గావించియుఁ జలివేంద్ర లుంచియు సరసుఁడగునె
బలవంతమున నన్యభామలఁ గలసించి దంపతిపూజ గావింపఁ దగునె
యనృతములనోటనెప్పుడు నాడుకొంచు, నతిథిఁబోషింపఁగల్గునేయధికఫలము॥

సారమేయము లొక్కసారిగా మొఱిఁగిన భయపడి తిరుగునే భద్రగజము
జంబుకంబులవొక్కసమయమందు మొఱుంగఁ బెడబొబ్బలిడునొకో పెద్దమెకము
డేగలు నిజబలోద్వేగంబుఁ జూపిన సంచరింపకయున్నె సాళువంబు
సింహంబు లొక్కట చాల గ్రంగి ధ్వనిచేయ సాధ్వసంబందునే శరభమృగము
భువిని నీచులు నల్పులు దూరిబలికి, బరిభవించినఁ దగ్గునే ప్రాభవంబు,రామ॥

జారుని భావంబు జారకుఁ దెలియును కాముల జాడలు కాము కెఱుక
తస్కరప్రౌఢిమ తస్కరుం డెఱుఁగును నీరు పల్లంబైన నేల నెఱుగు
హింసాపరునివృత్తి హింసాపరుఁ డెఱుఁగుఁ బిసునగుణంబులు పిసునుఁ డెఱుఁగుఁ
గడుఁ బతివ్రతబుద్ధి ఘనపతివ్రతగను మానిమానసవృత్తి మానియెఱుఁగు
సజ్జనుఁ డెఱుంగు సజ్జనస్వాంతమహిమ, నిరుపమానందవైరాగినిన్నెఱుంగు॥

పైకంబు గూసినఁ గాకంబు గూయదే దంతివచ్చిన త్రోవ దుంతరాదె
మామిడిపూచిన మంకెన పూయదే తురగ మేగిన వారి ఖరముపోదె
సింహముల్ ధ్వనిచేయశివములుగూయవే దొరలువచ్చినత్రోవదొంగరాఁడె
నరులుండుగతిని వానరములు నుండవే ఘనవసంతమురాదె ఘర్మమట్ల
సుజనుగతి దుర్జనుండె తశోభ నున్న, నెచ్చుతగ్గులు గల్గవే యెన్నిచూడ॥

ప్రాప్తించునొకవేళఁ బాకశాసనుకైన దైన్యయాచ్ఞావృత్తి దారుణముగ
నొకవేళ యమునకు నొనఁగూడు దుర్వారరణరంగమందుఁ బరాభవంబు

ప్రాపించు నొకవేళ భాగ్యవంతుని కైన భయదదారిద్ర్యసంబాధకంబు
రాఁగిల్లుఁ బండితరాయని కొకవేళ ధాత్రీశసభలలోఁ దప్పుమాట
గర్వపడియుంట భువిలోనఁ గాని మాట, యెట్టివారికి నొకవేళ నెగ్గుగలుగు॥

పటుసౌఖ్యవిభవసంపత్తియు లేక యే హీనంబు ప్రాప్తించు మానవులకు
నిరువుర కెయ్యెడ నిష్టంబు లేక యే జగడంబు సమకూరు జగతియందు
ఘనకర్తలైనఁ గడుసమాధానంబు చేసి కార్యము బాగుచేయు దాక
దొరకెన్న దాలతు తోరంపుమూఁకనే మానంబు కోకనే మగువలకును
నోర్వలేక యే మనుజులీయుర్వియందుఁ, బరులనున్నంబు లెన్నుట ప్రాభవగరిమ॥

గళలగ్న దివ్యముక్తాసరంబులు ద్రెంచు క్రోఁతి కాలందెలు గొలుసుకున్న
తస్కరుం డిలుసొచ్చి ధనములఁ గైకొని కంచంబు విడుచునే కరుణదలఁచి
వంటింటిలోనికి వడిఁ జొచ్చి శునకంబు మడికుండ ముట్టక మరలుచునె
చలువబట్టలె చాకి శౌళసం బొనరించి మాలిన్య వసనము లట్టుకున్న
ఘాత కొడిగట్టుమనుజుండు కఠినబుద్ధి, సాధుబాధ యొనర్పఁడే క్ష్మాతలమున
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౨౦

కడుహీనగతి వారకాంత గణింపదే కుణపంబునకు వాహకులును లేరె
క్రోఁతి వెంబడి జనకోటి చరింపదే దండధరుం డెస్ఫుదండ రాఁడె
ఘనవాద్యఘోషముల్ గగిరెన్నకు లేవె మాలఁడు భోజనమహిమ గనఁడె
రాతిబొమ్మకు లేదె రత్నభూషణరాజి పోతుకు వెసఁదయా పొట్టలేదె
దుర్నయుండైన ప్రభువుకు దోయ్యగమహిమ, నెంతవైభవంబుగలిగిసనం తెఫలము॥

మునుపున్న మాన్యముల్ పుంచుకుండినఁజాలుఁ గ్రొత్తవృత్తులు సమకూర్చినట్లు
మునుపున్న పడితరంబులు ముంచకుండెనా నిత్యోత్సవంబులు నెఱపినట్లు
పల దని కూయక పరు నీయునిచ్చినా వడివత్సరగ్రాస మిడినయట్లు
దారుణంబున నన్యధన ముంటకుండెనా సత్రంబు లెచ్చోటఁ జల్పినట్లు
కావరంబునఁ బరసతిఁ గవయకున్న, సకలసౌఖ్యద సద్వృత్తి జరపినట్లు॥

ఖండముల్ గావించి గానుగఁ బట్టిన నించుతీపిసుమంత డించనట్లు
కరపత్రమునఁ గోయ గట్టిరాల్లనుదీయ శ్రీగంధవాసన చెడనియట్లు
శాణసంఘర్షణ సన్నంబులై రత్నవారంబు ఘనకాంతిఁ దేఱినట్లు
పుటపాకతప్తమై పొలివోక పుత్తడి దాగంటఁ బసి వన్నె దాఁగనట్లు
నీచగతిఁ జెంది దాతలౌ నిజగుణంబు, విడువఁ డెన్నిటఁ బ్రాణంబెవిడుచుఁ గాని॥

కాలరత్నముగాదె ఘనవసంతం బెన్న స్త్రీరత్న మరయఁగా సీతగాదె
భాషామణియు కాదె భవ్యకీర్త్యంబు వాగ్రత్నముగాదె వారణాసి
విద్యకు రత్నంబు వినయసంపూర్తియు శౌర్యరత్నం బెన్న సవ్యసాచి
ధర్మరత్నంబగు దాతృత్వమహిమంబు రాజరత్నముగాదె రామమూర్తి
శక్తిరత్నంబు పార్వతి జగతియందు, దైవరత్నంబు నీవెకా తలఁచిచూడ॥

బహుజనపోషకభాగ్యండు ప్రభువగు నెందరాత్మభరు లిలను లేరు
భూమి ఫణాతతి మోసిన యది సర్ప మెన్ని తుల్లెంబులేవి యెన్నిచూడ
ఘనపర్వతం బెన్నఁ గనకగిరీంద్రంబె గండశైలము లెన్ని గలవు ధాత్రి
మారుతం బెన్నఁగా మలయానిలంబెకా సుడిగాలి యేమి సాంపడరఁ జేయు
దైవరాజన్న నీవెకా ధరను మిగుల, నెన్ని చిల్లరదేవళ్లు నెంచలేవు,రామ॥

రాజరత్నంబగు రాముని నడవికిఁ బాపి కైకమ్మ యేభాగ్యమందె
సుగ్రీవురాజ్యంబు సుదతిని గొని లేచిపొమ్మన్నవాలి యే భోగమందె
సాధ్విశిరోమణి జానకిఁ గొనిపోయి దశకంఠుఁ డేపాటి దర్పమందె
జనకాజ్ఞఁ దల్లిని సరగునఁ జంపిన పరశురాముం డేమి పదవిఁగాంచె
నిందమాత్రంబె వారికి నిలిచెఁగాని, సౌఖ్యమందంగఁజాలిరే జగతియందు॥

సత్యహరిశ్చంద్రు సంకటపెట్టిన కౌశికుం డేపాటి ఘనతగాంచె
ధర్మరాజును ద్యూతధర్మంబుచే నోడించి రారాజ దేపాటిరాజ్యమేలె
మానిని ద్రౌపది మానభంగము చేసి దుశ్శాసనుం డేమి తోడఁ బ్రవెట్టె
నలచక్రవర్తిని నలయిక పొందించి కలిపురుషుం డెట్టి కలిమిగాంచెఁ
బరమశాంతుని సారంగధరుని కాళ్ల, నఱకఁగాఁ జేసి చెలియేమికరముగాంచె॥

తాగడించెడువేళ దారుణంబుకు జూపు యాచకులే లేర నధికరోష
మడిగిన మాయొద్ద నర్థంబు లేదను నెడకరక పడియున్న నేచి తిట్టు
మఱిమఱి వేఁడిన మాటలు శికుండును విసిగి వా రేగిరె వేయుమొక్కు
నుద్యోగదశచేత నూహూరి ప్రజలను గాసినొందఁగఁజేసి ఘనధనంబు
గొంచుఁ దా మాఱుపేస్తరి గోరనట్టి, లోభిపట్టింప నాపదిలోన లేడు,రా॥

వైశ్వదేవము చేసి బైసిమాలినదాసి కేలువట్టిన ధర్మలీల యగుని
నింటిలో నతిథికి నిష్టాన్నములువెట్టఁ బెఱయిండ్లఁ గన్నము ల్వేయఁదగుని
ప్రొద్దుమాపుల దేవపూజలు సల్పుచు బందిపోటులువేయు భావ్యమగుని
నిత్యాగ్నిసంస్కారనిర్ణయుండై ధాత్రి ననృతవాక్యంబుల నాడఁదగుని
యట్లుగావించునరుఁగాలుఁ డధికరోష, ముననుదండించి నారకములను ద్రోయు॥

పదుగురు మెచ్చఁగాఁ బాడినయదె పాట యుక్తి సాధ్యంబు గానిదియె కోట
విబుధనివాసమై వెలసినయదె పేఁట యాబికేసు భజించునదియె పూఁట
ఫలపుష్పదళగుచ్ఛ లలితమైనదితోఁట యతిథిపూజలొనర్చుటదియెమూట
ధీరజాల్మల కుపకార మైనదె మాట యాదటు మెచ్చినయదియె యాట
యనివచింతురు పూజ్యులహర్నిశంబు, తెలియఁగ నేస్తరె మన్నతు లిహపరములు
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౮౦

పులిమీసములు పట్టి మెలివెట్టఁగావచ్చుఁ గాయంబుపై నాశ గల్గకున్నఁ
బామపాతలు దన్ని భాసిల్లఁగావచ్చుఁ దల దీయు నమభీతి దలఁపకున్న
భయదసింహసటంబు పట్టి లాగఁగవచ్చుఁ బ్రాణహానికి భయపడక యున్న
గడుఁ బతివ్రతకరం బొడిసి పట్టఁగవచ్చుఁ గులహాని కాత్మలోఁ గొంకకున్న
నన్నిటికి రోయువాని కీయవనియందుఁ, జేయరానట్టిపనియేది చెప్పవయ్య॥

గుడికట్టువానికి గుడిలోపలిలింగంబు పిడికిడియుమట్టి పేలవంబు
కడుదివాణపుపత్తు పడికట్టువానికిఁ దవసిత్తు కట్టుట దారుణంబె
పరగణాల్లోఁ జెరువు పాపాత్ములకు నొక్కపట్లాదోఁచఁగఁ గష్టపాటెచెపుమ
బహుజనక్షేత్రము ల్పాడుచేసెడువాఁడు భటవృత్తి యుంచు కేపాటిదొడ్డ
సత్రములరాష్ట్రనీతియ నపాత్రులకును, నెంతవిభవంబు గలిగిన నేమిఫలము॥

పదుగుర నొప్పించి పన్ను లిప్పులకంటెఁ గష్టార్జితం బొక్క గాసుమేలు
ఘనవనంబులు గొట్టి కట్టుమేడలకంటె నిర్మించిన యొకపంచకట్టుమేలు
పాతకుండిచ్చెడు భత్యాదికముకంటె సజ్జనార్జిత యిచ్చు జావమేలు
ద్రోవలుగొట్టి సత్రావళి యిడుకంటె న్యాయార్జితాన్న మొకటైనఁజాలుఁ
జపలుఁ దైవసకలయాగ ఫలసంఖ్యకంటె, సిరతపుపూజ క్షణమైనఁ జేయమేలు॥

మనవిచేసిన పని మఱి యేమటంటివా సర్వజ్ఞతకు లోట్లు జరగు నిపుడు
ధాత వ్రాసినవ్రాలు తప్పదటంటివా మునివిసుతుఁ బ్రోచుట మొదలెసున్న
దుర్వారజనవార్తిఁ బ్రోయ లేవంటివా గరళంబు మ్రింగుట కల్లమాట
సకలలోకంబులు సమయింప సృజియింపఁ బెంపుశక్తియుఁ గలప్రభులమతికి
నీకు నను బ్రోవభారం బెటిగసుతురక, గాన నన్నుద్ధరింపు సౌఖ్యముగ నిపుడు॥

కనకగిరీంద్రంబు కార్ముకంబైయుండఁ దలఁపు ప్రత్యక్షమైనట తగునె నీకు
సామేనఁ బార్వతి చక్కనై యుండఁగా గయ్యాళిగంగ యేకారణంబు
రజతాద్రి నిలయమై రాజిల్లుచుండఁగా వల్లకాటికిఁ బోవు వాంఛ యేమి

వేదాదిదేవత లెన్నవకు లైయుండ దయ్యాలతోఁ బొత్తు తగవె నీకుఁ
దల్లిదండ్రులు పెంచని తనయుకీర్తి, నున్న వాఁడవె యైన నే నెన్నువాఁడ,రా॥
కామజేత వటంచుఁ బ్రేమను దలఁచినఁ గామినీమణులను గలసినావు
సర్వమంగళుఁ డని చాటె వేదములన్న మహిని మాంగళ్యకరుహిమ దెలిసెఁ
గరుణామయుఁడవంచుఁ గను కెంచనొక భక్తుఁ డొకడు మాంసముఁ దినఁ గోరలేదె
భక్తవాత్సల్యత పరఁగ నీయందన లయకారుఁ డనుఖ్యాతి లలి వహించె
జ్ఞానివనఁ జేస్త నజ్ఞాని సరణి నాకుఁ, గానఁబడె దీవ్రులిపరంబు కరుణఁ జెప్ప॥
ఫాలనేత్రోద్భవ స్ఫుళయాగ్నికీలలు గని గంగ భంగతఁ గాంచుఁగాదె
సతివాహనము భవత్సుతుముఖంబును గాంచి సామజభ్రాంతి చేఁ జంపుఁగాదె
నీకుమారుని మోము నెఱిమయూరముఁ గాంచి సర్పభూషణ రాజిఁ జంపుఁగాదె
కాత్యాయనిని భూతగణములు గాంచిన విభ్రాంతిపడి మోము విల్లఁగాదె
యిట్టిగృహచర్చలన్నియు నిట్టులుండ, బాలకపమంబు గ్రింగఁ గాఁ జాలినావు॥
మోహనాంగికుచంబు మొదలె నీవంటినా మోఁకాలె శివుఁడని మ్రొక్క వలద
కుంచంబు హరుఁ డని కోరి పూజింపనా కుంభ నీవని మది నుండవలద
పాషాణరూ పని భావించి కొల్చినా నొక్కరూ పని ప్రేమ వలద
సాకారుఁడ వటంచు సాగి మ్రొక్కెదనన్న నాకారశూన్యుఁడం చరయవలద
గానని న్నెట్లు పూజింతుఁ గాలకంఠ, నన్నుఁ గృపఁ జూడఁ బ్రోవు మాపన్నయుతుఁగ॥
బ్రదికినన్నాళ్లు నీభక్తిగానకయుండు తనయులకంచుచు ధనముగూర్చు
మోహంబు జగతిపై మొనపు మనుషులను వదలఁడు క్రోధంబు పరులపైని
తానెన్నిదినములు ధరణిపై నుండునో తుదకుఁ బోమె పదార్థతోఁ బదెపుడు
తనువుఁ బోఁ బ్రాణము లెల్లఁ బోయిన వెన్కఁ దనవారొక్కనిమునసాంబు దాఁపఁ బోరు
వెంటరా రెవ్వ రింటిలోఁ గంటినీరు, విడ్చుచుండెడి తనవారి ప్రేమ కల్ల,రా॥
కాశికిఁ బోయినఁ గాళ్లు నొప్పులె గాని కష్టబాధంబులు కడకుఁ జనునె
పుణ్యనదీజలంబులయందు మునిఁగిన నొడలి యంటిన మట్టి సడలిపోనె
చెలఁగి యాత్రల కేగ సిద్ధించునే ముక్తి చిత్తశుద్ధియు లేని జీవులకును
బొరిఁబొరి శివపూజ పొంగి చేయఁగ నేమి భవరాశాపాశబద్ధులగుచుఁ
జంకశివుని గనలేక వంకదారిఁ, దిరుగుదిరి నాత్మ నిజ దెలియలేరు
రామలింగార్యపోషక రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౦
కర్తకర్త యటంచుఁ గనువచించుటె కాని కర్తృఫలమ్ముఁ దాఁ గానలేఁడు
వేదాంతి నని తాను విఱ్ఱవీఁగుటె కాని సుఖదుఃఖములచేత స్రుక్కుచుండు

బహు వేదశాస్త్రము ల్పఠనచేయుటె కాని దైవరా ట్చ్ఛిపుం [illegible]
దానధర్మంబులు తగ నొనర్చుటె కాని సద్గుణంబులతోడం [illegible]
డాంబికులుపేరు తమగుణాడంబరములు, మెచ్చంజెప్పెదరు దుర్విపై మౌనధన్య॥
పతు లిద్దఱు సఖ్యంబు గావించి మెఱింగిరా గర్భం బదెట్లు డగునో
నెలదప్ప గర్భంబు నిల్చె నంచును గాని యేపిల్లపుట్టునో యెఱుంగరెవరు
దైజననంబని వర్ణించుటె కాని యెన్నండో ప్రసవంబు నెఱుంగరెవరు
శిశువు కాధారమౌ స్త్రీస్తనంబుల పాల వేకొలం బుట్టునో యెఱుంగరెవరు
ఏమి యెఱుంగని తలిదండ్రు లీమినవ్వి, మాయగావింప మిక్కిక మునఁ బరాను॥
లోం బుట్టిన నీరిలోం బెరిగిన నీరు తామరలోన నిలువనట్లు
లాజ్యమౌతయుం ద్రావ నావంతమైనను నాజిహ్వ నాలుక నంటనట్లు
పరంగం గుప్పురపుదుర్వ పాకంబులోం బక్కం బనకంబు పుర్వపైం బాటనట్లు
లద్దంబులోం జాయ లని యెంత కన్పట్ట నర్దంబు కాచాయ యంటనట్లు
మలవిజ్ఞాని సంసారివిధమునుండి, రాజశేఖర నిర్గుణ రాజయోగి, రామలిం॥
కాయులో పురుష్ప పిసికికాయులో చమ్పు నగ్నినాజ్యంబందె యగ్నియణంగు
తేజస్తత్వంబు తేజంబు చర్తాప్ప్సు నారిసంభవమహిమ్మ నారి నడంగు
భానుమయూఖము ల్భానునందే [illegible] వింశానికళలవి యుండెనమయు
మూఘులు సంసార మోహనారిధిం బడి సాకంబు ముక్తక భ్రష్టులైరి
జ్ఞానిహృత్పద్మకర్ణికా స్థానవాసు, తావశాకృతిం గని మోక్షధామునుంను॥
ండాలు వాకిష్ట మూపి పెద్వారంబు తీసి తా దాంటుచు దివ్యమైన
మూంనుమూలలకొండ వేడుకతోనెక్కి మేడలో నిలిగెను మేటిం జూచి
యక్షరంబుల నాల్గు నాలుకేకముచేసి యక్షయపదవిం దానంది మిగుల
సాలోక్య సారూప్య సామీప్య సాయుజ్య మనచతుర్వర్గ సత్ఫలంబు యొనవి
మేకంబుగాంజేసి గ్రాంతమునుం, బరముగను వాండె ధునిలోనం బరమయోగి॥
తపింగళనాడి యొగదీసి బిగంబట్టి వట్టోళ్ళ వైరుల సంహరించి
తనువుం బ్రాణంబును దత్త్వమును లయించి తనువులోనున్న త్రిదైవ మెఱింగి
తనువుకొత్తు లడంచి తత్త్వశూన్యండయ్యు బిందుద్వయంబున్న చంద మెఱింగి
శిరసులో మెలంగెడు శీతాంశుంగనుంగొని తత్త్వామృతమానితసరిమిగుల
హృదయవాసు నిర్గుని ముదముతోడం
బ్రణవసంధానుం డగువాండె పరమయోగి

రామలింగార్యపోష సద్రాజభూష
శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౮

తను వను కాననకులసుధ్ధంబున [illegible] యగుచు మృగము
మత్సర్య మనెడు సారమేయంబులఁ గరగుణంబునఁ గట్టిపెట్టి
మన మను గొంటున మట్టి దాని నిరియించి వాయునిరోధంబు వలలఁ జేసి
కదలనిధైర్యంబు నాశ్రయంబుగఁ జేసి నిశ్చల దృష్టిచే నిల్పి గుఱియు
జ్ఞానబాణప్రయోగంబుగఁ [illegible] మందశ్యవినుఁడు॥
శివశివా యని నిన్నుఁ జింతించు [illegible] రాగవశగమును [illegible]
భర్గ నీమహిమంబు పలుకఁగా [illegible] తెల్పఁ గడిసి రారు
శంకర నీపదసారసధ్యానికిఁ [illegible] దెపుడు
[illegible] యని యెన్నుఁ [illegible] జయగుచు
స్మరహరా [illegible] సిద్ధముగను, రా॥
జయ మేరుకోదండ జయ తాండవోద్దండ జయ శాంకరీధవ జయ మహేశ
జయ పాండురసుదేహ జయ వృషేశ్వరవాహ జయ జాహ్నవీధర జయ గిరీశ
జయ జనార్దనబాణ జయ [illegible] జయ భూపరిపాల జయ గుణాంక
జయ జగదాధార జయ [illegible] జయ నాగహార జయ సురేశ
జయ శశివతంస [illegible], [illegible] మేతుఁ జేసి
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౯

శరణు మహాదేవ శాశ్వత [illegible] శంకర శరణార్త శరణు శరణు
దండంబు ఫాలాక్ష దైత్యారిపూజిత దండంబు మేరుకోదండ నీకు
వందనంబు [illegible] వందనంబు
జోహారు లోకేశ జోహారు [illegible] జోహారు [illegible] రాజరాజ [illegible] యుధవ
నీకు జోహారు శతము [illegible], [illegible] కొమరరాజ
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౧౦౦

---

సంపూర్ణము.

ఇది [illegible] పుస్తకభాండాగారములోని 3551 సంఖ్యగలది.)

[illegible] భాగము ముగిసెను.

---

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD ( A. P. )

T

Cl. No. 81 Acc. No. 29428

Sh25 DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

T Acc. No. 29428

Call No. 81 Sh25 –

Author

Title [illegible]

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

Help to keep the book fresh and clean